సమావేశము – II
వాల్యూం – I
నెం. 8

వెల : రూ. 74–00
17 ఫిబ్రవరి, 2024
శనివారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. లఘు చర్చ (కొనసాగింపు) : ... 01

"తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగం – శ్వేత పత్రం" పై లఘు చర్చ

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎన్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(రెండవ సమావేశం ఎనిమిదవ రోజు)

శనివారము, ఫిబ్రవరి 17, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

MR. SPEAKER:- Now I will take up Short Discussion on "Telangana State Irrigation Sector – White Paper". Now, I request the Minister for Irrigation, Sri N. Uttam Kumar Reddy garu to explain the aims and objects of the Short Discussion.

శ్రీ టి.హరీష్‌రావు (మైకు లేకుండా):- అధ్యక్షా, మాకు హార్డ్ కాపీ ఇవ్వలేదు. శాసనసభలో నాన్-మెంబర్స్ ఉంటారా? ఇది శాసనసభ చరిత్రలో ఎప్పుడూ లేదు. Never before in the history of Telangana, no Technician was allowed inside the House. KCR himself made the presentation.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మైకు లేకుండా):- కేసీఆర్ గారు ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు ఉన్నారు.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- హరీష్ రావు గారు ఒక విషయంపై స్పష్టత అడిగారు. గత వారి ప్రభుత్వ (బిఆర్ఎస్ పార్టీ) హయాంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేటప్పుడు లోకేష్ రెడ్డి అనే టెక్నీషియన్ హౌస్ ఫ్లోర్ మీద ఉన్నారు. టెక్నీషియన్ పక్కనే ఉండి నడిపించడం జరిగింది. ఈ రోజు నేను కూడా మీ అనుమతితో టెక్నీషియన్‌ను లోపలికి అనుమతించడం జరిగింది. Hon'ble Speaker has every right to allow or disallow any Member, who would be required in the proceedings of the House.

శ్రీ టి.హరీష్‌రావు:- మన శాసనసభ సాంప్రదాయాలు, మన రూల్స్ బుక్, లెజిస్లేచర్ ప్రొసీజర్ చూస్తే, ఎప్పుడైనా శాసన సభ్యులు కాకుండా సభలోకి రాగలిగే అవకాశం మన రాజ్యాంగంలో ఒకే ఒక్కరికి అది అడ్వకేట్ జనరల్ గారికి మాత్రమే ఉంది. On the request of the Speaker/ Government only Advocate General గారు వచ్చినా ఒపీనియన్ ఇవ్వడానికి శాసనసభలో ప్రత్యేకంగా ఒక స్థానం కేటాయించబడి ఉంటుంది. కానీ, నేను ఈ సభలో 20 ఏండ్లుగా ఉన్నాను, అంతకుముందు కూడా మేము చూశాము, ఏ రోజూ కూడా ఒక టెక్నీషియన్‌ను, నాన్-మెంబర్‌ను ఈ సభలోకి అనుమతించిన చరిత్ర లేదు. దయచేసి కొత్త సాంప్రదాయాలు తీసుకురావద్దు, ప్రజెంటేషన్‌ను మంత్రి గారిని చేయమని చెప్పండి, గతంలో కేసీఆర్ గారు ప్రజెంటేషన్ ఇచ్చేటప్పుడు కూడా టెక్నీషియన్ లోపల సభలో లేడు, కేసీఆర్ గారే స్వయంగా చేశారు. రేపు ఎవరిని పడితే వాళ్లని సభలోకి తీసుకు వస్తామంటే, ఇది ఏమైనా పద్ధతా? ఎవరిని పడితే వారిని సభలోకి తెచ్చి కూర్చోపెడితే సభ్యుల యొక్క sanctity దెబ్బతింటుంది, దయచేసి టెక్నీషియన్‌ను బయటకు పంపి మంత్రి గారు ప్రజెంటేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారి మాటలను గౌరవిస్తూ, గతంలో ఉన్న ముఖ్యమంత్రి గారు ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు టెక్నీషియన్ సభలో ఉన్నాడు. కాబట్టి రికార్డులన్నీ

పరిశీలించి మంత్రి గారు ఇచ్చిన రిక్వెస్ట్‌ను కన్‌సిడర్ చేస్తూ సభాపతిగా నేను అనుమతించాను, నన్ను ప్రశ్నించకూడదని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్‌నగర్):– అధ్యక్షా, ఇరిగేషన్ సెక్టారుపై శ్వేతపత్రంపై శాసనసభలో చర్చించడానికి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చినందుకు సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా గ్రేటర్ క్లారిటీ కోసం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అనుమతించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Over the next 45 minutes or one hour, తెలంగాణలో ఇరిగేషన్ సెక్టారులో జరుగుతున్న అన్ని అంశాలపై ఈ సభలో సభ్యులందరికీ, యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వైపు నుంచి మేము శ్వేతపత్రాన్ని ప్రవేశపెడుతున్నాము. ఈ ప్రభుత్వం ముందుగా ఫైనాన్స్, పవర్ సెక్టార్‌పై శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టడం జరిగింది, అదే విధంగా ఇరిగేషన్‌పై కూడా శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టాలని చాలా రోజుల క్రితం నిర్ణయించడం జరిగింది.

10.10 ఉ. ఈ వైట్ పేపర్ పెట్టాలనే నిర్ణయం తరువాత ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనల గురించి నేను ముందుగా ప్రస్తావిస్తున్నాను. మేడిగడ్డ బ్యారేజీ it is the heart of the Kaleshwaram Project. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, మూడు బ్యారేజీలను నిర్మించి దాని ద్వారా గత ప్రభుత్వం 19 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఆలోచన చేయడం జరిగింది. దురదృష్టవశాత్తూ గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ పూర్ డిజైన్, పూర్ కన్‌స్ట్రక్షన్, పూర్ ఓ అండ్ ఎమ్ వల్ల సీరియస్ డిఫెక్ట్స్ డెవలప్ అయి ఈరోజు ఆ మూడు బ్యారేజీల వాటర్ స్టోరేజీ గాని ఆ బ్యారేజీల విషయంలో ఏ విధంగా ముందుకు పోవాలో ఈ ప్రభుత్వం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీని అప్రోచ్ అయిన విషయం కూడా శాసనసభ ద్వారా యావత్తు రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. మేడిగడ్డ బ్యారేజీ ఎంత సీరియస్‌గా డ్యామేజీ జరిగిందనే దానికి నేను కొన్ని విజువల్స్‌ను ప్రదర్శిస్తున్నాను. ఇది మేడిగడ్డ బ్యారేజీపై ఆ రోడ్డు ఏ విధంగా కుంగిపోయిందో ఈ విజువల్‌లో చూడొచ్చు.

(ఈ దశలో గౌరవ మంత్రి గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విజువల్స్‌ను సభలో చూపించారు)

మేడిగడ్డ బ్యారేజీ ఎంత కుంగిపోయిందనేది చాలా స్పష్టంగా ఈ విజువల్‌లో కనిపిస్తున్నది. ఇది మేడిగడ్డ బ్యారేజీలో ఒక పియర్‌లో తీసుకున్న అంటే మూడు, నాలుగు రోజుల కిందట తీసుకున్న ఫోటోలు. ఏ విధంగా బ్యారేజీ కట్టిన మూడు సంవత్సరాలకే పూర్తిగా కొలాప్స్ అయిందనేది ఈ ఫోటోగ్రాఫ్ ద్వారా చాలా స్పష్టంగా ఉన్న విషయాన్ని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. అదే విధంగా **పియర్-20** ఏ విధంగా పగిలిపోయి ఆ ఫ్లోర్ సింక్ అవుతున్నదనేది ఈ వన్ మినిట్ వీడియోలో చాలా స్పష్టంగా ఉన్నది.

(ఈ దశలో గౌరవ మంత్రి గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత వీడియోను సభలో చూపించారు)

కింద నుంచి పైవరకు పూర్తిగా పగిలిపోయిన విషయాన్ని సభ్యులందరూ జాగ్రత్తగా గమనించాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎంత సీరియస్ డ్యామేజీ జరిగిందనేది ఈ సభలోని ఏ పార్టీకి చెందిన సభ్యుడైనా దయచేసి గమనించాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వందేండ్లు ఉండాల్సిన ఈ బ్యారేజీ మూడు సంవత్సరాలలోనే ఎట్లా కుప్పకూలిపోతున్నదనేది దయచేసి సభ్యులు గమనించాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పుడు సభ దృష్టికి ఇంకొన్ని విషయాలను తీసుకొస్తున్నాను. ఒక పెద్ద మనిషి ఏమన్నాడంటే మాకు అప్పజెప్పితే మేం రిపేర్ చేయిస్తామని అంటారు, అసలు వారు కట్టిందే ఫాల్టీ డిజైన్. కాబట్టి అడగడానికే అర్హత లేదు. అదే మాదిరిగా ఇంకొక పెద్ద మనిషి ఇలా చెయ్యాలి, అలా చెయ్యాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఫాల్టీ డిజైన్, ఫాల్టీ కన్‌స్ట్రక్షన్, కరప్షన్ వల్ల పూర్ ఓ అండ్ ఎమ్ వల్ల మేడిగడ్డ బ్యారేజీ కొలాప్స్ అయ్యే పరిస్థితికి వచ్చింది. ఈ బ్యారేజీకి సంబంధించిన ఫైనాన్షియల్

విషయాలను కూడా చెప్పాలి. ఈ మేడిగడ్డ బ్యారేజీ టెండరు 18వందల కోట్ల రూపాయలకు పిలవబడింది. వర్క్ అవార్డు అయింది 1800 కోట్ల రూపాయలకు. ఫైనల్‌గా 4వేల 500 కోట్ల రూపాయలకు పోయింది. అసలు ఎప్పుడు ఎక్కడా స్వతంత్ర్య భారతదేశంలో గత ప్రభుత్వం చేసిన అవినీతి, కరప్షన్ ఇరిగేషన్ శాఖలో ఎక్కడా జరిగి ఉండదు. ఒక్కొక్క టెండరు అంటే మేడిగడ్డ బ్యారేజీ ఒక ఉదాహరణగా చెబుతున్నాను. టెండర్ కాల్‌ఫర్ చేసింది 1800 కోట్ల రూపాయలకు. ఎల్ అండ్ టికి వర్క్ అవార్డు అయింది 1800 కోట్ల రూపాయలు. అగ్రిమెంటు అయింది 1800 కోట్ల రూపాయలకు. వెయ్యి, వెయ్యి కోట్ల రూపాయలు పెంచుతూ ఫైనల్‌గా అదే వర్కు అదే ఏజెన్సీకి 4వేల 500 కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం పని చేయించిందంటే ఎంత అవినీతి జరిగిందో ఒకసారి ఆలోచన చేయండి.

సభ్యులకు తెలియడానికి నేను ఆన్ రికార్డు ఒక విషయాన్ని చెబుతున్నాను. ఇండిపెండెంట్ ఇండియాలో గత ప్రభుత్వంలో ఇరిగేషన్ సెక్టార్‌లో జరిగిన అవినీతి ఎప్పుడూ ఎక్కడా జరగలేదని మనవి చేస్తున్నాను. ఈ డ్యామ్స్ అండ్ బ్యారేజెస్ విషయంలో National Authority is the National Dam Safety Authority. గత ప్రభుత్వంలో ఉన్న పెద్ద మనుషులు వాళ్లే చీఫ్ డిజైనర్లు, చీఫ్ ఇంజనీర్లు, చీఫ్ కన్‌స్ట్రక్టర్లు అన్నీ వాళ్లే అయి ఉండొచ్చు గాని దేశంలో రాజ్యాంగం ప్రకారం మాత్రం National Dam Safety Authority has been created through Act of Parliament. భారతదేశంలో ఉన్న డ్యామ్స్, బ్యారేజెస్ అన్నీ ప్రతి సంవత్సరం పరిశీలన చేసి అడ్వైజెస్ మరియు డైరెక్షన్స్ ఇవ్వాల్సిన పవర్, రెస్పాన్సిబిలిటీ నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ మేడిగడ్డ బ్యారేజీ ఇన్‌స్పెక్ట్ చేసి ఏం రిపోర్టు ఇచ్చిందో యాథాతథంగా మేం ఒక పదాన్ని కూడా అటు, ఇటు మార్చకుండా వాళ్లు ఏం చెబితే దానిని యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తెలియజేయాలని చెప్పి ఆ NDSA రిపోర్టుపై excerptsను మీద్వారా సభ్యులందరికీ, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. The damage occurred due to the combination of issues involving planning, design, quality control and operation maintenance. చాలా స్పష్టంగా మేడిగడ్డ బ్యారేజీ ఇష్యూలో డిజైన్ గాని, ప్లానింగ్ గాని, క్వాలిటీ కంట్రోల్ గాని, ఓ అండ్ ఎమ్ పేరు మీద గాని చాలా నాసిరకం క్వాలిటీ అని ప్రభుత్వానికి వాళ్లు రిపోర్టు ఇవ్వడం జరిగింది.

ఇంకొక విషయం ఏమిటంటే అక్టోబర్, 21నాడు ఈ సంఘటన జరిగితే గత ప్రభుత్వం డిసెంబర్7,2023 వరకు అంటే మా ప్రభుత్వ ప్రమాణ స్వీకారం వరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉండేవారు. అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 7వరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదనే విషయాన్ని సభ్యులందరికీ గుర్తు చేస్తున్నాను. అదే విధంగా ఆ ఎన్‌డిఎస్ఎ రిపోర్టులో ఏమేం రాసిందనేది నేను సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. There appears to be construction deficiency due to lack of stringent quality control. క్వాలిటీ కంట్రోల్ లేనందున కన్‌స్ట్రక్షన్‌లో డెఫిషియెన్సీ జరిగిందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అనేది ఒక కాన్‌స్టిట్యూషనల్ బాడీ కాబట్టి వాళ్లు లిఖితపూర్వకంగా ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చిన విషయాన్ని కూడా సభకు తెలియజేస్తున్నాను. అదే రిపోర్టులో ఇంకొక చోట ఏం రాశారంటే there are deficiencies in the project planning and design as well, the barrage has been designed as floating structure but constructed as re-structure. ఎంత లోపం జరిగిందో దీని ద్వారా సభ్యులందరికీ గమనించాలని నేను మనవి చేస్తున్నాను.

అదే విధంగా 2019లో ఈ బ్యారేజీ పనులు పూర్తయితే ఇన్‌స్పెక్షన్ గాని, మెయింటెనెన్స్ గాని మూడు, నాలుగు సంవత్సరాలు ఏమీ జరగలేదని ఎన్‌డిఎస్ఎ రిపోర్టు తెలియజేస్తున్నది. అదే విధంగా Telangana Dam Safety Organization వాళ్లను ఎన్‌డిఎస్ఎ జరగకముందే ప్రీ మాన్‌సూన్, పోస్ట్ మాన్‌సూన్ చెక్స్ చేయాలని చెప్పి లిఖితపూర్వకంగా ఇచ్చినా తెలంగాణలో ఇరిగేషన్ శాఖ ఆ

స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ ఈ చెక్స్ చేయలేదని చెప్పి మనవి చేస్తున్నాను.

10.20 ఉ. ఈ మూడు, నాలుగు ఏళ్లలో అనేక సందర్భాలలో ఎల్ అండ్ టి ఏజెన్సీ అనేక లెటర్స్ వ్రాసింది. ఎవరికీ తెలియని విషయం కూడా కాదు. క్రింది స్థాయి ఇంజనీర్లు అనేక లెటర్స్ వ్రాశారు. అందరం చూస్తుండగానే పూర్తి నిర్లక్ష్యంతో బ్యారేజీ కొలాప్స్ అయ్యే పరిస్థితికి వచ్చిందని నేను మనవి చేస్తున్నాను. The barrage under the present condition is rendered useless. ఇది ఎన్డిఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్‌లో excerpt.

అదేవిధంగా ఇంకా వాళ్లు ఏమన్నారంటే, అదే టెక్నాలజీ, అదే మెటీరియల్, అదే సాయిల్ స్ట్రెన్త్‌తో మొత్తం బ్యారేజీ నిర్మించబడింది. అదేవిధంగా అన్నారం, సుందిళ్ల బ్యారేజెస్ నిర్మించబడ్డాయి. అందుకోసమే మేము లిఖిత పూర్వకంగా చెబుతున్నాము. ఇప్పుడు ఆ రిజర్వాయర్స్ నింపవద్దు అనే విషయం National Dam Safety Authority మన ప్రభుత్వానికి సలహా ఇచ్చిన విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా అన్నారం బ్యారేజీలో కూడా ఈ సమస్య మొదలైన విషయం ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్నటినుండి అన్నారం బ్యారేజీ నుండి కూడా పెద్దఎత్తున లీక్ మొదలైంది. గతంలో ఈ శాఖ నిర్వహించిన వారు, బాధ్యత గల వాళ్లు అసలు సిగ్గుతో తలవంచుకోవాలి. యావత్ తెలంగాణ రాష్ట్రానికి క్షమాపణ చెప్పాలి. దానికి బదులు వారు మామీద ఎదురుదాడి చేస్తున్నారు.

నిన్నటినుండి అన్నారం బ్యారేజీ నుండి కూడా పెద్దఎత్తున లీక్ మొదలవడం వల్ల, వెంటనే National Dam Safety Authority వారికి సమాచారం అందించాము. వారు అన్నారం బ్యారేజీలో ఉన్న వాటర్‌ని వెంటనే Dewatering చేయండి, మేము రెండు రోజుల్లో వస్తున్నామని చెప్పి వారి నుండి కమ్యూనికేషన్ వచ్చింది. గతంలో కూడా National Dam Safety Authority టీమ్ వారు గతంలో మేడిగడ్డ బ్యారేజీ సందర్శించడం జరిగింది, అన్నారం బ్యారేజీ కూడా సందర్శించడం జరిగింది. అన్నారం బ్యారేజీ Designs, Plannings, constructions, Operations and Maintenance లో కూడా చాలా సమస్యలు, క్రాక్స్ ఉన్నాయి. ఏవిధంగానైతే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయి కొలాప్స్ అయ్యే పరిస్థితికి వచ్చిందో, అదేవిధంగా అన్నారం బ్యారేజీ కూడా అదే ప్రమాదం పొంచి ఉందని ఎన్డిఎస్ఏ మాకు రిపోర్ట్ ఇవ్వడం జరిగింది.

ఈ ప్రభుత్వం రాగానే immediate measureగా, ఈ బ్యారేజెస్ విషయంలో Vigilance and Enforcement Enquiry order చేయడం జరిగింది. Vigilance and Enforcementకి డిపార్ట్‌మెంట్ నుండి కొంతమంది చీఫ్ ఇంజనీర్స్‌ని అటాచ్ చేయడం జరిగింది. వాళ్లు కూడా రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. వారి విచారణలో తేలిన విషయాలు ఏమిటంటే, the Irrigation Department has not carried out the work as per the specified sequential manner. అదేవిధంగా inspection notes ఏమీ లేవని చెప్పి చాలా విషయాల్లో డీవియేషన్స్‌కి అప్రూవల్స్ ఇష్యూ చేశారు అని చెప్పారు. అదేవిధంగా ఈ బ్యారేజ్‌ను అనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు 2019, జూన్ 19వ తేదీన ప్రారంభించడం జరిగింది. ఆ తరువాత నాలుగేళ్లపాటు no operation and maintenance జరిగిందని విజిలెన్స్ రిపోర్ట్‌లో ఉంది. ఇలా ఈ బ్యారేజీల విషయాల్లో రకరకాల అంశాల్లో లోపాలు జరిగాయని, నిర్లక్ష్యం జరిగిందని, దానివల్లనే ఈ డ్యామేజ్ జరిగిందని ఆ విజిలెన్స్ రిపోర్ట్‌లో ఉంది.

అదేవిధంగా అప్పుడున్న Engineer-in-Chief ఆ defect liability పీరియడ్‌లోనే బ్యాంక్ గ్యారంటీస్‌ని ఆ ఏజెన్సీకి విడుదల చేయడం జరిగింది. మేము చర్యలు తీసుకొని ఆ Engineer-in-Chief, Ramagundamని సర్వీస్ నుండి టర్మినేట్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ మేడిగడ్డ బ్యారేజ్ మరియు కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతున్నాం. కాబట్టి, మీకు తెలుసు. నిన్నగాక మొన్న సిఏజి రిపోర్ట్స్ శాసనసభలో టేబుల్ చేయడం జరిగింది. Comptroller & Auditor General of India is one of the highest Constitutional Bodies of India. వారు

సుదీర్ఘంగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను పరిశీలన చేయడం జరిగింది. అందులో యావత్ రాష్ట్రం, యావత్ దేశం అవాక్కయ్యే విషయాలు బయటపడ్డాయి. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో షాక్ అయ్యే విషయాలు సిఏజి రిపోర్ట్‌లో ఇవ్వడం జరిగింది. CAG Report has a great sanctity. తప్పనిసరిగా మా ప్రభుత్వం ఆ విజిలెన్స్ రిపోర్ట్‌పై, ఎన్‌డిఎస్‌ఏ రిపోర్ట్‌పై మరియు సిఏజి రిపోర్ట్‌పై కఠినంగా చర్యలు తీసుకుంటుందని ఈ సభకు హామీ ఇస్తున్నాం.

సభ్యులందరూ ఒకసారి ఆలోచన చేయాలి. అంతకుముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మడి హట్టి దగ్గర డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్ట్ రూ.38,500కోట్లతో డిజైన్ చేసి 16.40లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించే ప్రతిపాదనలు తయారు చేయడం జరిగింది. వారి ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో జరిగిన విషయాలన్ని పక్కకు పెట్టి, కొన్ని వేల కోట్ల పనులని ignore చేసి, అదే ప్రాజెక్ట్‌ని రూ.38,500కోట్ల నుండి రూ.81,000కోట్లకు పెంచడం జరిగింది. వాళ్ల ప్రాజెక్ట్ రిపోర్ట్‌ని రూ.81,911 కోట్లకి సెంట్రల్ వాటర్ కమీషన్ డిపిఆర్ అప్రూవ్ చేయడం జరిగింది. రూ.81,911కోట్లకి సెంట్రల్ వాటర్ కమీషన్ అప్రూవ్ చేస్తే ఈరోజు వరకి ఇంకా చాలా పనులు మిగిలి ఉన్నాయి. దాదాపు ఇంకా రూ.50,000 కోట్ల పనులు మిగిలి ఉండి రూ.94,000కోట్లు ఇప్పటికే ఖర్చు చేసినప్పటికీ ఆ ప్రాజెక్ట్ పూర్తి కావడానికి ఇంకా చాలా సమయం పట్టేట్లు ఉంది. CAG observation ప్రకారం రూ.81,911కోట్లకి సెంట్రల్ వాటర్ కమీషన్ అప్రూవ్ చేస్తే ఇప్పుడు ప్రాజెక్ట్ కాస్ట్ ప్రస్తుతం వారికున్న అంచనాలు అంటే 2022లో సిఏజి అంచనాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ఖర్చు రూ.1,47,000 కోట్లు కాబోతుంది. దాదాపు రూ.81,000 కోట్లే చాలా ఎక్కువ అనుకుంటున్నాము. రూ.81,000 కోట్లుకు సిడబ్ల్యూసి అప్రూవ్ చేస్తే గత ప్రభ్వుత్వ నిర్వాహకం వల్ల, నిర్లక్ష్యం వల్ల, కరప్షన్ వల్ల ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ ఖర్చు రూ.1,47,000కోట్లు కాబోతుంది. ఎంత ఖర్చు పెడుతున్నాము, దాని వల్ల ఎంత లాభం వస్తుందని సిఏజి ఒక అనాలసిస్ చేసింది. రూ.81,000కోట్లు ఖర్చు చేసి ఉంటే, benefit cost ratio 0.75% ఉండేది. కానీ, considering the latest project cost, రూ.1,47,000కోట్లు ఖర్చు పెడితే benefit cost ratio works out to 0.52%. అంటే, ప్రభుత్వం అమూల్యమైన ప్రజా సొమ్మును ఖర్చు పెట్టిన ప్రతి రూపాయికి తిరిగి మనం పొందేది 0.52పైసలు మాత్రమే మనం పొందుతున్నాం. అంటే, క్లియర్లీ ఇండికేట్స్ మొదటి నుండి కూడా economically unviable project అని చెప్పి ఈ సభ ద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియ జేస్తున్నాను.

అదేవిధంగా, గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకి undue benefit ఇచ్చిందని చెప్పి చాలా స్పష్టంగా సిఏజి రిపోర్ట్‌లో ఇవ్వడం జరిగింది. ఇందులో ఒకటే విషయం నేను హైలైట్ చేస్తాను. 2020-21లో, 2021-22లో సిఏజి ఆనాడున్న ఫిగర్స్‌ని ఎగ్జామిన్ చేసినప్పుడు కాస్ట్ రూ.1,47,000కోట్లు. క్రమంగా, as the project nears completion, ఇది రెండు లక్షల కోట్లకు కూడా పోయే ప్రమాదం ఉందని నేను మనవి చేస్తున్నాను.

10.30 ఉ. అదేవిధంగా సభ్యులందరూ కూడా నిర్వాంతపోయే విషయం ఒకటి తెలియజేస్తున్నాను. పీక్ ఎనర్జీ డిమాండ్; కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని పంపులూ పనిచేసే సమయం వచ్చినపుడు total energy demand will be 203 million units per day. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అన్ని పంపులూ పనిచేస్తున్నప్పుడు, total energy consumption per day will be 203 million units.

2021-22 సంవత్సరంలలో విద్యుత్ వినియోగంపై తయారు చేసిన సిఏజి రిపోర్టులో మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అన్ని అవసరాలను కలిపి అంటే తెలంగాణ రాష్ట్రంలోని పరిశ్రమలు, డొమెస్టిక్, అగ్రికల్చర్ అన్నీ కలిపి వాటి ఎలక్ట్రిసిటీ వినియోగం 196 మిలియన్ యూనిట్స్/డే ఉంటే, అదే సంవత్సరం ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పంపులూ పనిచేస్తే దాని వినియోగం 203 మిలియన్

యూనిట్స్/డే. అంటే మొత్తం రాష్ట్రంలో వినియోగించే పవర్ కంటే కాళేశ్వరం ప్రాజెక్టుకి ఎక్కువ పవర్ కన్స్యూమ్ అయ్యే విషయం సిఏజి రిపోర్టు తెలియజేసింది. దాని ఎలక్ట్రిసిటీ ఖర్చు కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్ని పంపులూ పూర్తి స్థాయిలో నడిచినపుడు సంవత్సరానికి రూ.10,374 కోట్లు విద్యుత్ బిల్లు అవుతుందని రిపోర్టు ఇచ్చారు. ఈ అంకెలు మేము సృష్టించినవి కాదు అధ్యక్షా. ఇవన్నీ సిఏజి చాలా జాగ్రత్తగా పరిశీలన చేసి ఈ రిపోర్టును ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా ఇది కమీషన్ల కక్కుర్తో మరేంటో నాకు తెలియదు కానీ డిపార్టుమెంటు ఇంత ఆదరాబాదరాగా తొందరపడి ఎందుకు వర్కులిచ్చిందో అర్థం కావడంలేదని సిఏజి వాళ్లు అంటున్నారు. ఉదాహరణకు 25 వేల కోట్ల పనులు were awarded even before the approval of Detailed Project Report. చాలా స్పష్టంగా కాళేశ్వరం ప్రాజెక్టులో 25 వేల కోట్ల పనులను ఇవ్వడం జరిగింది. మల్లన్న సాగర్ విషయంలో వీళ్ళు చాలా చాలా విషయాలు గొప్పగా చెప్పారు. కానీ మల్లన్న సాగర్ గురించి సిఏజి రిపోర్టులో చాలా ప్రమాదకరమైన ఒక అంశాన్ని వాళ్ళు ప్రస్తావించారు. Mallanna Sagar is a largest reservoir in the Project constructed with a huge capacity of 50 TMC. A preliminary study reveal that there was a deep seated vertical fault in the present location. However, the Department constructed the reservoir with a total expenditure of Rs.6000 Crores without conducting detailed seismic studies. అంటే భూకంపంలాంటి చిన్నపాటి డిస్టబెన్స్ వస్తే ఈ మల్లన్న సాగర్ ప్రమాదంలో ఉంది, దాని క్రింద ఉన్న ప్రజలంతా ప్రమాదంలో పడతారని సిఏజి వాళ్ళ రిపోర్టులో పేర్కొన్నారు.

ఈ విషయాలను మీకు ఇంట్రడక్షన్‌గా ఇచ్చి ఇపుడు శ్వేతపత్రంలో మీకు ప్రజెంట్ చేస్తున్నాను:

తెలంగాణకు ఇరువైపులా రెండు మహత్తరమైన నదులు ప్రవహిస్తున్నాయి. కృష్ణా, గోదావరి రెండు నదుల మధ్య వున్న భూభాగం 100 మీటర్ల నుంచి 600 మీటర్ల ఎత్తున విస్తరించిన మెట్ట ప్రాంతం మనది. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం 276 లక్షల ఎకరాలు. ఇందులో సాగుభూమి 167 లక్షల ఎకరాలు. తెలంగాణ రాష్ట్రం దాదాపు 3 కోట్ల 80 లక్షల జనాభాతో 12వ అతిపెద్ద రాష్ట్రంగా ఉంది. గ్రామీణ జనాభాలో 62 శాతం కంటే ఎక్కువ మంది కార్మికులు నేరుగా వ్యవసాయ రంగంలో నిమగ్నమై ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తిలో జిఎస్‌డిపిలో వ్యవసాయం సుమారు 20 శాతం వాటాను ఇస్తుంది. మెట్ట ప్రాంతం యొక్క ఆర్థిక వ్యవసాయ శ్రేయస్సును నిర్ధారించడానికి నీటి పారుదల విస్తరణ మరియు నీటిని అందించడమే ఒక మార్గం.

రాష్ట్ర నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచడానికి చారిత్రక కాలం నుండి నిరంతర ప్రయత్నాలు జరిగాయి. కాకతీయుల కాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువులు మరియు రామప్ప, ఘనపురం, పాకాల, లక్నవరం జలాశయాల నుంచి ఆయకట్టుకు నీరందించాయి. ఆ తరువాత నిజాం ప్రభుత్వం నిర్మించిన నీటి పారుదల ప్రాజెక్టులు రైతులని ఆదుకున్నాయి. 1920 నాటికి నిజాం కాలంలోనే మన ప్రాంతంలో మెదక్ జిల్లాలో పోచారం, నల్గొండ జిల్లాలో డిండి, ఖమ్మం జిల్లాలో పాలేరు, వైరా ప్రాజెక్టులు, కరీంనగర్‌లో ఎగువ మానేరు ప్రాజెక్టు, ఆదిలాబాద్‌లో సదర్మట్ ప్రాజెక్టు, అదేవిధంగా ఫతేనగర్ మరియు మహబూబ్‌నగర్ ప్రాజెక్టులు నిర్మించారు. నిజామాబాద్ జిల్లాలో నిజాంసాగర్, ఆదిలాబాద్ జిల్లాలో కడెం ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ జిల్లాలో సరళసాగర్ ప్రాజెక్టులను అప్పటి గొప్ప ఇంజనీర్ నవాబ్ అలీనవాజ్ జంగ్ మార్గదర్శకంలో నిజాం ప్రభుత్వం నిర్మించింది.

హైద్రాబాదులో త్రాగునీటి అవసరాలకు, వరదలను నియంత్రించేందుకు మూసీ నదిపై హిమాయత్‌సాగర్ మరియు ఉస్మాన్‌సాగర్ ట్యాంకులను నిర్మించారు. నిజాం కాలంలో నిర్మించిన సదర్మట్, ఘన్‌పూర్ ఆనకట్టలు వందేళ్ళు దాటినా పటిష్టంగా ఉండి ఇప్పటికీ నీళ్ళిస్తున్నాయి. సదర్మట్ ఆనకట్టకు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు దక్కింది. World Heritage Structure. నిజాం సాగర్ ప్రాజెక్టు

నిర్మించి దగ్గరదగ్గరగా వందేళ్ళు అవుతుంది. ఆ ప్రాజెక్టు ఇప్పటికీ పటిష్టంగా ఉంది.

హైదరాబాదులో త్రాగునీటికోసం నిర్మించిన జంట జలాశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ ప్రజల దాహం తీర్చడమే కాదు పర్యాటక కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. నిజాం జమానాలోని అప్పర్‌మానేరు ఇప్పటికీ పటిష్టంగా ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులే ఇప్పటికీ తెలంగాణలో సాగునీటికి వరప్రదాయినిగా ఎక్కువ ఆయకట్టుకి నీళ్ళు ఇస్తున్నాయి. ఆనాటి ప్రభుత్వం నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టు తెలంగాణ కరెంటు అవసరాలు తీర్చడంతోపాటూ నాగార్జునసాగర్, ఎస్ఎల్‌బిసి, కల్వకుర్తి లిఫ్ట్ స్కీంకి నీళ్ళందిస్తున్నాయి.

నీళ్ళు, నిధులు, నియామకాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాన్ని ఎదురించేందుకు తెలంగాణ ఉద్యమం మొదలైంది. ఏళ్ళకేళ్ళుగా పోరాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న ఘనత పోరాటంలో ఎందరో అమరులైన వీరులది, వారి కుటుంబాలది, మన సకల జనులది, సబ్బండ వర్గాలది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో అటు క్రిష్ణా, ఇటు గోదావరి గలగలలతో మన పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయనుకున్న ప్రజల ఆశలు, ఆకాంక్షలు ఇప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని అందుకోలేదనే చెప్పుకోవాలి.

గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో నీళ్ల దోపిడీ ఆగకపోగా నాలుగింతలైంది. అప్పుడు నీళ్లపై పోరాటం చేసిన ఉద్యమ పార్టీ, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టుల విషయంలో ఒంటెద్దు పోకడను అనుసరించింది. ఇంజనీర్లు, నిపుణుల సలహాలు, సూచనలు పట్టించుకోకుండా సొంత ఇంజనీరింగ్ ఆలోచనలతో నీటి పారుదల ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో తెలంగాణకి అన్యాయం చేసింది.

క్రిష్ణా నదీజలాలలో తెలంగాణకు న్యాయబద్ధంగా రావలసిన వాటాలను సాధించడంలో గత ప్రభుత్వం విఫలమైంది. పరివాహక ప్రాంతానికి అనుగుణంగా నీళ్ల వాటాకు పట్టుబట్టకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 512 టిఎంసిలు ఇచ్చి, తెలంగాణకు 299 టిఎంసిలకే అంగీకరించింది. ఫలితంగా దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల రైతులకి అన్యాయం చేసింది.

10.40 ఉ. రెండు రాష్ట్రాలకు నిర్దేశించబడిన 811 టిఎంసిల్లో క్రిష్ణా బేసిన్ పరివాహక ప్రాంతం ఆధారంగా మనకు 68 శాతం వాటా రావాలి. అంతర్జాతీయ నదీజలాల న్యాయ సూత్రాలన్నీ అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దీని ప్రకారం న్యాయబద్ధంగా తెలంగాణకు దక్కాల్సిన 555 టిఎంసిలు తెచ్చుకోవాలనే సోయి గత ప్రభుత్వానికి లేకుండా పోయింది. అటు క్రిష్ణా గోదావరి బోర్డుల ఏర్పాటు, గెజిట్ నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం అంగీకరించింది. క్రిష్ణా పై ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ ఉమ్మడి ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించేందుకు సూచనాప్రాయంగా అంగీకారం తెలియజేసింది. 2014 జూన్ 2న రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అధికారం నుండి దిగిపోయే చివరి రోజు వరకు అంటే డిసెంబర్ 7వ తేదీ 2023 వరకు వివిధ సందర్భాలలో జరిగిన బోర్డు మీటింగ్ మినిట్స్‌లో అధికారులు రాసిన లెటర్లన్నీ అందుకు సాక్ష్యాలుగా ఉన్నాయి. ఇటు గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు కడుతున్నట్లు, లక్షా 47 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజి మూడేళ్లకే కుంగిపోయింది. నిట్టనిలువునా పియర్లకు ఇప్పటికే పెద్ద పెద్ద పగుళ్లు వచ్చాయి. ఎగువన ఉన్న అన్నారం, సుందిళ్ల బ్యారేజిలకు బుంగలు పడ్డాయి. ఆ రెండు బ్యారేజీలు కూడా ఇలాగే కుంగిపోయే ప్రమాదం ఉందని National Dam Safety Authority హెచ్చరించింది. వీటిలో నీటిని నిలువ చేస్తే మరింత ప్రమాదం అని సూచించింది. అందుకే గత ప్రభుత్వమే ఎన్నికల ముందు ఆ బ్యారేజీల నుండి నీళ్లు తీసేసిన విషయం ఈ సభకు నేను గుర్తు చేస్తున్నాను.

వాళ్లే అప్పుడు నీళ్లు తీసేసి, మొన్న ఏమంటారు, మేముంటే నీళ్లు నింపే వాళ్లం అంటారు. అటు కృష్ణా జలాల నిర్వాకం, ఇటు గోదావరి మీద నిర్మించిన లిఫ్టులు, బ్యారేజిలు,

పంప్‌హౌస్‌ల విధ్వంసంతో తెలంగాణ సాగునీటి పారుదల వ్యవస్థ చిన్నాభిన్నమయింది. నీటిపారుదల ప్రాజెక్టుల పేరిట రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు శరాఘాతం తగిలింది. 2014 నుండి 2023 వరకు నీటిపారుదల రంగానికి కేటాయించిన బడ్జెట్, ప్రాజెక్టుల పేరిట ఏర్పాటుచేసిన కార్పొరేషన్‌ల ద్వారా తెచ్చిన రుణాలతో కలిసి అప్పులు, వడ్డీల భారం పెరిగిపోయింది. రాష్ట్ర ఖజానా మొత్తం అప్పుల భారంతో కుంగిపోయింది. భావితరాలు మోయలేని భారంగా మారింది. ప్రాజెక్టుల పై గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చాలంటే వడ్డీతో సహా, రాబోయే పదేళ్లలో రూ.1.35 లక్షల కోట్లు తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి వుంది. గడచిన పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం అనుసరించిన విధ్వంసక ధోరణి తెలంగాణాను నట్టేట ముంచింది. గత ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాలు, భారీ అప్పులు, అవినీతితో పాటు అడుగడుగునా జరిగిన అవకతవకలు మన రాష్ట్రానికి పూడ్చలేనంత నష్టం తెచ్చిపెట్టాయి. ఈ శ్వేత పత్రం నీటిపారుదల రంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు మరియు సవాళ్ల గురించి సమగ్రమైన సమాచారం అందించడం, ఈ లోపాలను అధిగమించడానికి సాధ్యమయ్యే ప్రభుత్వ చర్యలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శ్వేతపత్రం వివిధ ప్రాజెక్టుల అమలు పురోగతిని, వాటి నీటిపారుదల సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంతో పాటు, కృష్ణాగోదావరి జలాలతో వీలైనంత ఎక్కువ ఆయకట్టుకి సాగునీటిని అందించే లక్ష్యంతో, రైతుల ఆదాయం పెంచే దిశగా నేటి తెలంగాణ ప్రభుత్వం తీసుకునే చర్యలు మేము ప్రస్తావించబోతున్నాము.

ఇరిగేషన్ పొటెన్షియల్ విషయంలో ఈ స్లైడ్ చాలా స్పష్టంగా తెలియజేస్తుంది అధ్యక్షా. తెలంగాణ ఏర్పాటు అయ్యేనాటికి 57 లక్షల ఎకరాల ఆయకట్టుంది. అప్పటివరకు అయిన ఖర్చు, ఇరిగేషన్ సెక్టార్ పై రూ.54 వేల కోట్లు. ఒక్కొక్క ఎకరానికి వచ్చిన ఖర్చు రూ.93 వేలు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత 2014 నుండి 2023 వరకు పది సంవత్సరాల్లో, ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఖర్చు రూ. 1.81 లక్షల కోట్లు. గతంలో రూ.54 వేల కోట్లతో 57 లక్షల ఎకరాలు ఆయకట్టు వస్తే, ఈ పదేళ్లలో రూ. 1.81 లక్షల కోట్ల ఖర్చుతో కొత్త ఆయకట్టు వచ్చింది 15 లక్షల ఎకరాలు. అంటే ఈ పదేళ్లలో వీళ్లు ఖర్చు పెట్టిన సొమ్ముకి ఒక్కో ఎకరానికి, కొత్త ఆయకట్టుకి వచ్చిన ఖర్చు పదకొండు లక్షల రూపాయలు అని నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

Sir, I am not yielding. నేను చెప్పేది పూర్తి అయిన తరువాత వాళ్లు మాట్లాడొచ్చు. గత ప్రభుత్వం పదేళ్లలో అనాలోచితంగా ఖర్చులు చేసింది. నేను మళ్లీ చెబుతున్నా. 2014 నుండి 2023 వరకు రూ. 1.81 లక్షల కోట్ల వ్యయంతో 15 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయకట్టు వచ్చింది. అంటే ఒక్కో ఎకరానికి రూ.11 లక్షలు ఖర్చుపెట్టింది. అంటే గతంతో పోలిస్తే ఒక్కో ఎకరానికి దాదాపు 12 రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టడం విస్మయం కలిగిస్తుంది. అదే విధంగా ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులు పూర్తి అయితే రాష్ట్ర మొత్తం నీటిపారుదల సామర్థ్యం 127 లక్షల ఎకరాలకు చేరుతుందని అంచనా ప్రతిపాదనలున్నాయి. మిగిలి ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి 53 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుకి నీరివ్వడానికి రూ.97 వేల కోట్లు అవసరం. ఐదేళ్లలో చెల్లించాల్సిన అప్పులు, వడ్డీలతో కలిసి రాబోయే ఐదేళ్లలో చెల్లించాల్సిన రుణ భారం రూ.77 వేల కోట్లు. మిగిలినవి కూడా పూర్తి చేయాలంటే మొత్తం ప్రాజెక్టులకి చేయవలసిన వ్యయం రూ.1.75 లక్షల కోట్లు. తద్వారా ఒక్క ఎకరానికి నీరివ్వడానికి రూ.3,04 లక్షల ఖర్చవుతుంది. రేట్లలో వచ్చే మార్పుల వల్ల పెరిగే ఖర్చు దీనికి అదనం.

అదే విధంగా ఈ స్లైడ్ ద్వారా భారీ తరహా, మధ్య తరహా, చిన్న తరహా ప్రాజెక్టులకి ఎంత ఖర్చు అయింది, 2014కి ముందు, 2014 తరువాత కాలంలో, స్పష్టంగా తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో కొన్ని Major On-going Projects కి 2014కి ముందు ఎంత ఆయకట్టు, 2014 నుండి 2023 వరకు ఎంత ఆయకట్టు కొత్తగా

సృష్టించబడిందో ఈ స్లైడ్ ద్వారా తెలియజేశాము. ఇందులో Nine Major Projects in Telangana. ఇందులో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైంది. తతిమా ప్రాజెక్టులు అంటే కొక్కారావు దేవాదుల గాని, కల్వకుర్తిగాని, ఏఎంఆర్ SLBC గాని, శ్రీరాం సాగర్, శ్రీరాం సాగర్ ఫ్లడ్ ఫ్లోగాని, బీమాగాని, నెట్టెంపాడు, శ్రీపాద ఎల్లంపల్లి గాని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మొదలైన విషయం నేను మీకు మనవి చేస్తున్నాను.

కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులు. కృష్ణానది పై నిర్మించిన ప్రాజెక్టుల్లో ముఖ్యమైనవి నాగార్జున సాగర్, శ్రీశైలం, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, ఆర్‌డిఎస్, పాలమూరు-రంగారెడ్డి. కృష్ణా నది పై ఉన్న జూరాలకి నాగార్జున సాగర్ డ్యాం నుండి నీరు గ్రావిటీ ద్వారా చేరుతుంది. తుంగభద్ర పై కట్టిన రాజోలిబండ, మూసీ పై ఉన్న మూసీ ప్రాజెక్టు, డిండీ పైన కట్టిన డిండీ ప్రాజెక్టు నుంచి ప్రవాహ మార్గంగానే పాలాలకు చేరుతుంది. మిగతా ప్రాజెక్టులు లిఫ్ట్‌ల పై ఆధారపడ్డాయి. కృష్ణా జలాల పై ఆధారపడిన ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు ముందు నుంచి అన్యాయమే జరిగింది. గడచిన పదేళ్లలో ఈ ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దీంతో దక్షిణ తెలంగాణలోని మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు తీవ్ర అన్యాయం జరిగింది. కృష్ణా నీళ్లలో తెలంగాణకు అన్యాయం జరిగిందనే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైంది. శ్రీశైలం నీళ్లను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా పెన్నా బేసిన్‌లోని రాయలసీమకు తరిలించుకుపోతున్నారనే అప్పుడున్న పది జిల్లాలు ఒక్కటై కొట్లాడాయి.

10.50 ఉ. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీని 11వేల క్యూసెక్కుల నుంచి 44వేల క్యూసెక్కులకు పెంచినప్పుడు ప్రశ్నించిన పార్టీ నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణా ప్రాజెక్టులను గాలికొదిలేశారు. 2020లో పోతిరెడ్డిపాడును 80వేల క్యూసెక్కులకు పెంచటంతోపాటు, పక్కనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణం చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేస్తే ప్రేక్షక పాత్ర పోషించారు. కుండకు గండి కొట్టినట్లుగా శ్రీశైలం రిజర్వాయర్ అట్టడుగున ఉన్న నీటిని కూడా తీసుకెళ్లేందుకు ఏపీ చేసిన ప్రయత్నాలను అడ్డుకోలేదు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ 797 లెవల్‌లో కట్టి మొత్తం శ్రీశైలం ఖాళీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా గత ప్రభుత్వం ఏమి చేయలేదు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్పటి ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయలేదు. అదే సమయంలో జరిగిన అపెక్స్ మీటింగ్‌లో బిజీ షెడ్యూలు ఉందని కారణం చూపెట్టి రాలేకపోతున్నానంటూ, మీటింగ్ వాయిదా వేయాలని అప్పటి ముఖ్యమంత్రి లేఖ రాయటం గత ప్రభుత్వ వైఖరిని బయటపెట్టింది. మహబూబ్‌నగర్‌కు చెందిన రైతు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి స్టే తెచ్చేంత వరకు అప్పటి ప్రభుత్వం నిద్ర నటించింది. గత ప్రభుత్వ నిర్వాకంతో కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ యథేచ్ఛగా తమ ప్రాంతానికి మళ్లించుకుంటోంది. పోతిరెడ్డిపాడు, సంగమేశ్వరం, ముచ్చుమర్రి నుంచి రోజుకు తొమ్మిదిన్నర టిఎంసిల నీటిని ఏపీ ఖాళీ చేస్తోంది. జలాశయం నిండకముందే నీళ్లు తరలించుకుపోయేలా ఈ ప్రాజెక్టులు కట్టుకుంది. శ్రీశైలం నీళ్లను మళ్లించి రాయలసీమను రతనాల సీమగా మార్చడానికి ఆనాటి సీఎం ఏపికి సహకరించడం తెలంగాణ భవిష్యత్తుకు తీరని నష్టం తెచ్చిపెట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటగా పునాది రాయి వేసిన పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద.. అధ్యక్షా, ఈ ఫిగర్‌ను మీరు గమనించాలి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటగా పునాది రాయి వేసిన పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద రూ.27వేల కోట్లు ఖర్చు పెట్టినా, ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు సాగులోకి రాలేదన్న విషయం ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రెండు టిఎంసీల నీటిని లిఫ్ట్ చేసేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టును అకారణంగా ఒక టిఎంసీకి కుదించారు. ఎన్నికల ముందు నార్లాపూర్ పంప్ హౌస్ నుంచి ఒక్క మోటారు మాత్రమే నడిపించి కొన్ని నీళ్లు పోయించారు. అదే విధంగా పాలమూరు-రంగారెడ్డికి ఫౌండేషన్ స్టోన్‌వేసిన తర్వాత డిండి ప్రాజెక్టు పౌండేషన్ వేశారు,

డిండి ప్రాజెక్టు కూడా పెండింగ్ జాబితాలో పడిపోయింది. ఎస్ఎల్బిసి టన్నెల్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు. తెలంగాణ ఉద్యమంలో ఆర్డీఎస్ నీళ్ల సాధన కోసం పాదయాత్ర చేసిన పార్టీ, అధికారంలో ఉన్నప్పుడు ఆర్డీఎస్ ఆధునీకరణను మరిచిపోయింది. దీనిని సప్లిమెంట్ చేయడానికి తుమ్మిళ్ల పేరుతో లిఫ్ట్ పెట్టి ఒక్కమోటారుతో నీళ్లు పోయించి ఆర్భాటం చేశారే తప్ప, ఆ పనులు పూర్తి చేయలేదు. దీంతో ఆర్డీఎస్ ఆయకట్టు ఒక్క ఎకరం కూడా పెరగలేదు.

గత ప్రభుత్వం అనుసరించిన దుర్నీతి కారణంగా ఇప్పుడు శ్రీశైలంపై ఆధారపడ్డ మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల భవిత్యం ప్రమాదంలో పడినట్లయింది. ప్రధానంగా నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు తగ్గిపోతున్నాయి. దీనిపై ఆధారపడ్డ నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టు రైతులు నష్టపోతున్నారు. అదే విధంగా నేను ముందు ఒకసారి చెప్పాను. మళ్లీ ఒకసారి రిపీట్ చేస్తున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్ర భవిష్యత్తుకు చాలా చాలా కీలకవిషయం.. కృష్ణా జలాల నీటి వాటాల్లో అన్యాయం. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన బచావత్ అవార్డు ఎన్ బ్లాక్ 811 టిఎంసీ ఉంటే, గత ప్రభుత్వం కేంద్రం దగ్గర వెళ్లి మాకు 299 టిఎంసీ ఇస్తే చాలు అని చెప్పి లిఖిత పూర్వకంగా ఒప్పుకొని వచ్చారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసీల్లో తెలంగాణకు 299 టిఎంసీలు, ఏపీకి 512 టిఎంసీల పంపిణీకి గత ప్రభుత్వం 2015లో అంగీకరించి, ఆ తర్వాత చాలా సంవత్సరాలు కేంద్రప్రభుత్వం ఒప్పుకున్న విషయం మీ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అప్పుడు అడ్‌హాక్ కేటాయింపులకు అంగీకరించడంతో రాష్ట్రానికి న్యాయపరంగా రావాల్సిన నీటివాటాలు సాధించుకోలేదు. ఏడాదికోసారి నీటి పంపిణీపై రెండు రాష్ట్రాలకు చెందిన సమావేశాలు జరిగినప్పుడల్లా తాత్కాలిక వాటాలకే ఒప్పందం చేసుకున్నారు. అంటే ఏపీకి 512 టిఎంసీలు, తెలంగాణకు 299 టిఎంసీలు ప్రతి సంవత్సరం రిపీట్ చేసుకున్నారు. కృష్ణా బేసిన్‌లో మన తెలంగాణకు పరివాహక శాతం 68శాతం. దీని ప్రకారం కృష్ణాలో మనకు 555 టిఎంసీల నీళ్లు, ఏపీలో కృష్ణా పరివాహక ప్రాంతం 32శాతం మాత్రమే. దామాషా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు 256టిఎంసీలు రావాలి. సహజ జల వనరుల పంపిణీ సూత్రాలు వేటిని పరిగణనలోకి తీసుకున్నా తెలంగాణకు 555 టిఎంసీలు రావాలి. అందుకు భిన్నంగా గత ప్రభుత్వం ఏపీకి ఎక్కువ నీటి వాటాను కట్టబెట్టింది. ఇటీవల ప్రాజెక్టుల పరిధికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి 50:50 శాతం నీటి వాటాలు కేటాయించాలనే షరతు విధించింది. యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేసేదేమంటే, అసలు తెలంగాణకు కృష్ణా నదీ జలాల్లో 68శాతం వాటా రావాలి. 2015నుంచి కొన్ని సంవత్సరాల పాటు మనం 38శాతానికి, 299టిఎంసీలకే ఒప్పుకుని కొన్ని సంవత్సరాల తర్వాత 50:50శాతం వాటాకు వాళ్లు ప్రతిపాదనలు పెట్టారు. ఏనాడూ 68శాతం మాకు కావాలి, మాకు హక్కు ఉందని గత ప్రభుత్వం కేంద్రం ముందు కానీ, ఎక్కడా కానీ స్పష్టం చేయలేదు. కొన్ని అంతర్రాష్ట్ర విషయాలు 2015నుంచి మొదలుపెట్టుకుని నేను ముందు చెప్పినట్లుగా అనేక సంవత్సరాలు ఈ నీటి వాటాలు ఒప్పుకున్నారు. అప్పటి గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి, మొదటి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఇద్దరు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రి.. 21.09.2016 నాడు గతంలో ఉన్న అంటే ఏపీకి 512టిఎంసీలు, తెలంగాణకు 299 టిఎంసీలు గత ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. 06.10.2020నాడు కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన జరిగిన రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అదే సమావేశంలో కేఆర్ఎంబీ, జిఆర్ఎంబీ అధికార పరిధిని కేంద్రప్రభుత్వం నోటిఫై చేస్తుందని నిర్ణయం జరిగింది. 2021 జులై 15న కేంద్రప్రభుత్వం కేఆర్ఎంబీ అధికార పరిధిపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

11.00 ఉ. ఇదే నోటిఫికేషన్ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులు పూర్తి కాగానే వాటి అధికార పరిధిని కెఆర్ఎంబికి అప్పగించాలనే కీలక నిబంధనలు అందులో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం

సవాలు చేయలేదు. ఫలితంగా ఈ నోటిఫికేషన్ అమలులోకి వచ్చింది. దీనికి అనుగుణంగానే కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టును అప్పగించేందుకు అప్పటి ప్రభుత్వం మొగ్గుచూపింది. 2021, అక్టోబరు 21వ తేదీన జరిగిన 15వ కెఆర్ఎంబి మీటింగు 2022, మే 6వ తేదీన జరిగిన 16వ కెఆర్ఎంబి సమావేశాలలో ఆనాడు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా పాల్గొన్న తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్‌కుమార్ గారు, ఈఎన్‌సి మురళీధర్‌రావు గారు ఈ ప్రాజెక్టులు కెఆర్ఎంబికి అప్పజెప్పడానికి సూచనప్రాయంగా అంగీకారం తెలియజేశారు. పోయిన సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెటులో ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ గ్రాంట్ల డిమాండులో డిమాండ్ నెం.33 రాష్ట్ర ప్రభుత్వం సూచనాప్రాయంగా ప్రాజెక్టులు కెఆర్ఎంబికి అప్పజెప్పడానికి ఒప్పుకుంటూ, కెఆర్ఎంబికి రూ.200కోట్ల one time seed money ఇచ్చేందుకు బడ్జెటులో మనీ కేటాయించిన విషయం ఈ సభ దృష్టికి నేను మరోమారు మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు నవంబరు 30వ తారీఖున నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఏ.పి. ప్రభుత్వ సాయుధ పోలీసులను పంపించి అక్రమంగా నీటిని విడుదల చేసుకుంది. ఈ చొరబాటు ఘటనపై గత ప్రభుత్వం పూర్తి నిశ్శబ్దం వహించింది. ఇది నేను మొన్న కూడా మాట్లాడినా మరోసారి రిపీట్ చేస్తున్నాను. మరుసటి రోజు డిసెంబరు 1వ తారీఖున అప్పటి ముఖ్యమంత్రి గారి నీటిపారుదల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ గారు కెఆర్ఎంబి ఛైర్మన్‌కు ఈ సంఘటనపై లేఖ రాశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ లాంటి ఉమ్మడి ప్రాజెక్టుల నియంత్రణకు బోర్డుకి అప్పగించడానికి తెలంగాణ సూత్రపాయంగా అంగీకరించిన విషయాన్ని ఆ లేఖలో స్పష్టం చేశారు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు 'ఫాల్స్... ఫాల్స్' అంటూ నినదించారు)

గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులలో అతి పెద్దది శ్రీరాంసాగర్ ప్రాజెక్టు. ఇప్పటికీ ఈ ప్రాజెక్టు ద్వారానే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్ఆర్ఎస్పి దిగువన రామగుండం సమీపంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు మరో అత్యంత కీలకమైన ప్రాజెక్టు. ఎస్ఆర్ఎస్పిలో అంతర్భాగంగా నిర్మించిన లోయర్ మానేరు డ్యామ్, మిడ్ మానేరు డ్యామ్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తయ్యాయి.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు గారు 'ఫాల్స్... ఫాల్స్' అంటూ నినదించారు)

(అధికార పార్టీ సభ్యులు 'షేమ్... షేమ్' అంటూ నినదించారు)

SRI T. HARISH RAO (Without Mike):– False. అన్నీ పచ్చి అబద్ధాలు. I challenge, I will resign as MLA and get out of this House.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా ఇచ్చిన గోదావరి నీళ్లను..

SRI T. HARISH RAO (Without Mike):– False, he is lying.

SRI N. UTTAM KUMAR REDDY:– I am not yielding.

SRI T. HARISH RAO (Without Mike):– False, he is lying. Point of order మాట్లాడండి.

మిస్టర్ స్పీకర్ :– మంత్రి గారూ, ఒక్కనిమిషం. సీనియర్ శాసన సభ్యులు హరీష్‌రావు గారూ, మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి.

(అంతరాయం)

దయచేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ, తన్నీరు హరీష్‌రావు గారూ మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. సభను డిస్టర్బ్ చేయకండి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– లోయర్ మానేరు డ్యామ్, మిడ్ మానేరు డ్యామ్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు – ఈ

మూడు ప్రాజెక్టుల ద్వారా ఇచ్చిన గోదావరి నీళ్లనే గత ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లుగా ప్రచారం చేసుకుంది.

(అధికార పార్టీ సభ్యులు 'పేమ్... పేమ్' అంటూ నినదించారు)

దేవాదుల ప్రాజెక్టు రెండు దశలు పూర్తి కావడంతోపాటు కొంత ఆయకట్టుకి గత ప్రభుత్వాల హయాంలోనే నీళ్లు అందాయి. గత పదేళ్లలో దేవాదుల ఫేజ్-3 పనులు పూర్తయితే జనగాం ప్రాంతానికి సాగునీరు అందేది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులను సీతారామ ఎత్తిపోతల పేరుతో రీడిజైన్ చేసి రూ.7,000కోట్లు ఖర్చు చేశారు. దీనిక్రింద ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదనే విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గౌరవెల్లి ప్రాజెక్టును అక్కడే కుర్చీ వేసుకొని కూర్చొని పూర్తి చేస్తానని అన్న పెద్దమనిషి పూర్తి చేయలేదనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను.

మహారాష్ట్రనుంచి ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టుకు నీళ్లు రాకుంటే, కాళేశ్వరం నుంచి నీళ్లు రివర్స్ ఎత్తిపోసేందుకు తలపెట్టిన ఎస్ఆర్ఎస్పి పునరుజ్జీవ ప్రాజెక్టు ఫలితం ఇవ్వలేకపోయింది. ఎల్లంపల్లి నుంచి తెచ్చిన నీళ్లను ఎస్ఆర్ఎస్పి కాలువ ద్వారా వివిధ దశలలో లిఫ్ట్ చేసేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రెండింతలు దాటింది. డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్‌లో జరిగిన అనర్థాలు. గోదావరి నుంచి ఏటా సముద్రం వైపు పరుగులు తీస్తున్న నీటిని మెట్ట ప్రాంతాలకు మళ్లించాలనే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞంలో భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును ఆనాటి ప్రభుత్వం తలపెట్టింది. ప్రాణహిత నదిపై ఆదిలాబాద్ జిల్లా తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాలని తలపెట్టారు. వార్ధా, వేన్‌గంగా నదులు కలిసి ప్రాణహిత నదిగా మారే స్థానం ఇది. ఇక్కడి నుంచి 160 టిఎంసి నీటిని ఎత్తిపోయాలని అప్పటి ప్రతిపాదన. ఈ ప్రాజెక్టు డిజైన్ ప్రకారం తుమ్మిడిహట్టి నుండి నీటిని వివిధ దశలలో పంపింగ్ చేస్తూ 600 మీటర్ల ఎత్తున చేవెళ్ల వరకు వివిధ దశల్లో నీటిని లిఫ్ట్ చేయాల్సి ఉండే. 8 ఉమ్మడి జిల్లాల్లో 16,40,000 ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు దారిలో ఉన్న గ్రామాలకు, హైదరాబాద్ తాగు నీటి అవసరాలకు, పారిశ్రామిక అవసరాలకు నీటిని కేటాయించే ప్రణాళిక. ఈ ప్రాజెక్టును రూ.38,500కోట్లతో మొదలుపెట్టగా, గత ప్రభుత్వం రీడిజైన్ పేరుతో దీన్ని కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చి నిర్మాణ వ్యయాన్ని రూ.1,47,000కోట్లకు పెంచిన విషయాన్ని ఈ సభ ద్వారా నేను మరోసారి ప్రజలకు తెలియజేస్తున్నాను.

తుమ్మిడిహట్టి వద్ద పనులు చేయకుండా 100 కిలోమీటర్ల దిగువన మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును మొదలుపెట్టింది. ప్రాజెక్టు సైట్‌ను 100 కిలోమీటర్ల క్రిందికి మార్చినప్పటికీ ప్రాణహితలోకి వచ్చే వరదపైనే ఆధారపడింది. తుమ్మిడిహట్టి నుంచి ఒక స్టేజీలో ఎల్లంపల్లికి నీటిని పంపు చేసే ఆస్కారమున్నా, దానిని పక్కన పెట్టి 3 స్టేజీలలో నీళ్లు ఎత్తిపోయడం, నిర్వహణ పరంగా అది ఆర్థికంగా భారంగా మారింది. కేవలం 21 మీటర్లు మాత్రమే నీటిని ఎత్తిపోస్తే ఎల్లంపల్లికి నీరు చేరడానికి బదులు 3 స్టేజీలలో 50 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్ చేసి తప్పుడు ప్రణాళికలు, ఆలోచనలు చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును అర్థాంతరంగా ఆపేయడంతో నష్టం జరిగింది.

11.10 ఉ. తుమ్మిడిహట్టి నుంచి 4 ప్యాకేజీలలో మైలారం వరకు 71కిలో మీటర్ల గ్రావిటి కాలువ తవ్వి లైనింగ్ చేసి వృధాగా వదిలివేశారు. ఎల్లంపల్లికి ఎగువన నాలుగైదు ప్యాకేజిలలో 56 వేల ఎకరాల ఆయకట్టుకు ప్యాకేజి అందకుండా పోయింది. తుమ్మిడిహట్టి కడితే ఇప్పటికే తవ్విన 2 టీ.ఎం.సిల గ్రావిటి కాలువను ఉపయోగించుకొని ఆసిఫాబాద్, సిర్పూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్, నియోజకవర్గాలకు రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని ఆశపడ్డ రైతులు మోసపోయారు.

అదేవిధంగా వికారాబాదు విషయం కూడా మీరు గమనించాలి. ఇటు రంగారెడ్డి జిల్లాలో 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందకుండా పోయింది. చేవేళ్ల, తాండూరు, పరిగి, వికారాబాదు నియోజకవర్గాల్లోని

ఆయకట్టుని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో చేర్చారు. కానీ ఆ ప్రాజెక్టును 2టీఎంసిల నుండి తగ్గించి ఒక టిఎంసికి కుదించడంతో మొత్తంగా చేవేళ్ల ప్రాంత ఆయకట్టు ప్రమాదంలో పడింది. రీడిజైనింగ్ ఫలితంగా కరెంటు బిల్లు పదిరెట్లు పెరిగింది. 160 టిఎంసీలు ఎత్తి పోస్తే ప్రాణహిత ప్రాజెక్టు కరెంటు బిల్లు వెయ్యి కోట్లు మాత్రమే అవుతుందని అప్పుడు అంచనా వేశారు. ఇప్పుడు CAG Report లోనే కాళేశ్వరం నుండి నీటిని ఎత్తి పోసేందుకు ఒక సంవత్సరానికి 10 వేల కోట్ల రూపాయలు కరెంటు బిల్లు ఖర్చవుతుందని ఉంది. అదిగాక ప్రతి సంవత్సరం ఆర్థికభారం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 15 వేల కోట్ల రూపాయలు. రాష్ట్రానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 25 వేల కోట్ల ఆర్థిక భారం పడబోతుంది. కాబట్టి ఇది గమనించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

కాళేశ్వరం సమీపంలోని మేడిగడ్డ వద్ద గోదావరి నదిపై బ్యారేజీ నిర్మించి అక్కడి నుండి అన్నారం, అక్కడి నుండి సుందిళ్ల మూడు చోట్ల 180 టిఎంసిల నీళ్లను లిఫ్ట్ చేసి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని లిఫ్ట్ చేసి, తెలంగాణలోని 7 ఉమ్మడి జిల్లాలకు సాగునీటిని అందించేందుకు ఈ భారీ ప్రాజెక్టు నిర్మించారు. కాలువలు, సొరంగాలు, లిఫ్టులు, పంప్‌హౌస్‌లు, జలాశయాలు, డిస్ట్రిబ్యూటరీస్ ద్వారా మొత్తం 19 లక్షల 63 ఎకరాలకు సాగునీటిని అందించాలని ప్రతిపాదించారు. రికార్డు వేగంతో కట్టినట్టు అద్భుతమని చెప్పుకున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల పాలిట గుదిబండగా మారింది. ప్లానింగ్‌తోబాటు డిజైనింగ్ లోపంతో ఈ ప్రాజెక్టు అయిదేండ్లలోనే మూలనపడింది. ఇదేమి పట్టించుకోకుండా అదనపు టిఎంసి లిఫ్ట్ చేసేందుకు సిద్ధపడడం గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు అద్దం పట్టింది. గడిచిన ఐదేండ్లలో సుందిళ్లనుండి 162 టిఎంసీల నీళ్లను లిఫ్ట్ చేసి, 51 టీఎంసిల నీటిని గేట్లు ఎత్తి వేసి మళ్లీ సముద్రంలోకి వదిలేశారు. అంటే ప్రతి సంవత్సరం 180 టిఎంసీల నీళ్లు అని చెప్పారు, ఐదేండ్ల పాటు పూర్తిగా లెక్క వేస్తే లిఫ్ట్ చేసింది 162 టిఎంసిలు. 162 టిఎంసిలల్లో మళ్లీ 51టీఎంసిలు వదిలేశారు. దీనితో ఎత్తి పోతలకు ఖర్చు చేసిన నిధులన్నీ గోదావరి జలాల పాలయ్యాయి. మేడిగడ్డ నుండి జలాలు ఎత్తి పోయడంతో ఎగువ నుండి భారీ వరద వస్తే ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ గేట్లు ఎత్తి అప్పటివరకు లిఫ్ట్ చేసిన నీటిని వృధాగా సముద్రంలోకి వదిలేయాల్సి వస్తుంది. ఈ ప్రాజెక్టుకయ్యే కరెంటు బిల్లులు సార్ నేను గతంలో చెప్పాను మళ్లీ చెప్పదల్చుకోలేదు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టుకయ్యే కరెంటు ఖర్చు రూ.10 వేల కోట్లు.

అధ్యక్షా గౌరవ హరీష్ రావు గారు మధ్యలో ఏదో ప్రొటెస్ట్ చేశారు, ఆయనకు ఒక క్లారిఫికేషన్ ఇస్తున్నాను. మిడ్‌మానేరు ప్రాజెక్టు 2007 లో మొదలు పెట్టిన విషయం నేను గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పటి నుండి ప్రాజెక్టుకు పోలీస్ పహారా ఉండేది. అలా ఉండి నిషేధిత ప్రాంతంగానే ఉండిపోయింది. 2022 జులై 14 వ తేదిన గోదావరి వరదల్లో అన్నారం, కన్నెపల్లి పంప్‌హౌస్‌లు నీట మునిగాయి. మోటార్లకు రక్షణగా నిర్మించిన ప్రొటెక్షన్ వాల్ కూలిపోయింది. అప్పుడే భారీ నష్టం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ 2023 అక్టోబర్ 21 న కుంగిపోయింది. దీంతో ఈ ప్రాజెక్టులోని మిగతా బ్యారేజీల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇది మా ఒపీనియన్ కాదు, నేషనల్ డ్యామ్ సేఫ్టి అథారిటీ ఇచ్చిన నివేదిక. ఇది మొత్తం జాతీయ అథారిటీ, ఎక్స్‌పర్ట్ బాడీ. వారు లిఖిత పూర్వకంగా ఇచ్చారు. అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు ఒకే టెక్నాలజీతో కట్టారు. మేడిగడ్డలో జరిగిన నష్టం అన్నారం, సుందిళ్లలో కూడా జరిగే ప్రమాదం ఉందని వారు స్పష్టంగా లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగింది. వైట్‌పేపర్‌లో ఉన్నట్లుగా నేను ఎన్‌డిఎస్‌ఏ రిపోర్టు , విజిలెన్స్ రిపోర్టును మళ్లీ రిపీట్ చేయను. నేను వేరే సబ్జెక్ట్‌కి వెళతాను.

అధ్యక్షా ఏ ప్రాజెక్టు అయినా ఫైనాన్షియల్ వయబిలిటీ, కొంత ఫైనాన్షియల్ డిసిప్లిన్‌తో చేస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. గత ప్రభుత్వం పదేండ్లలో అడ్డగోలుగా అవినీతి, ఫైనాన్షియల్ డిస్‌ప్లిన్ లేక పోవడం ఈ రాష్ట్రానికి పర్మినెంట్‌గా శాపంగా మారబోతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లక్షల కోట్ల అప్పులు ఈ తెలంగాణ ప్రజానీకానికి ఎప్పటికీ గుదిబండగా మారబోతుంది. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

కేటాయింపులు, ఖర్చుల వివరాలు తెలంగాణ ప్రాంతంలో సాగునీటి రంగానికి ఇప్పటి వరకు మొత్తం కేటాయించిన బడ్జెట్ 1.87 లక్షల కోట్లు, ఇందులో తెలంగాణ రాష్ట్రఏర్పాటు వరకు కేటాయించిన సొమ్ము రూ.54 వేల కోట్లు అయితే, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రూ. 1.33 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ బడ్జెట్‌ను ఈ టేబుల్ ద్వారా పూర్తిగా వివరించాము. ఎందుకింత డిఫరెన్స్ అంటే, బడ్జెట్ కేటాయించి సరిగా ఉపయోగించి ఉంటే బాగుండేది. Wasteful, unproductive expenditure and corruption తో అదంతా కూడా లోన్ రూపంలో వచ్చినా అది కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శాపంలా మారింది. సంవత్సరం వారీగా చేసిన ఖర్చుల వివరాలు చూస్తే మొత్తం ఖర్చు పెట్టింది 2 లక్షల 35 వేల కోట్ల రూపాయలు. ఇందులో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఖర్చు పెట్టినది 54 వేల కోట్ల రూపాయలు. తెలంగాణ ఏర్పడిన తరువాత అంటే 01.06.2014 తర్వాత ఖర్చు పెట్టినది రూ.1,81,000 కోట్లు. నేను మళ్లీ రిపీట్ చేస్తాను. రాష్ట్రఏర్పాటుకు ముందు చేసిన వ్యయం రూ.54 వేల కోట్లు. అది కేవలం రాష్ట్రనిధులు, రాష్ట్ర ఖజానా నుండి మాత్రమే ఖర్చు చేయబడింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఖర్చు చేసిన 1 లక్ష 81వెయ్యి కోట్ల రూపాయలల్లో 84వేల కోట్ల రూపాయలు లోన్ ద్వారా, హై కాస్ట్ లోన్ ద్వారా తీసుకొచ్చినట్లు మీ ద్వారా యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

11.20 ఉ. "నీటి పారుదల వివరాలు, ఆర్థిక విశ్లేషణ" - రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు 2014వ సంవత్సరం వరకు రాష్ట్ర బడ్జెటు నుంచి పూర్తిగా నిధులు కేటాయించారు. అయితే 2014వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం వరకు నీటిపారుదల ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెటు నుంచి కేటాయింపులు 100 శాతం నుంచి 47 శాతానికి తగ్గుతూ వచ్చింది. 2014వ సంవత్సరంలో రుణాల శాతం సున్నా ఉంటే, 2023వ సంవత్సరంలో 53 శాతానికి పెరిగిన విషయాన్ని గౌరవ సభాపతి గారికి తెలియజేస్తున్నాను. రాష్ట్రం ఏర్పడిన తరువాత బడ్జెటు కేటాయింపులో నీటిపారుదల శాఖ వాటా 2014వ సంవత్సరం నుంచి 2024 సంవత్సరాలలో తెలంగాణ GSDP నుంచి నీటి పారుదల ప్రాజెక్టులకు పర్సంటేజ్ వాటాలో క్రమంగా తగ్గుతూ వచ్చింది. మీరు గమనించాలి. 2014వ సంవత్సరం నుంచి 2023-24వ సంవత్సరం వరకు GSDPలో ఇరిగేషన్ శాఖకు పర్సంటేజ్ తగ్గుతూ వచ్చింది.

అదే విధంగా లోన్ల విషయాన్ని ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, ఇప్పటివరకు ఈ ప్రభుత్వం బడ్జెటులో కేటాయించింది కాకుండా, రూ.84,000 కోట్లు లోను తీసుకువచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.61,000 కోట్లు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.7,000 కోట్ల రుణం, ఇది కాళేశ్వరం కార్పొరేషన్ కింద. రెండో కార్పొరేషన్- తెలంగాణ స్టేట్ వాటర్ రిసోర్సెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్. దీని ద్వారా ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు, దేవాదుల ప్రాజెక్టుకు, సమ్మక్క సాగర్‌కు, సీతారామ ఎత్తిపోతల పథకానికి, సీతమ్మ సాగర్‌కు రూ.15,000 కోట్ల అప్పు. ఈ రెండు కార్పొరేషన్లు అంటే కెఐపిసిఎల్, టిఎస్‌డబ్ల్యూఆర్‌ఐడిసిఎల్‌ల ద్వారా మొత్తం గత ప్రభుత్వం గడిచిన పదేండ్లలో రూ.84,000 కోట్ల అప్పు తీసుకువచ్చిన విషయాన్ని మనవి చేస్తున్నాను.

సాగునీటి ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వం చేసిన అప్పులు మోయలేని భారంగా మారబోతున్నాయి. ఈ అప్పులు, వడ్డీలు కలిపి రాబోయే 10 సంవత్సరాలలో రాష్ట్రప్రభుత్వం ఒక లక్షా ముప్పై అయిదు వేల కోట్ల రూపాయలు చెల్లించవలసి ఉంటుంది, వీటిలో అసలు రూ.79,000 కోట్లు, వడ్డీ రూ.56,000 కోట్లు. రాబోయే అయిదు సంవత్సరాలలో నీటి పారుదల శాఖ వార్షిక రుణ భారం, అంటే Every year irrigation sector has to repay రూ.16,000 కోట్లు అని చెప్పి నేను మనవి చేస్తున్నాను. నేను ఇంకో అయిదు నిమిషాలలో సమ్మరైజ్ చేసి ముగిస్తాను, నేను సమ్మరైజ్ చేసేటప్పుడు కొన్ని విషయాలు రిపీట్ చేస్తున్నాను, అది తప్పనిసరిగా తెలంగాణలో ప్రజానీకానికి, రైతులందరికీ తెలియాలన్న ఉద్దేశంతో ఈ సమ్మరీలో కొన్ని విషయాలను రిపీట్ చేస్తాను.

తెలంగాణ రాష్ట్రం 2014వ సంవత్సరంలో ఏర్పాటైనప్పటినుంచి సాగు నీటి ప్రాజెక్టులపై అప్పటి ప్రభుత్వం భారీగా ఖర్చు చేసింది. కానీ, వచ్చిన సామాజిక, ఆర్థిక ప్రయోజనానికి పెట్టిన ఖర్చుకి పొంతన లేదు. దీని వల్ల రాష్ట్ర ఖజానాపై తీవ్రమైన భారం పడింది. దీనికి ప్రధాన కారణం సరైన ప్రణాళిక లేకుండా అనేక నీటిపారుదల ప్రాజెక్టులను ఒకేసారి చేపట్టడం వల్ల అవి అసంపూర్తిగా ఉండి చివరి ఆయకట్టు రైతులకు సకాలంలో సాగు నీటిని అందించలేని పరిస్థితి ఏర్పడింది. నేను ముందు చెప్పిన విషయం, సంఖ్యను సభా సభ్యులందరికీ గుర్తు చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ, కేవలం పదిహేను లక్షల ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చింది. అనగా ఎకరాకు సుమారు రూ.11,44,000లు భారీ ఖర్చు అయింది. 2014వ సంవత్సరానికి ముందు తెలంగాణ ప్రాంతంలో నీటిపారుదల ప్రాజెక్టులపై రూ.54,000 కోట్లు ఖర్చు పెట్టి 57 లక్షల ఎకరాల ఆయకట్టు, సాగునీటి వసతి అందించబడింది. మీకు ఒక ఉదాహరణ చెబుతాను, వాళ్లది ఎంత అనాలోచితం, ఎంత without plan. ఇది 2022-23వ సంవత్సరం గత ప్రభుత్వం బడ్జెటులో Just one year back వాళ్లు ప్రవేశపెట్టింది. దీంట్లో ఏమంటారు... 2023-24వ సంవత్సరంలో అంటే ఇప్పుడు పూర్తి కావాలి, 17.21 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టిస్తామని పోయిన బడ్జెటు పుస్తకంలో చెప్పారు. 17.21 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టిస్తామని చెప్పి, వాస్తవంగా సృష్టించింది ఎంత.. వాస్తవంగా 500 ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించారు.

(ఈ దశలో అధికార పార్టీ సభ్యులు పేమ్.. పేమ్ అన్నారు.)

2023-24 వ సంవత్సరంలో 17.21 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించవలసి ఉండగా.. ఇది పోయిన సారి ప్రింటెడ్ బడ్జెటు బుక్ (పుస్తకాన్ని చూపిస్తూ) కేవలం 500 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీటి సామర్థ్యం సృష్టించగలిగారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటివరకు మొత్తం రూ.93,872 కోట్లు ఖర్చు చేసి, కేవలం 98,590 ఎకరాలకు మాత్రమే కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వడం జరిగింది. బ్యారేజీలు, పంపుహౌసులు, సబ్-స్టేషన్లు నిర్మించడం తప్ప, రైతుకు నీరందించాలనే చిత్తశుద్ధి కనిపించలేదు. ఆయకట్టుకు నీరందించేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీలు, కాలువలు నిర్మించాలనే ఆలోచన లేకుండా పనులు జరిగాయి. అంతేకాకుండా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతారామ ఎత్తిపోతల పథకం మరియు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వంటి ఇతర మూలధన వ్యయంతో కూడిన నీటిపారుదల ప్రాజెక్టులపై రూ.36,000 కోట్లు ఖర్చు పెడితే, ఇప్పటివరకు ఒక్క ఎకరానికి కూడా నీరు అందించలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులపై ఖర్చు పెట్టింది రూ.36,000 కోట్లు. కొత్తగా ఆయకట్టు సృష్టించింది సున్నా. రీ-డిజైనింగ్‌తో పాటు కొత్త ప్రాజెక్టుల ప్లానింగ్ లోపాలు, పాత ప్రాజెక్టుల నిర్వహణను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత పదేండ్లలో సాగునీటి ప్రాజెక్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

కడెం ప్రాజెక్టు నిర్వహణను పట్టించుకోకుండా 15వ నెంబరు గేటు కౌంటర్ వెయిట్ కొట్టుకుని పోయింది, ఆ గేటును కిందకు దించే అవకాశం లేకుండా పోయింది. దీంతో నీళ్లను కిందకు వదిలేయాల్సి వచ్చింది. దాని ఫలితంగా ఈ యాసంగిలో ఆ ప్రాజెక్టు కింద 65 వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ఇవ్వాల్సి వచ్చింది. 2019 అక్టోబరులో మూసీ ప్రాజెక్టు గేటు కొట్టుకొని పోయింది. ప్రాజెక్టు ఆపరేషన్‌ను కనీసం పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. అదే ఏడాది డిసెంబరు 31వ తేదీన వనపర్తి జిల్లాలోని సరళా సాగర్ ప్రాజెక్టుకు గండి పడింది. సైఫన్ పద్ధతిలో ఏసియాలోనే నిర్మించిన మొదటి ప్రాజెక్టు ఇదే కాగా ప్రపంచంలో రెండవది. దీని నిర్వహణను పట్టించుకోకపోవడంతో ప్రాజెక్టుకు గండి పడింది. చారిత్రాత్మక ప్రాజక్టుకు గండి పడితే విచారం వ్యక్తం చేయాల్సిన ఆనాటి ప్రభుత్వం, పోతే పోయింది ఇసుక దందాకు పనికి వస్తుందని చులకన చేశారు. సరళా సాగర్

ప్రాజెక్టుకు గండి విచారం వ్యక్తం చేయకపోగా, పోతే పోయింది ఇసుక దందాకు ఉపయోగపడుతుందని గత ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడం చాలా, చాలా బాధాకరమైన విషయం.

11.30 ఉ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి గారి ప్రభుత్వానికిచ్చిన లెగసీ కట్టకుండా ఉన్నవి 28వేల 412 బిల్లులు ఒక్క ఇరిగేషన్ శాఖలోనే ఉన్నాయి. ఆ బిల్లులు పూర్తిగా చెల్లించాలంటే 10వేల 455 కోట్ల రూపాయలు అవుతాయి. ఈ భారీ బకాయిలు చెల్లిస్తే గాని కొత్త పనులు చేపట్టలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నది. రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి 13లక్షల ఎకరాల ఆయకట్టును రూపొందించడానికి 39వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం ఖర్చు చేసింది. 2014 నుంచి 2023 వరకు మూడు రెట్ల కంటే ఎక్కువ, అంటే లక్షా ముప్పై మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, 95వేల ఎకరాలకు మాత్రమే కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకొచ్చారు.

నీటి వాటాల విషయంలో కూడా కొత్త టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ తీసుకురావడానికి వారికి సుమారు పదేండ్లు పట్టింది. అంటే కేంద్ర ప్రభుత్వాన్ని కొత్త టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ నీటి వాటా కేటాయింపు డివిజన్ విషయంలో కూడా చాలా ఆలస్యం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించే పోతిరెడ్డిపాడు విస్తరణ, రాయలసీమ ఎత్తిపోతల పథకాలను అడ్డుకోలేకపోయారు. నిర్మాణంలో ఉన్న రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రోజుకు తొమ్మిది, పది టిఎంసిలు డ్రా చేసుకునే అవకాశముంటుంది. మహబూబ్‌నగర్ జిల్లావాసి ఒకరు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసేవరకు ఆనాటి తెలంగాణ ప్రభుత్వం నిద్ర నటించింది. పర్యావరణ అనుమతులు వచ్చేవరకు పనులు నిలిపేయాలని ఆంధ్రప్రదేశ్‌ను ఎన్‌జిటి ఆదేశించింది.

మరో ముఖ్యమైన విషయమేమంటే ఇప్పటికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాత్రిపూట ఫ్లడ్ లైట్లు పెట్టి పనులు చేస్తున్నదని తెలిసి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ప్రభుత్వం ఎన్‌జిటిలో ధిక్కరణ పిటిషన్ వేసి పనులు ఆగిపోయేలా చూడాలని మా ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 34 టిఎంసిలకు మించి అంటే చెన్నై నీటికి 15 టిఎంసి, శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్‌కి 19 టిఎంసిల కంటే ఎక్కువ మళ్లించకుండా ఆంధ్రప్రదేశ్‌ను కట్టడి చేయలేకపోయారు. గడచిన 5 సంవత్సరాలలో సగటున ఏడాదికి 34 టిఎంసిల నీళ్లు పోవాల్సింది 133 టిఎంసిల నీటిని మళ్లించడం జరిగింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ఎత్తిపోతల పథకం మరియు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పనులు కొనసాగుతున్న ప్రాజెక్టును APRA-2014...చేర్చలేకపోయారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని లెండీ ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులను పూర్తి చేయడానికి ఒప్పించలేకపోయారు. కానీ రాష్ట్రంలో పనులపై 223 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే మహారాష్ట్ర భూభాగంలో ప్రధాన పనులు పూర్తి కానందున జుక్కల్ నియోజకవర్గంలోని రైతులకు 22వేల ఎకరాలకు త్రాగునీరు అందడం లేదు.

మా ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించి ఈ ప్రజెంటేషన్‌ను ముగిస్తానని నేను మనవి చేస్తున్నాను. కొనసాగుతున్న ప్రాజెక్టులను మా ప్రభుత్వం పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నది. తక్కువ వ్యయంతో అవినీతి రహిత ప్రణాళికతో ఎక్కువ ఆయకట్టు తీసుకురావడానికి ప్రాధాన్యం ఇస్తున్నాము. పెండింగులో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, భీమా ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకం, కొడంగల్-నారాయణ్‌పేట్ ఎత్తిపోతల పథకం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, ఏఎమ్ఆర్ ఎస్ఎల్‌బిసి, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, ఇందిరమ్మ వరద కాలువ, మిడ్ మానేరు, కొమరంభీం, దేవాదుల, గౌరవెల్లి వంటి ప్రాజెక్టులను ఫాస్ట్ ట్రాక్‌లో తీసుకొని వీలైనంత తొందరగా పూర్తిచేసే ప్రయత్నం చేస్తున్నాము.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇప్పించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నేను కేంద్ర వాటర్ రిసోర్సెస్ మినిస్టర్ షెకావత్ గారిని రెప్రజెంట్ చేయగా వారు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి AIBP PMKSY స్కీంలో ఫండ్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ విషయంలో మేము ఫాలోఅప్ చేస్తున్న విషయం

గురించి సభకు తెలియజేస్తున్నాను. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. కృష్ణా నదీ జలాలకు సంబంధించి న్యాయపరంగా మన రాష్ట్రానికి రావలసిన నీటి వాటాను సాధించేందుకు చర్యలు తీసుకుంటాము. నిరాదరణకు గురైన కృష్ణా ప్రాజెక్టును పూర్తిచేసి దక్షిణ తెలంగాణ ప్రాంతంలో ఆయకట్టుకు సాగునీటిని అందించి రైతులకు అండగా నిలబడతాము. మా ప్రభుత్వం జవాబుదారీతనం, పారదర్శకతతో పనిచేస్తున్నది. నిర్ణీత లక్ష్యాలను చేరుకునేందుకు చిత్తశుద్ధితో మా ప్రభుత్వం పని చేస్తుంది. ప్రస్తుతం నీటి ప్రాజెక్టుల యొక్కపనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి. అనినీతికి ఆస్కారం లేకుండా సమర్థవంతమైన వినియోగంతో గరిష్టఆయకట్టుకు సాగునీటిని అందించేందుకు తగినన్ని నిధులు కేటాయిస్తేనే లక్ష్యం నెరవేరుతుంది. ఆ దిశగా కార్యాచరణ రూపొందించు కుంటాం, అందుకే ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పనుల స్థితిగతుల ఆధారంగా ప్రాజెక్టులకు సముచితంగా ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు అందించడానికి కట్టుబడి ఉన్నది.

సమ్మర్రెజ్ చేయడానికి ఈ మధ్య కాలంలో కొంత మంది పెద్ద మనుషులు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు వేం రిపేర్ చేయిస్తాం, వేం రిపేర్ చేయిస్తావని అంటున్నారు. చాలా స్పష్టంగా ఈ శాసనసభ ద్వారా ప్రకటిస్తున్నాము. నిన్న రాత్రి నుంచి అన్నారం బ్యారేజీలో కూడా లీకు పెద్దదై పెద్దగా డ్యామేజ్ జరిగే ప్రమాదం స్పష్టంగా కనబడుతున్నది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఆ మూడు బ్యారేజీలను కూడా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి అప్పజెప్పి ఎంక్వైరీ చేయించి వారి ద్వారా వే ఫార్‌వర్డ్‌ను అన్వేషించి ముందుకు పోతామని ప్రకటిస్తున్నాను. అదే విధంగా విజిలెన్స్ ఎంక్వైరీలో తేలిన వాస్తవాలను బట్టి ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోబోతున్నది.

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా – ఈ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం తన నిర్వాకం వల్ల అప్పుల ఊబిలోకి నెట్టేసిందని చెప్పిన విషయం కూడా తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రతి సంవత్సరం 10వేల కోట్ల రూపాయల ఎలక్ట్రిసిటీ బిల్లు, 15వేల కోట్ల రూపాయల ఫైనాన్షియల్ బర్డెన్ ప్రతి సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి మొత్తం 25వేల కోట్ల రూపాయల బర్డెన్ పడబోతున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆ ప్రాజెక్టు ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టుగా ప్రాపగాండ చేసుకున్న విషయం మరోమారు తెలంగాణ ప్రజానీకానికి తెలియజేసి తప్పనిసరిగా ఏ ప్రాజెక్టులైతే త్వరితగతిన పూర్తిచేసి కొత్తగా ఆయకట్టు ఇవ్వగల్గుతామో వాటిని పూర్తి చేసే దిశగా ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది.

11.40 ఉ. బడ్జెట్‌లో ప్రకటించినట్లుగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించే విధంగా మేము ముందుకుపోతామని స్పష్టమైన ప్రకటన చేస్తూ ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కి అవకాశం ఇచ్చినందుకు, మాట్లాడేందుకు నాకు ఇంత సమయం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– దయచేసి సభ్యులు సబ్జెక్ట్‌కు పరిమితమై మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడవలసి ఉన్నందువల్ల సభకు సహకరించి సబ్జెక్ట్‌ను డీవియేట్ కాకుండా మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. ఫ్లోర్ లీడర్స్‌కి 30 నిమిషాల సమయం, ఇతర సభ్యులకు ఒక్కొక్కరికి 5 నిమిషాల సమయం కేటాయిస్తున్నాను. దయచేసి దీనిప్రకారం మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:– అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా, పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి, 40 సంవత్సరాలు రాష్ట్ర, దేశ రాజకీయాలలో తన పాత్రను పోషించిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిది ఈరోజు జన్మదినం. వారికికాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని ఇచ్చి తెలంగాణ పునర్ నిర్మాణంలో వారి పాత్ర పోషించి ఈ

సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఈ సభను సజావుగా నడపడానికి, తెలంగాణ సమాజాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడానికి వారికి పూర్తిస్థాయిలో దేవుడు శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు(సిద్ధిపేట):– అధ్యక్షా, రెండు విషయాలు, మంత్రి గారు దాదాపు గంటా నలభై ఐదు నిమిషాలు ప్రెజెంటేషన్ ఇచ్చారు. అందులో చాలా సత్య దూరమైన విషయాలు చెప్పారు. రన్నింగ్ కామెంట్రీ బంద్ చేసి, దయచేసి కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– నేను మంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు అందుకే మీకు సలహా ఇచ్చాను. మీరు రన్నింగ్ కామెంట్రీ ఆపేస్తే, అక్కడినుండి రన్నింగ్ కామెంట్రీ రాదని చెప్పి మీకు సలహా ఇచ్చాను.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, రెండు, మూడు చోట్ల మంత్రి గారు అబద్ధాలు చెబితే అక్కడ మాత్రం ఫాల్స్ అని నేను మాట్లాడాను otherwise we were silently hearing.

శ్రీ డి. శ్రీధర్ బాబు:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు హరీష్ రావు గారికి తెలుసు. Parliamentary, unparliamentary words ఏమిటో ఆయనకు తెలుసు. వారు ఇంతకుముందు మాట్లాడిన పదాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, we will set the trend.

SRI T. HARISH RAO:- Sir, I stand for correction. Fairly I agree with Sridhar Babu garu. అయితే నేనేది ఏమిటంటే, గౌరవ సభా నాయకులు బయట మాట్లాడుతూ, ఎన్ని గంటలైనా చర్చిద్దాము. మీకు ఎంత సమయమైనా ఇస్తామని స్పష్టంగా సభా నాయకులు చెప్పారు. ఇంతమంచి ముఖ్యమైన అంశం మీద 30 నిమిషాలు మాట్లాడటమంటే అది అయ్యేపని కాదు. I require at least two hours. I request the Hon'ble Speaker to give us at least two hours time. గౌరవనీయులైన నీటిపారుదల శాఖా మంత్రివర్యులైనా, గౌరవనీయులైన ఇతర మంత్రులు, ముఖ్యమంత్రి గారు గానీ ఏదైనా మాట్లాడాలని అనుకుంటే నోట్ చేసుకోవనండి. నాకేదైనా క్లారిటీ ఇవ్వాలనుకుంటే నేను మాట్లాడటం అయిపోయిన తరువాత వారు మాట్లాడితే అది బాగుంటుంది. ఏమౌతుందంటే, ప్రతిసారీ మేము మాట్లాడినప్పుడు సడెన్‌గా వారు లేచి ఏదో ఒక కొత్త విషయాన్ని మామీద చల్లుతారు. నేను దానికి కౌంటర్ ఇచ్చే ప్రయత్నంలో ఏంజరుగుతుందంటే, నా సబ్జెక్ట్ సమయం తగ్గిపోతుంది. సబ్జెక్ట్ మీద మాట్లాడితే ఇబ్బంది లేదు. కానీ, వారు ఏమి చేస్తున్నారంటే, to deviate వారు వేరే టాపిక్‌ను తెస్తున్నారు. I sincerely request ఒకవేళ ఇంటర్‌ఫియర్ అవ్వాలనుకుంటే, సాగునీటిపారుదల శాఖ మంత్రివర్యులు గానీ, ఎల్.ఏ. మినిస్టర్ గారిని ఇంటర్‌ఫియర్ కమ్మనండి. కానీ, ఏ మంత్రి గారైనా, ఏ సభ్యుడైనా లేచి ఇంటర్‌ఫియర్ అయితే, ఏమౌతుందంటే, సబ్జెక్ట్ మీద qualitative discussion జరగడానికి అవకాశం ఉండదు. Sir, through you I sincerely request the Government, please let them not interfere. నా స్పీచ్ అయిపోయే దాకా దయచేసి ఇంటరప్ట్ చేయవద్దని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :– హరీష్ రావు గారు మీరు సీనియర్ సభ్యులు, ఎల్వీ మినిస్టర్‌గా కూడా పని చేశారు. మీరు ఇరిగేషన్ మీద మాట్లాడుతున్నప్పుడు ఇరిగేషన్ మంత్రి గారు, ఎల్వీ మినిస్టర్, సభా నాయకుడికి అవకాశం ఉంటుంది. అది మీకు కూడా తెలుసు.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, అందుకే other than those Members అన్నాను. వారు కాకుండా ఇతరులు వద్దు అన్నాను. నాకు ఈ బుక్ ఇప్పుడే ఇచ్చారు. ఒకవైపు ప్రజెంటేషన్ చూడాలి, ఇంకోవైపు బుక్ చూడాలంటే సమయం సరిపోదు. కానీ, నేను చూసినంత సమయంలో నాలుగు సత్య దూరమైన విషయాలు ఈ బుక్‌లో ఉన్నట్లు నేను గమనించాను. అంటే, ఈ బుక్ అంతా తప్పుల తడకగా, గత ప్రభుత్వం మీద బురద జల్లాలనే ఉద్దేశ్యంతో intentionalగా ఈ బుక్‌ను ఈ సభలో ప్రవేశపెట్టారు. I will prove. ఇంకా చాలా ఉన్నాయి. కానీ, ఒక నాలుగు

ఇమీడియెట్‌గా ప్రూవ్ చేస్తాను. తరువాత ఈ బుక్ అంతా చూసి నేను ప్రెస్‌మీట్‌లో కూడా చెబుతాను. అధ్యక్షా, పాయింట్ నెం.1 – పేజి నెం.16, పేరాగ్రాఫ్ 1. ఇందులో మంత్రిగారు మాట్లాడుతూ, మిడ్ మానేర్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తయ్యాయి అని స్పష్టంగా ఇందులో పేర్కొనడం జరిగింది. కానీ, నిజం ఏమిటంటే మిడ్‌మానేరు ప్రాజెక్ట్ అనేటువంటిది, నేను 2014లో నీటిపారుదల శాఖ పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి మిడ్ మానేర్‌లో జరిగిన Value of works Rs.106 crores. ఆ తరువాత, మేము అధికారంలోకి వచ్చిన తరువాత రూ.775కోట్లు ఖర్చు పెట్టి, మూడేళ్ల తరువాత మిడ్‌మానేర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడం జరిగింది. అంటే, ఇంత పచ్చిగా, సత్య దూరమైనటువంటి విషయాలను మా ప్రభుత్వంలో పూర్తి చేశారని చెప్పారు. This is false No.1. ఇకపోతే రెండవది. ఇందాక నేను అదే ఛాలెంజ్ చేశాను. మిడ్‌మానేరు గానీ సమైక్య రాష్ట్రంలో, మీ కాంగ్రెస్ పాలనలో పూర్తయి ఉంటే నేను ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, మళ్లీ ఈ సభలో అడుగు పెట్టనూ అని కూడా ఛాలెంజ్ చేశాను. అదే సందర్భంలో నేను మిమ్మల్ని మైకు అడిగితే మీరు నాకు ఇవ్వలేదు. కాబట్టి, ఇంత పచ్చి అబద్ధాలు మాట్లాడకూడదు.

పాయింట్ నెం.2. ఖర్చులు వర్సెస్ ఆయకట్టు: దీనిని పరిశీలిస్తే, ఈ బుక్‌లోనే రెండు చోట్ల రెండు రకాలుగా చెప్పారు. అసలు విషయం ఇంకా వేరుగా ఉంది. పేజి నెం.8, టేబుల్ నెంబర్ 2.1లో 2014కు ముందు మొత్తం కలిపి ఏమి చెప్పారంటే 57,79,000ఎకరాలకు నీళ్లు ఇచ్చాము, రూ.54,234కోట్లు ఖర్చు పెట్టామని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఇదే బుక్‌లో పేజి నెంబర్ 37లో 1956 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో నీటిపారుదల ప్రాజెక్టులపై రూ.54,234కోట్లు ఖర్చు పెట్టి 41,76,000ఎకరాలకు నీరందించాము. ఇక్కడేమో 41లక్షలని చెప్పారు, అక్కడేమో 57,79,000ఎకరాలకు నీళ్లందించామని ఒక పుస్తకంలో రెండు డిఫరెంట్ ఫిగర్స్ కోట్ చేసినారు. అయితే, amount was same.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:– అధ్యక్షా, ఇక్కడా కేవలం 2014కి ముందు అన్నాం. Pg. No.8, Table 2.1 లో 57,79,000ఎకరాలు అది నిజాం కంటే ముందు. అలాగే పేజి నెంబర్ 37లో ఫిగర్ 41,76,000ఎకరాలకు అనేది 1956 నుండి 2014 వరకు.

శ్రీ టి. హరీష్ రావు:– మీరు మంచిగా దొరికారు. అక్కడ ఖర్చు రూ. 54,234 కోట్లు పెట్టారు. ఇక్కడ ఖర్చు రూ.54,234కోట్లు పెట్టారు. అంటే, ఇందులో నిజాం కంటే ముందు అయిన ఖర్చు కూడా మీరు లెక్కపెట్టారా? అంటే, ఖర్చు ఒకటే ఫిగర్ పెట్టారు. ఆయకట్టు అక్కడో తీరుగా, ఇక్కడో తీరుగా చూపించారు. ఇది రెండవ తప్పు. వీళ్లు ఏమంటే, ఇప్పటి ప్రభుత్వం ఏదో బాగా ఖర్చు పెట్టింది, ఆయకట్టు తక్కువ వచ్చిందని లెక్కలలో ఒక తప్పుడుగా ప్రజలకు చూపించే ప్రయత్నంలో చేసినటువంటి కుస్తీ ఇది.

11.50 ఉ. ఇక మూడవది రాయలసీమ లిఫ్ట్., పేజీ నెం.11 రాయలసీమ లిఫ్ట్ గురించి ఇందులో ఏం మాట్లాడారంటే నేను చదివి వినిపిస్తాను అధ్యక్షా. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్పటి ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయలేదు. ఇంత స్పష్టంగా ఉంది. ప్రభుత్వం ఒక డాక్యుమెంటు అసెంబ్లీలో పెట్టేటపుడు కొంత .. మొన్న కూడా దీనిమీద చర్చ జరిగింది. అన్నీ ఆధారాలతో సహా నేను ఈ సభలో మాట్లాడాను. అయినా మళ్ళీ ఇక్కడ అదే రాశారు.

అసలు ఈ లిఫ్ట్ జి.ఓ వచ్చింది 05.05.2020 నాడు. ఈ జి.ఓ.రాకముందే పత్రికలలో వచ్చిన వార్త ఆధారంగా 29.01.2020 నాడే మేము కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాం. మే నెల 5వ తారీఖునాడు జి.ఓ వస్తే, మే నెల 12వ తారీఖున అంటే వారం లోపులనే కేంద్ర ప్రభుత్వానికి, కెఆర్ఎంబికి మేము ఫిర్యాదు చేశాం. ఆ లెటర్లు కావాలంటే మీద్వారా సభకు పంపిస్తాను అధ్యక్షా. కానీ మేమసలు ఫిర్యాదే చేయలేదనే ఒక సత్యదూరమైన విషయాన్ని సభ ద్వారా ప్రజలకు చెప్పి తప్పుదోవ పట్టించడం కరెక్టు కాదు.

నాల్గవ విషయం అధ్యక్షా..

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, వారు సభని, యావత్ తెలంగాణ రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. On the Floor of this House నేను ఆన్ రికార్డ్ కోట్ చేస్తున్నాను. ఆనాటి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు, ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అనేక సందర్భాలలో కలిశారు. అనేక సందర్భాలలో ఈ నీటి వాటాల గురించి చర్చించారు. ఈ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి టెండర్లు పిలిచాక మీరు ఢిల్లీకి రండి, అపెక్స్ కౌన్సిల్ కమిటీ మీటింగ్‌కి రమ్మని కేంద్ర ప్రభుత్వం నుంచి పిలుపు వచ్చింది. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ అవాయిడ్ చేయడానికి sorry I stand corrected, అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా చేద్దామని, వీడియో కాన్ఫరెన్సులో అర్ధగంట మీటింగ్ చేసి ఆరోజు కేసిఆర్ గారు అభ్యంతరం చెప్పి ఉంటే టెండరు ప్రక్రియ ఆగిపోయేది. ఆ టెండరు ప్రక్రియ పూర్తై అగ్రిమెంటు అయ్యాక అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కి వెళ్ళారనే విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:- నేను చెప్పిందేంటి, వారు మాట్లాడిందేంటి అధ్యక్షా. ఈ లెటరులో ఈ ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదే చేయలేదు అని మీరు శ్వేతపత్రంలో రాశారు. వైట్‌పేపర్ అంటే ఇది ఫాల్స్ పేపరైపోయింది. ఫిర్యాదు చేశాము మహాప్రభో. 5వ తారీఖు జి.ఓ వస్తే వారంలోపే కేంద్రానికి ఫిర్యాదు చేశాము, గ్రీన్ ట్రిబ్యునల్‌కి వెళ్ళాము, స్టే తెచ్చామని నేను స్పష్టంగా చెప్పాను. అంటే ఇందులో తప్పులతడకగా తయారుచేయడానికి మచ్చుతునకగా ఒక నాలుగు చూపించాను. ఇందులో ఇంకా చాలా తప్పులు తడకలన్నాయి. రేపటికల్లా మొత్తం చదివి దీనిలో ఉన్న తప్పులన్నీ రేపు ప్రెస్ ద్వారా చెబుతాను. Basically this is not a White Paper. This is a false paper. చాలా విషయాలలో కూడా ఈరోజు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చేశారు.

ఇకపోతే అధ్యక్షా ఇందులోనే ఇంకో విషయం చెప్పారు. పేజీ నెం.14. ఇంకా చాలా వున్నాయి కానీ నేను టైం తీసుకోను. నా అసలు సబ్జెక్టు పోతదని I confine to very few things. పేజీ నెం.14లో కెఆర్ఎంబికి అప్పజెప్పాలని కేంద్రప్రభుత్వం జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం సవాలు చేయలేదని చెప్పారు. అధ్యక్షా ఇది Minutes of the Meeting, Krishna River Management Board dt.19.05.2023, 17th Board Meeting -"The Special Chief Secretary I&CAD, Government of Telangana stated that they do not agree for transfer of components of Srisailam and Nagarjuna Sagar and stressed that the matter may be referred to the Apex Council to discuss common assets and to review the Gazette notification No.2842E dt. 15.07.2021." స్పష్టంగా దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాము అని గెజిట్ నోటిఫికేషన్‌ను అపెక్స్ కౌన్సిల్‌కు రిఫర్ చేయాలని ఇందులో చెప్పడం జరిగింది.

గౌరవనీయులైన మంత్రిగారు మళ్ళీ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారేంటంటే .. మొన్న సభలో చాలా చర్చ జరిగింది. నేను ఆధారాలతో సహా సభ ముందు పెట్టాను. కానీ ఒక అబద్ధాన్ని వంద సార్లు మాట్లాడితే అది నిజమైద్ది అనే రీతిలో ఆనాడు ఎన్నికల సందర్భంగా గోబెల్స్ ప్రచారం, ఈరోజు సభలో కూడా గోబెల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చాలా బాధాకరం అధ్యక్షా. కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పజెప్పింది ఎవరు అనేది నేను మినట్స్ ఆఫ్ ద మీటింగ్, వారు మళ్ళీ మళ్ళీ చదివారు కనుక తప్పని పరిస్థితుల్లో నేను కూడా చదవాల్సి వస్తున్నది. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 17.01.2024, Minutes of the Meeting, Central Union Water Resource Ministry రిలీజ్ చేసినటువంటి మినట్స్. ఇందులో మళ్ళీ స్పష్టంగా ఏముందంటే both the states will hand over 15 component outlets of Nagarjuna Sagar Project and Srisailam project to KRMB within one month time period నెలలోపల ఈ ప్రాజెక్టును మీకు అప్పజెప్తామని

ఈ ప్రభుత్వమొచ్చిన తరువాత ఢిల్లీకి పోయి ఒప్పుకుని వచ్చినటువంటి మినట్స్ ఆఫ్ ద మీటింగ్.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– స్పీకర్ సార్, ఈ విషయంలో పదే పదే హరీష్ రావు గారు సభను తప్పుదోవ పట్టించి అసత్యాలు పలుకుతున్నారు. నేను పోయినసారి కూడా చెప్పాను. ఆ మినిట్స్ ఆఫ్ ద మీటింగ్ తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎవరూ సంతకం చేయలేదు. అది కేంద్ర ప్రభుత్వం ఇస్యూ చేస్తే అందులో మీరు మొదటి భాగం చదవండి., తెలంగాణ సెక్రటరీ ఆ విషయాన్ని వ్యతిరేకించారని ఆ మొదటి పేరా చదవండి. అదేవిధంగా దయచేసి మీరు ఈ సభ యొక్క సార్ధకత తగ్గించొద్దు. ఈ ప్రభుత్వం శాసన సభలో ఈ ప్రాజెక్టులు కృష్ణా నదికి అప్పజెప్పమని స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మళ్ళీ మీరు మాట్లాడటం సరికాదు.

శ్రీ టి.హరీష్ రావు:– అధ్యక్షా, శ్వేతపత్రంలో పదిచోట్ల మా ప్రభుత్వం అప్పజెప్పిందని మా మీద బురదజల్లే ప్రయత్నం చేశారు. ఒకవేళ మేము అప్పజెప్పే ఉంటే మీరు ఆ మినట్స్ ఆఫ్ ద మీటింగ్ ప్రొసీడింగ్స్ పై సంతకం పెట్టలేదన్నారు. మినట్స్ ఆఫ్ ద మీటింగ్ మీ సెక్రటరీకి పోలేదా? మీ ఇఎన్‌సికి పోలేదా, ఇది నెం.1. ఇక నెం.2 మినట్స్ ఆఫ్ ద మీటింగ్ గురించి అన్ని పత్రికలలో వచ్చిన తరువాత తెల్లారి మీరు ఖండించాలా? వద్దా. మీరు ఏరోజు ఖండించారు? జనవరి, 18వ తారీఖు నాడు పత్రికలలో వార్తలొస్తే, ప్రధాన ప్రతిపక్షంగా మేమందరం గొంతెత్తి ఈ ప్రాజెక్టులు అప్పజెప్తున్నారు తెలంగాణకు అన్యాయం జరుగుతుందని మేము ప్రశ్నిస్తే జనవరి, 27వ తారీఖు నాడు మీ సెక్రటరీగారు ఢిల్లీకి ఉత్తరం రాశారు. 17వ తారీఖునాడు మీటింగు జరిగితే 10 రోజులు మీరు నిద్రపోయారా? మేము బయటకు వచ్చి , ప్రశ్నించి ప్రాజెక్టులు అప్పజెప్తున్నారని గొంతెత్తుకుని మేము పోరాటానికి బయలుదేరితే 27వ తారీఖునాడు మీరు కేంద్ర ప్రభుత్వానికి ఆ మినట్స్ తప్పు అని ఉత్తరం రాశారు. రాస్తే రాశారు, దీనికి కట్టుబడి ఉన్నారా అంటే అధ్యక్షా, మళ్ళీ ఫిబ్రవరి 1వ తారీఖునాడు మీటింగు జరిగితే అందులో కూడా మళ్ళీ ఒప్పుకుని వచ్చారు. మొన్న నేను వీడియోతో సహా, 1st February minutes.. "When all the outlets are handed over to KRMB, these will be under the control of KRMB and will be manned by staff from both the states in equal proportion. This staff will report to KRMB though their salary and other benefits will be paid by the respective State Governments." అంటే స్పష్టంగా మేము అప్పజెప్తున్నామని రెండవసారి చెప్పారు, బయటకు వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇఎన్‌సిలు మేము అప్పజెప్పాలని నిర్ణయం తీసుకున్నామని చాలా స్పష్టంగా అందులో చెప్పిన విషయాన్ని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

ఇంకో విషయాన్ని కూడా మంత్రిగారు తన శ్వేతపత్రంలో పొరపాటుగా ఏమి చెప్పారంటే గత ప్రభుత్వమే అప్పజెప్పే ప్రయత్నం చేసింది 16వ కెఆర్ఎంబి మీటింగులో అని చెప్పారు. మీ కార్యదర్శి రాహుల్‌బొజ్జా గారు 27.01.2024 నాడు రాసిన లెటరులో "Similar view as stated in para A&B above are expressed in 16th KRMB meeting by Telangana that handing over of the projects can be considered only after finalization of operation protocol. Further in the 17th Board Meeting, Telangana stated that it does not agree to transfer the components and stressed that the matter may be referred to the Apex Council." ఈ విషయాన్ని 16,17 బోర్డు మీటింగులో మా తెలంగాణ గత ప్రభుత్వం వ్యతిరేకించింది అనే విషయాన్ని మీ కార్యదర్శిగారు 27.01.2024 నాడు రాసిన లేఖలో స్పష్టంగా చెపితే, మీరేమో మీ శ్వేతపత్రంలో మేము అప్పజెప్తామని రాశామని మీ శ్వేతపత్రంలో పెట్టి ఈ సభను, ఈ సభద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఇది చాలా దురదృష్టకరం. భవిష్యత్తులో ఇలాంటివి పెట్టకూడదని మీద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా 50–50 రేషియో గురించి కూడా మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.

మీరు ఎందుకు 50-50 అడిగారు, 68 అడగాలి కదా అన్నారు. మీ సెక్రటరీ రాహుల్ బొజ్జా గారు, మీ ప్రభుత్వం, మీరేం రాశారు. మీ ప్రభుత్వం వచ్చినాక పేజీ. నెం.3, పేరాగ్రాఫ్-ఎ " Water sharing between Andhra Pradesh and Telangana shall be in the ratio of 50:50 tillKWDT-II finalization allocations." మీరు కూడా మీ ప్రభుత్వం వచ్చిన తరువాత 50-50 ఇవ్వమని మీరు కూడా ఉత్తరం రాశారు. కానీ మీ స్టేట్‌మెంట్ ఎట్లా ఉందంటే మీరే ఏదో 50-50 ఒప్పుకున్నారని..

12.00 మ. **శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:-** అధ్యక్షా, ఆన్ రికార్డ్ నేను మళ్లీ చెబుతున్నా. మినిట్స్‌లో తెలంగాణ ప్రభుత్వ సెక్రటరీ సంతకం పెట్టలేదు. మా దృష్టికి రాగానే ఈ మినిట్స్ తప్పు, దీనికి కరెక్షన్ చేయండి అని చెప్పడం జరిగింది. తెలంగాణలో ఎన్నికలు జరిగే సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి కార్యదర్శి, ఇరిగేషన్ కార్యదర్శి అయిన స్మితా సబర్వాల్‌గారు కేంద్ర ప్రభుత్వానికి సూచనప్రాయంగా నాగార్జున సాగర్‌ని కేఆర్ఎంబికి అప్పచెప్పడానికి ఒప్పుకున్నట్లుగా వారు రాసిన లెటరే ఇక్కడ ఉంది. మేము ఏనాడూ ఒప్పుకోలేదు, ఒప్పుకోబోము.

శ్రీ జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్):- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు మాట్లాడుతూ నేను శాసన సభకు రాజీనామా చేస్తానన్నారు. నేను కూడా రిజైన్ చేస్తా అధ్యక్షా.

(అంతరాయం)

మా ప్రశ్నకు సమాధానం చెప్పమనండి. వారు సమాధానం దాటవేస్తున్నారు. అశ్వత్థామ హతః అని గట్టిగా మాట్లాడి, కుంజరః అని చిన్నగా చెబితే, అర్థమే మారిపోతుంది. వారి ఛాలెంజ్ దేని పైన? కృష్ణా జలాలకు సంబంధించి మేము అన్నీ సక్రమంగా చేసినాము, మేము తెలంగాణ రైతాంగాన్ని నష్టపరిచే విధంగా చేయలేదు అని మాట్లాడుతున్నారు. సూటిగా సమాధానం చెప్పమని అడుగుతున్నాను. రెండే ప్రశ్నలు. మొన్న కూడా హరీష్‌రావు గారు మాట్లాడుతూ స్మితా సబర్వాల్‌గారు ఇచ్చినటువంటి, in principle, we have agreed to handover the Projects to KRMB అని చెప్పారు. అంటే ఇంకో మాట, మా గౌరవ మంత్రిగారు మాట్లాడుతున్న సందర్భంలో హరీష్‌రావు గారు అడ్డం చెబుతూ, మీరు సగమే చదివారు, మిగతా సగం చదవలేదన్నారు. మిగతా సగం ఏంది అధ్యక్షా?

Process as per protocol అన్నారు. అంటే in principle we have agreed, as the process in protocol.. అప్పటిదాకా మీరు సిఆర్‌పిఎఫ్‌ను పంపండి అని అడగడం జరిగింది. అంటే process in protocol అంటే అర్థం ఏమిటి? హ్యాండోవర్ చేయడానికి ప్రాసెస్.

రెండవది బేసిక్ పాయింటు. మీకు రాష్ట్రవిభజన చట్టంలో స్పష్టంగా, as per Tribunal Award అని చాలా క్లియర్‌గా ఉంది. ట్రిబ్యునల్ అవార్డ్ ఎన్‌బ్లాక్ 811టిఎంసిలు అని ఉంది. అన్నప్పుడు మీకు ఎవరు అధికారమిచ్చారు? మనకు ఎంతనో వాళ్లకు అంతరైట్ ఉంది. సుప్రీం కోర్టుకిపోయినారు. ఎందుకు పోయారు? బచావత్ అవార్డులో 811 అని క్లియర్‌గా ఉంది. మీరు కోర్టుకి పోవలసిన అవసరం లేకుండె. మీరు ఫండమెంటల్ తప్పుచేసి , వారికి హక్కు కల్పించే పద్ధతిలో, circumstantial evidence. మీరు ఆరు సంవత్సరాలు సంతకాలు పెట్టారు. ఏ లెక్క ప్రకారం పెట్టారు, ఎందుకు పెట్టాల్సివచ్చింది? ఇది దాటవేస్తూ, మీరు హ్యాండోవర్ చేశారు అంటున్నారు. ప్రధానంగా సుప్రీం కోర్టులో బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు పైన కర్నాటక రాష్ట్రం కేసు వేసింది. సుప్రీం కోర్టు కూడా ఎన్‌బ్లాక్ అలాట్‌మెంటే, Project-wise utility కి అంగీకరించవద్దు అని స్పష్టంగా చెప్పింది. ఇంత ఉన్నప్పుడు మీరు ఏం కొంప మునిగిందని సంతకాలు పెట్టారు? ఏది జరిగేది అది జరుగుతుండె. బేసిక్ పాయింట్ ఇది.

SRI T.HARISH RAO:- I can definitely answer each and every question of Sri Jupalli Krishna Rao garu. కాని నాకు ప్రాబ్లం ఏమవుతుందంటే నేను పిపిటి మీద మాట్లాడాలా, ఈ మధ్యలో లేచే మంత్రులకు సమాధానం ఇవ్వాల్నా? జూపల్లిగారికి సమాధానం ఇవ్వాలంటే డాక్యుమెంట్లున్నాయి, ఆధారాలున్నాయి. I can answer

every point and every question. అరగంట సమయం పడుతుంది. మాకు మీరు ప్రశ్నలేస్తున్నారు. మంత్రులుగా ఉండి నాకు కొశ్చన్లు వేయబట్టిరి. ఆన్సర్ చేస్తే ఒక బాధ, చెయ్యకపోతే ఒక బాధ. I can answer him, but problem is మీరు నా టైం కట్ చేసి, పిపిటీ మీద మాట్లాడనికి నాకు టైం పోతుంది. అందువల్ల దాని మీద నేను బయట ఆన్సర్ చేస్తా. జూపల్లిగారికి మొన్న నేను ఆన్సరిచ్చాను. బయట ప్రెస్ మీట్‌లో వారు చెప్పిన ప్రతి అంశానికి ఆన్సర్ చేశాను. Now I don't want to lose my time. Now I am comEng to PPT.

ఫస్ట్ ఆ వైట్ పేపర్ ఫాల్స్ అని నాలుగైదు ఆధారాలు మీ ముందు పెట్టాను. అందులో ఉన్న తప్పులు చూపించాను. Now I am coming to the PPT. అయితే బేసిక్లీ అధ్యక్షా, సభలో ఒక మంచి సాంప్రదాయం ఉండాలంటే, ఈ PPT ప్రభుత్వం పెట్టినప్పుడు, ప్రధాన ప్రతిపక్షానికి కూడా ఒక అవకాశం ఇచ్చి ఉంటే, మేము కూడా స్పష్టంగా, రాష్ట్రప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడానికి అవకాశముంటుంది. కాని బేసికల్లీ మాకు అవకాశం లేకపోవడం వల్ల one side of the version మాత్రమే ప్రజలకు పోతా ఉంది, సభ్యులకు పోతా ఉంది. మా వెర్షన్ పోకపోవడమన్నది , మాకు ఈ అవకాశం రాకపోవడం చాలా అన్యాయం, చాలా బాధాకరం, మా ప్రొటెస్ట్‌ను కూడా తెలియజేస్తూ.. అధ్యక్షా, ఉత్తమన్న అంటే మాకు చాలా గౌరవం. I respect him. So ఉత్తమన్న గారు గత మూడు రోజుల నుండి అసెంబ్లీకి రాకుండా, బాగా ప్రిపేరైతే, అద్భుతంగా ప్రిపేరవుతున్నారు, ఈ నీటిపారుదల రంగాన్ని చక్కగా ఆవిష్కరిస్తారని నేను ఆశపడ్డాను. కాని వారి ప్రయత్నం ఎంత సేపూ గత ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నమే ఎక్కువగా కనబడింది, మా మీద బురద చల్లే ప్రయత్నం ఎక్కువగా కనబడింది తప్ప, భవిష్యత్ కార్యాచరణ విషయంలో చివరన ఒక పాసింగ్ రిమార్క్ చెప్పారు తప్ప, ఒక రోడ్ మ్యాప్ ఇవ్వలేకపోయారన్నది నా అభిప్రాయం అధ్యక్షా.

అయితే వారు చెప్పిన దాంట్లో చాలా సేపు మా తప్పిదాలను ఎత్తి చూపడానికి చాలా కష్టపడ్డట్లుగా కనబడింది. నేను ఏమంటున్నానంటే 2004 నుండి 2014 దాకా మీరు కూడా మంత్రిగా ఉన్నారు, శాసన సభ్యుడిగా ఉన్నారు. 2004 నుండి 2014 దాకా జరిగిన తప్పిదాలను కూడా ఈ PPT లో నిజాలు ప్రజల ముందు పెట్టి ఉంటే చాలా బాగుండేది అధ్యక్షా. ఎందుకంటున్నానంటే గతంలో స్టార్ట్ చేసిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ఆరోజు జీ.ఓ. 124 ద్వారా రూ.17,825 కోట్లు వుంజూరు చేశారు. సంవత్సరంన్నర లోపే ఆ జీ.వో.ను మళ్లీ మార్చి జీ.వో. నెంబర్ 238 ద్వారా రూ.38,500 కోట్లకు ప్రాజెక్ట్ కాస్ట్ పెంచారు. ఏమీ పనులు చెయ్యకుండానే రూ.17,825 కోట్ల నుండి రూ.38,500 కోట్లకు పెంచారు, నెంబర్ వన్.

అధ్యక్షా, నెంబర్ టు. ఆరోజు ఒక ప్రాజెక్టుకు నాలుగు చోట్ల, నాలుగు జిల్లాల్లో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు ఈ భారతదేశంలో ఏదన్నా ఉందంటే అది ఒకే ఒక్కటి, ఈ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు. నాలుగు జిల్లాల్లో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగారు జిల్లా జిల్లాకు ఫౌండేషన్ వేసి, నాలుగేళ్లలో మీకు ప్రాణహిత నీళ్లు వస్తా ఉన్నాయి, నాలుగు సంవత్సరాల్లో తెలంగాణ సస్య శ్యామలం అవుతుందని చెప్పి టి.వి.ల్లో అడ్వర్‌టెయిజ్‌మెంట్లు, పేపర్లలో ఫుల్ పేజ్ యాడ్‌లిచ్చారు. కాని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్ల తరువాత ఎంత ఖర్చుపెట్టింది, ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చింది అని ఒక్కసారి మనం పరిశీలిస్తే అధ్యక్షా, 2007–08లో కొబ్బరికాయ కొట్టారు. 2012 నాటికి మనం ఒక్కసారి చూస్తే ఆరోజు ఆ ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ.168 కోట్లు మాత్రమే. అంటే రూ.38,500 కోట్లలో 168 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు, సర్వేల పేరు మీద రూ.1436 కోట్లు బిల్లులు లేపారు. అంటే పని చేసింది తక్కువ, సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరు మీద ఎత్తిన బిల్లులు ఎక్కువ. ఈ విషయాన్ని కూడా గౌరవనీయులైన మంత్రిగారు చెప్పి ఉంటే బాగుండేది.

(అంతరాయం)

I am not yielding Sir. This is not the way. Let me complete.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:– సార్ గౌరవ సభ్యులు హరీష్‌రావు గారిని ఒక్కటే సూటిగా అడుగుతున్నాను. 2005లో శాంక్షన్ చేయబడి బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ టన్నెల్ సొరంగ మార్గానికి, 30 టిఎంసీల నీళ్లు అలాట్‌మెంట్ ఉండి, మేము అన్ని అనుమతులు తెచ్చి, స్టార్ట్ చేస్తే 2013లో అప్పటికి మాన్యువల్ టన్నెల్ పూర్తిచేశాము. ఇంకా మెయిన్ టన్నెల్ నడుస్తున్నది. నడిచే సమయంలో వరదలు వచ్చాయి. 2009లో కొద్దిగా పనులు నిలిచిపోయాయి. ఆ తరువాత మిషన్లు రిపేర్ వచ్చింది. 2013లో ఆయన నల్గొండ ఎన్నికల ప్రచారానికి వచ్చి, ఏం మాట్లాడారు? సూర్యాపేట బహిరంగ సభలో చెప్పిన రెండు మాటలు చెబుతాను. జిల్లాలో ఇద్దరు పొడుగు మంత్రులున్నారు, ఆ సొరంగ మార్గ పనులు జరగడం లేదు, రేపు తెలంగాణ ప్రభుత్వం వస్తుంది. కుర్చీ మేసుకుంటా, ఇక్కడనే కూర్చుంటా, ఇక్కడనే పడుకుంటా అన్నడు. పదేళ్లయింది, పది కిలోమీటర్లు పూర్తి చేయలేదు. నిజంగా అది పూర్తి చేసి ఉంటే, మాకు ఇవ్వాళ గ్రావిటీ ద్వారా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ రాకపోతుండె, పోతిరెడ్డిపాడు కెపాసిటి పెరగకపోతుండె, మా నల్లగొండ జిల్లా ఇవ్వాళ ఎండకపోతుండె. కనీసం తాగునీరు, నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు దొరుకుతుండె.

12.10 మ. వాళ్ల మూలాన సొరంగాన్ని పక్కన పెట్టి..... నీళ్ల ప్రాజెక్టులు డిలే అయింది, ప్రాణహిత డిలే అయింది..

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను సబ్జెక్టు మాట్లాడుతున్నాను. ప్రాణహిత డిలే ఎలా అయింది, ప్రాణహిత గురించి మేము చెప్పాము.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేము ఆరోజు అదే తుమ్మిడిహట్టి దగ్గర మీరు మహారాష్ట్రకు వెళ్లి మీ బంధువు అక్కడ గవర్నరుగా విద్యాసాగర్‌రావుగారు ఉన్నారు. ఆయనను ఒప్పించి అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ, మూడు లిఫ్ట్‌లు పెట్టి ఒకదాని మీద ఒకటి లిఫ్ట్‌లు పైకి తీసుకొచ్చి, మళ్లీ కిందకు వదిలిపెట్టి వాళ్లు కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు :– అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారు, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రిగారు లేక ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారని మీరే చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :– మళ్లీ అలా కాకుండా చూస్తాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):– అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు రాష్ట్రానికి సంబంధించినంత వరకు నీటిపారుదల రంగంలో జరిగిన అవకతవకలు, రెండు నదులపైన ఆనాటి గత ప్రభుత్వాలు, పది సంవత్సరాలు పాలన చేసిన టిఆర్ఎస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులు, ఆ రెండింటిని బేరీజు వేస్తూ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏ నీళ్ల కోసమైతే మనం ఆరాటపడ్డామో ఆ ఆరాటం పూర్తిగా నీళ్లల్లో పోసిన విధంగా నిధులన్నీ అయిపోయిన దృష్టాంతాలను చాలా స్పష్టంగా చక్కగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు ఈరోజు మనకు ప్రజెంటేషన్ ద్వారా చూపించారు. కాళేశ్వరం చూస్తుంటే, అక్కడ పిల్లర్లు నిట్టనిలువునా చీలిపోయి ఉన్నట్లుగా కనిపిస్తున్నది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు వచ్చి మేడిగడ్డ ఒక్కటే కాదు, అన్నారం, సుందిళ్ల పరిస్థితి కూడా ఇట్లాగే ఉండబోతుంది, మీరు తొందరపడి నీళ్లు వదిలేస్తే అవి కూడా పోతాయని చెప్పారు.

(బీఆర్ఎస్ పార్టీ నుంచి అంతరాయం)

వాళ్లు జ్యోతిష్కులు కారండీ. ఎంత స్పష్టంగా మంత్రిగారు ప్రజెంటేషన్ ఇచ్చిన తర్వాత, రాష్ట్రమంతా చూసిన తర్వాత, రూ.94కోట్ల పైబడి ఖర్చు పెట్టి కాళేశ్వరం మొత్తం కుంగిపోతుంటే దేశమంతా చూస్తున్నది. డ్యామ్ సేఫ్టీ అధికారులు వచ్చి చూసి మొత్తం అంతా విశ్లేషించి చెప్పారు. అయినా హరీష్‌రావుగారూ నాకు అర్థం కావడం లేదు, ఇంకా సమర్థించుకోవడం కోసం ఎట్లా ప్రయత్నం చేస్తున్నారండీ? ఇంతకంటే అన్యాయం ఏముంటుంది? నేను వారు చెప్పిన లెక్కలనే చెబుతున్నాను. మేము ఎక్కడ ఖర్చు పెట్టాము. ఏమి చేశామంటున్నారు. 2004లో ప్రభుత్వం జలయజ్ఞం పేరు మీద ఇదే గోదావరి మీద, నేను కృష్ణానదీ జోలికి కూడా పోవడం లేదు. కేవలం గోదావరి నది గురించే చెబుతాను. ఆనాడు

బాబాసాహెబ్ ప్రాణహిత చేవేళ్ల సృజల స్రవంతి ప్రాజెక్టుకు కేవలం రూ.38వేలకోట్లతో, పదహారున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు డిజైన్ చేశారు. ఇప్పుడున్న రాష్ట్రంలో కంబైండ్ జిల్లాలు తీసుకుంటే దాదాపు ఏడు జిల్లాలకు సాగునీటిని ఇచ్చే అవసరాలే కాదు, చివరగా తాగునీటిని కూడా అందులో చేర్చారు. కేవలం తాగునీటిని మాత్రమే కాదు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉండే పరిశ్రమలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాలను కూడా అందులో చేర్చారు. అంటే దాదాపు ఇప్పుడున్న రాష్ట్రంలో పాత ఏడు జిల్లాలు అంటే హైదరాబాద్, ఖమ్మం తీసివేస్తే నల్గొండలో కొంత తీసివేస్తే మొత్తం రాష్ట్రానికి నీళ్లు ఇచ్చే కార్యక్రమం. అందులో తాగునీటిని కూడా ఇంక్లూడ్ చేశారు. అంటే కేవలం రూ.38వేల కోట్లతో అయ్యే ఆ ప్రాజెక్టులో రాష్ట్రం మొత్తానికి సాగునీటిని ఇవ్వడమే కాకుండా, మంచినీళ్లు ఇచ్చే పథకాన్ని కూడా ఇంక్లూడ్ చేశారు. మిషన్ భగీరథపేరు మీద వాళ్లు రూ.50వేల కోట్లు పెట్టారే , దాన్ని కూడా దాంట్లో ఇంక్లూడ్ చేశారు. అంటే అది కూడా కలిపితే ఈ లెక్క ఎంత భయంకరంగా ఉంటుందో ఆలోచించాలి. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు మీద రూ.38వేల కోట్లతో అయ్యేదాన్ని వారి అంచనాల ప్రకారం రమారమి చెబుతాను. వారే అంటున్నారు. ప్రాణహిత చేవెళ్లకు గతంలో పొండేషన్ వేశారు, ఏమి ఖర్చు పెట్టలేదని అంటున్నారు. ఆ చేవెళ్ల కోసం ఆరోజు ఇన్‌చార్జ్ మంత్రిగా శ్రీధర్‌బాబుగారు, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు ఆరోజు మంత్రిగా ఉన్నారు. మనమందరం కలిసి పోరాటం చేసి అక్కడ పొండేషన్ స్టోన్స్ వేయించి చేవేళ్లకు నీళ్లు రావాలని గట్టిగా పోరాటం చేశాము. దాదాపు రూ.10వేల కోట్ల వరకు ఖర్చు పెట్టారు, ఆరోజు మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్నారు, ఎక్కడికిపోయాయని అంటున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఎవరికి ఇచ్చారు? ఏమైనా లీడర్లకు ఇచ్చారా? ఇవ్వలేదు కదా? ఇపిసి కాంట్రాక్ట్ ప్రకారం కాంట్రాక్టర్లకు ఇచ్చారని చెబుతున్నారు. పదేళ్లు వారు అధికారంలో ఉండి ఏమి చేశారు. వాళ్లతో పని చేపించాలి కదా? మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చిన కాంట్రాక్టర్లతో పని చేపించి ఆ ప్రాజెక్టును హ్యాండోవర్ చేసుకోవాలి కదా? రూ.10వేల కోట్లు ఖర్చు పెడితే మిగిలిన బ్యాలెన్స్ అమౌంట్ కేవలం రూ.28వేల కోట్లు మాత్రమే. రూ.28వేల కోట్ల ప్రాజెక్టును వారు ఎంతకు పెంచారంటే లక్షా నలభై ఏడు వేల కోట్ల రూపాయలకు పెంచారు. కేవలం రూ.28వేల కోట్లతో అయ్యే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను, కాళేశ్వరం అని పేరు మార్చి రీడిజైన్ చేసి, లక్షా నలభై ఏడు వేల కోట్ల రూపాయలకు పెంచారు. దీనితోపాటు కిందకు వస్తే రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్.....

(బిఆర్ఎస్ పార్టీ నుంచి అంతరాయం)

రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ కింద నాలుగు లక్షల ఎకరాలకు, బాబాసాహెబ్ ప్రాణహిత చేవేళ్ల సృజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా పదహారున్నర ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు... రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌కి బ్యాలెన్స్ అమౌంట్ ఖర్చు పెట్టాల్సింది కేవలం ఒక వెయ్యి నాలుగు వందల ఇరవై కోట్ల రూపాయలు మాత్రమే. అంటే దాదాపు ఆ ప్రాజెక్టులు పూర్తి చేస్తే సంవత్సరానికి రూ.500కోట్లు ఇచ్చినా మొదటి మూడు సంవత్సరాలల్లోనే అయిపోయేది. అది పూర్తి అయిపోయింటే దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టు ఇది, అందులో 75వేల ఎకరాలు పక్క రాష్ట్రానికి వెళ్లినా, మూడు లక్షల, ఇరవై అయిదు వేల ఎకరాలు ఇక్కడ నికరంగా కేవలం ఒక వెయ్యి నాలుగు వందల ఇరవై కోట్ల రూపాయలతో మన రాష్ట్రానికి ఖమ్మం జిల్లాలో వచ్చేవి. ఈ ప్రాజెక్టుకు కేవలం ఒక వెయ్యి నాలుగు వందల ఇరవై కోట్ల రూపాయలతో, ప్రాణహిత–చేవెళ్ల రూ.28వేల కోట్లు. ఇక దేవాదుల కోసం బ్యాలెన్స్ అమౌంట్ రెండు వేల రెండు వందల ఇరవై ఏడు కోట్లు, ఎస్ఆర్ఎస్పి,స్టేజ్–2 ఎక్స్‌టెన్షన్ కోసం రెండు వందల కోట్లు. మొత్తం కలిపితే గోదావరి నదిపైన ముప్పైరెండు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది కోట్లు. రాజీవ్‌సాగర్, ప్రాణహిత చేవెళ్ల, దేవాదుల ఎస్ఆర్ఎస్పి కలిపితే అయ్యే మొత్తం ఖర్చు ముప్పై రెండు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది కోట్ల రూపాయలు మాత్రమే. సాగులోకి వచ్చే ఆయకట్టు ముప్పై ఒక్క లక్షల ముప్పై వేల ఎకరాలకు సాగునీళ్లు పారేవి. కేవలం ముప్పై రెండు వేల కోట్ల రూపాయలతో ముప్పై

ఒక్క లక్షల మూడు వందల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టులను ఖతం చేసి, రీడిజైన్ అని చెప్పి వారు ఏమి చేశారు? దాన్ని ఒక లక్షా డెబ్భై రెండు వేల కోట్ల రూపాయలకు పెంచారు. కేవలం ముప్పై రెండు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది కోట్లని, ఒక లక్షా డెబ్భై రెండు వేల కోట్ల రూపాయలకు పెంచి ఏమైనా ఆయకట్టుకు నీళ్లు ఇచ్చారా అంటే సున్నా అని ఇప్పుడే మా ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చెప్పారు. కేవలం ముప్పై రెండు వేల కోట్లతో మనం ఖర్చు పెట్టుకుంటే గత దశాబ్ధ కాలంలో మొదటి మూడు సంవత్సరాలల్లోనే సంవత్సరానికి పదివేల కోట్ల లాగా ఖర్చు పెట్టినా, గోదావరి నుంచి తెలంగాణ రాష్ట్రానికి ముప్పై ఒక్క లక్షల ముప్పై వేల ఎకరాలకు నీళ్లు వచ్చే ప్రాజెక్టులను వదిలివేసి రీడిజైన్ చేసి, అది కూడా ఆ రీడిజైన్ ఏంటో చెప్పనా ఇప్పుడే ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు చెబుతున్నారు. ఆ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను మేమే రిపేర్ చేస్తామని కొంతమంది చెబుతున్నారంటున్నారు. అప్పుడు కూడా ఇదే చెప్పారు. ఇక్కడ అధికారపక్షంలో కూర్చొని ప్రజెంటేషన్ ఇచ్చి ఈ రాష్ట్రంలో ఎవరూ అవసరం లేదు, కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నేనే డిజైన్ చేస్తున్నాను, నేనే కట్టిస్తానని చెప్పి డిజైన్ చేసి సభలో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు ఏమైంది? చివరకు ఇందిరమ్మ ఇండ్లు కట్టాలన్నా కూడా ఒక ఆర్కిటెక్ దగ్గరకు పోతాము. ఒక్క లక్ష నలభై ఏడు వేల కోట్లతో కట్టే ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరాన్ని మీరు డిజైన్ చేస్తారా?

12.20 మ. మీరు ఏమైనా ఇంజనీర్లా? ఏమి చదువుకున్నారని. అక్కడున్న ఇంజనీర్లందరినీ వదలేసి మీరు డిజైన్ చేసి రూ.1,47,000కోట్ల బడ్జెట్‌తో ఆ ప్రాజెక్టును కడితే ఏమైంది? ఈరోజు నిట్టనిలువునా పిల్లర్లు పగిలిపోయాయి. అదేమి పనికిరాదని అంటున్నారు. ఆ కాళేశ్వరం సమ్మోహనమంటూ మిగతా ఏదో చెబుతున్నారు. మేడిగడ్డే లేకపోతే కాళేశ్వరం ఏముంది అసలు? అటువంటి ప్రాజెక్టులను మీరు ఆ విధంగా చేసి మళ్లీ మేము రిపేర్ చేస్తాం, మేము రిపేర్ చేస్తామంటే కాళేశ్వరం కూలిపోయినట్లే ఉంటుంది మళ్లీ మీరు రిపేరు మొదలుపెడితే. గోదావరి, కృష్ణా నదుల నుంచి రావలసిన నీళ్లని ఒక చుక్క కూడా తెలంగాణ రాష్ట్రానికి రానివ్వకుండా లక్షల కోట్లు మాత్రం ఈ నీటిపారుదల ప్రాజెక్టుల మీద విపరీతమైన అవినీతి చేసి తిన్నారనేది CAG లెక్కలతో సహా చెబుతున్నది. దీన్ని కూడా వారు ఒప్పుకోకపోతే ఇంకేమి చేస్తాం అధ్యక్షా.

ఇవ్వాళ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు లేచి ప్రజంటేషన్ ఇచ్చి ఏం చెబుతున్నారు, అయ్యా! మీ పుణ్యమా అంటూ ఇదిగో ఇది పగిలిపోయింది, అయ్యా! మీ పుణ్యమా అంటూ కింద ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ పరిస్థితి ఏంది అధ్యక్షా, రూ.1,400కోట్లతో అయ్యే దానిని రీడిజైన్ చేసి ఎంత పెంచారు రూ.23,000కోట్లకు. కేవలం రూ.1,400కోట్లతో అయ్యే ప్రాజెక్టులని రూ.23,000కోట్లకు పెంచి, దాదాపు రూ.7,500కోట్ల నుంచి రూ.8,000కోట్లు ఇప్పటికే ఖర్చు పెట్టి ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అంటే, దశ లేదు, దిక్కు లేదు దానికి. ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇవ్వక పోగా, మీరు రీడిజైన్ చేయడం వల్ల శాశ్వతంగా ఒక శబరి నదిని కోల్పోయాం మనం. ఎవరైనా తెలంగాణ మీద ప్రేమ ఉన్నోడు, ఇంకా నదులు తెచ్చుకోవాలని ఆలోచన చేస్తారు. నీళ్లను ఎక్కువగా తెచ్చుకోవాలని ఆలోచన చేస్తారు. ఆ ఆలోచన వదిలిపెట్టి రాష్ట్రం ఎటు పోయినా పరవాలేదు, నదులు ఎక్కడికీ పోయినా పరవాలేదు, వాటి మీద మాత్రం మనకు డబ్బులు వస్తే చాలు, రీడిజైన్ చేసుకుందాం, డబ్బులు తీసుకుందాం, అవి ఏడనైనా చావని అని మీరు వదిలేశారు. ఇదీ చరిత్ర అధ్యక్షా.

ఇవ్వాళ మా ఉత్తమ్‌కుమార్ గారు చూపించింది ఆయన రాసిన కవిత్వమేమి కాదు కదా. ఉన్న లెక్కలు, అంకెలు, సంఖ్యలే. గతంలో ఉన్న స్టాటిస్టిక్స్‌నే వారు చూపించారు. ఆ చూపించిన దానికి కూడా హరీష్‌రావు గారు లేచి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు అబద్దాలు చెప్పారు, అట్లా చేయలేదు, ఇట్లా చేయలేదంటే ఇప్పుడు చెప్పిన లెక్కలు ఏవేవి కరెక్టు కాదు చెప్పండి? ఏ లెక్కలు కరెక్టు కాదండి? ఏమైనా అంటే మమ్మల్ని దబాయించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, నేను ఇంకొక విషయం కూడా చెబుతున్నాను, ఈ నీళ్ల పరిస్థితి ఇట్లా అయిపోయే, ఒక చుక్కరాలేదాయే, లక్షల కోట్ల నిధులు పోయే, పోనీ కట్టి మళ్లీ వాటిని నడుపడానికి

ఏమైనా సరిగా ఉండేటట్లు చేశారా అంటే.. ఇప్పుడే చెప్పారు, బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును నడపడానికి కరెంటు కోసం అయ్యే ఖర్చు కేవలం రూ.1000కోట్లు అధ్యక్షా, వారు చెప్పిన అంచనాలు, లెక్కల ప్రకారం. ఆ రూ.1000కోట్ల నుంచి ఏమి చేశారు, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లు రాగానే రూ.10,000కోట్లు కట్టాలంటా సంవత్సరానికి. ఎక్కడి నుండి తీసుకొచ్చి కడతాడు? రూ.10,000 కోట్లేంది? కరెంటు ఖర్చేమో రూ.10,000 కోట్లంటా, నడపడానికి ఇంకో రూ.15,000 కోట్లంటా. అంటే సంవత్సరానికి రూ.25,000కోట్లు. ఒక ఎకరానికి నీళ్లయితే రావు గాని, సంవత్సరానికి మాత్రం రూ.25,000 కోట్లు. ఈ భారం ఎవరు మోయాలి అధ్యక్షా? ఇది గుదిబండ కాకపోతే ఏందిది? పోనీ ఆ గుదిబండైనా సరిగా ఉంచారా అంటే, మొత్తం ముక్కలు ముక్కలు చేసి గుదిబండనిచ్చారు. ఇన్ని మోయలేక, వాటిని సరిచేయలేక, ఆ తెచ్చిన అప్పులు కట్టలేక, వాటన్నింటినీ ఏ రకంగా ప్రాజెక్టులు పూర్తి చేసి అందించాలి, ఆయన తలమానుకొని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రప్రజలకు న్యాయం చేయడం కోసం ఉన్న వాస్తవాలన్నీ చెప్పి, వీటిని సరిచేసి ముందుకు పోదామని ఆయన ఒక ప్రయత్నం చేసి ప్రజంటేషన్ ఇస్తే, ఇచ్చిన దగ్గర నుంచి లేచి ఒకటే అబద్దాలు చెబుతా ఉన్నారు. ఇదెక్కడి అబద్ధాలు? కరెక్టు కాదు కదా. హరీష్‌రావు గారికి నేను చెబుతున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ హరీష్‌రావు గారి నుండి అంతరాయం)

ఓకే, అబద్ధం కాదు, సత్యదూరమైనవి. ఆల్‌రైట్ 'అబద్ధం' అనే పదాన్ని నేను విరమించుకుంటాను, సత్యదూరమైనవి. హరీష్‌రావుగారూ, మీ ప్రభుత్వంలో ఆరోజు ఉన్న గవర్నర్ గారు కూడా చూసి కాళేశ్వరం, కాళేశ్వరం అన్నారు. అంటే కాళేశ్వరం గురించి మొత్తం మీకు తెలుసు. దయచేసి నేను రాష్ట్రప్రజలందరికీ చెబుతున్నాను, ఇది ఓన్లీ గోదావరి మీదనే. ఒక్క గోదావరి మీదనే రూ.32,000కోట్లతో అయ్యే దానిని రూ.1,72,000కోట్లు చేశారు. ఇక కృష్ణానది జలాలకు సంబంధించి లెక్కలు మా వెంకన్న దగ్గర కూడా ఉన్నాయి, అవి కూడా చెబుతారు. దయచేసి కాళేశ్వరంలో జరిగిన లోటుపాట్లను, జరిగిన అవినీతిని.. పొరపాటై పోయింది, వాటిని సరిచేసుకుందాం, ఎట్లా చేద్దామో చెప్పండి మీరు అని మీరు రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, ఏదైనా చేయడం కోసం ప్రయత్నం చేయాలి. తప్పుల మీద తప్పులు, తప్పుల మీద తప్పులు చేసి ఇంకా సమర్థించుకోవడం కోసం చేసే కార్యక్రమం కరెక్టు కాదు. దయచేసి తప్పులను ఒప్పుకోమనండీ. ఒప్పుకొని వారు చేసే కార్యక్రమాలకు సహకరించవలసిందిగా కోరుతున్నాను, థాంక్యూ.

శ్రీ టి. హరీష్ రావు :– ఒక రిక్వెస్ట్ సార్, ఇంకెవరైనా మంత్రులు మాట్లాడుతారేమో అందరిది కంప్లీట్ అయిన తర్వాత నాకు ఇవ్వండి సార్. ఇక నాతోని అయితలేదు సార్. ఇప్పుడు నేను ఎవరికి ఆన్సర్ చేయాలి? వైట్ పేపర్ మీద నేను మాట్లాడుతా ఉంటే, మా వెంకన్న లేచి SLBC సంగతి అడిగే. మా కృష్ణారావు సార్ లేచి KRMB మాట్లాడే. మా భట్టన్న లేచి రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ అడిగే. నేను ఈ అన్నకు చెప్పాలా, ఆ అన్నకు చెప్పాలా, వైట్ పేపర్ మీద మాట్లాడాలా? టైమ్ ఇయ్యండి అందరికీ చెబుతా. టైమ్ ఇయ్యండి, రాత్రి 12 అయినా ఒక్కొక్కరికీ సమాధానం చెప్పే సత్తా నాకు ఉన్నది.

(అంతరాయం)

స్పీకర్ సార్, నేను కేవలం వైట్ పేపర్ మీద 8 నిమిషాలు కూడా మాట్లాడలేదు, సబ్జెక్టు అంతా డీవియెట్ అవుతోంది. మళ్లా మా భట్టన్న లేచి వేరే టాపిక్ తెచ్చే. ఇప్పుడు దానికి చెప్పకపోతేనేమో నేను తప్పులో పడతాను, చెబితే టైమ్ పోతుంది. ఏం పంచాయతీ సార్ ఇది? ఇప్పుడు అన్న ధన్‌మని ఏదో మాట్లాడే, ఇప్పుడు దానికి ఆన్సర్ ఇస్తే ఒక బాధ, ఇవ్వకపోతే ఒక బాధ ఉన్నది. గౌరవనీయులు భట్టివిక్రమార్కగారు.. నేను జస్ట్ వన్ మినిట్‌లో కంప్లీట్ చేస్తా, లెంగ్తీ సబ్జెక్టు గాని నేను అందులోకి పోను. వారు ఒక విషయం మాట్లాడుతూ ఇందాక ఏమన్నారంటే, ప్రాణహిత–చేవెళ్లలో రూ.10,000 కోట్లు ఖర్చు పెట్టారు, ఇక రూ.28,000 కోట్లు

పెడితే అయిపోతుండే అనేటట్లుగా ఒక సత్యదూరమైన విషయాన్ని వారు వాట్లాడే ప్రయత్నం చేశారు. విషయమేందంటే, మొత్తం 2007 నుంచి 2014 వరకు ఆరోజు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇదే భట్టన్న గారు క్యాబినెట్ ర్యాంక్‌లో డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు. 4 ఏళ్లలో పూర్తి చేస్తామన్న ప్రాజెక్టు 8 ఏళ్లైనా కనీసం ఒక అనుమతి కూడా తేలేకపోయారంటే అది మీ చేతగానితనం తెలంగాణ పట్ల మీ నిర్లక్ష్యం కాదా ఆరోజు. 8 ఏళ్లలో కనీసం మహారాష్ట్రతో అంతర్‌రాష్ట్ర ఒప్పందం చేయలేదు సిడబ్ల్యుసి నుంచి ఒక అనుమతి తీసుకురాలేదు. అది కూడా మా భట్టన్న గారు ఇంకో తప్పుడు విషయం ఏం చెప్పారంటే రూ.10,000కోట్లు ఖర్చు పెట్టారని చెప్పిండు. వాస్తవంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి పెట్టిన ఖర్చు రూ.6,116కోట్లు, అందులో మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరు మీద ఇచ్చింది రూ.2,328కోట్లైతే, ల్యాండ్ అక్విజిషన్ వర్క్స్ మీద పెట్టింది కేవలం రూ.3,700కోట్లు మాత్రమే. అంటే 4 ఏళ్లలో పూర్తి కావలసిన ప్రాణహిత–చేవెళ్లకు 8 ఏళ్ల తరువాత మీరు పెట్టిన ఖర్చు రూ.3,788కోట్లు. నిజంగా ఇట్లా ఇదే రకంగా ప్రాణహిత జరిగితే మీ ముని మనవళ్లు చూస్తారు ఈ పనిని. అప్పటికీ ప్రాజెక్టు కాస్ట్ ఎంత పెరుగుతుండెనో ఒకసారి ఆలోచించండి. అయితే ఇంకో విషయం...

(అధికార పార్టీ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుండి అంతరాయం)

CAG గురించి కూడా చెబుతనే, అన్నా నా దగ్గర మొత్తం ఉందే వర్రీ కాకుండ్రే. నాకు టైమ్ ఇవ్వురి దండం పెడతా every question I will answer. భట్టన్న గారు ఇంకో మాట అన్నారు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఎవరి జేబుల్లోకి పోయిందని. వాస్తవంగా జరిగింది ఏంటంటే అధ్యక్షా, టెండర్ కండీషన్స్‌లో ఆరోజు 0.5 పర్సంట్ ఉంటే, టెండర్లు అయిపోయిన తర్వాత 3.5 పర్సంట్‌కి పెంచి మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వడాన్ని CAG కూడా గతంలో తప్పు పట్టిన విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. బేసిక్‌లీ ఇక్కడ ఇంకొక విషయం అధ్యక్షా, తుమ్మిడిహట్టిని ఎందుకు మార్చారు అనే విషయాన్ని ఇవ్వాళ పదే పదే మాట్లాడుతున్నారు. నిజానికి ప్రస్తుతం అక్కడ ఉన్నటువంటి తుమ్మల నాగేశ్వర్‌రావు గారు కూడా ఆరోజు మా క్యాబినెట్‌లో ఉన్నారు. అప్పటి ముఖ్యమంత్రి గారు క్యాబినెట్ సబ్‌కమిటీ వేశారు. ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి ఆరోజు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా రీ–ఇంజనీరింగ్ దాంట్లో వారు కూడా ఉన్నారు, ఈటల రాజేందర్ గారు ఉన్నారు, చాలా మంది మంత్రులు అనేకరోజులు మాట్లాడి, మీటింగులు పెట్టిన తరువాత రీ–ఇంజనీరింగ్ యొక్క ఆవశ్యకతను గుర్తించడం జరిగింది. అయితే చాలా ముఖ్యమైన విషయం ఏందంటే, నిజానికి ప్రాణహిత–చేవెళ్లను మేము మార్చాలని అనుకోలేదు. మేము ప్రాణహిత–చేవెళ్లను కొనసాగించాలని అప్పటి ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 7 ఏళ్లైనా వీళ్లు కనీసం అనుమతులు కూడా తేలేకపోయారు అని వెంటనే నేనే నెల రోజుల్లోగా మహారాష్ట్రకు వెళ్లి అక్కడ ప్రభుత్వంతో ప్రాణహితకు అనుమతులు కావాలని సంప్రదింపులు జరిపాం. కాని అక్కడి ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇన్‌ఫ్యాక్ట్, అప్పుడు కేసీఆర్ గారు ఇదే ప్రాణహిత–చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వమని ఉత్తరం రాశారు. అంటే మేము ఏమి అట్లా గుడ్డిగా దీన్ని వ్యతిరేకించలేదు. జూన్ 2వ తేదీనాడు ప్రభుత్వం అధికారంలోకి వస్తే, 7వ తారీఖు అంటే నాలుగు రోజుల్లోనే జూన్ 7, 2014న ప్రాణహిత–చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వమని కేసీఆర్ గారు ఆరోజు ఉత్తరం రాశారు. తర్వాత 06.09.2014వ రోజు ప్రాణహితకు జాతీయ హోదా ఇవ్వండీ అని చెప్పి కేసీఆర్ గారు కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాశారు.

12.30 మ. అధ్యక్షా, ఈ లోపు మేము మహారాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి అనేక సంప్రదింపులు జరిపాము. మీరు 152 మీటర్లకు ఒప్పుకోండి ఇది మాకు చాలా ముఖ్యమని గత ప్రభుత్వం ఎనిమిదేండ్లలో చేయలేక పోయింది కానీ మీరు ఒప్పుకోండని మేము అడిగితే వారు దానికి సమాధానంగా మాకు ఒక లెటర్ ఇచ్చారు. అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చౌహాన్ గారు మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి లెటర్ రాశారు, మీరు అసలు మా అనుమతి లేకుండా ప్రాజెక్టుల మీద ఖర్చులు పెడుతున్నారు, this will be the futile expenditure, ఈ డబ్బంతా కూడా

వృథా కాబోతున్నదని మహారాష్ట్ర చీఫ్ మినిష్టరు మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారికి ఒక లెటర్ రాశారు. మీరు మా అనుమతి లేకుండా మీ ఇష్టం వచ్చినట్లు డబ్బు ఖర్చులు పెడుతున్నారు ఇదంతా unfruitful expenditure అయితది అని రాశారు. అయినా కూడా మీరు ఇదంతా పట్టించుకోకుండా పనులు చేసుకుంటూ పోయారు, అది కూడా ఎలా హెడ్ వదిలేసి తోకలు తవ్వుకుంటూ పోయారు ఎవరైనా ఫస్ట్ హెడ్ చేయాలి, హెడ్ చేశాక కింద పనులు చేయాలి కానీ గత ప్రభుత్వం తల తోక లేకుండా పనులు చేసింది. ప్రాణహిత విషయంలో ఎందుకు రీ ఇంజనీరింగ్ చేయాల్సి వచ్చిందో సెంట్రల్ వాటర్ కమిషన్ ఒక లేఖను తేది.04-03-2015 రాశారు. అందులో ఏమన్నారంటే, "As such the availability of surplus from upstream States as estimated at barrage site may not be reliably available in future. The Project are advised to review the quantum of divertible flows from Pranahita Barrage site considering the overall availability at the location, requirement of environment flows, capacity of pumping storage barrage enroute and command area storage etc." ఈ రకంగా అక్కడ నీళ్లే లేవు .....

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– అధ్యక్షా, హరీష్‌రావు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గురించి ఇంత వివరంగా మాట్లాడుతున్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే మనకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీటి వాటాలలో, ప్రాజెక్టులలో న్యాయం జరగడం లేదనే మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. ఈ రోజు వైట్ పేపర్‌గాని, మన షార్ట్ డిస్కషన్ దేని గురించి అంటే, Short Discussion on Irrigation Sector in Telangana. It is not Short Discussion on Irrigation in Andhra Pradesh.

శ్రీ టి హరీష్ రావు:– అధ్యక్షా, ఉత్తమ్‌కుమార్ అన్న కరెక్టు లైన్ మీదకు వచ్చారు. మొన్న ఒక వారం కింద .....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, హరీష్‌రావు గారు మీరు ఒక్క పర్మిషన్ కూడా తీసుకురాలేదు అని అంటున్నారు. మేము ప్రాణహిత, చేవేళ్ల ప్రాజెక్టులు తల మొదలు పెట్టక తోక మొదలు పెట్టారని అంటున్నారు కాబట్టి నేను వారికొక విషయం గుర్తు చేయదల్చుకున్నాను. నేను గతంలో ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు కూడా చెప్పాను. మహారాష్ట్రముఖ్యమంత్రి లేఖలో ఏమి రాశారంటే మీరు 152 మీటర్ల డిజైన్ చేసుకొని ప్రాణహిత, చేవేళ్ల ప్రాజెక్టులు కడుతున్నారు, మాకు అబ్జెక్షన్స్ ఉన్నాయి మీకు క్లియరెన్స్ ఇవ్వడం లేదు కాబట్టి మీరు కట్టకండి అని అన్నారని హరీష్‌రావు గారే అఫిషియల్‌గా లేఖ చూపిస్తున్నారు. అంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మడిహట్టి దగ్గర 152 మీటర్స్ హైట్‌లో కట్టాలని ఆలోచన చేసి డిజైన్ చేసి ముందుకు పోకపోతే, మహారాష్ట్రముఖ్యమంత్రి ఆ లేఖ రాయరు కదా? It is clear. ఆనాడున్న ప్రభుత్వం, తెలంగాణలో ఉన్న ఎత్తైన ప్రదేశం 152 మీటర్స్ దగ్గర ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును కట్టి, 160 టీఎంసీల నీటిని తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి అతి తక్కువ ఖర్చుతో గ్రావిటితో డిజైన్ చేసి ఇచ్చారు. మీరేమి చేశారు?

ప్రత్యేక రాష్ట్రం వచ్చాక మహారాష్ట్రపోయి వారితో కూర్చోని ఏం మాట్లాడారో గానీ, ఫైనల్‌గా 152 మీటర్స్ ఎత్తున ఉన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు మేము పర్మిషన్ తీసుకొచ్చాం, ఒప్పించాం, 148 మీటర్స్ వారు ఒప్పుకున్నారని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో దిగి పెద్దగా సంబరాలు చేసి అక్కడ కడతామన్నారు, అన్నారా లేదా? ఇది వాస్తవమా కాదా? చివరికి 148 మీటర్స్ కూడా వదిలేసి 100 మీటర్ల కిందకు వచ్చి 100 మీటర్స్ దగ్గర కాళేశ్వరం మొదలు పెట్టి ,అది కేవలం 28 వేల కోట్ల రూపాయల ఖర్చుతో అయ్యే దాన్ని, లక్షా 47 వేల కోట్ల రూపాయలకు పెంచారు. ఇది వాస్తవం, మీరు చెప్పిన లెక్కలే మీరే పర్మిషన్ తెచ్చారా వదిలేసేయండి... వాళ్లు మొదలు పెట్టి మనకు ఎట్టి పరిస్థితులలో నీళ్లు ఇవ్వాలని ఆనాటి ఉమ్మడి ప్రభుత్వం మొదలు పెట్టింది. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందంటే దానిని తీసేసి 100 మీటర్స్‌కు వచ్చి 500మీటర్స్ పైన మల్లన్నసాగర్ వరకు

లిఫ్ట్ చేస్తామని 100 మీటర్స్ నుండి మొదలు పెట్టాం. ఎందుకంటే లిఫ్ట్ చేస్తే డబ్బులు వస్తాయి, మోటార్లు తేవచ్చు, పైపులు తేవచ్చు, ఖర్చు పెట్టుకోవచ్చు, ఇంకా ఏదైనా చేయవచ్చని బీఆర్ఎస్ ప్రభుత్వం వారి ఆలోచన.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిజంగా తెలంగాణ మీద చిత్తశుద్ధి ఉంటే నీళ్లు తీసుకురావాలనే ఉద్దేశమే ఉంటే మీరు మహారాష్ట్రవెళ్లినప్పుడు అక్కడి ముఖ్యమంత్రి గారితో ముంపుకు గురి అయ్యేటటువంటి ప్రాంతాలు కేవలం 3 వేల ఎకరాలలోపే ఉంటాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే, కింద పోలవరం కడుతుంటే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు రెండు లక్షల ఎకరాలు ముంపుకు గురవుతుంటే ఆ రెండు లక్షల ఎకరాలను ఆంధ్రప్రదేశ్‌కు వట్టిగనే గాలికి వదిలేశారు. ఎందుకు వదిలేశారని అడిగితే మీ ప్రభుత్వం ఏమన్నదంటే ప్రధానమంత్రి గారు ఇచ్చేశారు కాబట్టే మేం వదిలేశామని అన్నారు. నేను అడుగుతున్నాను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నా కింది రాష్ట్రం పోలవరం కట్టుకుంటున్నది, మీరు చెపుతున్నారు కాబట్టి రెండు లక్షల ఎకరాలు వదిలేస్తున్నాను, అట్లాగే మేము ప్రాజెక్టు కట్టుకోవడానికి కావలసింది కేవలం మూడువేల ఎకరాలే అది వారికి ఇచ్చినట్టే ఈ మూడు వేల ఎకరాలు మాకివ్వండని ఆరోజే ప్రధాన మంత్రిని అడిగితే, 152 మీటర్స్ దగ్గర కట్టుకునేలా ఆ మూడువేల ఎకరాలకు ప్రధానమంత్రిగారే మహారాష్ట్రాను ఒప్పించి ఆయనే క్లియరెన్స్ ఇప్పించేవాడు. అసలు మీరు ప్రధాన మంత్రిగారిని అడిగారా? కింద ఉన్న రెండు లక్షల ఎకరాలను ఇవ్వడానికి ఒప్పుకుంటారు, కానీ పైన కావలసిన మూడు వేల ఎకరాలు కావాలని మాత్రం అడగరు. ఎందుకంటే మీ బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిజంగా ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన లేదు. 152 మీటర్స్ దగ్గర ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఉండి ఉంటే, మా రెండు లక్షల ఎకరాలు మీరు ప్రధానమంత్రిగా కింది రాష్ట్రానికి ఇస్తున్నారు, మరి మేము ప్రాజెక్టు కట్టుకుంటాము. మాకు కూడా మూడు వేల ఎకరాలు మునిగిపోతుంది ఇదే మాట మహారాష్ట్రకు చెప్పండివారు అది మాకు ఇస్తామని ఒప్పించండి అప్పుడు ఇది మేము ఇస్తాం అని ఒక్క మాట మీరు అని ఉంటే, ఇదే ప్రధాన మంత్రి ఒప్పుకొని ఆ మూడువేల ఎకరాలకు ఒప్పించేవాడు. కేవలం మూడువేల ఎకరాల ముంపు కోసం కిందకు తీసుకొచ్చామని చెప్పారు, 152 మీటర్స్ నుంచి కిందకు ఎక్స్‌క్యూజ్‌గా చూపించి, 100 మీటర్ల దగ్గరకు తీసుకొచ్చి దాన్ని పెంచి, పెంచి మోటార్లు ఎక్కడి నుండో తీసుకొచ్చి, ఆ మోటార్ల మీద కూడా చాలా మంది, రైట్ టు ఇన్‌ఫర్మేషన్ యాక్ట్ ద్వారా తీసుకొని వచ్చి ఆ మీటర్లకు అయిన ఖర్చు ఎంత, సప్లయ్ చేసినదెంత, గవర్నమెంటు ఇచ్చినది ఎంత, మొత్తం లెక్కలతో సహా ఇస్తే కోర్టులో వేసి దాన్ని కూడా తీసుకొని వచ్చి చూపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్ల కోసం తెచ్చుకుంటే మీ బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు రానీయకుండా ఆనీళ్ల పేరు మీద పైపులకు, మోటార్లకు డబ్బులు విపరీతంగా రీలిజ్ చేసి మొత్తం ధనమంతా ధన దాహంతో ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి చుక్క నీళ్లు రాకుండా చేశారు.

నీళ్లు రాలేదు, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు, పోని ఆ ప్రాజెక్టు పనికొస్తుందా అంటే అది పనికి రాకుండా చేశారు. అంతిమంగా ఈ పదేండ్లు ఈ తెలంగాణను ఏవిధంగా బాగు చేయాలో అర్థం కాని భయంకర దుస్థితిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టివేసి ఇంకా వాస్తవాలు చెబుతుంటే తగదునమ్మా అని హరీష్‌రావు గారు లేచి ఇంకా సరిచేసుకునే విధంగా మాట్లాడానికి చూస్తున్నారు. ఇంత కంటే హాస్యాస్పదం ఏమైనా ఉందా? దయచేసి హరీష్‌రావు గారూ, ఇప్పటికైనా ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు చెప్పింది కరెక్టేనని ఒప్పుకొని దాన్ని ఎట్లా సరి చేద్దామనే దాని గురించి సలహాలు, సూచనలిస్తే ఆ విధంగా ముందుకు పోదాం.

12.40 మ. **శ్రీ టి.హరీష్ రావు**:– ఇప్పటికి నేను మాట్లాడింది 10 నిమిషాలే, మంత్రులు మాట్లాడింది మాత్రం గంట. ఇట్లా అయితే ఎట్లా సార్. గంట సేపు డిస్టబ్ చేస్తే నేను ఎట్లా మాట్లాడాలి? నా ఫ్లో దెబ్బతీయాలని ఒక కుట్ర జరుగుతున్నట్లు నాకు అనిపిస్తుంది.

మిస్టర్ స్పీకర్:– వారు ఈ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, అందులోనూ ఆర్థిక శాఖ మంత్రి.

శ్రీ టి.హరీష్ రావు:– గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు సభను తప్పదోవ పట్టించే ప్రయత్నం చేశారు. రెండు విషయాలు through you, I want to clarify, విషయమేమిటంటే మూడు వేల ఎకరాలకు నీళ్లు ఎందుకు ఇవ్వలేదని మంత్రులు అంటున్నారు, మరి ఈ కాంగ్రెస్ పార్టీ గతంలో ఎనిమిది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారు? 2007–14 వరకు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ మూడు చోట్లా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండి, తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు అగ్రిమెంటు కూడా చేయలేదంటే తెలంగాణ ప్రాంతం మీద ఈ కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ప్రేమ ఉందో అర్థమైతలేదా? ఎనిమిదేండ్లు మూడు చోట్ల అధికారంలో ఉండి అగ్రిమెంటు కూడా చేయని వీరు ఇవ్వాళ మమ్మల్ని విమర్శిస్తారా?

రెండవది–ఇది మార్చడానికి మూడు వేల ఎకరాలు కాదు, కేంద్ర ప్రభుత్వం అక్కడ నీళ్లే లేవు, ప్రత్యామ్నాయం చూసుకోండని సెంట్రల్ వాటర్ కమీషన్ ఇచ్చిన సూచన మేరకే మార్చడం జరిగింది. ఇంకొక లేఖలో మీ యొక్క రిజర్వాయర్ల కెపాసిటీ సరిపోదు పెంచుకోండని సిడబ్ల్యూసి సూచిస్తే 14 టిఎంసిల సామర్థ్యం నుంచి 141 టిఎంసిలకు పెంచుకున్నాము. ఇటువంటి కారణాల చేత దాన్ని మనం రీ–ఇంజనీరింగ్ చేసుకోవాల్సి వచ్చింది. Now, I am coming to the subject. ఎందుకంటే ఇంతసేపు వారికి జవాబు ఇవ్వాల్సి వచ్చింది. సవివరంగా చెప్పాలి కానీ, నా సమయం అయిపోతుందని చెప్పడం లేదు.

ఎవరు ఎంత చెప్పినా గౌరవనీయులు ఉత్తమ్ అన్నగారు మొన్న ఎక్కడో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడే చాలా బాగుండేది, గతంలో కంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతనే అన్యాయం జరిగిందనే విధంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మన పరిస్థితి ఏంటి, తెలంగాణలోని 10 జిల్లాల్లో 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలని నాటి ప్లానింగ్ కమిషన్ గుర్తించిందంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మీ పాలన అంత గొప్పగా ఉండేది.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:– వారు నా పేరును తీసుకున్నారు, మళ్లీ అవాస్తవాలు చెబుతూ హౌస్‌ను మిస్‌లీడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కృష్ణా నదీ జలాల ఉపయోగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత ఎక్కువ కృష్ణా నదీ జలాలు దోపిడీకి గురవుతున్నాయి, లెక్కలతో సహా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోతిరెడ్డిపాడు, రాయలసీమ ఎత్తిపోతల పథకం, ముచ్చుమర్రికి ఎట్లా ఎక్కువ నీళ్లు పోతున్నాయనే దాని గురించి నేను ఉదాహరణకు చెప్పాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా నది జలాలకు సంబంధించి తక్కువ దోపిడీ అయింది, ఈ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే ఎక్కువ దోపిడి అయ్యిందని అంకెలతో సహా చెప్పడం జరిగింది.

రెండో విషయం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖలో వంద రెట్లు కరప్షన్ జరిగిందనే విషయాన్ని ఆన్ రికార్డ్ చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

శ్రీ టి.హరీష్ రావు:– అధ్యక్షా, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. మా ప్రభుత్వ హయాంలో ఒకవేళ తప్పులు జరిగితే చర్యలు తీసుకోండి. You have the liberty. ఎవరు వద్దని అంటున్నారు, మీకు ఇష్టం ఉన్న ఎంక్వైరీలు చేయండి, మీరు చర్యలు తీసుకోండి, మేమేమీ అడ్డం లేము కదా. You can do whatever you want. ఆనాటి కాంగ్రెస్ పాలనలో.. ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించిందే కాంగ్రెస్ పార్టీ, ఆ పాలనలో ఇదే ఉత్తమ్ అన్న, భట్టి అన్న, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్న, జూపల్లి గారు వీళ్లంతా మంత్రులుగా ఉన్నారు.

ఆనాటి కాంగ్రెస్ పాలన మీద కలమెత్తని కవి లేడు, గళమెత్తని గాయకుడు లేడు. ఇది ఇవ్వాల్టి పాట కాదు, ఆనాటి కాంగ్రెస్ పాలన మీద గద్దరన్న ఏమన్నాడో ఒకసారి వినిపిస్తాను.

కాంగ్రెస్ పాలనలోరన్నా మనకు కన్నీళ్లే మిగిలాయోరన్న

గోదావరి తల్లి గొళ్లుమని ఏడ్చింది, కృష్ణమ్మ తల్లిరా కన్నీళ్ల రాల్చింది

సింగరేణి తల్లి చిన్నబోయింది, 610 జీ.ఓనేమో జీరో అయ్యింది

అని ఆనాటి కాంగ్రెస్ పాలన మీద ప్రజా యుద్ధ నౌక గద్దరన్న చెప్పిన మాట.

ప్రజాకవి అందెశ్రీ గారు పాడిన పాటను వినిపిస్తాను.

ఉత్తరాన గోదారి ఉప్పొంగి ఉరుకనేమి,
దక్షిణాన కృష్ణమ్మ దర్జాగా పారనేమి,
నీళ్లు లేక నోళ్లు తెరిచిన బీళ్లను చూడు,
మా పల్లెలన్నీ బోసిపోగా తల్లడిల్లుతున్న తల్లీ,
చూడు తెలంగాణ చుక్క నీరు లేనిదానా..
మాగోడు తెలంగాణ బ్రతుకు పాడైనదానా..

అని అందెశ్రీ గారు ఆనాటి కాంగ్రెస్ పాలన మీద రాసిన పాట.

మరో ప్రముఖ కవి జైరాజ్ గారు ఆనాటి కాంగ్రెస్ పాలన గురించి రాసిన పాట

వానమ్మా వానమ్మా ఒక్కసారైనా వచ్చిపోవమ్మా
చేలల్ల నీళ్లు లేవు, చెలకలళ్ల నీళ్లు లేవు
నిన్ను నమ్మిన రైతుల కళ్లల్ల నీళ్లు లేవు

అని చెప్పి ప్రముఖ కవి జైరాజ్ గారు ఆనాటి కాంగ్రెస్ పాలనపై రాసారు. ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో సాగునీటి లభ్యత పెరిగింది, చెరువుల నిండి నీళ్లు వచ్చినాయి, భూగర్భ జలాలు పెరిగాయి, సాగు విస్తీర్ణం పెరిగింది, పంట ఉత్పత్తి పెరిగింది, చేపల ఉత్పత్తి పెరిగింది. ఇది నిజం, రైతుల అనుభవంలో కూడా ఉన్నది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అన్నీ చెబుతాను, ఎందుకు తొందర పడతారు. ఒకప్పుడు మన ప్రాంతంలో వలసలు ఉండేవి. కానీ మా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చెరువులు బాగుచేసి, ప్రాజెక్టులు బాగు చేసి, నీళ్లు ఇచ్చిన తరువాత ఇవ్వాళ వలసలు వాపస్ వచ్చినయి, పక్క రాష్ట్రాల నుంచి కూలీలు నాట్లు వేయడానికి తెలంగాణకు వచ్చే పరిస్థితి ఉందా లేదా అని అడుగుతున్నాను. దక్షిణ భారత ధాన్యాగారంగా దేశంలోని 10 రాష్ట్రాలకు అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను మనం మార్చామా లేదా? కేంద్ర ప్రభుత్వం మేము ఈ వడ్లు కొనలేము అని చేతులెత్తేస్తే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేసేంత పరిస్థితి వచ్చిందంటే ఈ రాష్ట్ర బాగుపడ్డట్టా కాదా అని నేను అడుగుతున్నాను. ఇక్కడే మా జగదీష్ అన్న ఉన్నారు, మేము గతంలో ఎస్సారెస్పీ స్టేజి–IIకు ఒక్కనాడు కూడా చుక్క నీరు పోలేదు, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎస్సారెస్పీ స్టేజి–II కాలువ పనులు పూర్తి చేసి రెండు పంటలకు నీళ్లు ఇచ్చింది నిజామా కాదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, ఈ విషయంలో పదే పదే బీఆర్ఎస్ పార్టీలో ఉన్న పెద్ద మనుషులందరూ అసత్యాలు చెబుతున్నారు. మేము ఎస్సారెస్పీ స్టేజ్–II నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు. నేను మీకు లెక్కలతో సహా చెబుతాను. హరీష్‌రావు గారూ, జోసెఫ్ గోబెల్స్ అనే వ్యక్తి రెండో ప్రపంచ యుద్ధంలో పదే పదే అసత్యాలు చెప్పడంలో ఆయన నిపుణుడు.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు గోబెల్స్ హరీష్‌రావు అని పెట్టుకుంటే బాగుండేదేమో. ఎందుకంటే దయచేసి నేను చెప్పేది సభ్యులంతా జాగ్రత్తగా వినాలి. వాళ్లు చెప్పే ప్రాపగాండాకు ఇన్‌ఫ్లూయన్స్ కావద్దు.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ముఖ్యమంత్రి గారు ఈ ఒక్క మాట వినండి. మేడిగడ్డ బ్యారేజీ కట్టిన తరువాత 180 టిఎంసి అన్నారు. దీనివల్ల ఎస్సారెస్పీ స్టేజ్–II నీళ్లు వచ్చాయని అన్నారు, దీనివల్ల సూర్యాపేటకు నీళ్లు వచ్చాయని అన్నారు. అంతా ఫాల్స్ ప్రాపగాండ మీది, మీకు లెక్కలతో సహా చెబుతాను. Total water lifted from Medigadda ఇది అఫీషియల్ లెక్కలు

ఇరిగేషన్ డిపార్టుమెంటు, పవర్ డిపార్టుమెంట్ కలిసి ఇచ్చిన లెక్కలు. Per year capacity 180 TMC ఉంటే, అయిదేండ్లలో కలిపి మొత్తం water lifted from Medigadda is 163 TMC. ఇది అఫీషియల్ లెక్కలు, as per record. Two months back ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీయే అధికారంలో ఉన్నది. మీ ప్రభుత్వం రాసిన లెక్కలే ఇవి, మొత్తం అయిదేండ్లలో కూడా మేడిగడ్డ నుంచి లిఫ్టు చేసిన వాటర్ 163 టిఎంసి. దాని నుంచి మళ్లీ సముద్రంలోకి వదిలేసిన నీళ్లు 51 టిఎంసి. 121 టిఎంసి మిగిలింది. Water stored in Ranganayaka Sagar is 1 TMC, Mallanna Sagar is 17 TMC, Kondapochamma is 15 TMC. Net water is 75 TMC. ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఇరిగేషన్ శాఖ తయారు చేసిన లెక్కలు. Transmission losses are 10 TMC అంటే అయిదేండ్లపాటు 65 టిఎంసిల నీళ్లను వ్యవసాయానికి ఉపయోగించారు. 1 టిఎంసి నీళ్లను 10 వేల ఎకరాలకు తీసుకుంటే అయిదేండ్లలో ఆరు లక్షల యాభై వేల ఎకరాలు, average five years తీస్తే సంవత్సరానికి లక్షా ముప్పై వేల ఎకరాలు. లక్షా ముప్పై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చి ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఎక్కడ నీళ్లు వచ్చినా కాళేశ్వరం నీళ్లే అంటారు. వర్షం పడ్డా కాళేశ్వరం నీళ్లే అంటారు. ఇవి actual లెక్కలు. నిజంగా పదే పదే బిఆర్ఎస్ నాయకులు వాళ్లు చేసిన దోపిడీని justify చేసుకోడానికి, లక్షల కోట్లు దోపిడీ చేసుకోవడానికి ఎక్కడ నీళ్లు వచ్చినా కాళేశ్వరం నీళ్లే అని చెబుతారు. ఇది వాస్తవం కాదని, ఇరిగేషన్ శాఖ నుంచి బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఇచ్చిన లెక్కలు.

శ్రీ టి.హరీష్ రావు:– ఇన్నిసార్లు డిస్టబ్ చేస్తారా? ఎన్ని అసత్యాలు, ఇప్పుడే ఒక్క నిమిషం కింద మాట్లాడుతూ 50 టిఎంసిలు నదిలోకి వదిలారని చెప్పారు, వారు ఇచ్చిన బుక్ ఇది పేజీ నెం.19, పేరాగ్రాఫ్ 5, వారు చేసే గోబెల్స్‌కు నిజంగా వాళ్లకు అవార్డులు ఇవ్వాలి.

గడిచిన అయిదేండ్లలో కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల నుంచి 162 టిఎంసిలు లిఫ్ట్ చేసి 30 టిఎంసి నీళ్లకు గేట్లు ఎత్తి కిందకు వదిలారని బుక్‌లో ఉంది, ఒక్క నిమిషం కింద ఉత్తమ్ అన్న లేచి 50 టిఎంసిలు వదిలారని అన్నారు, ఎవరివి గోబెల్స్ అని అడుగుతున్నాను.

12.50 మ. అధ్యక్షా, ఒక నిమిషం కింద మంత్రిగారు మాట్లాడుతూ 50 టిఎంసిల నీళ్లు నదిలోకి వదిలారని చెప్పారు. ఇది వారిచ్చిన బుక్కు పేజి నెం.19, పేరాగ్రాఫ్ నెం.5లో గడచిన అయిదు సంవత్సరాలలో కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల 162 టిఎంసిల నీటిని లిఫ్ట్ చేసి 30 టిఎంసిల నీటిని గేట్లు ఎత్తి నదిలోకి వదిలారని చెప్పారు. మా ఉత్తమన్న లేచి 50 టిఎంసిల నీళ్లు వదిలారని చెప్పారు. అంటే ఎవరివి గోబెల్స్ అని అడుగుతున్నాను.

చెప్పాలంటే చాలా ఉన్నది కానీ నేను సింపుల్‌గా చెబుతాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ సేజ్-IIలో నీళ్లు ఎందుకు పారలేదు? కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎందుకు తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు పక్కాగా రెండు పంటలకు నీళ్లు ఎలా పారాయి? ఇది చాలా సింపుల్ ముచ్చట. నిజంగా ఆరోజు అవి కాళేశ్వరం నీళ్లు కాకపోతే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీళ్లు పారాలి కదా? ఆరోజు నీళ్లు ఎందుకు పారలేదు, మా హయాంలో నీళ్లు ఎలా పారాయని అడుగుతున్నాను. అంటే పక్కాగా మేం కాళేశ్వరం నీళ్లు ఇచ్చాము. ఈ విషయం ఇప్పుడు టివిలు చూస్తున్న సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు తెలియదా? ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగునీరు రాలేదెందుకు, కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వచ్చిందెందుకు అని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు హరీష్‌రావు గారికి సబ్జెక్టు పరంగా పూర్తి అవగాహన ఉన్నది. గౌరవ సభ్యులు కొద్దిగా సత్యదూరమైన ప్రస్తావనను తీసుకురావద్దని కోరుతున్నాను. అందుకోసమే ప్రభుత్వపరంగా మా సహచర మంత్రివర్గ సోదరులు కూడా గౌరవసభ్యులు ఎంత సత్యదూరమైన విషయాలు చెబితే అన్ని ఇంటర్వెన్షన్‌లు ఉంటాయి. We have to straighten the records.

గౌరవ సభ్యుల దగ్గర ఫ్యాక్ట్స్ ఉన్నప్పటికీ వారు తిరిగి కావాలని ఉన్న ఫ్యాక్ట్స్‌ను రైట్, లెఫ్ట్ తిప్పుతుంటారు. ఎందుకంటే సబ్జెక్టు పరంగా ఈరోజు మేం చెబుతున్నదేమంటే let's confine to the subject. సబ్జెక్టుకు కన్ఫైన్ అయి ఉంటే ఏం కాదు. కానీ వారు సత్యదూరమైన మాటలు మాట్లాడినప్పుడు ప్రభుత్వపరంగా మా గౌరవ సహచర మంత్రులందరూ ఇంటర్‌వెన్షన్ కావాల్సి వస్తుంది. మీరు ఏదంటే అది మాట్లాడితే మేం వినుకుంటూ ఉండలేం కదా?

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:– అధ్యక్షా, హరీష్‌రావు గారు గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసినప్పటికీ మా దగ్గర ఉన్న బ్రాహ్మణపల్లి, ఉదయసముద్రంలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు 80శాతం పనులు పూర్తయ్యాయి. రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు సాగునీరు వచ్చే ప్రాజెక్టు అని బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి గారిని నేను ఇదే శాసనసభలో వందసార్లు అడిగినా స్పందించలేదు. ఆ తరువాత రాజగోపాల్‌రెడ్డి గారు గత టర్మ్‌లో వారు ఎమ్మెల్యేగా ఉండి ఇదే శాసనసభలో వారు కూడా వందలసార్లు అడిగారు. కేవలం రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు సాగునీరు వస్తుందని చెప్పినా అప్పుడు గత ప్రభుత్వానికి చేతులు రాలేదు. హరీష్‌రావు గారు మాట్లాడేది ఎలా ఉన్నదంటే ఇక్కడికెళ్లి సూర్యాపేటకు సాగునీరు తీసుకెళ్లారంట. పిల్లాయిపల్లి కాలువకు 350 కోట్ల రూపాయలను మంజూరు చేయించి అయిదు ప్యాకేజీలుగా విభజించి అప్పుడున్న అయిదుగురు ఎమ్మెల్యేలు పంచుకుంటే అది ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఈయన గోదావరి నీళ్లు ప్రాణహిత నుంచి సూర్యాపేటకు తీసుకొచ్చిండంటే మేం నమ్మాలి. నల్గొండ జిల్లాకు వెళ్లి అక్కడి ప్రజలను అడుగుదాం.

మీద్వారా బిఆర్ఎస్ పార్టీ సభ్యులను కోరుతున్నాను. గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వారు ఈ సభకు వచ్చి మాట్లాడితే బాగుండేది. [1] ***

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అలా మాట్లాడితే మీరు రికార్డుల్లోకి ఎలా చేస్తారా? ఆ మాటలను రికార్డుల నుంచి తొలగించాలి. మంత్రి గారు ప్రతిరోజు ఏదో ఒకటి అన్‌పార్లమెంటరీ మాట్లాడడం, మీరు ఆ పదాలను రికార్డుల నుంచి తొలగించాలని మేం డిమాండు చేయడం, మీరు వాటిని తొలగించడం జరుగుతున్నది. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడిన మాటలకు ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని అడుగుతున్నాను శాసనసభలో ఆ రకమైన ఆరోపణలు చేయొచ్చా? దయచేసి ఆ వ్యాఖ్యలను వారు ఉపసంహరించుకోవాలి, మీరు రికార్డుల నుంచి తొలగించాలి. దయచేసి మీరు సభ హుందాతనాన్ని పెంచే విధంగా వారు మాట్లాడిన అన్‌పార్లమెంటరీ మాటలను రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– తీసేద్దాం, విత్‌డ్రా చేద్దాం. మీరు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, మంత్రిగారు ఇంత చీప్‌గా మాట్లాడతారా? నేను ఏ సబ్జెక్టు చెబుదామన్నా తాపకొకరు లేచి మాట్లాడుతున్నారు. ఇప్పుడు బ్రాహ్మణవెల్లి గురించి చెబుదామంటే మరలా టైం వేస్టు అవుతుంది.

ఈరోజు గౌరవ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు చాలా విషయాలు చెప్పే ప్రయత్నం చేశారు. నాకు కొంచెం టైం ఇవ్వాలని మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాను. కాళేశ్వరం ఆయకట్టు విషయంలో ఒక సత్యదూరమైన విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవానికి కాళేశ్వరం ద్వారా ఇప్పటివరకు వచ్చిన ఆయకట్టు చూస్తే మా ప్రకారం వాస్తవానికి ఎక్కువ ఉన్నది గాని, ఈ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం చూస్తే 98వేల 570 ఎకరాలు డైరెక్టు ఆయకట్టు వచ్చిందని, 456 చెరువులు కాళేశ్వరం కెనాల్స్ కింద నింపడం ద్వారా 39వేల 146 ఎకరాలకు ఆయకట్టు వచ్చిందని, 2వేల 143 చెరువులు ఎస్సారెస్పీ స్టేజ్-I, II కింద లక్షా అరవై ఏడు వేల ఎకరాలకు సప్లిమెంటేషన్ చేశామని, అదే విధంగా స్టేజ్-I, IIకు కాళేశ్వరం నీళ్లు తక్కువ పడినప్పుడు రెండు తడులకు,

1*** "Expunged as ordered by the Chair"

మూడు తడులకు దాదాపు 17 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఇది ఉపయోగపడిందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా మెదక్ జిల్లాలోని హల్దీ, కూడవెల్లి వాగులోకి కూడా మన చెక్‌డ్యాంలకు, వాటి ద్వారా చెరువులకు నీళ్లు నింపుకోవడం ద్వారా 20వేలా 576 ఎకరాలకు ఆయకట్టు ఇచ్చినట్లుగా మీయొక్క ప్రజెంటేషన్‌లోనే నేను చూసి చదువుతున్నాను. అంటే దాదాపు కాళేశ్వరం మీద కొత్త ఆయకట్టు, స్థిరీకరణకు కలిపి దాదాపు 20 లక్షల ఎకరాల వరకు మేలు జరిగింది. కానీ ఈ ప్రభుత్వం ఎంతసేపు కొత్త ఆయకట్టును మాత్రమే చూపిస్తూ చెరువుల కింద వచ్చిన ఆయకట్టు, చెక్‌డ్యాంల కింద వచ్చిన ఆయకట్టు, స్థిరీకరణ కింద వచ్చిన ఆయకట్టును చూపించకపోవడమనేది కరెక్టు కాదు. ఏ ప్రాజెక్టు చరిత్రనైనా మన రాష్ట్రంలో గాని, దేశంలో గాని చూసినట్లైతే it will take time. ఆయకట్టు విషయంలో రెండు, మూడు ఉదాహరణలు మన రాష్ట్రానికి సంబంధించి చెబుతాను, దేశానికి సంబంధించిన పూర్తి వివరాలు కూడా నా దగ్గర ఉన్నాయి. 1963లో ఎస్సారెస్పీకి ఫౌండేషన్ వేస్తే 1975లో అంటే 11 సంవత్సరాల తరువాత ఎస్సారెస్పీ ప్రాజెక్టు ఇనాగ్యురేట్ అయింది, అందులో ఇచ్చిన ఆయకట్టు ఎంత అంటే 25వేల ఎకరాలు. 11 సంవత్సరాల తరువాత ఎస్సారెస్పీ ప్రాజెక్టును ఇనాగ్యురేట్ చేస్తే ఇచ్చిన ఆయకట్టు కేవలం 25వేల ఎకరాలు మాత్రమే. పూర్తి స్థాయి ఆయకట్టు మొత్తం తొమ్మిదిన్నర లక్షల ఆయకట్టు ఎప్పుడు వచ్చిందంటే 2008–09నాటికి తొమ్మిదిన్నర లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చింది. అంటే ఎస్సారెస్పీ పూర్తి స్థాయి ఆయకట్టును సాధించడానికి ఆనాటి కాంగ్రెస్ పార్టీకి 45 సంవత్సరాల సమయం పట్టిందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

రెండవది నాగార్జునసాగర్ ఇది మీ జిల్లా. 1955లో నెహ్రూ గారు ఫౌండేషన్ వేస్తే 1967లో గౌరవనీయులు ఇందిరాగాంధీ గారు ఇనాగ్యురేషన్ చేశారు. 12 సంవత్సరాల తరువాత ఎడమ కాలువకు ఇచ్చిన ఆయకట్టు 98వేల ఎకరాలు మాత్రమే. నాగార్జునసాగర్ కింద పూర్తి స్థాయి ఆయకట్టు 1974లో వచ్చిందంటే 30 సంవత్సరాల తరువాత నాగార్జునసాగర్ ఎడమ కాలువకు పూర్తి స్థాయిలో నీళ్లు వచ్చిన పరిస్థితి ఉన్నది.

1.00 మ. కల్వకుర్తి ప్రాజెక్ట్‌ది ఒక పెద్ద చరిత్ర. శిలాఫలకాలు వేసుడు ఒకరు, మొక్కలు నాటుడు ఒకరు. 1984లో మొదటి శిలాఫలకం వేస్తే, 1984 నుండి 2014 వరకు, 30 సంవత్సరాల కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పాలనలో కల్వకుర్తికి ఇచ్చిన ఆయకట్టు కేవలం 13,000ఎకరాలు మాత్రమే. కల్వకుర్తిని 30ఏళ్లు కట్టి ఇచ్చింది మాత్రం 13,000 ఎకరాలకు మాత్రమే. కానీ, మా ప్రభుత్వం వచ్చిన తరువాత నేను ఆ గ్రామాల్లో రాత్రి పూట బస చేసి అందులో ఉన్నటువంటి అనేక చిక్కులను తొలగించిన తరువాత బ్రహ్మాండంగా కల్వకుర్తికి ఆయకట్టు పెంచాం. ఆ వివరాలు అన్నీ చెబుతాను.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో భాగంగా దేవాదుల ప్రాజెక్టు వచ్చింది. 2001 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శంఖుస్థాపన చేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలో నుండి దిగిపోయేవరకు, 2014 వరకు దేవాదుల ప్రాజెక్టులో ఇచ్చిన ఆయకట్టు 45,000ఎకరాలు మాత్రమే. దీనిని బట్టి ఏమి అర్థం అయిందంటే, ఎస్ఆర్ఎస్పీలో పూర్తి ఆయకట్టు ఇవ్వడానికి 45 సంవత్సరాలు పట్టింది. నాగార్జున సాగర్‌లో పూర్తి ఆయకట్టుకు నీరందించడానికి 30 ఏళ్లు. 30 ఏళ్ల తరువాత కల్వకుర్తిలో ఇచ్చిన ఆయకట్టు 13,000ఎకరాలు. దేవాదులలో 14 ఏళ్ల తరువాత ఇచ్చిన ఆయకట్టు 45,000 ఎకరాలు. ఇది కాంగ్రెస్ పార్టీ గత పాలకుల చరిత్ర. కానీ, వారు ఈరోజు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

అలాగే, ఈరోజు కాగ్ రిపోర్ట్ మీద కూడా గౌరవ సభ్యులు మాట్లాడారు. కాగ్ నివేదికల మీద కాంగ్రెస్ పార్టీ చర్చ పెడితే నిజంగా వారికి అది సెల్ఫ్‌గోల్. వీలైతే మీరు ఒకరోజు సపరేట్ డిస్కషన్‌కి అవకాశం ఇవ్వండి. తప్పకుండా కాగ్ రిపోర్ట్ మీద మాట్లాడుదాము. నేను ఎక్కువ డిటెల్డ్‌గా పోను, షార్ట్‌గా చెబుతాను. ఎందుకంటే, భట్టన్న మాట్లాడారు, ఉత్తమన్న కూడా తన ప్రజెంటేషన్‌లో పెట్టారు. Briefly, I will explain about CAG. కానీ, డీటేల్డ్ డిస్కషన్ ఒకరోజు పెడితే ఆనాటి

జలయజ్ఞం మీద కాగ్ ఏమి చెప్పింది. ఇవాల్టి కాగ్ రిపోర్ట్ మీద కూడా మాట్లాడుదాము. అధ్యక్షా, నా దగ్గర విడియో పుటేజీ ఉంది, పేపర్ కట్టింగ్స్ కూడా ఉన్నాయి. మూడు, నాలుగు ఉదంతాలు చదివి వినిపిస్తాను. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక కాగ్ రిపోర్ట్ వచ్చింది. చంద్రబాబు అవినీతి మీద ఒక కాగ్ రిపోర్ట్ వస్తే, ఆనాడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఏమన్నారంటే, కాగ్ నివేదిక అశాస్త్రీయం. ఆధునిక, సాంకేతిక అంశాలపై కాగ్‌కు అవగాహన లేదు. అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కాగ్ రిపోర్ట్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 89,000ఎకరాలు అక్రమంగా ఏపిఐఐసి ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు కనీస మార్కెట్ ధర వసూలు చేయకుండా పంచిపెట్టారని కాగ్ ఆరోపించింది. లేపాక్షి, ఎంఆర్, బ్రాహ్మణీ తదితర సంస్థలకు భూమి ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలను తొక్కిపెట్టిందని, తనకు కావాల్సిన వారికి అధికారం అడ్డం పెట్టుకొని వేల ఎకరాలు పంచిందని కాగ్ తేల్చింది. ప్రభుత్వ విధానాలు తప్పు పట్టడానికి కాగ్‌కు అధికారం లేదని, అది ఉండదని ఆరోజు దానిమీద రాజశేఖర్ రెడ్డి గారు శాసనసభలో అన్నారు. తరువాత కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక కాగ్ రిపోర్ట్ వస్తే, కాగ్ నివేదిక ఏమైనా బైబిలా? ఖురానా? భగవత్ గీతనా? అందులో ఉన్నవన్నీ సరైనవని అనుకోవడానికి లేదు అని కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఇదే శాసనసభలో చెప్పడం జరిగింది. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఇదే శాసనసభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. శాసనసభ రికార్డ్ కూడా ఉంది. కావాలంటే, ఆరోజు డిస్‌కషన్ అంతా కూడా నేను చెప్పగలుగుతాను.

అలాగే మన భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారు, he is a great man, learned man, everyone respects him, ఆయన ఏమన్నారో ఒక్కసారి విందాం. కాగ్ రిపోర్ట్ ఢిల్లీలో పార్లమెంట్‌లో పెట్టినప్పుడు యుపిఏ ప్రభుత్వం యొక్క ఆదాయ, వ్యయాలపై ఆనాటి కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాగ్ నివేదిక తప్పుల తడకా, అన్ని ఊహాగానాలు, తప్పుడు అంచనాలని నిండు పార్లమెంట్‌లో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు అన్నారు. బొగ్గు గనుల కేటాయింపులో అవినీతి జరిగిందని కాగ్ చెబితే, అసలు కాగ్ చెప్పిన విషయాలకు ప్రామాణికతనే లేదని మన్మోహన్ సింగ్ గారు పార్లమెంట్‌లో చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:– అధ్యక్షా, మంత్రి గారు కాగ్ ఇచ్చిన నివేదికల మీద గానీ, ఇతర రాజ్యాంగబద్ధ సంస్థలు ఇచ్చిన నివేదికల మీద, గతంలో వివిధ నాయకులు మాట్లాడిన, లేకపోతే ఆనాటి మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు మాట్లాడిన విషయాలన్నింటినీ వారు ఇక్కడ ఉదహరించారు. ఇప్పుడున్నటువంటి కాళేశ్వరం మీద గానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూడా వారు మాట్లాడుతున్నారు. సరే, వారి అభిప్రాయాలు వారు చెబుతున్నారు. వారి అభిప్రాయాన్ని విభేదించే హక్కు మాకు ఉన్నది. వారి అభిప్రాయం చెప్పుకునే హక్కు వారికి ఉన్నది, నాకేమి అభ్యంతరం లేదు.

అయితే, అధ్యక్షా, తమరి ద్వారా తెలంగాణ సమాజానికి అత్యంత కీలకమైన అంశాన్ని తెలియజేయదలచుకున్నాను. ఇతరులు ఎవరో చెప్పిందో, మనం చేపట్టిన చర్యలు లేదా పనుల మీద ఇతరులు ఇచ్చే నివేదికను మనం ఆమోదించవచ్చు, తిరస్కరించవచ్చు, భిన్నాభిప్రాయం చెప్పడానికి కూడా అవకాశం ఉంది. కానీ, మనమే ఒక ఆలోచనతో, కొంతమంది అధికారులైన group of engineers ను కూర్చోబెట్టి నా ఆలోచన ఇది, నేను ముందుకు వెళ్దామనుకుంటున్న విధానం ఇది, సాంకేతిక నిపుణులుగా దీనిమీద మీ అభిప్రాయాన్ని కూలంకషంగా పరిశీలించి, అన్ని పరిణామాలను పరిగణనలోకి తీసుకొని మీరు నివేదిక ఇవ్వండని చెప్పి గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు, ఆనాటి సాగునీటిపారుదల శాఖ

మంత్రి తన్నీరు హరీష్ రావు గారు గోదావరి ప్రాజెక్టుల మీద retired engineers తో ఒక కమిటీని నియమించారు.

ఆ కమిటీ ఇచ్చిన నివేదికను తమరిద్వారా ఈ సభ రికార్డుల్లోకి మొత్తం తీసుకురావాలని అనుకుంటున్నాను. ఇందులో కొన్ని అంశాలను మాత్రం నేను చదివి వినిపిస్తాను. ఆనాటి పత్రికలల్లో వచ్చిన వార్తలని కూడా కొంతమేరకు నేను చదివి వినిపిస్తాను. ఈ మొత్తం రికార్డును నేను సభలో ప్లేస్ చేయదలచుకున్నాను. నేను చదివి వినిపించిన తరువాత ఈ టోటల్ రికార్డ్‌ను సభలోకి తీసుకోవాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

"Report of Committee: Barrages on Godavari and Pranahitha - Rivers". ఈ కమిటీని ఆనాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు నియమించారు. ఆ కమిటీ 14 పేజీల నివేదిక ఇచ్చింది. శ్రీ బి. అనంత రాములు, శ్రీ బి. వెంకట రామారావు, శ్రీ ఎస్.చంద్రమౌళి, శ్రీ జి.దామోదర్ రెడ్డి, శ్రీ ఎం.శ్యామ్‌ప్రసాద్ రెడ్డి ఇందులో ముఖ్యమైన ఇంజనీర్లు. ఐదు మంది ఇంజనీర్లతో ఆనాటి ముఖ్యమంత్రి, సాగు నీటిపారుదల శాఖ మంత్రి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుల మీద తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా, ఇతర ప్రాంతాలలో నిర్మించడానికి అవసరమైన రీడిజైన్‌కు ఇక్కడ పునాది పడ్డది. పునాది పడ్డ తరువాత వీళ్లు పూర్తి స్థాయిలో మొత్తం గోదావరి జలాలకు సంబంధించిన చరిత్రను మొత్తం ఇందులో పొందుపరిచారు. ఇదే కాకుండా, వీళ్లు ఏరియల్ సర్వే, ఫిజికల్ సర్వే, టోపో షీట్స్ సర్వే చేసి మొత్తం ఒక నివేదికను తయారు చేసి ఇచ్చారు. అందులో పేజి నెంబర్ 5లో, "Alternate Locations for Barrage: The Members of retired engineers forum have conducted the Aerial Survey on 24-03-2015 to examine the feasibility of proposed site and feasibility of alternative sites on Pranahitha river, etc. After detailed topo-sheet study and as per site plans, the following alternatives are proposed."

అంటే మేము అన్ని రకాలుగా టోపోషీట్లను గానీ, ఏరియల్ సర్వే చేసి వీటన్నింటి ఆధారంగా ప్రభుత్వానికి మేము నివేదికలు ఇస్తున్నామని చెప్పారు. అంతకంటే ముందు గత ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో తీరని అన్యాయం చేశారు, ఆనాటి ముఖ్యమంత్రులు ఏమి పని చేయలేదని వారు ఏదైతే ఆరోపణలు చేస్తున్నారో, వారు నియమించిన రిటైర్డ్ ఇంజనీర్లు పొందుపరచిన అంశాలను కొన్నింటిని, ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ప్రయత్నాలను కూడా ఈ సభ ద్వారా తెలంగాణ సమాజానికి నేను చెప్పదలచుకున్నాను.

ఎందుకంటే, వాస్తవాలనే ఇక్కడ చర్చించాలనే ఆలోచనతోటి మనం ప్రత్యేకమైన చర్చను మా మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు దాదాపుగా నిద్రపోని రాత్రులు గడిపి, నాకు తెలిసి వారు సరిహద్దుల్లో సైనికుడిలా మోహరించి, యుద్ధాన్ని ఎదుర్కొని వచ్చిన సైనికుడు. సరిహద్దుల్లో కూడా వారు అంత బరువైన గుండెతో ఉన్నారో, లేదో నాకు తెలియదు. వీటిని వారు రోజులకొద్దీ, ఈ తెలంగాణ ప్రాజెక్టుల మీద జరుగుతున్న పరిణామాలు చూసి బరువెక్కిన గుండెతో కొన్ని వాస్తవాలను ఈ సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే, జరిగిన తప్పులను వారు చేసినందుకు తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పడం ద్వారా మంత్రిగారిని అభినందించి భవిష్యత్తులో ఎట్లా ముందుకు వెళ్దామని వారు కొన్ని సూచనలు చేసి ఉంటే సమాజం వారిని కొంతమేరకైనా అభినందిస్తుండేది.

1.10 మ. కానీ పూర్తిగా ఎదురుదాడి చేస్తున్నారు. మంత్రిగారు వాస్తవాల ప్రాతిపదికన ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని కూడా తప్పులతడక అని దూషించడం ద్వారా గతంలో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకోడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని అర్థమవుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రంలో మనకి తీరని అన్యాయం జరిగింది. సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడివక్కడ ఆగిపోయాయనే నీళ్లకోసం కొట్లాడిన తెలంగాణ సమాజం ఉమ్మడి రాష్ట్రంతో న్యాయం జరగదనే ఆలోచనతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావాలి అనుకున్నాము.

తెలంగాణ ఇచ్చింది మేమే .. తెలంగాణ తెచ్చింది మేమే. ఈ సభలో ఉన్న పొన్నం ప్రభాకర్ గారు, రాజగోపాల్‌రెడ్డిగారు, వివేక్ వెంకటస్వామి గారు చాలా మంది పెప్పర్‌స్ప్రేల బారిన పడి ఆనాటి మూకల దాడిలో ఎదురొడ్డి నిలబడి, కొట్లాడి తెలంగాణ బిల్లును ఆమోదింపచేసిన సభ్యులు చాలా మంది అంజన్‌కుమార్ యాదవ్, సురేష్ పవార్ , బలరాం నాయక్, సిరిసిల్ల రాజయ్య లాంటి ఎం.పిలు ఎంతోమంది ఉన్నారు అధ్యక్షా. ఇదంతా కళ్లకుకట్టిన చరిత్ర. పార్లమెంటులో లైవ్ రికార్డులన్నీ తీయండి. ఆరోజు బిల్లు ప్రవేశపెట్టినపుడు చంద్రశేఖర రావుగారు ఎక్కడున్నారు? ఈ సభ్యులందరూ ఎక్కడుండెనో ఒకసారి చరిత్రను కూడా చూడాల్సిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కొన్ని అంశాలను నేను చదివి వినిపించదలచుకున్నాను అధ్యక్షా. Both the Andhra Pradesh and Maharashtra Governments have entered into an agreement in the year 2012 for constituting an Inter-State Board, a Standing Committee and a Coordination Committee. ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టు యొక్క నిర్మాణానికి వున్న అడ్డంకులను తొలగించడానికి ఆ నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కలిసి చర్చించి 2012వ సంవత్సరంలో Inter-State Board ని constitute చేశారు. స్టాండింగ్ కమిటీని, సమస్యలను పరిష్కరించడానికి కోఆర్డినేషన్ కమిటీని కూడా కానిస్టిట్యూట్ చేశారు. అదేవిధంగా, in continuation of that report, these engineers have made out certain points saying that during the recent meeting with Hon'ble Chief Ministers of Telangana and Maharashtra, it was suggested to reduce the submergence area to the extent possible. At its present Full Reservoir Level (FRL), the submergence area is 1850 acres patta land in Maharashtra, but no village is getting submerged. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, మహారాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ముఖ్యమంత్రితో సమావేశాన్ని ఏర్పాటు చేసినపుడు జరిగిన చర్చలో వారు గుర్తించిందేంటంటే తుమ్మిడిహట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ కట్టి, ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే మహారాష్ట్రలో మునిగే ముంపుభూమి పట్టా ల్యాండ్ 1850 ఎకరాలు మాత్రమే. ఇది మేమనడంలేదు అధ్యక్షా. వాళ్ళు నియమించిన ఇంజనీర్ల కమిటీ నివేదికలో పొందుపరచిన అంశమిది. అదేవిధంగా, A study is made to reduce the FRL of Pranahitha - Chevella Scheme from the present 152 meters to 151 meters, which would keep the scheme sanctioned unaltered. Similarly, possibility of reducing present FRL from 152 meters to 150 meters has been examined. This will reduce the submergence from 1850 acres to 1250 acres. 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ నిర్మిస్తే, 1850 ఎకరాల ముంపు ఏదైతే ఉందో దాన్ని 150 మీటర్ల దగ్గర ప్రాజెక్టు నిర్మిస్తే 1250 ఎకరాలు మాత్రమే మహారాష్ట్రలో ముంపుకు గురవుతుంది. గ్రామాలు మునగడం లేదు, కేవలం పట్టాభూములు మాత్రమే మునుగుతున్నాయని నివేదిక ఇచ్చారు. అదేవిధంగా, the Hon'ble Chief Minister desired to study an alternate location in main Godavari River near Medigadda Village, Mahadevpur Mandal, Karimnagar District upto Mid-Manair. Accordingly, detailed study on the existing and alternate proposals is made. The report is furnished as under..

మేడిగడ్డ దగ్గర బ్యారేజీలు కట్టాలని బుర్రలో పురుగు పుట్టిందే ఆనాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారికి. నేను మళ్ళీకొసారి చదువుతున్నాను అధ్యక్షా. The Hon'ble Chief Minister desired to study an alternate location in main Godavari River near Medigadda Village, Mahadevpur Mandal, Karimnagar District. అంటే చంద్రశేఖర రావుగారికి ఏ దేవుడు, ఏ రాత్రి కలలోకొచ్చి మేడిగడ్డ దగ్గర బ్యారేజీ కట్టమని చెప్పిండో నాకైతే తెలియదు కానీ,

వారే గ్రూప్ ఆఫ్ ఇంజనీర్లకు సూచనలు ఇచ్చారు. వాళ్ళు దానిమీద కొన్ని ఫైండింగ్స్ ఇచ్చి ఒక నివేదిక ఇచ్చారు. అందులో కూడా కొన్ని విషయాలు.. నేను మొత్తం వాటి జోలికి పోకుండా కొన్ని మాత్రం కంక్లూజన్స్ అండ్ రికమెండేషన్స్ చదువుతాను. అంటే దీంట్లో వాళ్ళు కొన్ని రికమెండేషన్లను చేసుకుంటూ వచ్చారు. 11వ పేజీలో ఉంది అధ్యక్షా. నివేదిక ఎట్లాగూ హరీష్‌రావుగారి దగ్గర ఉంటది. ఎందుకంటే వాళ్లవాళ్ళందరూ ఉన్నారు. నేను కూడా వారికి మళ్ళీ పంపిస్తాను. తమరికి ఇస్తాను, తమరు అనుమతిస్తే వారికివ్వండి అధ్యక్షా. ఇందులో, "It is always better for the Government to accept the concept of the existing Pranahitha - Chevella Scheme near Tummidihetti Village, Adilabad District and explore the ways and means to make it feasible". నేను మిత్రులు హరీష్‌రావు గారికి మళ్ళొక్కసారి చదివి వినిపించదలచుకున్నాను. వాళ్ల మామగారు, వారు కలిసి ఈ రాష్ట్రానికి ఎంత ద్రోహం చేశారో ఇది వినడం ద్వారా అయినా వారికి అవగాహన కలుగుతుందని నేను భావిస్తున్నాను. కనువిప్పు కలగాలని నేను కోరుకుంటున్నాను. "It is always better for the Government to accept the concept of the existing Pranahitha - Chevella Scheme near Tummidihetti Village, Adilabad District and explore the ways and means to make it feasible". స్పష్టంగా వాళ్ళు నియమించుకున్న ఇంజనీర్లకు తుమ్మిడిహట్టి దగ్గరనే ఈ ప్రాజెక్టు నిర్మించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయండి, మీ శక్తి సామర్థ్యాలను, మీ గొప్ప తనాన్ని అన్నిటినీ ఉపయోగించండని ఆ ఇంజనీర్లకు చెప్పారు అధ్యక్షా. అదేవిధంగా, there is a feasibility of reducing the FRL from 152 meters from 151 meters i.e., by 1 meter without altering the scope of the scheme, the Hon'ble Chief Minister may use his good offices for convincing the Maharashtra Government to accept the proposal of reducing the FRL to 151 meters. ఏమన్నారంటే చాలా శక్తిశాలి, ప్రపంచాన్నంతా కూడా గజగజలాడించి, పులినోట్లో తలపెట్టి ప్రాణాలనే త్యాగం చేయడానికి సిద్ధపడ్డ గొప్ప అపర భగీరథుడు మీరు, మీ శక్తినంతా ఉపయోగించి 152 మీటర్ల నుంచి 151 మీటర్లముంపు కోసం మహారాష్ట్రముఖ్యమంత్రిని ఒప్పించండి, ఒక మీటరు ఎత్తు తగ్గించి ప్రాజెక్టు కట్టడానికి అవసరమైన చర్యలు చేపట్టండని ఈ స్పైడర్‌మాన్‌ని మీరొకసారి అడగండని వారు సూచనలు చేశారు. In case, the Maharashtra Government still insist for further lowering the FRL, the Telangana Government can accept at 150 meters FRL. ఒకవేళ వాళ్ళు 151 మీటర్ల ఎత్తుకు ఒప్పుకోకపోతే 150 మీటర్ల ఎత్తుకైనా దయచేసి ఒప్పించండని చెప్పారు. In both the above proposals, there will not be any financial loss to the work done portions. మీరు దీన్ని 150 మీటర్లు తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టులు నిర్మిస్తే గతంలో ఖర్చు పెట్టింది కానీ, భవిష్యత్తులో ఖర్చులు పెరగడానికి కానీ ఎలాంటి అవకాశం లేదని 11వ పేజీలో వారిచ్చిన నివేదికలో ఉంది అధ్యక్షా. 13వ పేజీలో ఫైనల్ రికమెండేషన్స్ ఉన్నాయి. అంటే అన్నీ ఎగ్జామిన్ చేశారు, కంక్లూజివ్ రిమార్క్స్ ఇచ్చారు, రిమార్క్ ఇచ్చిన తరువాత ఫైనల్ రికమెండేషన్స్ ఇచ్చారు అధ్యక్షా. ఈ ఫైనల్ రికమెండేషన్లలో ఏమన్నారో ఈ ఒక్క సెంటెన్సు చెప్తాను. ఈ తరువాతైనా మిత్రుడు హరీష్‌రావు గారికి కనువిప్పు కలిగి చంద్రశేఖర రావుగారి తరఫున తెలంగాణ సమాజానికి వారు క్షమాపణ చెపుతారని నేను భావిస్తున్నాను. The proposal of construction of a barrage on main Godavari near Medigadda Village and lifting 160 TMC of water to Mid-Manair Reservoir is not desirable. It is very crystal clear and loud that they have said. ఇది ఉపయోగంలేని నిరుపయోగమైన ప్రయత్నము. నేను మళ్ళొకసారి చదివి వినిపించి రికార్డులోకి ఈ విషయాన్నంతా తీసుకురాదలచుకున్నాను. The proposal of construction of a barrage on main Godavari near Medigadda Village and lifting 160 TMC of water to Mid-Manair Reservoir is not desirable.

1.20 మ. ఐదు మంది ఎవరు అధ్యక్షా? ఇందులో సంతకం పెట్టి, ఈ నివేదిక ఇచ్చింది ఎవరు? తెలంగాణ కోసం కొట్లాడిన ఇంజనీర్లు అధ్యక్షా. మన తెలంగాణ ఎట్లా బాగుపడుతుందో చెప్పిన ఇంజనీర్లు పి. అనంతరాములు, టి. వెంకట రామారావు, ఎస్. చంద్రమౌళి, జి. దామోదర్ రెడ్డి, ఎన్. శ్యాంప్రసాదరెడ్డి.. ఈ ఐదుమంది ఇంజనీర్లు కష్టపడి, అన్ని పరిశీలించి, పూర్తి స్థాయిలో ఒక Expert Committee Report పధ్నాలుగు పేజీలతో ఈ ప్రభుత్వానికిస్తే ఆరోజు సాగునీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు గారు, ఆనాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుగారు ఈ నివేదికని తొక్కిపట్టి, మసి పూసి, మారేడు కాయ చేసి మేడిగడ్డ దగ్గర బ్యారేజీలు కడితే తెలంగాణకు ఏదో మేలు జరుగుతుందని రూ.38,500 కోట్ల నుండి రూ.1,47,000 కోట్లకు ప్రాజెక్టు అంచనాలను పెంచారు. ఒకవేళ పెంచిన అంచనాలతో నిర్మించినా, తెలంగాణ బీడువారిన భూములలో పచ్చటి పైరులు పండి ఉంటే, ఈ లెక్కలు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు రాత్రింబవళ్లు కష్టపడి ఈ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చెప్పవలసిన అవసరం లేకుండేది అధ్యక్షా.

ఇదేకాదు అధ్యక్షా. అసలు చంద్రశేఖరరావు గారు అంటే ఏమనుకుంటున్నారయా.. నీళ్లకే నడక నేర్పిండు, నెమలికి డ్యాన్సు నేర్పిండు, అసలు అపర భగీరథుడు అని వాళ్లు చెబుతున్నారు.

(దినపత్రిక క్లిప్పింగ్ సభలో ప్రదర్శిస్తూ)

ఇది 23 సెప్టెంబర్ 2015వ తారీఖు సాక్షి పేపర్ అధ్యక్షా. తమరు చూడాలి, సభ్యులు చూడాలి. ఇవ్వాళ మనం ఏ తారీఖులో ఉన్నాము? ఫిబ్రవరి 17, 2024. దాదాపు తొమ్మిదేళ్ల క్రిందట.. "మేడిగడ్డ మేడిపండేనా?" అని రాశారు. మిత్రులందరూ చూడాలి. ఆరోజు సాక్షి పేపర్లో, మీ మిత్రుడే, ప్రగతి భవన్‌కి పిలిచి ఎవరికైతే పంచభక్ష్య పరమాన్నాలు పెట్టారో, ఆ మిత్రుడి పత్రికలో "మేడిగడ్డ మేడిపండేనా" అని 2015లో ఈ పత్రికలో రాసిన వార్త. ఇందులో రాసింది నేను కొంచెం చదిని వినిపిస్తా అధ్యక్షా.

..కాళేశ్వరం దిగువ నుండి నీటి మళ్లింపు ఆర్థిక భారమంటున్న నిపుణులు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఎల్లంపల్లి వరకు వచ్చే ఖర్చులు రూ.14 వేల కోట్లు.

(అంతరాయం)

నేను నివేదికలు చదువుతున్నా అధ్యక్షా. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్నట్లుగా కాళేశ్వరం దిగువన మేడిగడ్డనుండి నీటిని మళ్లించే ప్రక్రియ పర్యావరణపరంగా, ఆర్థికంగా, నిర్వహణపరంగా ఏ మాత్రం మంచిది కాదని Institute of Engineers తేల్చి చెబుతుండడము ఇప్పుడు కొత్త చర్చకు తెర లేపింది.

అదే విధంగా అధ్యక్షా, ఇంకో విషయం కూడా చెప్పారు. ప్రభుత్వ దూరదృష్టి, అవగాహన లోపాల కారణంగా ఈ ప్రాజెక్టు అభాసుపాలు కాకుండా ఉండాలంటే ప్రత్యామ్నాయ మార్గాల పై అధ్యయనం చేయాలన్న వాదన వినిపిస్తున్నది.

ఇది ఈ రోజు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చేసిన ఆరోపణ కాదు అధ్యక్షా. ఈరోజు మునిగిపోయిన మేడిగడ్డ, పగిలిపోయిన అన్నారం, కుప్పగూలిన సుందిళ్లను చూసి, రాసింది కాదు. ఆరోజు సాంకేతిక నిపుణులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆరోజు మీడియా మిత్రులు తెలంగాణ మేలు కోరి ఈ వాస్తవాలను ఆరోజే చెప్పారు. వీటన్నిటిని పెడచెవిన పెట్టి, దోచుకోవాలి, దాచుకోవాలి అనే ఆలోచనతో, తెలంగాణ ఖజానాను కొల్లగొట్టాలన్న ఆలోచనతోటే ఈరోజు ఇంత దుర్మార్గానికి ఒడిగట్టి, ఈరోజు ఈ రకంగా ఇక్కడికొచ్చి, మా వెంకన్న మాట్లాడితే వెంకన్న మీద దాడి, మా భట్టిగారు మాట్లాడితే వారి మీద దాడి, మంత్రిగారిని అసలు సహించలేకపోతున్నారు. ఎందుకు అధ్యక్షా? నేను ఒకటే అడుగుతున్నా. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు అనేది తెలంగాణకు వరప్రదాయని కాదు అధ్యక్షా, వీళ్ల పుణ్యమాని కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ సమాజానికి ఒక కళంకంగా మారింది. ఇవ్వాళ నిలువెత్తు ఆధారాలు అక్కడుంటే పట్టున పగిలిపోయి, రెండుగా చీలిపోయి, నేలకు కుంగిపోయి నిటారుగా పోయి అక్కడ నిలబడితే సిగ్గుతో తెలంగాణ సమాజం తలవంచుకునే పరిస్థితులు కల్పించిన వాళ్లు ఇంకా నిస్సిగ్గుగా ఈ సభలో

నిలబడి, మమ్మల్ని ప్రశ్నిస్తారా అధ్యక్షా? అనాడు జరిగిన తప్పిదాలను సరిదిద్దడానికి ఉమ్మడి రాష్ట్రంలో, సమైక్య పాలనలో తీసుకున్న నిర్ణయాలు తెలంగాణ సమాజానికి మేలు చేకూర్చడం లేదని ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు అరవై సంవత్సరాల ఆకాంక్షలను తీర్చడానికి శ్రీమతి సోనియా గాంధీగారు తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు అధ్యక్షా. అట్ల ఇచ్చిన తెలంగాణను వీళ్లను నమ్మి, వీళ్ల చేతిలో పెడితే పది సంవత్సరాలలో దివాళా తీయించి, కొల్లగొట్టి, ప్రాజెక్టులు పట్టున పగిలిపోతుంటే, దాని మీద క్షమాపణ చెప్పకుండా, ఇంకా ఈ ఎదురు దాడి ఏంటి అధ్యక్షా? ఈ నివేదికను కాదంటారా? ఈ నివేదికను ఇచ్చిన అధికారులను వాళ్లు నియమించ లేదంటారా? లేకపోతే ఈ నివేదికతో సంబంధం లేదంటారా అని నేను అడుగుతున్నా. ఇవ్వాళ మాజీ మంత్రి హరీష్‌రావు గారిని నేను నిలదీస్తున్నా. మీరు బాధ్యులు. మీరు ఈ దుర్మార్గానికి పాల్పడ్డారు. 2014 నుండి 2018 వరకు మిమ్మల్ని చంద్రశేఖర రావుగారు మంత్రిగా కొనసాగించి 2018లో మంత్రిగా మిమ్మల్ని ఎందుకు బర్తరఫ్ చేశారని నేను అడుగుతున్నా. మీ తరువాత చంద్రశేఖరరావు గారు ఈ శాఖకు మంత్రి. ఈ పాపాలకు వారిద్దరూ కారణం కాదా అధ్యక్షా? వీళ్లిద్దరూ కలిసి ఈ రకంగా తెలంగాణను మొత్తం చెదలు పట్టించారు. తెలంగాణాను మొత్తం దోపిడి చేశారు. ఇట్లాంటి పరిస్థితుల్లో ఇంకా ఈ రకమైన మొండి వాదనలు, తొండి వాదనలు వద్దు. హరీష్‌రావు గారూ, జరిగిన తప్పులను ఒప్పుకోండి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వాళ్లు నివేదిక్తే, వాళ్లను తిడితివి. కాగ్ నివేదిక ఇస్తే, వాళ్లనూ ఆరోపణ చేస్తివి. వాస్తవాలను చెబుతుంటే మా మీద దాడి చేస్తుంటివి. మరి మీరు నియమించుకున్న అధికారులు ఇచ్చిన నివేదికను కూడా తప్పే అంటారా అధ్యక్షా? ఇది కూడా తప్పుడు నివేదికనే అంటాడా ఆయన? అంటే ఎటు పోతున్నాం అధ్యక్షా?

మా మంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత వారు ఏం చెబుతారో చూద్దామనుకున్నాము. గతంలో నాకు బాగా పరిచయము. ఈ పదేళ్లలో ఏమైనా మారిండేమో అనుకున్నాను. కాని అంతకంటే దిగజారిపోయి మాట్లాడుతున్నారు. నాలుగు సార్లు ప్రాజెక్టుకి శిలాఫలకాలు వేశారంటున్నారు. ఫస్టు ప్రాణహితనే ఉండె. చేవెళ్ల చెల్లెమ్మ అడిగితే చేవెళ్ల దగ్గరకు వచ్చింది. శిలా ఫలకం వెయ్యొద్దా? ఇవ్వాళ చేవెళ్ల చెల్లెమ్మ వారి పక్కనే ఉంది కదా. ఎందుకు ఆ అక్క చెప్పడం లేదు హరీష్‌రావు మాట్లాడేది తప్పని? చేవెళ్లలో ప్రాజెక్టు ఆగిపోతే అక్కతో పాటు, మేము కూడా ధర్నాకి దిగినాం కదా. వీళ్లొచ్చినాక దుర్మార్గం జరిగింది. చంద్రశేఖరరావు ముఖ్యమంత్రి అయినాక దుర్మార్గం జరిగింది. మెదక్ జిల్లాకే పరిమితం చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లాను ఎండబెట్టిండు. చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూరు వరకు ఇవ్వాల్సిన గోదావరి జలాలను చంద్రశేఖర రావు దిగమింగిండు. మల్లన్నసాగర్‌కే ఆపేసిండని అక్క ధర్నా చేయలే? తమరు కూడా వచ్చారు కదా అధ్యక్షా? ఇవ్వాళ ఎదురుగా కూర్చుని, పచ్చి అబద్ధాలు మాట్లాడుతుంటే, మా అక్క, మా జిల్లా కోసం మాట్లాడటం లేదంటే మాకు ఆశ్చర్యమనిపిస్తోంది. ఆనాడు దీక్ష చేసి, ధర్నా చేసి, ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారిని ఒప్పించి, మెప్పించి చేవెళ్లలో శిలాఫలకం వేసి, ప్రారంభోత్సవాలు చేసి, వందల కోట్ల రూపాయల పనులు చేసి, ఆ పనులను అర్ధాంతరంగా పదిలేస్తే దీక్షలు, ధర్నాలు చేసిన శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు ఈరోజు మౌనంగా హరీష్‌రావు గారిని సమర్థిస్తున్నారంటే ఇది తెలంగాణ సమాజానికి మంచిదా అని తమరి ద్వారా నేను అడుగుతున్నా అధ్యక్షా. మీరు, నేను ఆ ప్రాంతం నుండి వచ్చాము. ప్రజలు ఎన్నుకుంటే వచ్చాము. మనకి బాధ్యత లేదా అధ్యక్షా? సరిదిద్దాల్సిన బాధ్యత మనమీద లేదా? ఎదురుగా ఉండి, ఆరడుగులు నిలబడి ఆయన అబద్ధాలు చెబుతుంటే, అక్క ఒక మాట కూడా అనకపోతే ఎట్లా? అక్క బాధ్యతేంది? తమ్ముళ్లు తప్పు చేస్తే, చెప్పాలి. తమ్ముళ్లు తప్పు మాట్లాడితే సరిదిద్దాలి. కాని ఆ పని చెయ్యరు. రంగారెడ్డి జిల్లా ఎండిపోయినా సరే, మన ప్రాంతం పడావు పడ్డా సరే, ఇది అధ్యక్షా, ఆ స్కూల్ ట్రైనింగ్ అట్లాంటిది. నేనేం తప్పు పట్టడం లేదు. ఆ బడిలో చేరంగనే, సిలబస్ అట్ల తయారైతది. పెద్దలు మా శ్రీహరిగారు కూడా పాపం మంచోడు. విషయం

అవగాహన ఉన్నోడు. కాని ఆ స్కూల్లో చేరంగనే శ్రీహరిగారు కూడా పాపం ఒత్తిడికి లోనై వాళ్లు ఏం చెబితే, అది చెప్పే పరిస్థితి వచ్చింది. అందుకే అధ్యక్షా, ఈ చర్చల కంటే కూడా నేను మిత్రుడు హరీష్‌ను ఒక్కటే మాట అడుగుతున్నా. ఆయన ఏం చెప్పదలచుకున్నా, జరిగిన తప్పులకు క్షమాపణ చెప్పి, ఇప్పుడు సిటింగ్ జడ్జీ లేక రిటైర్డ్ జడ్జీ విచారణకు వచ్చినప్పుడు వాళ్ల దగ్గరకు వెళ్లి, confession statement ఇచ్చి, ఎవరి ఒత్తిడి వల్ల ఈ తప్పిదాలకు మంత్రిగా ఉన్నప్పుడు సంతకాలు పెట్టిండో దానిని ఒప్పుకుంటే, భవిష్యత్తులో దీనిని ఎట్ల బాగుచెయ్యాల్నో దాని మీద ఆలోచన చేద్దామని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నా.



BARRAGES ON GODAVARI AND PRANAHITHA.

PREAMBLE :

Profile of Godavari river :- The river Godavari is the biggest interstate river of Peninsular India, traversing through Maharashtra, Telangana and Andhra pradesh. The Godavari basin lies in Maharashtra, Madhya pradesh, Karnataka, Chattishgarh, Orissa, Telangana and Andhra pradesh and it is divided in to 12 Sub-basins viz. G1 to G12.

The Sub-basins of the river are as under:-

G1 – Upper Godavari, G2 – Pravara, G3 – Purna lies wholly in Maharashtra.

G4 – Manjira Sub-basin is lying in the states of Maharashtra, Karnataka and Telangana.

G5 – Middle Godavari basin lies in the states of Maharashtra & Telangana.

G6 – Manair Sub-basin lies in Telangana.

G7 – Penganga Sub-basin lies in the states of Maharashtra & Telangana.

G8 – Wardha Sub-basin lies in the states of Maharashtra, Madhya Pradesh and Telangana.

G9 – Pranahitha Sub-basin – Pranahitha river with its three principal branches, the Penganga, The Wardha and the Wainganga is the largest tributary of Godavari and the Sub-basin lies in the states of Madhya Pradesh, Maharashtra, Chattisgarh and Telangana.

G10 – Lower Godavari Sub-basin – this Sub-basin consists of the lower part of the river Godavari from its confluence with the river Pranahitha up to the sea.

G11 – Indravati Sub-basin lies in Madhya Pradesh, Chattisgarh & Maharashtra.

G12 – Sabari Sub-basin lies in Madhya Pradesh, Chattisgarh & Andhra Pradesh.

Existing Projects in Telangana in Sub-basin G4, G5, G6:-

G4 – Sub-basin :- Singur, Nizamsagar, Ghanpur anicut are three important existing projects in this Sub-basin and in fact these projects are not receiving the adequate inflows as Planned and the situation is likely to deteriorate further.

G5 – Sub-basin :- Sreeram Sagar Project (Pochampad Project) and the ongoing Sripada sagar Project (Yellampally Project) are the Two Major Projects in this Sub-basin. The net water available at 75% dependability is 153 TMC against the

Planned utilisation of 196 TMC for SRSP and flood flow canal (FFC) thus suffering with deficiency of about 43 TMC. Due to Construction of Babli Project & other Projects in Maharashtra, yield @ 75% dependability in G5 – Sub-basin will worsen further affecting SRSP & Yellampally Projects.

G6 – Sub-basin :- Existing Upper Manair, Lower Manair dam and ongoing Mid-Manair dam are three important Projects in this Sub-basin. The Sub-basin utilisation including Minor Irrigation is quite low compared to their planned utilisation.

From the above, it is evident that Telangana Projects lying in G4, G5, G6, basin are not receiving their planned utilisation and there is lot of deficiency for all Major Projects like Nizamsagar, SRSP, Sriapada Sagar F.F.C of SRSP etc which requires importation of water to improve their efficiency.

In G9 Sub-basin Pranahitha river is the largest tributary of Godavari which constitutes more than 33% of dependable yield of entire river Godavari.

Diverting water from the available water resources to the Projects suffering from inadequate yield is justifiable and should be the first priority of Government.

GENESIS OF THE PRANAHITHA-CHEVELLA SCHEME :-

In this context Senior Engineers of Telangana who are the Corporate as well as national council members of institution of Engineers (India) have taken the onus to – formulate a Scheme by name Pranahitha – Chevella Lift Irrigation Scheme to utilise 160 TMC from Pranahitha Sub-basin to augument the shortages and to address the problems of the projects in Telangana.

Then the Institution of Engineers (India) after formulation of the scheme presented to the leaders of all Political parties of Telangana on 25-02-2005 and explained in length about the scheme. Leaders of all Political parties of Telangana including TRS appreciated the proposals and endorsed the scheme unequivocally.

Institution of Engineers (India) has then submitted the proposal with a draft-DPR to the Government of Andhra Pradesh and held meetings with Hon'ble Chief Minister, Hon'ble Minister (Major Irrigation), Chief Secretary, Finance Secretary,

Principle Secretary (Irrigation) and other concerned officials and convinced them of the necessity of taking up the scheme which will cater the irrigation needs of 7 Telangana districts.

Government of Andhra Pradesh have entrusted to WAPCO's for preparation of DPR who in turn discussed on several occasions with institution of Engineers and obtained clarification. Based on WAPCO's report Government accorded administrative approval to the scheme for Rs.18,500 Crores initially and also sanctioned the Revised estimate for Rs.38,500 Crores.

The Institution of Engineers (India) with Senior Telangana Engineers have also formulated another scheme by name Kanthanapalli Lift irrigation Scheme on river Godavari. This scheme is also administratively approved by Government of (AP) to utilise 50 TMC in Phase-I and ultimately to utilise 100 TMC of water for an amount of Rs.10,400 Crores.

Government of Andhra Pradesh have lauded the efforts of Institution of Engineers (India) for conceiving the Pranahitha-Chevella Scheme and Kanthanapalli Lift Irrigation Scheme and communicated a letter of appreciation to the Chairman the Institution of Engineers (India).

To ensure success of Sripada Sagar Project (Yellampally) including water supply scheme to Hyderabad city, F.F.C of SRSP is directly linked to Pranahitha – Chevella Scheme. Similarly success of SRSP Stage-I&II and Devadula Lift Irrigation Scheme is directly dependent on the completion of Kanthanapally Lift Irrigation Scheme.

Formulation of Pranahitha-Chevella Lift Scheme & Present Status :-

Generally stage lifting is limited to 100 M. Irrigation from each lift is proposed to the extent commandable area available and further lifts with less water and reduced Power requirement will be adopted. Accordingly the entire Scheme has been divided into 7 links, consisting of 28 Packages. Under links-I of Pranahitha it is divided into 1 to 5 Packages and under link-II from Yellampally to Mid Manair reservoir there are three packages viz. Packages-6 to 8. All the 28 packages were tendered and letout to the agencies. Except Barrage work, all other package works are grounded.

Except hydrology, cost appraisal all clearances from CWC are obtained at the present location of Pranahitha-Chevella Scheme.

Both Andhra Pradesh & Maharashtra Governments entered into an agreement in year-2012 for constituting Interstate Board, Standing Committee & Co-ordination Committee.

During the recent meeting with Hon'ble Chief Ministers of Telangana & Maharashtra, it was suggested to reduce the submergence area to the extent possible. At its present FRL the submergence area is 1850 Acres Patta land in Maharashtra but no village is getting submerged.

A Study is made to reduce the F.R.L of Pranahitha-Chevella Scheme from the present +152.000 M to +151.000 M which would keep the scheme sanctioned unaltered. Similarly, Possibility of reducing present FRL from +152.000 M to +150.000 M has been examined. This will reduce the submergence from 1850 acres to 1250 acres.

Hon'ble Chief Minister desired to study an alternative location on Main river Godavari River near Medigadda(V) Mahadevpoor(M) Karimnagar (Dist) upto Mid Manair.

Accordingly detailed study on the existing and alternate proposals is made. The report is furnished as under :

CONSTRUCTION OF BARRAGE ACROSS PRANAHITHA RIVER.

Two Rivers **"WARDHA"** and **"WAINGANGA"** Join near Tummedihatti(V) and from there the combined river is called **"PRANAHITHA RIVER"**. This River flows about 100 Kms from confluence point and joins GODAVARI RIVER near Kaleshwaram(V) Mahadevpoor(M) Karimnagar (Dist). The Right side of river is in Telangana State i.e., Adilabad (Dist) and Left Side of river is in Maharashtra State.

The Barrage Pranahitha-Chevella Scheme site was located across Pranahitha River at about 4kms downstream of above two rivers confluence point. The WILD LIFE SANCTUARY Reserved forest is situated in Maharashtra State on Left flank. Hence while doing detailed Survey the site of barrage is proposed outside wild life

R.F. area which is near the confluence point of above two rivers i.e., starting point of Pranahitha River. The FRL of the barrage is proposed at +152.000 M, So that 160 TMC water can be drawn by Gravity up to about 90 Kms and then water is to be lifted for 20 M height and from there by Gravity, water can be taken to **"SRIPADA YELLAMPALLY BARRAGE"** whose FRL is +148.000. In the proposed FRL of +152.000 about 1850 Acres Patta lands will be submerged in Maharashtra State.

The Maharashtra Government Opined to lower the FRL of barrage in order to have the submergence of Patta lands be reduced to the barest minimum.

ALTERNATE LOCATIONS FOR BARRAGE :

The Members of Retired Engineers forum have conducted the Aerial Survey on 24/03/2015 to examine the feasibility of Proposed site and possibility of alternative sites on Pranahitha river etc. After detailed Toposheet study and as per site Plans the following alternatives are proposed.

I) **Barrage Site Near TummediHatti(V) Adilabad (Dist).**

In the originally Proposed FRL of +152.000 about 1850 Acres. Patta Lands are getting submerged in Maharashtra State.

a) If FRL is lowered by 1.000 M i.e., +151.000, the submerged area will be reduced by 300 Acres. i.e., 1550 Acres Patta Lands will be submerged. In this Proposal the excavated gravity canal of Pacakges 1,2 & 4 will function. The sill of Proposed Regulator for drawing water from barrage can also be retained at +145.25 M.

b) If FRL is lowered by 2.000 M i.e., +150.000, the submergence will be reduced by about 600 Acres i.e.,1250 Acres Patta Land. In this Proposal the sill of Proposed Regulator to be lowered by 1.000 M i.e., +144.25 M instead of +145.25. In view of lowering the sill level of Regulator by 1.000 M, the Bed levels of Gravity canal from Km 0.000 To Km 30.000 is to be lowered by 1.000 M. Hence the canal from Km 0.000 To 30.000 is to be modified with 1:10,000 bed fall. Beyond Km 30.000, the proposed Gravity canal need not be altered and can be retained as already approved.

By the above modifications there will not be any damage & financial losses to the work done portion of Gravity canal.

II] **Barrage Site Near Vemanpalli(V) & (M) Adilabad (Dist).**

A Barrage can be constructed with low FRL +112.000 To +115.000 across Pranahitha River at the above site. In this Proposal FRL of barrage can be fixed in such a way that the stored water can be retained only in River Margins by which no Patta Lands either in Maharashtra or Telangana will be under submergence.

a) In this Proposal 160 TMC water is proposed to be lifted to Nilwai Medium Irrigation Project (FRL +124.000) which is about 4Kms from Proposed Barrage site.

b) The Point at Km 83.000 of Proposed Gravity canal from where water is fed to Sripada yellampally Barrage, is about 15Kms from Nilwai Project. In this Proposal the water is to be lifted by about 45mts high and taken by Gravity canal to meet at Km 83.000 of proposed canal in Package-5.

In the above Proposal the water is to be lifted in Two Phases (15+45) for a height of 60Mts, By proposing So, there will be an increase of 40 M lift compared to original proposal due to which about 250 MW additional Power is required involving additional Capital cost of about Rs.600 crores and recurring cost of Rs.220 Crores annually. The Gravity canal excavated in Packages-1,2 & 4 cannot be utilised under this scheme, thus the value of work done amounting to about Rs.700 Crores Will become infructuous. However to utilise packages 1,2, & 4 works and to benefit ayacut of Adilabad district as originally envisaged a barrage across Wardha river to utilise 25 to 30 TMC is to be constructed which will be an extra cost.

III] **Barrage Site on Main River Godavary Near Medigadda(V) Mahadevpoor(M) Karimnagar(Dist).**

The Hon'ble Chief Minister has ordered the Irrigation Department to explore the Possibilities of constructing Barrage on Godavari River near Medigadda(V) Mahadevpoor(M) to store about 5 TMC water in River

Margin and to examine whether 160 TMC water can be directly lifted and taken to Mid Manair Reservoir.

The Site of barrage was examined during the aerial survey and proposed site for construction of barrage is feasible in view of less width of Godavari River. As per Topo study the FRL of the Barrage can be fixed at about +105.000 M without submerging Patta Lands in Maharastra State.

For taking 160 TMC water to Mid Manair Reservoir whose FRL +318.000 M the following components are necessary.

1	Approach channel from Barrage to Tunnel Intake.	5 Kms
2	10.50MØ Twin Tunnels in Forest area in soft sand rock. TBM is required for doing Tunnel works.	10 Kms
3	Lift system i.e., Surgepool, Pumphouse, Delivery mains to lift water +140.000.	1 No
4	Gravity canal which is from Delivery cistern to crossing of Manair River.	14 Kms
5	10.50MØ Twin Tunnels in Sand rock from end of above Gravity canal To Gundaram(V) Peddapalli(M) tank.	35 Kms
6	Lift system i.e. Surge pool, Pump house, Delivery mains, Delivery cistern etc. to lift water to Gundaram(V) Peddapalli(M) tank whose FRL is +185.000.	1 No
7	Approach channel from Sabitam tank To Tunnels intake	3 Kms
8	10.50MØ Twin Pressure Tunnels from Approach channels to Lift point near Kistampalli(V) Ramadugu(M) to feed flood flow canal.	40 Kms
9	Lift system i.e. Surge pool, Pump house, Delivery mains, Delivery cistern to lift water to +321.000 M	1 No
10	Gravity canal to feed Flood flow canal via Mothevagu Reservoir.	5 Kms

The Proposed Alignments of Tunnels and Gravity canal are passing through coal belt area i.e., Tadcherla coal block and Singareni open cast mines. Due to the presence of coal belt area in the alignment, execution of either Tunnels or Gravity canals may not be possible.

The Villages of Maharashtra Namely Pochampally, Varadham, Aipeta, Kothapally, Tumnoor, Pentapaka, Lambadipally, Aarada etc., are very close to the banks of Godavari River. Due to Construction of barrage, the effect of back water due to floods may cause damages to the above villages.

However this aspect has to be examined while doing detailed investigation.

The approximate Power requirement for lifting 160 TMC water from Medigadda barrage to feed Mid Manair in Three lift stations is about 2000 MW.

The approximate cost of work items is as follows.

1	Construction of Barrage.	Rs.1,500 Crores
2	Approach channels 8Kms.	Rs.320 Crores
3	10.50MØ Twin Tunnels in soft sand rock, which is to be done with TBMS-10x200.	Rs.2,000 Crores
4	Gravity canals 19 Kms.	Rs.760 Crores
5	10.50MØ Twin Tunnels in soft sand rock through coal belt area which is to be done with TBMS-35x200.	Rs.7,000 Crores
6	10.50 MØ Twin Tunnels in hard rock – 40x100.	Rs.4000 Crores
7	3 Pump houses complexes.	Rs.3000 Crores
8	2000 MW E&M Equipment 2000x2.50.	Rs.5000 Crores
	Total :-	**Rs.23,580 Crores**

Say – **Rs.24,000 Crores**

NEW BARRAGES ON GODAVARI RIVER :-

Government of the then Andhra Pradesh contituted a Committee consisting of advisors of three regions & E-in-C Admin, Chief Engineer(CDO) & Chief Engineer (Polavaram).

The issue referred was if the flood as happened in River Krishna in the year 2009, September & October, happens in the Godavari River, Polavaram dam will be in danger and the downstream of Polavaram, all the Towns & Villages will be affected adversely due to flood. This apprehension was expressed by Sri. T. Hanumanth Rao Retd.E-in-C & U.N. Consultant.

Government wanted a report on the apprehension by the Committee.

The Committee submitted its report stating that the dam break analysis was done for 1000 years flood and hence there will not be any possibility of Polavaram breaking & affecting downstream Villages & Towns. But however there is eminent danger of the flood on **Bhadrachalam Temple Town & Manugur** heavy water plant and other habitants as the similar situation happened in Krishna due to floods, to Mantralayam and Kurnool Towns which are situated on Upstream of Srisailam Project. In order to take care of the similar damages in river Godavari due to the construction of Polavaram Project, the Committee suggested to construct barrages at suitable locations to withhold about 100 TMC of water above Polavaram which will act as flood cushion.

Hence Several Low level Barrages on River Godavari can be Proposed to use Godavari River for Navigation, Flood moderation etc.

1) **Dummugudem Barrage :-**

Anicut was constructed on Godavari River near Dummugudem(V) & (M) in Khammam District by British Government with locks arrangements for Navigation purpose. The crest level of present Anicut is +49.69 M, After construction of Polavaram Project this Anicut will come under submersion due to Back water affect in floods which is reported as +58.67 M at 31 Lakhs Flood discharge. Hence a new barrage about 100 M. Downstream can be constructed with FRL +60.000 M by which about 10 to 12 TMC water can be stored. Both Flanks of Godavari River lies in Telangana State hence interstate aspects are not involved.

2) **Barrage Near Singareddypally[V] Khammam[Dist] :-**

A Barrage Near Singareddypally(V) can be Proposed with FRL +70.000 M to store about 10 to 12 TMC water. Here both flanks of River lies in Telangana State, hence interstate aspects are not involved. This stored water will be useful in summer season for releasing to Dummugudem Barrage.

3) **Kanthanpally Barrage :-**

A Barrage with FRL +85.000 M was approved and construction work was also entrusted to the contracting agency and the work is also in progress. The capacity of the barrage is about. 22 TMC. There is a proposal to lift about 100 TMC water from this barrage for stabilising about 7.50 Lakhs acres Tailend ayacut of SRSP and New ayacut in upland areas of Warangal & Nalgonda District, 250 MW Hydro Power generation is also proposed from this barrage. Here both flanks of river lies in Telangana State. Hence interstate aspects are not involved.

4) **Inchampally Project :-**

Inchampally Project is proposed on Godavari River near Nilampalli(V) of Mahadevpoor(M) Karimnagar (Dist). As per GWDT Report 1979-80 the Three States i.e. Telangana (Then A.P.), Maharashtra, Chattisgarh (Then Madhyapradesh) have agreed to takeup the Inchampally Project as Joint Venture Project with FRL and MWL as may be agreed by the three states. But So far the FRL & MWL of Project was not decided in view of submergence of villages, Agricultural and Forest lands in three states. If the Project is constructed with FRL +95.000 M the Gross storage is about 30 TMC. At this FRL +95.000 M, Seven(7) villages (i.e. 4 in Telangana and 3 in Chattisgarh) will come under submergence apart of Forest & Agricultural lands.

5) **Barrage near Medigadda[V] Mahadevpoor[M] Karimnagar (Dist) :-**

A Barrage on Godavari River near Medigadda(V) can be proposed with FRL +105.000 M. The Right Flank of River is in Telangana State and Left Flank of River is in Maharashtra State. Hence Interstate aspects are involved at this location. The Approximate storage at this location is about 10 To 12 TMC.

6) **Barrage Near Khansaipet(V) Manthani(M) Karimnagar(Dist) :-**

The Godavari is flowing in between Two hillocks near Khansaipet(V). The width of River is very narrow, hence the site is suitable for construction of Barrage. The FRL of barrage can be proposed with FRL in between +122.000 M to +125.000 M.

By constructing series of Barrages on Godavari River, the Possibility of Navigation, flood moderation is to be examined by conducting detailed investigation.

Conclusions and Recommendations :-

i) It is always better for the Government to accept the concept of the existing Pranahitha-Chevella Scheme near Tummedi Hatti(V) Adilabad District and explore the ways and means to make it feasible.

There is a feasibility of reducing the FRL from +152.000 to +151.000 M i.e. by 1 M with out altering the scope of the scheme. The Hon'ble Chief Minister may use his good offices for convincing the Maharashtra Government to accept the proposal of reducing FRL to +151.000 M.

In case the Maharashtra Government still insists for further lowering the FRL the Telangana Government can accept at +150.000 FRL.

In both the above Proposals, there will not be any financial loss to the work done portions.

ii) Maharashtra Government can reap the benefits to utilise 1.5 TMC due to the barrage storage at the cost of Telangana as per GWDT Award.

iii) By Diverting water from the surplus water available from Pranahitha-Chevella Scheme to deficit Sub-basins of Middle Godavari & Manair basins i.e., G5, G6 Sub-basins and involving Yellampally, SRSP, Mid Manair Projects would be immensely beneficial in operation & Monitoring of the Schemes under SCADA.

iv) Success of Yellampally Project Scheme including water supply scheme from Yellampally Project, F.F.C of SRSP is directly linked to present Pranahitha-Chevella Scheme.

v) The alternative proposals of shifting the location to Main river of Godavari near Medigadda(V) Mahadevpoor(M) Karimnagar district involves the alignment of Tunnels and Gravity canal through coal belt areas Tadicherla Coal block and Singareni open cast mines etc., would be either abandoned or stopped midway or endlessly delayed which will not be in the interest of the State.

vi) **Cost Analysis :-**

The approximate cost of the alternative proposal on Main river Godavari near Medigadda(V) on work items upto Mid Manair, works out to about Rs.24,000 Crores where as the cost of all package works of present Pranahitha-Chevella Scheme upto Mid Manair is Rs.15634 crores. The increase due to the alternate proposal would be Rs.8366 crores. This is exclusive of the difference in cost of construction of barrage works at Pranahitha-Chevella site and main river Godavari as flood discharge at Main river Godavari is much higher than at Pranahitha site.

In addition to the above extra cost, the work done cost of all packages upto Mid Manair is approximately Rs.6000 Crores which will become infructuous. Land Acquisition expenditure is separate which will also be infructuous.

Due to closure of packages upto 8, there may be litigations and claims may be preferred by the contracting agencies for foreclosure. Hence Government may obtain legal opinion in the matter.

In addition, the tunnels already under construction are either to be lined or filled up with muck or sand which will again cost the government around Rs.1500 crores. Thus the total amount that may have to be incurred towards infructuous expenditure & extra cost towards work items will be around Rs.(8366+6000+1500+L.A) i.e Rs.15,866 crores or Say Rs.16,000 Crores.

vii) Extra Power & Amount involved :-

The Power required for the alternate proposal on Main river Godavari is working to 2000 MW upto Mid Manair. The power required upto Mid Manair as per the present Pranahitha-Chevella Scheme is 1600 MW i.e. an increase of 400 MW.

The extra expenditure towards capital cost, recurring charges & O M charges due to extra 400 MW is as detailed below:-

Capital cost – 400 x 6 crores/MW – Rs.2400 crores.
Recurring cost @ Rs.5/unit, it is working out to Rs.420 crores for 90days pumping. (which is to be borne for the entire life of the scheme).
O&M charges/ - 5% of 2400 – Rs.120 crores with 5% increase for every 5years are to be borne for the entire life of the scheme.

Final Recommendations :-

i) In view of the reasons explained above, the committee is of the view that Hon'ble Chief Minister to use his good offices for convincing the Hon'ble Chief Minister, Maharashtra to accept 1M reduction of FRL i.e. +151.000 or for its FRL @ +150.000 M as suggested in Para(i) above.

ii) In case the Maharashtra Government do not agree for submergence in their area, The alternate proposals of construction of barrage near Vemanapally on Pranahitha river can be adopted where there shall not be any submergence either in Telangana or in Maharashtra. The works of Packages 1,2 & 4 can be utilised by constructing a barrage on Wardha river for utilising 25 TMC to 30 TMC, to safeguard Adilabad district ayacut as originally proposed in Pranahitha-Chevella Scheme.

iii) The proposal of construction of a barrage on main Godavari near Medigadda(V) and lifting 160 TMC of water to Mid Manair Reservoir is not desirable due to its Prohibitive cost and time consumption.

New Barrages on Godavari River :-

In view of eminent damages to Bhadrachalam Temple, Mangur heavy water plant & other habitants due to Contruction of Polavaram and floods similar to Krishna River in the year 2009, Government may take up the matter with Andhra Pradesh Government and also Central Government for construction of barrages under Polavaram Project as it is already declared as a National Project.

1. B. Ananta Ramloo 2. P. Venkat Rama Rao 3. S. Chandra Mouli

4. G. Damodar Reddy 5. M. Shyamprasad Reddy

98660 77269
BReddy

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏదో రకంగా మమ్మల్ని రెచ్చగొట్టాలి, సబ్జెక్ట్ డీవియేట్ చెయ్యాలనే ఒక ప్రయత్నం ఆయనది. అసలు క్షమాపణ చెప్పాల్సింది ఎవరు? 2007లో కొబ్బరికాయ కొట్టి, 2014 దాకా కనీసం మహారాష్ట్ర ప్రభుత్వంతో అగ్రిమెంట్ చెయ్యకుండా తెలంగాణాను నిర్లక్ష్యం చేసినందుకు ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షమాపణ చెప్పాలి.

1.30 మ. ఎనిమిదేళ్లు అయినా కనీసం మహారాష్ట్రతో అంతర్రాష్ట్ర ఒప్పందం చేతకాలేదంటే అది మీ చేతగాని తనం, మీ నిర్లక్ష్యం. నీళ్లు లేని చోట మీరు ప్రాజెక్టు కడితే సీడబ్ల్యూసీ సూచన మేరకు నీళ్లు ఉన్న చోటుకి మార్చి, మీరు పెట్టిన ఖర్చు వృధా కాకుండా సద్వినియోగం చేసే ప్రయత్నం చేశామని మీ ద్వారా వారికి తెలియజేశాను. రంగారెడ్డి జిల్లాకు అది టెయిలెండ్ అవుతుంది, నీళ్లు రావని పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి ఆరు లక్షల ఎకరాలకు డిపిఆర్‌లో స్పష్టంగా పెట్టాము. ఈరోజు రిజర్వాయర్లు అయిపోయి, మీరు కాలువలు తవ్వితే, ఎందుకంటే మొన్ననే మనకు నీటి కేటాయింపులు వచ్చాయి. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కూడా అయిపోయింది. రంగారెడ్డి జిల్లాకు కాలువలు తవ్వితే ఒక్క ఏడాది లోగా నీళ్లు తెచ్చే అవకాశం ఉన్నది. ఆ పని చేయండి అని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. తుమ్మిడిహట్టిలో.. చాప్రాల్ అనే వైల్డ్‌లైఫ్‌లో ఇరికించారు. వాస్తవానికి ఆరోజు నేను కూడా రెండుసార్లు వెళ్లాను. మొదలు మేము అక్కడకు వెళ్లినప్పుడు అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. అప్పటి కాంగ్రెస్ ఇరిగేషన్ మంత్రిగారిని మేము కలిస్తే మేము ఢిల్లీ కాంగ్రెస్ చెప్పినా, ఏపి కాంగ్రెస్ చెప్పినా అప్పుడే ఒప్పుకోలేదు. మేము ఒప్పుకునే సమస్యే లేదు. ఎట్టి పరిస్థితుల్లో 152లో బ్యారేజ్ కట్టడానికి ఒప్పుకోమని ఆనాడు మహారాష్ట్ర ఇరిగేషన్

మంత్రిగారు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పారు. ఆ తర్వాత ఆరు నెలలు తర్వాత ఎన్నికలు జరిగి అక్కడ బిజేపీ ప్రభుత్వం వచ్చింది. మళ్లీ అక్కడకు వెళ్లి దేవేందర్ ఫడ్నవిస్ గారు ముఖ్యమంత్రి అయితే వారిని అక్కడ ఇరిగేషన్ మంత్రిగారిని కలిసి 152లో బ్యారేజ్ కట్టడానికి ఒప్పుకోండి, తెలంగాణకు ఇది జీవనాధారమని చెప్పి ఎన్ని రకాలుగా అడిగినా ఆయన ఏమన్నాడంటే, అసలు దీనికి వ్యతిరేకంగా పోరాటం చేసిందే నేను, జైళ్లల్లో పడ్డాను, అరెస్టు అయ్యాను, ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను ఎలా ఒప్పుకుంటాను, ఒప్పుకునే ప్రశ్నే లేదని కొత్తగా మహారాష్ట్రలో పదవి బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవిస్‌గారు చెప్పారు. స్వయంగా కేసీఆర్‌గారు, మేము కలిసి అన్ని ప్రయత్నాలు చేసిన తర్వాత ఒప్పుకునే ప్రశ్నే లేదని ఆ కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా చెప్పిన తర్వాత ప్రత్యామ్నాయం లేని పరిస్థితి ఏర్పడింది. ఏడేళ్లు మీరు సమయం వృధా చేశారు. మేము ఏడేళ్లు దాని హెడ్ ఎక్కడ కట్టాలో, అసలు మహారాష్ట్రలో పోయి అనుమతి లేకుండా మనం బ్యారేజ్ కట్టగలుగుతామా? మీలాగే ఎనిమిదేళ్లసమయం వృధా చేయాలనుకుంటున్నారా? అయితే, ఆరోజు వ్యాప్‌కోస్ అనే కేంద్రప్రభుత్వ సంస్థకు మాకు ఈ సమస్య వచ్చింది. ఒక వైపు సిడబ్ల్యూసి నీళ్లు లేదు, మీకు అవసరమైన నీటి లభ్యత తుమ్మిడిహట్టి దగ్గర లేదు, మీరు ప్రత్యామ్నాయం చూసుకోండని సిడబ్ల్యూసి చెబుతుంది. మరోవైపు మహారాష్ట్ర ఒప్పుకోనంటుంది. ప్రత్యామ్నాయం సూచించండని కేంద్రప్రభుత్వ సంస్థ వ్యాప్‌కోస్‌కు ఇస్తే వాళ్లిచ్చిన సూచన మేరకు మాత్రమే ఈ మేడిగడ్డ, తుమ్మిడిహట్టి, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం జరిగిందని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్‌శాఖ మంత్రివర్యులు ఈ బ్యారేజీల మీద.. ఏదో పార్లమెంటు ఎన్నికలు ఉన్నాయి, లబ్ధి పొందాలని ఎక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ధోరణి ఏ విధంగా ఉందంటే ఆయన ఈ మధ్య స్టేట్‌మెంట్ ఇచ్చారు. కేసీఆర్‌గారి ఆనవాళ్లు లేకుండా చేస్తా అన్నారు. అంటే ఆయన చేసిన మంచి పనులేవీ ప్రజలకు గుర్తులేకుండా, గుర్తుంచుకోకుండా చేస్తానని ఆయన డిసైడ్ అయి ఉన్నారు. నాకు డౌట్ కూడా వస్తున్నది. వాళ్లు ఈ బ్యారేజీలు కూలిపోవాలని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారన్న అనుమానం కలుగుతున్నది. దయచేసి రాజకీయం చేస్తే, మా మీద ఎంతైనా బురదజల్లండి కానీ .....

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, హరీష్‌రావుగారు ఆ స్టేట్‌మెంట్ విత్‌డ్రా చేసుకోవాలి. ఇది highly irresponsible, వారి కరప్షన్ వల్ల, వారి దోపిడీ వల్ల, మేడిగడ్డ బ్యారేజీ కొలాప్స్ అయిపోయింది. మీదనుంచి ఎదురుదాడి చేయడమా? వారు సిగ్గుపడాలి, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, ఇప్పటికీ మూడు సార్లు చెప్పాను. ప్రభుత్వం మీ దగ్గర ఉన్నది. ఏ విచారణ అయినా చేయండి. మేము దానికి సిద్ధమని చెప్పాము. బ్యారేజీల విషయంలో జరిగిన సంఘటనను మేము కూడా హర్షించము. తప్పు ఎవరు చేసినా తప్పే. దాన్ని ఎంక్వైరీ చేయండి. టెక్నికల్ డిఫాల్ట్ ఏంటో తెలుసుకోండి. కానీ త్వరగా దాన్ని రెస్టోర్ చేసే ప్రయత్నం చేయండి. ఒక బ్యారేజీలే కాదు, కాళేశ్వరంలో మనం అనేక రిజర్వాయర్లు కట్టుకున్నాము. కాలువలు తవ్వుకున్నాము. ఎంతో ఆయకట్టు మనకు వచ్చేది ఉన్నది. అందువల్ల నేను మిమ్మల్ని కోరేదేమంటే, వర్షాకాలం వచ్చే లోపు దానికి టెక్నికల్‌గా సాంకేతిక నిపుణుల ఓపీనియన్ తీసుకుని, సేఫ్ స్టేజ్‌కు దాన్ని తీసుకొచ్చి త్వరితగతిన దాన్ని రెస్టోర్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. తప్పులు ఎవరు చేసినా, బాధ్యులు ఎవరైనా వారిని శిక్షించండి. దాన్ని ఎట్టి పరిస్థితుల్లో మేము సమర్థించమని మీద్వారా తెలియజేస్తున్నాము. ఈరోజు ఈ సంఘటన ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదన్నట్లుగా, ఇప్పుడే మొదటిసారి జరిగినట్లుగా చెబుతున్నారు. వాళ్ల హయాంలో కట్టిన కడెం ప్రాజెక్టు మొట్టమొదటి ఫిల్లింగ్‌కే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొత్తం కడెం ప్రాజెక్టు కొట్టుకొనిపోయింది. ఒకసారి కాదు, రెండు సార్లు కడెం ప్రాజెక్టు కొట్టుకొని పోయింది. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ మొదలుపెడితే దేవాదుల పైపులు పటాకుల్లాగా పేలిపోయి,

ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీళ్లన్నీ పొలాలల్లోకి వెళ్లి రైతులకు ఎంత నష్టం జరిగిందో చెబుతున్నాను.

ఆనాడు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంజాగుట్టలో కడుతున్న ఫ్లైఓవర్, అది కట్టకముందే, కడుతుండగానే ఆ ఫ్లైఓవర్ కూలిపోయి చాలామంది చనిపోయిన విషయాన్ని మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. దేవాదుల ఫేజ్-3లో టన్నెల్ కూలిపోయి ముగ్గురు చనిపోవడమే కాకుండా ఆ టన్నెల్ మొత్తం ఎంత దెబ్బతిన్నదో మీకు గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా సింగూరు డ్యామ్ గేట్లు కొట్టుకొనిపోయాయి. ఎల్లంపల్లి డ్యామ్ బండ్స్, spillway కొట్టుకొనిపోయింది. తాలిపేరు రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలో రెండుసార్లు కొట్టుకొనిపోయింది. వరంగల్‌లో పాలెం వాగు రెండుసార్లు వరుసగా కొట్టుకొని పోయింది. ఆరోజుల్లో పుట్టంగండి ఉదయం ముఖ్యమంత్రిగారు ప్రారంభిస్తే సాయంత్రానికి మొత్తం లీక్ అయిపోతే మోటార్లు బంద్ చేసిన పరిస్థితి వచ్చింది. సాత్‌నాలా డ్యామ్ హెడ్ రెగ్యులేటర్ కొట్టుకొనిపోయింది. మూసి గేట్లు కాంగ్రెస్ హయాంలో ఒకసారి కొట్టుకొనిపోయిన పరిస్థితి ఉన్నది. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో కడుతున్న పోలవరంలో కూడా సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న పోలవరంలో కూడా diaphragm wall కొట్టుకొనిపోయిన పరిస్థితి ఉన్నది. దురదృష్టకరం, కొన్ని సందర్భాలల్లో ఇటువంటి సంఘటనలు జరుగుతాయి. దానికి విచారణ జరపాలి. రెస్టోర్ చేయాలి. రైతులకు మేలు చేయాలి. రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంటుందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, నాకు చాలాసార్లు అంతరాయం కలిగించారు. నేను ఇప్పటిదాక ఒక్కొక్క మంత్రిగారికి మాట్లాడిన దానికి రిప్లై ఇచ్చాను. అసలు ఇప్పుడే మాట్లాడాలని కాగితం ముడుతున్నాను. ఒక్క నిమిషమే అయింది, just I am starting.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావుగారూ, 11.40కి మీరు మాట్లాడడం మొదలుపెట్టారు. 40నిమిషాలు అంతరాయం కలిగింది. ఒక గంట ఇరవై నిమిషాలు మీరు మాట్లాడారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

రాజేశ్వరరెడ్డిగారు మీరు కూర్చోండి నేను చెప్పింది వినండి. రెండు గంటలల్లో 40నిమిషాలు అంతరాయం కలిగింది, ఒక గంట ఇరవై నిమిషాలు వారు మాట్లాడారు.

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, ఈరోజు మా మీద బురద జల్లాలనే ఉద్దేశంతో ఒక ప్రయత్నం కంటిన్యూస్‌గా చేస్తున్నారు. కానీ, ప్రజల అనుభవంలో ఉన్నది. పండిన పంట సాక్ష్యం, పెరిగిన సాగు విస్తీర్ణం సాక్ష్యం ఇవన్నీ ప్రజల స్వీయ అనుభవాలల్లో ఉన్నాయి. మీరు అసెంబ్లీలో మా మీద బురద జల్లినంత మాత్రాన ప్రజలకు అంతిమంగా నీళ్లు వచ్చాయా లేవా, పంట పండిందా లేదా అనేది రాష్ట్ర రైతులు గమనిస్తారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చెరువులను పట్టించుకోకపోవడం వల్ల చెరువులన్నీ కూడా చిన్న వర్షానికే తెగిపోయే పరిస్థితి ఉండేది. కాకతీయుల వారసత్వ సంపదగా వచ్చిన ఆ చెరువులను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోతే మేము మిషన్ కాకతీయ అనే ఒక కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని చెరువులన్నీ పునరుద్ధరించే కార్యక్రమం చేశాము. ఆ మిషన్ కాకతీయను Magsaysay Award గ్రహీత రాజేందర్ ప్రసాద్‌గారు మెచ్చుకున్నారు. ఎమ్.ఎస్.స్వామినాథన్‌గారు మెచ్చుకున్నారు. మన హైకోర్టు చీఫ్ జస్టిస్‌గారు మెచ్చుకున్నారు. అమెరికాలోని మిచిగన్ యూనివర్శిటీ, చికాగో యూనివర్శిటీ వారు వచ్చి స్టడీ చేసి ఈ కార్యక్రమాన్ని అభినందించిన విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మిషన్ కాకతీయ కార్యక్రమం నాలుగేండ్లలో యుద్ధప్రాతిపదికన చేస్తే 15లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది, ఇవాళ రైతులకు మేలు జరిగింది. 15లక్షల ఎకరాల్లో ఆయకట్టు పెరగడమే కాదు, మత్స్య సంపద పెరిగింది. భూగర్భజలాలు పెరిగి రైతులకు ఎంతగానో మేలు జరిగింది. ఉదాహరణకు గతంలో ఒక చిన్న వర్షం పడితే చెరువులు ఎట్లా తెగాయి. ఇప్పుడు మిషన్ కాకతీయ తర్వాత చెరువులు తెగడం ఎట్లా తగ్గిందో నేను

వివరాలతో సహా చెప్పగలుగుతాను. 2009లో 1107చెరువులు తెగాయి. 2010లో 4,251చెరువులు తెగాయి. 2011లో డ్రాట్, 2012లో 659, 2013లో 1868 ఈ విధంగా వర్షాలు పడినప్పుడు అప్పట్లో వేల సంఖ్యలో చెరువులు తెగేవి. మిషన్ కాకతీయ తర్వాత ఎప్పుడు కూడా అది three digit దాటలేదు. ఎంత వర్షాలు పడినా చక్కగా ఆ చెరువులను కాపాడాము. రెస్టోర్ చేశాం కాబట్టి రైతాంగానికి నీళ్లు వచ్చాయి. పశుపక్షాదులకు నీళ్లు దొరికాయి. భూగర్భజలాలు పెరిగాయి. మంచి పంటలు కూడా పండాయి.

1.40 మ. ఇవేకాకుండా గత ప్రభుత్వాల హయాంలో మన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు.. ఆరోజుల్లో ఏముండేదంటే ప్రాజెక్టుల కాలువల ద్వారా చెరువులకు నీళ్లు ఇవ్వొద్దు అనే ఒక నిబంధన ఉండేది. ఆరోజు వీళ్లెవరూ మాట్లాడే వాళ్లు కాదు. ఎందుకంటే, చెరువుల్లో మనం ఎక్కువ నీళ్లు డ్రా చేస్తే కిందికి కృష్ణాకో, డెల్టాకో నీళ్లు తక్కువ పోతాయనే బాధ ఉండేది. ఆరోజుల్లో అవకాశం లేకపోతే కేసీఆర్ గారి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఈ రాష్ట్రంలో అన్నీ చెరువులకు కూడా తూములు పెట్టండి, ప్రాజెక్టులతో లింక్ చేయండి అని చెప్పి ఒక నిర్ణయం తీసుకొని 6,260 చెరువులను ప్రాజెక్టులతో అనుసంధానం చేయడం ద్వారా బ్రహ్మాండమైన పంటలు పండినాయి. ఆనాడు చెరువులకు నీళ్లు ఇవ్వడమంటే నేరం. కేసీఆర్ గారి హయాంలో ప్రాజెక్టుల నుంచి చెరువులకు నీళ్లు ఇవ్వడం ఒక వరంగా మారిందని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో దాదాపు 1,402 చెక్ డ్యాములను అప్పటి మా ప్రభుత్వం మంజూరు చేసి నిర్మించడం వల్ల రాష్ట్రంలో దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 నుంచి 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది, భూగర్భ జలాలు పెరిగి ఎంతో మేలు జరిగింది.

అదేవిధంగా గతంలో కట్టిన ప్రాజెక్టులకు కాలువలు సరిగా మెయిన్‌టెనెన్స్ లేక అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన కాలువల్లో చెట్లు మొలిచి పగుళ్లు ఏర్పడ్డ పరిస్థితి, చివరి ఆయకట్టుకు నీళ్లు రానటువంటి పరిస్థితి. దాదాపు IP created, IP utilized మధ్య 40 శాతం గ్యాప్ ఉందని మేము గుర్తించాం. పేరుకు SRSP 9 లక్షల ఎకరాలు, కాని ఎన్నడూ 6 లక్షల ఎకరాలు పారినటువంటి పరిస్థితి లేదు. దాన్ని గమనించి ప్రభుత్వం ఏం చేసిందంటే, ఈ కెనాల్స్ అన్నీ కూడా మేము modernization చేయాలని SRSP కాలువలు, నాగార్జునసాగర్ కాలువలు, నిజాంసాగర్, రాజోలిబండ, ఘనపురం ఆనకట్టు, సదర్మట్, మూసి, సాత్నాల, చెలిమల వాగు, స్వర్ణ, నల్లవాగు, శనిగరం ప్రాజెక్టు వీటికి కాలువలన్నీ కూడా ఆధునికీకరించి చివరి ఆయకట్టుకు నీళ్లు పోయే విధంగా మా ప్రభుత్వం కృషిచేసింది. అంతేకాకుండా, ఇవ్వాళ ఆయకట్టు విషయంలో కూడా మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చిన ఆయకట్టు... మేజర్ ఇరిగేషన్‌లో 14,46,000 ఎకరాలు, మీడియం ఇరిగేషన్‌లో 59,000 ఎకరాలు, మైనర్ ఇరిగేషన్‌లో ఆదిలాబాద్ జిల్లాలో కట్టిన కొత్త చెరువులు ఇతర జిల్లాల్లో వచ్చినవి కలిపి 60,000 ఎకరాలు, TSIDC ద్వారా 1,58,000 ఎకరాలు... మొత్తం 17,24,000 ఎకరాలకు కొత్త ఆయకట్టు మేము క్రియేట్ చేయడం జరిగింది.

అదేవిధంగా స్టెబిలైజేషన్. అంటే ఏదైనా ప్రాజెక్టులో నీళ్లు తక్కువ పడినప్పుడు మనం సప్లిమెంట్ చేసే దాన్ని స్టెబిలైజేషన్ అంటాం. దాదాపు 30 లక్షల ఎకరాలకు మిషన్ కాకతీయలోనే 15 లక్షలు వచ్చింది, మిగతా ప్రాజెక్టుల ద్వారా మరో 15 లక్షలు కలిపి 30 లక్షల ఎకరాలు స్టెబిలైజేషన్ చేశాం. అంటే 17,24,000 ఎకరాలకు కొత్త ఆయకట్టు , 30 లక్షల ఎకరాలు స్టెబిలైజేషన్ చేశాం. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పూర్తి చేసిన ప్రాజెక్టులు.

తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, భక్త రామదాసు, మిడ్ మానేరు, ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2, అలాగే అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లు, ఎస్ఆర్ఎస్పి పునరుజ్జీవన పథకం, బాగారెడ్డి, సింగూరు కాలువలను, ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడం, కిన్నెరసాని కాలువలు, గొల్లవాగు, మత్తడివాగు, పాలెంవాగు, రాలివాగు, గడ్డెన్నసిద్దవాగు, చౌటుపల్లి హనుమంతరెడ్డి ఎత్తిపోతల పథకం, గూడెం ఎత్తిపోతల పథకం, బేత్‌పల్లి వరదకాలువ, ఎన్టీఆర్ కాలువ ఆరోజు నేను, తుమ్మల నాగేశ్వరరావు గారు పోయి ఇనాగురేషన్ చేశాం.

గట్టుపొడిచినవాగు, సమ్మక్క బ్యారేజ్ ఇవన్నీ ప్రాజెక్టులను కూడా తెలంగాణ ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగింది. గౌరవెల్లి రిజర్వాయరు పూర్తి చేశామని చదవలేదు కదా.

(గౌరవ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి నుంచి అంతరాయం)

మేము genuine గానే చెబుతామన్నా మీలాగ అట్లా చేయము. ఒక చిన్న కంపారిజంను కూడా గౌరవ సభ్యులు గమనించాలి. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం..

(ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారి నుంచి అంతరాయం)

మీకు టైమ్ వచ్చినప్పుడు మాట్లాడండి బ్రదర్. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లలో..

ఒక్క నిమిషం అన్నా, please, I am not yielding. గత కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లలో జలయజ్ఞం పేరుమీద ప్రాజెక్టులను స్టార్ట్ చేశారు. మన తెలంగాణలో జలయజ్ఞంలో ఆరోజు 19 భారీ ప్రాజెక్టులు, 12 మధ్యతరహా ప్రాజెక్టులు, 2 ప్రాజెక్టుల ఆధునికీకరణ మరియు వరంగల్, ఖమ్మం జిల్లాల్లో గోదావరి కరకట్టల నిర్మాణం.. మొత్తం 35 పనుల ప్రాజెక్టులు ఆరోజు తెలంగాణలో శాంక్షన్ చేశారు. ఈ 35 ప్రాజెక్టులు స్టార్ట్ చేస్తే పదేళ్లలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా అని నేను అడుగుతున్నాను, Except మన గుత్పా-అలీసాగర్ లిఫ్ట్. అది గత తెలుగుదేశం హయాంలో మంజూరై 90 శాతం పూర్తయితే, మిగిలిన ఆ 10 శాతం పనిని పూర్తి చేసి.. అది నీళ్లు సప్లిమెంటేషన్, కొత్త ఆయకట్టు కూడా కాదు. ఒక్క గుత్పా-అలీసాగర్ లిఫ్ట్ తప్ప, జలయజ్ఞంలో స్టార్ట్ చేసిన 35 ప్రాజెక్టులలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా అని మీ ద్వారా నేను అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:– గౌరవ శాసన సభ్యులను కోరుతున్నాను, ఈరోజు 2007లో మొదలుపెడితే 2014 వరకు దరిదాపు ఏ ప్రాజెక్టులైతే సంకల్పన చేశారో, వాటికి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ విషయంలో గాని, డిపిఆర్‌కి సంబంధించిన విషయంలో గాని, హెడ్‌వర్క్ చేపట్టడంలోగాని యుద్ధప్రాతిపదికన ఆరోజు కార్యాచరణ తీసుకొని ముందుకు నడవడం జరిగింది. ఒక్కటీ చేయలేదని అంటున్నారు. ఈరోజు నేను చెబుతున్నాను, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 99 శాతం కంప్లీట్ అయిపోయింది. అలాగే మా లక్ష్మణ్‌కుమార్ గారు మాట్లాడే గౌరవెల్లి ప్రాజెక్టు గురించి గాని, మా దగ్గర ఉన్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గాని ఎవరు నిర్లక్ష్యం వహించారు? ఎవరు ఈ బాధ్యత వహించాలి? అందుకోసమే నిన్న మా సభ్యులు కోరడం జరిగింది. అందరూ సభ్యులకు సంబంధించి గోదావరి, కృష్ణా నదులపై.. ఈరోజు మా రాజగోపాల్‌రెడ్డిగారు వారి నియోజకవర్గంలో సాగునీటి విషయంలో డిండి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను చెప్పారు. ఇట్లా అన్ని నియోజకవర్గాలలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదలుపెట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తికాకుండా చూడాలనే ఒక భావనతో వారు వెళ్లడం జరిగింది. ఈరోజు మేము చెబుతున్నాం మాకు భేషజాలు లేవు. ఏదైనా ఒక మంచి పని గత ప్రభుత్వాలు చేపడితే, దాన్ని ఇంకా మెరుగైన రీతిలో తీసుకుపోయే ప్రయత్నం చేస్తాం. ఎక్కడైనా తప్పిదాలు జరిగితే క్షుణ్ణంగా పరిశీలన చేస్తాం, విచారణ జరుపుతాం, కఠినమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు మొన్న చెప్పారు. భేషజాలు లేని ప్రభుత్వం మాది. మీరు మొదలు పెట్టిన మంచి పనిని మేము కూడా ఒక కాంక్షతో రాష్ట్రప్రగతిని దృష్టిలో పెట్టుకొని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తాం తప్ప.. ఈరోజు గౌరవ మాజీ మంత్రిగారు వాస్తవ విషయాలను చెబితే బాగుంటుంది. ఎందుకంటే, ప్రజలందరికీ కూడా తెలియజేసే విధంగా ఆలోచన చేసి ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను.

SRI T. HARISH RAO:- I appreciated Sridharbabu Garu.

మిస్టర్ స్పీకర్:– హరీష్‌రావు గారూ, దయచేసి కంక్లూడ్ చేయండి. మీరు గంట 40 నిమిషాలు మాట్లాడారు

శ్రీ టి. హరీష్‌రావు:– ఎట్లా సార్, ఇట్లా మీరు మాకు టైమ్ ఇవ్వకపోతే.

మిస్టర్ స్పీకర్ :– ఇంతవరకు డీవియేషన్ పోగా గంట 40 నిమిషాలు మాట్లాడారు. ఇంకా చాలామంది గౌరవ

సభ్యులు మాట్లాడేది ఉంది కాబట్టి తొందరగా కంప్లీట్ చేయండి ప్లీజ్.

శ్రీ టి. హరీష్ రావు:– ఇంకొక్క రిక్వెస్ట్ సార్ మీతోని. బయట మా ఇంటికెల్లి ఫోన్ వస్తే మా పి.ఏ. చిట్టి పంపిండు. నేను మాట్లాడుతుంటే, కెమెరా నాకు చూపిస్తలేరటా. మీకు చూపిస్తరటా, అటు చూపిస్తరటా. ఓన్లీ నా గొంతు మాత్రమే వినబడుతుందట. జర కెమెరా మాది కూడా చూపించండి సార్. ఇట్లనా సార్? కెమెరా కూడా చూపియ్యరా సార్? ఇందులో కూడా వివక్షనేనా సార్? ఓన్లీ మాట వస్తుందట, కెమెరాలో నేను కనబడుతలేదటా. చిట్టి వచ్చింది ఇప్పుడే. అక్కడ మూడు, నాలుగు కెమెరాలుంటే, నా ఫేస్ చూపిస్తలేరట, ఓన్లీ గొంతే వినబడుతుందటా. ముఖ్యమంత్రి గారు లేకపోతే ఉత్తమన్నా, లేకపోతే స్పీకరే కనబడుతున్నరటా. ఇంత అన్యాయమా, అరె... అరె.. అరె..

మిస్టర్ స్పీకర్:– హరీష్‌రావు గారూ, హౌస్‌లో ఆ విధంగా ఉండదు.

శ్రీ టి. హరీష్ రావు:– చిట్టీ చూపియ్యాలా సార్.

మిస్టర్ స్పీకర్:– చిట్టీ చూపియ్యండి.

శ్రీ టి. హరీష్ రావు:– ఇప్పుడే నాకు ఇంట్లోకెల్లి చిట్టీ వచ్చింది. మా పి.ఏ. పంపిండు.

మిస్టర్ స్పీకర్:– దయచేసి మీరు అలా మాట్లాడకండి. సీనియర్ శాసనసభ్యులు మీరు. అట్లా ఉండదు.

శ్రీ టి. హరీష్ రావు:– థాంక్యూ సార్, ఉండకపోతే I am happy.

(ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారి నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:– అన్నా, నువ్వు కూర్చోవే, నువ్వు గవర్నమెంట్‌లో ఉన్నావు, విప్‌వు. నువ్వు సభను సమన్వయం చేయాలి ఆపడం కాదు కూర్చో. గౌరవనీయులు శ్రీధర్‌బాబు గారు మంచి మాట చెప్పారు. I appreciate him. మా ప్రభుత్వం కష్టపడ్డది, మేము స్టార్ట్ చేశాం, ఒక్కటి పూర్తి చేయాలి కావొచ్చు. మీరు చిత్తశుద్ధితో పూర్తి చేయాలని అన్నారు. So, I appreciate him. నేను కూడా అదే చెప్పాలని అనుకున్నాను. నేను ఒక చిన్న ఉదాహరణ చెప్పి, ఆ విషయానికి వస్తాను.

కల్వకుర్తి ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో రూ.2,728కోట్లు ఖర్చు పెట్టి, 30 ఏళ్ల తర్వాత ఇచ్చిన నీళ్లు 13 వేల ఎకరాలు. అంత మాత్రాన ఇది గత ప్రభుత్వం స్టార్ట్ చేసింది, పక్కకు పెట్టాలని మేము ఆలోచించలేదు. మేము చిత్తశుద్ధితో ప్రయత్నం చేశాం. 3 లక్షల 7 వేల ఎకరాలకు కల్వకుర్తి ఆయకట్టు మేము తీసుకుపోయాం. నెట్టెంపాడు – మీరు రూ.1,735కోట్లు ఖర్చు పెట్టి, 2,300 ఎకరాలకు మాత్రమేనీళ్లిచ్చారు. ఇది గత ప్రభుత్వం స్టార్ట్‌చేసింది, ఆపాలని మేము అనుకోలేదు. పెండింగ్ పనులు పూర్తి చేసి 1,39,700 ఎకరాలకు తీసుకుపోయాం. బీమా – 2 వేల ఎకరాలకు ఖర్చుపెట్టి మీరిచ్చిన ఆయకట్టు 12,000 మాత్రమే. కాని మేము ఆరోజు కష్టపడి దాని పెండింగ్ పనులు పూర్తి చేసి.....(మైక్ కట్)

1.50 మ. **శ్రీ జూపల్లి కృష్ణారావు:–** అధ్యక్షా, హరీష్‌రావు గారు ప్రతి విషయంలో కూడా గట్టిగా మాట్లాడి నేను రాజీనామా చేస్తానని చెప్పడమంటే దాని ద్వారా ప్రజలు నిజమేనని నమ్మాలనే చిత్తశుద్ధి వారికి ఉన్నది. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ అయినా, నెట్టెంపాడు అయినా, కోయిల్‌సాగర్ అయినా ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే టేకప్ చేసి, ఆ హయాంలోనే కల్వకుర్తి మొదటి లిఫ్టును కూడా పూర్తి చేసి పంపింగ్ కూడా చేయడం జరిగింది. అంటే అడ్వాన్స్ స్టేజీలో ఉండింది. ఈ బిఆర్ఎస్ పార్టీ అదృష్టం బాగుండి 2014లో వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ బ్యాలెన్స్ వర్కును పూర్తి చేయడం జరిగిందనేది వాస్తవం. ఇందాక మా గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు గాని, గౌరవ ఇరిగేషన్ శాఖామాత్యులు మాట్లాడినప్పుడు నేను ఛాలెంజ్ చేస్తానని హరీష్‌రావు గారు వారికి ఎంతో చిత్తశుద్ధి ఉన్నట్లుగా మాట్లాడారు. ఇప్పుడు నేను గౌరవ శాసనసభ్యులు హరీష్‌రావు గారి దగ్గర ఎంత చిత్తశుద్ధి, నిజాయితీ ఉన్నదనేది ఇప్పుడే నేను క్లియర్ చేస్తాను.

నేను మాట్లాడిన తరువాత వారు నిజంగా రాజీనామా చేస్తారా లేదా అనేది తెలియాలి. వారు మాట్లాడుతూ ఎక్కడా అవినీతి జరగలేదని చెప్పారు. అసలు ప్రాజెక్టులలో అవినీతి జరిగిందా లేదా అనేది వారి ఆత్మ సాక్షిగా చెప్పాలి. మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ఒక లక్షా ఎనభై వేల కోట్ల రూపాయలకు టెండర్ పిలిచారు. ఆనాడు హరీష్‌రావు గారే ఇరిగేషన్ శాఖామాత్యులుగా ఉన్నారు. నేను స్పష్టంగా చదువుతాను దయచేసి వినండి. ఇదే ప్రాజెక్టులో అంటే మొత్తం 300 టెండర్లు ఉన్నాయి. ఈ 300 టెండర్లలో కూడా ప్రతి టెండరులో కూడా ఆన్‌లైన్, ఆన్‌లైన్ అంటే సీక్రెట్ టెండరు. సీక్రెట్ టెండర్ వేసిన సందర్భంలో ఆ కాంట్రాక్టర్లకు కల వచ్చిందో ఏమో తెలియదు గాని ఆ మొత్తం 300 టెండర్లలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఒక్కశాతం లెస్, అంటే ఒకరు పాయింట్ వన్, ఇంకొకరు పాయింట్ ఫైవ్, ఇంకొకరు పాయింట్ సిక్స్ అనే రకంగా మొత్తం లెస్‌దాన్ వన్ పర్సెంట్‌గా టెండర్లు వేశారు. ఈ టెండర్ల ప్యాకేజీలో మొదటిది 4,191వేల కోట్ల రూపాయల టెండరు. దీంట్లో పాయింట్ వన్ లెస్ పర్సెంటేజ్ ఇచ్చారు. అలాగే ఇంకొక టెండరు 4వేల 18 కోట్ల రూపాయలు. దీంట్లో పాయింట్ సిక్స్ మైనస్. ఇంకొకటి 3,524 కోట్ల రూపాయలు. ఇందులో జీరో పాయింట్ ఫైవ్ మైనస్. ఈ విధంగా చాలా ఉన్నాయి. నేను సంబంధిత లిస్టును ఇస్తున్నాను. 300 టెండర్లు ఒక లక్షా 80వేల కోట్ల రూపాయల విలువ చేసే టెండర్లు, ప్రతి టెండరు కూడా అయిదు మంది పది మంది కాంట్రాక్టర్లు టెండరు వేస్తే ప్రతి ఒక్కరు కూడా లెస్ వన్ పర్సెంట్ ఎలా వేశారని అడుగుతున్నాను. గతంలో ఇదే ఇరిగేషన్ టెండర్లలో కాంపిటీటివ్ టెండరుకు పోతే యాభై శాతం, అరవై శాతం లెస్‌లో పోయాయి. ఈరోజున కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు నేషనల్ హైవే జరుగుతున్నది. దాంట్లో కాంక్రీట్ ఉంది, సిమెంటు వర్కు ఉంది, బి.టి వర్కు ఉంది అయినా కూడా 38% లెస్‌లో జరుగుతున్నది. ప్రాజెక్టులకు సంబంధించి మొత్తం మట్టి పనులు, అయినా కూడా ఎందుకు ఈ ప్రకారం జరిగింది, దీని అర్థమేంటి, దీని లోగుట్టు ఏంది, లోగుట్టు పెరుమాళ్లకు ఎరుక అన్నట్లుగా ఆ లోగుట్టు హరీష్‌రావుకు, కెసిఆర్‌కు తెలియదా అని అడుగుతున్నాను. ఇప్పుడు హరీష్‌రావు గారిని రాజీనామా చెయ్యమనండి. లేదంటే నేను చెప్పినవి కరెక్టు కావని రుజువు చెయ్యమనండి. నేను చెప్పినవి వాస్తవాలు కాదా అని అడుగుతున్నాను. వీళ్లు ఎలా తప్పించుకుంటారు? గట్టిగా మాట్లాడినంత మాత్రాన, వారు రాజీనామా చేస్తానని చెప్పినంత మాత్రాన సరిపోదు, నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చెయ్యాలని కోరుతున్నాను. వందకు వంద శాతం ఆత్మ అనేది ఉంటే, నిజాయితీ ఉంటే హరీష్‌రావు గారు రాజీనామా చెయ్యాలి. నిజాయితీ అనేది కేవలం మాటలతో నమ్మించలేరు. అట్లాగే కృష్ణా రివర్ బోర్డుకు సంబంధించి కూడా కెఆర్ఎంబికి ఎలాగైతే గత ప్రభుత్వం అప్పగించలేదని చెప్పిందో అది కూడా శుద్ధ అబద్ధం. వందశాతం గత ప్రభుత్వమే అప్పగించినట్లుగా సాక్ష్యాలున్నాయి. నా దగ్గర కాగితాలన్నీ ఉన్నాయి. గట్టిగా మాట్లాడినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావు. కాబట్టి హరీష్‌రావు గారు ఇప్పుడు రాజీనామా చెయ్యాలి. లేదంటే నేను చెప్పింది వాస్తవం కాదని రుజువు చెయ్యాలి. మొత్తం తెలంగాణలో 4కోట్ల మంది ఉన్నారు. ఎవరిని అడిగినా ఇదే విషయం చెబుతారు. నేను అడిగిన దానికి హరీష్‌రావు గారు సమాధానం చెప్పాలి.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, ఈనాటి మంత్రుల పరిస్థితి ఎలా ఉన్నదంటే ఎవరికి వారు స్కోర్ చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. ఇదే మంత్రిగారు ఆనాడు మా కేబినెట్‌లో ఉన్నప్పుడు ఇదే శాసనసభలో కల్వకుర్తి ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు అని చాలాసార్లు ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని ఇదే శాసనసభలో మాట్లాడారు. కుర్చీ మారంగనే సీన్ మారింది. ఏదో లెస్ టెండర్ వన్ పర్సెంట్ అంటున్నారు. మీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో అన్ని టెండర్లు నాలుగు శాతం ఎక్సెస్సే. మరి అప్పుడు ఏం జరిగిందనే దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. Every tender of plus 4%. అందరు నాలుగు శాతం పైననే వేసి 28 ప్యాకేజీలు....ఆరోజు జరిగిన దానికి సమాధానం చెప్పాలి. దీని గురించి కావాలంటే

ఒకరోజు చర్చ పెట్టండి మేం సమాధానం చెబుతాం. ఒక విషయమేమంటే.....

(అంతరాయం)

ముఖ్యమంత్రి గారూ, కొంచెం వ్యంగ్యం తగ్గించుకొని మీ గౌరవం పెంచుకోండి. నేను ఏమంటున్నానంటే ఆనాడు పాయింట్ ఫైవ్ పర్సెంట్ నుంచి 3.5 పర్సెంట్‌కు మొబిలైజేషన్ అడ్వాన్స్ పెంచి టెండరు కంటే టెండర్ల తరువాత ఇష్టమున్నట్లు జి.ఓలిచ్చి అప్పటి ప్రభుత్వం పెంచిన దాని గురించి కూడా వైట్ పేపర్లో పెట్టి ఉంటే ఈరోజు బాగుండేది. కానీ ఈ ప్రభుత్వం పద్ధతి ఎలా ఉన్నదంటే మా మీద ఆరోపణలు చేసే విధంగా వారు మాట్లాడటమనేది కరెక్టు కాదు. నేనింకా ఆ వివరాలకు పోతే చాలా ఇష్యూలు ఉన్నాయి కాబట్టి ఆ ఇష్యూల్లోకి పోవడం లేదు గాని దాని మీద ఇంకొకరోజు డిస్కషన్ పెడితే పెట్టండి. అయితే ప్రాజెక్టు కాస్టు పెరిగిందనే దాని మీద పదే పదే మాట్లాడుతున్నారు. ఈ దేశంలో గాని ఈ రాష్ట్రంలో గాని ఏ ప్రాజెక్టు కాస్టు ఏ విధంగా పెరుగుతున్నాయనేది, ఎందుకు పెరుగుతాయనే విషయాన్ని ఈరోజు గమనించాల్సిన అవసరమున్నది. 1954లో 122 కోట్ల రూపాయలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టును ప్రారంభిస్తే, అది పూర్తయినప్పుడు 11వందల 83 కోట్ల రూపాయలైంది. అంటే తొమ్మిది రెట్లు(9 times) ప్రాజెక్టు కాస్టు పెరిగింది. ఎస్సారెస్పీని 40 కోట్ల రూపాయలతో మొదలుపెడితే, అది పూర్తయ్యేసరికి 4వేల 300 కోట్ల రూపాయలు అయింది. అంటే 107 రెట్లు పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాస్టు డబలైతేనే ఈ ప్రభుత్వం ఇంత లొల్లి పెడుతున్నది. మరి ఎస్సారెస్పీ 107 రెట్లు పెరిగింది. జూరాల ప్రాజెక్టును 70 కోట్ల రూపాయలతో ప్రారంభిస్తే 18వందల 15 కోట్ల రూపాయలు అయింది అంటే 25 రెట్లు పెరిగింది. పులిచింతల 565 కోట్ల రూపాయలతో మొదలు పెడితే 18 వందల 16 కోట్ల రూపాయలకు పెరిగింది. సింగూరు ప్రాజెక్టును 29 కోట్ల రూపాయలతో ప్రారంభిస్తే 169 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇంకొక విషయాన్ని కూడా ఇక్కడ గమనించాలి. ఇవ్వాళ సింగూరు డ్యాము 25 టిఎంసిలు, అంటే 25 టిఎంసిల సింగూరు డ్యాము ఆరోజు 169 కోట్ల రూపాయలకు పూర్తయింది. ఇదే సింగూరు డ్యామును ఇప్పుడు కట్టాలంటే కనీసం 4వేల కోట్ల రూపాయలు అవుతాయి. నేను చెబుతున్నదేమంటే.....దయచేసి ఈ ప్రభుత్వం గమనించాల్సింది ప్రాజెక్టుల రేట్లు పెరిగాయి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956 నుంచి 2014 వరకు ప్రాజెక్టుల మీద చేసిన ఖర్చు .....

2.00 మ. | శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, ఇది పూర్తిగా సభను, రాష్ట్రాన్ని మిస్‌లీడ్ చేయడం. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడు పిలిచిన ప్రాజెక్టులన్నీ EPC కాంట్రాక్టు సిస్టమ్ ద్వారా పిలిచారు. ప్రాజెక్టు వ్యయం పెరిగినా, తగ్గినా రాష్ట్రానికి సంబంధం లేదు. నేను అందుకే చెప్పింది, కేవలం రూ.38,000 కోట్లతో అగ్రిమెంటు చేసిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా దాన్ని కొనసాగిస్తే ఖర్చు పెరగకుండా, అదే డబ్బుతో అదే కాంట్రాక్టు విధానంతో ఆ కాంట్రాక్టరు కట్టి మనకు అప్పగించాలి. అలా చేయించుకోడానికి అవకాశం ఉన్న దానిని రీ–డిజైన్ చేసి లక్షా డెభై నాలుగు వేల కోట్లకు ఎందుకు పెంచారు? రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం కూడా EPC కాంట్రాక్టు పద్ధతిలోనే జరిగింది, దాంట్లో పెంచుకోడానికి అవకాశం లేదు. EPC కాంట్రాక్టు సిస్టమ్‌లో ధర పెరిగినా, తగ్గినా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేదు. ఆ కాంట్రాక్టు కాంట్రాక్టరు అగ్రిమెంటు ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి, ప్రభుత్వానికి అప్పగించాలి. అలా చేయించుకోడానికి అవకాశం ఉన్న రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను కేవలం రూ.1,400 కోట్లు పూర్తయ్యే ప్రాజెక్టును మీరు ఎందుకు రీ–డిజైన్ చేసి రూ.23,000 కోట్లు పెంచారనే కదా, కాంగ్రెస్ పార్టీ పదే పదే అడిగేది. ఇప్పుడు హరీష్‌రావు చెప్పేది కూడా అదే. పెరిగింది, పెరిగింది అని అంటున్నారు. పెరగడానికి అవకాశం లేకుండా ఉండేప్రాజెక్టులను కావాలని బిఆర్ఎస్ నాయకులే రీ–డిజైన్ చేసి అడ్డగోగులు పెంచేసుకొని, రాష్ట్ర ఖజానా అంతా దోపిడీ చేసి మళ్లీ ఇంకా తగుదునమ్మా అని చెబుతారేంటండి.

రాష్ట్రం అంతా బ్లేటెంట్‌గా చూస్తున్నారు, కాళేశ్వరం పగిలిపోయింది స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రాష్ట్రమే కాదు,

దేశమంతా చూసింది, ఇక్కడ అందరూ చూశారు, మీడియా చూసింది, ప్రజలు చూశారు. హరీష్‌రావు గారికి ఇంకా దాని గురించి వాదించడానికి ఏంముంది? దాంట్లో మేము దాచిపెట్టింది ఇంకా ఏమైనా ఉందా? ఇదే కాదు మేడిగడ్డపైన ఉన్న అన్నారం ప్రాజెక్టు కూడా లీకవుతుందని అది కూడా చూస్తారంటే మా వాళ్లు చూపించడానికి రెడీగా ఉన్నారు. చూపిస్తారా ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు? అన్నారం కూడా లీకవుతుందట అది కూడా చూస్తారంటే రాష్ట్ర ప్రజలకు చూపిస్తారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ఇంకా పదే పదే దాన్ని తప్పించుకోవడం కోసం, ఇంకా కాంగ్రెస్ నాయకులు తప్పు మాట్లాడుతున్నారు, భ్రమలు కల్పిస్తున్నారంటే ఇదెక్కడి అన్యాయం. చేసిన తప్పులను ఒప్పుకోడానికి... హరీష్‌రావు గారు దయచేసి ఇంక ముగించండి. వారికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను, ఏదో అయిపోయింది, మీరు తప్పులు చేశారు, ఇంజనీర్లు లేకుండా మీరే రీ–డిజైనింగ్ చేశారు, మీరే కుర్చీలు వేసుకొని కట్టించారు, మీరే పైపులు తెచ్చారు, మీరే మోటర్లు తెచ్చారు, మీరే ఇంజన్లు బిగిచ్చారు. మొత్తం అక్కడికి వచ్చింది, కనపడుతున్న దానిని ఒప్పుకొని, సరిచేయమని అడగండి, దయచేసి ముగించండి.

శ్రీ టి.హరీష్ రావు:– అన్నా మీరు ఇంతమంది లేచి చెబితే నేను ఏం చేయాలి? I will try to conclude. మేం చేసిందే చెప్పుకుంటున్నాము, చేయనిది మేము చెప్పడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు బయటకు వెళ్లి వారు చెయ్యనిది కూడా మేమే చేశామని చెప్పుకుంటున్నారు, ఇవ్వాళ ఏం జరుగుతుందో మనం చేస్తున్నాము. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో ఏం జరిగింది? నోటిఫికేషన్ ఇచ్చింది మేము, ఎక్జామ్ పెట్టింది మేము, రిటెన్ టెస్టు పెట్టింది మేము, ఫిజికల్ టెస్టు పెట్టింది మేము, మెయిన్ టెస్టు పెట్టింది మేము, రిజల్ట్స్ ఇచ్చింది మేము, మొత్తం మేము చేస్తే... సరే ఆ సబ్జెక్టుకు నేను వెళ్లను. I respect you Sir.

ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ఇందాక మిత్రులు శ్రీధర్‌బాబు గారు చెప్పిన దానికి కంటిన్యూయేషన్, I would like to give suggestion to the Government. శ్రీధర్‌బాబు గారు కూడా అదే అన్నారు, వారు మాట్లాడుతూ మేము కొంత కష్టపడ్డాము, తరువాత మీరు వచ్చి నీళ్లు ఇచ్చారని అన్నారు, సంతోషం. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను మేమే ప్రారంభించాము మీరు వచ్చిన తరువాత కాలువలో, కెనాల్‌లో పూర్తి చేసి నీళ్లు ఇచ్చారని అన్నారు. same thing నేను చెప్పదలచుకున్న ముఖ్యమైన విషయం I draw the attention of Uttam Kumar Reddy garu. ఇది మన పాలమూరు ఎత్తిపోతల పథకానికి చాలా బాధాకరమైన ప్రస్తావన. గతంలో ఏం జరిగిందంటే, 2005వ సంవత్సరంలోనే రిటైర్డ్ ఇంజనీర్లు ఒక డిపీఆర్ తయారు చేసి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారికి ఇచ్చారు. అప్పడు దురదృష్టం ఏమిటంటే ఎన్నికలకు ముందు సర్వే చేయడానికి జీ.ఓ. వస్తుందని అన్నారు కానీ అది రాలేదు. 2013వ సంవత్సరంలో, 2014వ సంవత్సరంలో ఎన్నికలకు పోవడానికి ముందు అప్పుడు కూడా రిటైర్డ్ ఇంజనీర్లు, ధర్నాలు, జలసాధన పోరాట సమితి జరిగితే 2013వ సంవత్సరం చివరిలో సర్వే కోసం ఒక జీ.ఓ. ఇచ్చారు. 2013వ సంవత్సరంలో సర్వే కోసం జీ.ఓ. ఇచ్చారు తప్ప కనీసం టెండరు పిలవలేదు, సర్వే కూడా ప్రారంభం కాని పరిస్థితి. సమయం లేదు గనుక వివరాల్లోకి వెళ్లడం లేదు. మా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించాము. ఆ ప్రాజెక్టును ప్రారంభించాము, ఖర్చు బాగా అయ్యింది, నీళ్లు ఇవ్వలేదనే మాట మంత్రి గారు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– హరీష్‌రావు గారూ, ఒక్క నిమిషం. మీరు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారు కదా. రామ్మోహన్ రెడ్డి గారు రెండు నిమిషాలు మాట్లాడతారు.

శ్రీ టి.హరీష్ రావు:– నేను మాట్లాడిన తరువాత మాట్లాడమని చెప్పండి, I am not the Government. నేను సమాధానం చెప్పను, వారిని ప్రభుత్వానికి చెప్పమని చెప్పండి. మా సభ్యులు కడియం శ్రీహరి గారికి ఇవ్వలేదు కదా. I draw the attention of Uttam Kumar Reddy garu. పాలమూరు ఎత్తిపోతల పథకంలో మనకు చాలా ఇబ్బందులు వచ్చాయి. ఆ ప్రాజెక్టు ప్రారంభించిన తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ ట్రైబ్యునల్‌కు వెళ్లి స్టే తీసుకొని వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ ట్రైబ్యునల్‌కు వెళ్లి స్టే తీసుకొని వస్తే మనం సుప్రీం కోర్టుకు వెళ్లి గ్రీన్ ట్రైబ్యునల్ స్టేను వెకేట్ చేయించి మేము త్రాగునీటి కోసమే ఆ ప్రాజెక్టును చేసుకుంటున్నామని చెప్పి, సుప్రీం కోర్టులో బలమైన వాదనలు వినిపించి మనం సుప్రీం కోర్టు ఆర్డర్ ద్వారా పనులను చేయించాము. గతంలో మనకు నీటి కేటాయింపులు లేవు గనుక దానిని సాగునీటి ప్రాజెక్టుగా చూయించుకునే అవకాశం లేదు., ఒకవైపు ట్రైబ్యునల్‌లో వాదనలు నడుస్తున్నాయి, మరోవైపు తొందరగా రిజర్వాయర్లను కట్టి పనులు చేసుకుంటే ముందు మనకు హక్కు ఏర్పడుతుంది, ట్రైబ్యునల్‌లో వాటర్ అలకేషన్ వచ్చే అవకాశం ఉంటుందని ఆ ప్రాజక్టును ముందుకు తీసుకువెళ్లాము.

గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు ఒక టిఎంసికి తగ్గించారని అన్నారు. వాస్తవానికి తగ్గించింది మోటర్లు పెట్టే విషయంలోనే. టన్నెల్స్ 2 టిఎంసిలకు తవ్వాము, రిజర్వాయర్లను కూడా అదే విధంగా కట్టాము, పంపు హౌసులు కూడా 2 టిఎంసిలకు చేశాము, ఆయకట్టుకు మాత్రం ఒక టిఎంసికి మోటర్లు పెట్టాలని ప్రభుత్వ ఆలోచన. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి చెప్పాల్సిన విషయం ఏమిటంటే మనం ఇందులో రెండు అడుగులు ముందుకు వేశాము, ఒకటి 45 టిఎంసిల మైనర్ ఇరిగేషన్ సేవింగ్ చూపించి, మరో 45 టిఎంసిల గోదావరి నీళ్లను కృష్ణా నదికి మళ్లించారు గనుక నాగార్జునసాగర్ పైభాగాన 45 టిఎంసి నీటిని వాడుకునేందుకు బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చింది. ఆ 90 టిఎంసిల నికర జలాలను దీనికి కేటాయించి, సిడబ్ల్యూసి, కెఆర్ఎంబిలకు డిపిఆర్‌లను పంపించి అనుమతులను అడిగాము. వారు అనుమతులు ఇవ్వకపోతే కూడా గట్టిగా కొట్లాడి అప్పర్ భద్రకు కర్ణాటకకు ఎట్లా ఇస్తారు? మాకు ఎట్లా ఇయ్యరు అన్న తరువాత వాళ్లు ఒప్పుకోవడం, ఆ డిపిఆర్ పరిశీలన జరిగింది. ఇప్పటికి ఆరు అనుమతులు కూడా వచ్చాయి. అటవీ అనుమతి, CEA అనుమతి, CSMRS అనుమతి, గిరిజన మంత్రిత్వ శాఖ అనుమతి, భూగర్భ జల బోర్డు అనుమతి, అదే విధంగా EAC కూడా రెకమండ్ చేసింది, ఇప్పుడు అది కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నది. ఒకసారి EAC రెకమండ్ చేస్తే జనరల్‌గా కేంద్ర ప్రభుత్వం ఇచ్చేస్తుంది. ఆ ఈసీని తొందరగా తెప్పిస్తే మనం కాలువలు తవ్వుకోవచ్చు. సాగునీటి కాలువలు తవ్వుకుంటే రైతాంగానికి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. తేదీ.10.08.2023నాడు EAC రెకమెండ్ చేసింది కాబట్టి ప్రభుత్వం దానిపైన దృష్టి పెట్టి ఈసీ తెచ్చినట్లైతే పంట కాలువలు తవ్వుకొని, రైతాంగానికి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఎట్లైతే మేము కల్వకుర్తి, నెట్టంపాడుకు నీళ్లు ఇచ్చి సాగునీటి సౌకర్యం కల్పించామో ఇక్కడ కూడా మేజర్ పనులు పూర్తయ్యాయి, పంట కాలువలు తవ్వి నీళ్లు ఇచ్చే పని చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా కేంద్ర ప్రభుత్వంపై అనేక రకాలుగా ఒత్తిడి తెచ్చి సెక్షన్–3 సాధించుకున్నాము, సెక్షన్–3 అనేది మనకు ప్రాజెక్టుల వారిగా నీటి కేటాయింపులు జరుగుతాయి. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి, పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకాలకు నీళ్లు ఆపాలంటే సెక్షన్–3 ముందు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఆరు నెలల్లో ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు జరిగేటట్లుగా ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తే తెలంగాణకు కృష్ణా జలాలలో బ్రహ్మాండమైన వాటా వచ్చే అవకాశం ఉంటుంది. సెక్షన్–3 రావడానికి కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీం కోర్టుకు తిరిగి చివరిగా దాన్ని సాధించాము. దాంట్లో ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తే మనకు 299 టిఎంసి కాదు, 600 టిఎంసిలకు పైగా నీళ్లను తెచ్చుకునే అవకాశం ఉంటుంది గనుక దానిపైన దృష్టి పెట్టాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

మేడిగడ్డ విషయంలో కూడా... వర్షాకాలం వస్తుంది. వర్షాలు వచ్చేలోపు ఆ ప్రాజెక్టుకు మరమ్మత్తులు గనుక చేయించకపోతే బ్యారేజీ మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంటుంది, గనుక దానిపై యుద్ధ ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను. ఎస్ఎల్‌బిసి విషయంలో మిగతా విషయాలను గౌరవ సభ్యులు, మంత్రులు అడిగారు సమయం లేదంటున్నారు గనుక మీ మీద ఉన్న గౌరవంతో ముగిస్తున్నాను.

MR. SPEAKER:- House is adjourned for lunch break.

(Then the House was adjourned at 2.10 P.M. for lunch break)

3.10 సా. (భోజన విరామానంతరం, సభ తిరిగి సాయంత్రం 3.11 నిమిషాలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం):- అధ్యక్షా,మూడవ శాసనసభకు ఎన్నికైన తరువాత మొదటిసారి సభలో మాట్లాడే అవకాశమిచ్చిన సభాపతి గారికి, గౌరవ కేసిఆర్ గారికి మరియు నా నియోజకవర్గ ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు సభలో ప్రాణహిత-చేవెళ్ల మీద మాట్లాడతూ నా పేరు ప్రస్తావించడమే కాకుండా వారు మరొకసారి ఈ సభలో చేవెళ్ల చెల్లెమ్మ అని గౌరవ రాజశేఖర్‌రెడ్డి గారిని గుర్తు చేసుకునే విధంగా మాట్లాడినందుకు చాలా సంతోషం. ఆ ప్రాజెక్టుకు ఆరోజు ప్రాణహిత-చేవెళ్ల అనే పేరు రావడానికి కారణమైన రాజశేఖర్‌రెడ్డి గారిని కూడా కచ్చితంగా గుర్తుచేసుకుంటాను. ఎందుకంటే చేవెళ్ల ప్రాంతం ఆరు వందల మీటర్ల ఎత్తుపైన ఉంటుంది. అక్కడ బోర్లు వేసినా నీళ్లు పడవు. గతంలో మేం రాజశేఖర్‌రెడ్డి గారితో కలిసి ఈస్ట్ గోదావరికి వెళ్లినప్పుడల్లా వారితో షేర్ చేసుకున్న మాటలు ఏమిటంటే ఇక్కడ పచ్చని పొలాలు, కాలువలలో నీళ్లు ఉంటే మా దగ్గర ఎండిపోయిన పొలాలు ఉంటాయని మాట్లాడుతున్నప్పుడు, ప్రాజెక్టు నుంచి మా ప్రాంతానికి నీళ్లు తీసుకొస్తామన్నప్పుడు వికారాబాదు, పరిగి, చేవెళ్ల ప్రాంతంలో నీళ్లు రావాలని మేము అడుగుతున్న సందర్భంలో మాది ఎత్తైన ప్రాంతం అయినప్పటికీ ఎలాగైనా ఆ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చే ప్రయత్నం చేద్దామని ఆరోజు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పన చేయడమే కాకుండా, మొదటిసారి ఫౌండేషన్ వేసినప్పుడు చేవెళ్ల సెంటిమెంటుతో రాజశేఖర్‌రెడ్డి గారు అక్కడే వేసినందుకు నేను చాలా సంతోషపడ్డాను. ఎందుకంటే ఆ ప్రాంతంలో సాగునీరు వస్తే ఆ ప్రాంత రైతులకు మేలు జరుగుతుంది, త్రిబుల్ ఎన్ జి.ఓ గుదిబండగా ఉన్నది, బోర్లు వేసుకోనివ్వరు, చెక్‌డ్యాంలు కట్టుకోనివ్వరు, కనీసం ఈ ప్రాజెక్టు ద్వారా వస్తేనైనా మా ప్రాంతం బాగుపడుతుందని సంతోషపడ్డాము. అది వికారాబాదు కావచ్చు, పరిగి కావచ్చు, చేవెళ్ల కావచ్చు కానీ చాలా సంతోషమనిపించింది. మొదట్లో ఫౌండేషన్ వేసినప్పుడు కూడా ఆరోజు నేను కరీంనగర్‌కు ఇంఛార్జిగా అక్కడకు వెళ్లినందుకు చాలా సంతోషమనిపించింది.

ఆ తదనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తరువాత ఆ ప్రాజెక్టులో టెయిలెండ్ ఉన్నది ఇవ్వలేమని అప్పుడున్న ప్రభుత్వం క్యాన్సిల్ చేస్తున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు,రామ్మోహన్‌రెడ్డి గారు, రాజేందర్‌నగర్ ఎమ్మెల్యే గారు అందరం కలిసి ఆరోజు ఆ టన్నెల్ విజిట్ చేసి కచ్చితంగా నీళ్లు ఇవ్వాలని అడగడం జరిగింది. ఆరోజు పార్టీ సపోర్టు కూడా అడిగి ఉన్నాము. ఆరోజు రామ్మోహన్‌రెడ్డి గారు కూడా చాలా సార్లు ఈ సభలో ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఆరోజు ఇక్కడ కొడంగల్ శాసనసభ్యులుగా వారు కూడా ఈ సభలో ప్రస్తావించారు. కానీ ఆరోజు క్యాన్సిల్ అయిన తరువాత పాలమూరు-రంగారెడ్డి ఈ ప్రాంతానికి దగ్గర్లో ఉంటుంది కాబట్టి మా ప్రాంతానికి నీళ్లు ఇస్తామని చెప్పినప్పుడు రామ్మోహన్‌రెడ్డిగారు శాసనసభలో మాట్లాడిన తరువాత మళ్లీ అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు రామ్మోహన్‌రెడ్డి గారితో మాట్లాడి అక్కడ నుంచి అయితే దగ్గర ఉంటుంది కాబట్టి దగ్గరి నుంచి నీళ్లు తీసుకోవచ్చని రిజర్వాయర్లు అక్కడ కట్టొచ్చు అని మాట్లాడుతున్న సందర్భంలో ఆరోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇక్కడున్న గౌరవ శాసనసభ్యులు అంటే ఆరోజు గౌరవ రామ్మోహన్‌రెడ్డిగారు కావచ్చు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు కూడా ఇక్కడే ఉన్నారు.

ఆ తరువాత 2018లో నేను శాసనసభకు మొదటిసారి వచ్చినప్పుడు నా మొదటి ప్రసంగం కూడా అదే ఉంది. నేను

గట్టిగా ఆరోజు ఉన్న గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని కాళేశ్వరం కట్టినట్లుగానే పాలమూరు-రంగారెడ్డిని కూడా చాలా స్పీడ్‌గా కట్టండి. ఎందుకంటే మా వికారాబాదు, పరిగి, చేవెళ్ల ప్రాంతాలు ఎడారిగా ఉంటాయి. కాబట్టి కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత స్పీడుగా చేస్తున్నారో మా పాలమూరు-రంగారెడ్డిని కూడా అంతే స్పీడుగా చేయాలని కోరడం జరిగింది. నేను ఏ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా చేవెళ్ల నియోజకవర్గాన్ని మా కుటుంబం మర్చిపోదు. కాబట్టే ఆరోజు మిమ్మల్ని ఛైర్మన్‌గా పెట్టుకొని చేసిన కార్యక్రమాలు మీకందరికీ తెలుసు. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఒక్క మాట చెప్పారు. తప్పకుండా పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేసుకుంటాం, కొన్ని లీగల్‌గా ఇబ్బందులున్నాయి, చేవెళ్ల, వికారాబాద్, తాండూరు, పరిగి ప్రాంతాలకు సాగునీరు తప్పకుండా తీసుకురావాలి కాబట్టి తప్పకుండా చేస్తామని చెప్పిన దాంట్లో భాగంగా ఈరోజు రిజర్వాయర్లు పూర్తయ్యాయి. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి ఈ సభా వేదిక నుండి మీద్వారా విజ్ఞప్తి ఏమిటంటే రిజర్వాయర్లు పూర్తయ్యాయి కాబట్టి వీలైనంత తొందరగా కాలువలు తవ్వించి మా ప్రాంతానికి సాగునీరు అందించాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– థ్యాంక్యూ మేడమ్. టి. రామ్మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

డా. టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి):– అధ్యక్షా, మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. మన రాష్ట్రంలో ఇప్పుడున్న నాగార్జునసాగర్ గాని శ్రీశైలం, జూరాల ప్రాణహిత - చేవెళ్ల, పాలమూరు - రంగారెడ్డి వంటి ప్రాజెక్టులను కట్టించింది కాంగ్రెస్ పార్టీ. మన దేశ స్వాతంత్ర్యం గురించి పది సంవత్సరాలు జైలు జీవితం గడిపిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలని చెప్పారు. శ్రీధర్‌బాబు గారు శాసనసభ వ్యవహారాల మంత్రి, వారి సోదరుడు శ్రీనాథ్ నా క్లాస్‌మేట్. మేము శాతవాహన పి.జి కళాశాలలో ఎంబిఏ చదువుతున్నప్పుడు మానేరు డ్యాంలో మేము స్విమ్మింగ్ చేసేది. ఇందాక హరీష్‌రావు గారు మాట్లాడుతూ మానేరును కూడా వారే కట్టారని చెప్పారు, ఇది మరీ అబద్ధాలను ప్రచారం చేయడం తప్ప మరొకటి కాదు.

అదే విధంగా మాకు కూడా ఒక కోరిక ఉంటుంది. మనం బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరును ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు పెట్టుకున్నాము. ఎందుకంటే వెంకట్‌స్వామి గారు ఆరోజు మన తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు రావాలంటే అణగారిన పేద వర్గాలు అంటే ఎవరైతే సన్నకారు, చిన్నకారు రైతులుంటారో వాళ్లు బోర్లు వేసుకోలేక కష్టాలల్లో ఉండి వాళ్ల భూములను బీడు పెట్టుకునే పరిస్థితులలో వాళ్లను ఓదార్చడానికని చెప్పి ఆరోజు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి ఈ యొక్క పేరును పెట్టి ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. మనం రాజకీయాల్లోకి ఎందుకొచ్చామంటే కనీసం మనం మరణించిన తరువాతనైనా ఆ పేరును ఎవరైనా యాది చేసుకోవాలని ఆ చనిపోయిన వారి పేర్లను పెట్టుకుంటాము. అదే విధంగా శ్రీపాదరావు గారు కూడా మీ స్థానంలో స్పీకర్‌గా ఉండి మన రాష్ట్రంలోపల కరీంనగర్ ప్రాంతం లోపల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వ్యక్తి. ఎందుకంటే శ్రీనాథ్ అనే అతను చిన్నప్పటి నుంచి నా క్లాస్‌మేట్, మేమంతా స్టూడెంట్స్‌గా ఉన్నప్పుడు మానేరు డ్యాంలో స్విమ్మింగ్ చేసేవాళ్లం. నేనొక గ్రేట్ స్విమ్మర్‌ను. స్విమ్మింగ్ కాంపిటీషన్‌లో ఎప్పుడూ నేనే ముందుండేవాడిని. మనం ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీపాద ఎల్లంపల్లి అనే పేరు పెట్టుకున్నాం, అట్లాగే నాకు కూడా ఒక కోరిక ఉన్నది. కనీసం నేను చనిపోయిన తరువాతనైనా సరే నా పరిగి నియోజకవర్గంలో, నా వికారాబాద్ నియోజకవర్గంలో గాని ఉన్న కాలువకు రామ్మోహన్‌రెడ్డి కాలువ అని పేరు పెడితే చాలు అనే కోరిక నాకున్నది.

3.20 సా. అధ్యక్షా, గతంలో సాగు నీటిపారుదల శాఖా మాజీ మాత్యులు శ్రీ టి. హరీష్ రావు, నేను ఉద్యమ సమయంలో కలసి పని చేయడం జరిగింది. ఆ ఉద్యమ సమయంలో పరిగి నియోజకవర్గానికి వారు ఎప్పుడైనా వస్తే నా ఇంట్లోనే ఇద్దరం కలసి భోజనం చేసే వారిమి. భవిష్యత్తులో

వారు నా నియోజకవర్గంలో ఏవైనా సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తారని అప్పుడు ఆశపడేవాడిని. అప్పుడు పరిగి నియోజకవర్గం నుండి వేలాది మందిని వికారాబాద్‌కు తరలించి మా ప్రాంతంలో ఉన్నటువంటి సన్న, చిన్నకారు పేద రైతులకు సాగునీరు అందాలని ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ నీటిని చేవెళ్ల వరకే కాకుండా పరిగి, వికారాబాద్, తాండూరు వరకు రావాలని మీయముందే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అధ్యక్షా. ఆ సభలో మీరు, సబితా ఇంద్రారెడ్డిగారు కూడా ఉన్నారు. ముఖ్యమంత్రి గారు ఇంకొక నిమిషమైతే వేదిక దిగి వెళ్లిపోతారన్న సమయంలో ప్రాణహిణ–చేవెళ్ల ప్రాజెక్ట్‌ను పొడగిస్తున్నామని వారు తెలియజేయడం జరిగింది. కానీ, వారు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించకపోగా మేము, సబితా ఇంద్రారెడ్డి గారు, మిగతా అందరం కలసి ప్రాణహిత–చేవెళ్ల సాధన సమితిని ఏర్పాటు చేసి మిమ్మల్ని అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షా. మనం ఎన్నో పోరాటాలు చేయడం జరిగింది. కానీ, టిఆర్ఎస్ పార్టీ వాళ్లు అధికారంలో ఉండి, చందిప్ప దగ్గర నడుస్తున్న ప్రాజెక్టులోకి వందల మీటర్ల లోపలికి దిగాము. జెసిబిలు, టిప్పర్లతో కిలోమీటర్లకొద్ది పని జరుగుతుంటే అదొక అద్భుత ప్రపంచంలాగా కనిపించింది. అప్పుడు ఎంత సంతోషమంటే, అంత సంతోషం అనిపించింది. ఎందుకంటే, మాదగ్గర ఉన్నటువంటి గండేడు, కుల్కచెర్ల అంతా కూడా మెట్టపంటలు. అక్కడ చాలామంది పేదవాళ్లే. వారికి కనీసం ఈ నీళ్లైనా వస్తాయేమోనని కలగన్నాను. మనం అంత కష్టపడి ముఖ్యమంత్రి గారిని మెప్పించి శాంక్షన్ చేయించుకున్నాం. కానీ, ఆ ప్రాజెక్టును రద్దు చేయడంతో చాలా బాధనిపించింది. మిమ్మల్ని మేము ఛైర్మన్‌గా పెట్టుకొని ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేస్తే, మీమీద, నామీద కేసులు పెట్టారు. ఆ కేసులపై ఎమ్మెల్యే/ఎంపీలకు ఉన్నటువంటి నాంపల్లి కోర్టుకు ఈరోజు కూడా వెళ్తున్నాము. ఆరోజు కుల్కచెరువు నుండి అంతారం వరకు ప్రాజెక్టు నిర్మించాలని పాదయాత్ర చేస్తే, అప్పుడు సాగునీటి పారుదల మంత్రిగా ఉన్నటువంటి హరీష్ రావు గారు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో అక్కడికి వచ్చి మేము సాగునీటి ప్రాజెక్టులు కడతాము, రాంమోహన్ రెడ్డి ఎందుకు పాదయాత్ర చేస్తున్నాడని వార్తా పత్రికల్లో స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఆ వార్తా పత్రికల స్టేట్‌మెంట్స్ అన్నీ కూడా నా దగ్గర ఉన్నాయి.

ఈవిధంగా ప్రాజెక్టులు కట్టకుండా మనం సాధించుకున్న ప్రాజెక్టులు రద్దుచేసి, మొబిలైజేషన్స్ పేరిట కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వాన్సులు తీసుకుంటున్నారని ఈరోజు తాను శాసనసభలో మాట్లాడటం జరుగుతుంది. మొబిలైజేషన్ కింద అడ్వాన్సెస్ తీసుకున్న వారినుండి అప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్సెస్‌ని రికవరీ చేయడం జరిగింది. మొబిలైజేషన్ కింద తీసుకున్న అడ్వాన్సెస్‌ని రికవరీ చేసిన రుజువులన్నీ నాదగ్గర ఉన్నాయి. ఆ రుజువులన్నీ నేను ఆర్‌టిఐ యాక్ట్ కింద పొందడం జరిగింది. రికవరీ చేసినట్లుగా ఒకవేళ నిరూపించకపోతే నేను పరిగి ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తాను. అదే కాంట్రాక్టర్లకి అప్పుడున్నటువంటి టిఆర్ఎస్ ప్రభ్వుత్వం పనులు కట్టబెట్టడం జరిగింది.

ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మించే సమయంలో కాంట్రాక్టర్ల నుండి మొబిలైజేషన్స్ అడ్వాన్సెస్ పేరిట కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వాన్సులు తీసుకుంటున్నారని ఏదైతే చెబుతున్నారో అదే కాంట్రాక్టర్లకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో, వాళ్లే పనులు ఇచ్చి వారితో వేల కోట్ల పనులు చేయించినమాట వాస్తవమా? కాదా? అన్న విషయాన్ని హరీష్‌రావు గారు తెలియజేయాలని కోరుతున్నాను. ఈవిధంగా వారు బట్ట కాల్చి మీద వేస్తున్నారు. వారు ఏమని అనుకుంటున్నారంటే, ఈ సభలో ఉన్నవారికి ఏమీ తెలియదు. మేము ఏది మాట్లాడితే అది చెల్లుబాటు అవుతుంది అనుకుంటున్నారు. ఆర్‌టిఐ కింద తీసుకున్న సమాచారం నాదగ్గర ఉంది. అదే కాంట్రాక్టర్లకు ఇదే బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ కాంట్రాక్ట్ పనులు ఎట్లా అప్పగిస్తారు? వారిది మొత్తం upto date ఉంటేనే కదా అప్పగించేది. మనమీద కేసులు పెడుతారు, దాంతో మనం కోర్టుల వెంబడి తిరగాలి. వాళ్లేమో వారిదగ్గర ఉన్నటువంటి పాములపర్తి, తడకపల్లి ప్రాజెక్టులను పెద్దఎత్తున పెంచుకుంటారు. వాళ్ల నియోజకవర్గాలను అంతర్జాతీయ స్థాయిల్లో అభివృద్ధి చేసుకుంటారు. కానీ, మన నియోజకవర్గాలు ఎందుకు అభివృద్ధి కావడం లేదు, వారి

నియోజకవర్గాలు ఎందుకు అభివృద్ధి చెందుతున్నాయని మనదగ్గర ఉన్నటువంటి పేద వర్గాల వారు మనదిక్కు చూస్తున్నారు. మన దగ్గర లేంది ఏమిటీ? వారి దగ్గర ఉన్నది ఏమిటీ అధ్యక్షా?

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి నేను పి.హెచ్‌డి. చేసినటువంటి డాక్టరేట్‌ను. ఏ విషయంలో కూడా మనం ఎవరికంటే తక్కువ కాదు. కానీ, వారు ఒక సిద్దిపేటనో, సిరిసిల్లనో, గజ్వేల్‌నో అభివృద్ధి చేసి, మనమంతా వెనకబడిన వారుగా, మనం ఏమీ అడగలేము అన్నట్లుగా, మన ప్రాంతం గురించి మనం పోరాటం చేయడం లేదు అన్నట్లుగా మనమీద కేసులు పెట్టి మనల్ని అధోగతి పాలు చేయడం జరిగింది.

రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారిని ఓదార్చడానికి ఒకరోజు రాహుల్‌గాంధీ గారు నిర్మల్ రావడం జరిగింది. నేను సిఎల్‌పి కార్యదర్శిగా, జానారెడ్డి గారు సిఎల్‌పి నాయకుడిగా తన పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. పాదయాత్ర పూర్తి చేసుకొని మేము ఇద్దరం కలసి తిరుగు ప్రయాణం అవుతున్నాం. ఆ సమయంలో కెసిఆర్ గారు నాకు ఫోన్ చేసి, రాంమోహన్ గారూ, నీ నియోజకవర్గంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నామని చెప్పడం జరిగింది.

సరేలే, ఏదో ఒక ప్రాజెక్ట్ వస్తుందని అనుకున్నాను. గోదావరి నీళ్లు వస్తాయి అనుకుంటే, కృష్ణా నీరు ఇస్తామంటున్నారు. గోదావరి ప్రాజెక్టు నుండి మాకు assured water ఉన్నాయి. అవి వస్తే బాగుండేది అనుకున్నాను. కానీ, వాటిని రద్దు చేయడం జరిగింది. సరే, ఏదేమైనా ఇవైనా వస్తాయని అనుకున్నాను. మూడు హెలికాప్టర్స్ పంపిస్తున్నానని కెసిఆర్ గారు చెప్పడం జరిగింది. వాటిని నా నియోజకవర్గంలోని గండేరులోని విశ్వభారతి కళాశాలలో ల్యాండ్ చేయడం జరిగింది. హెలికాప్టర్‌లో చేరుకున్న చీఫ్ ఇంజనీర్లకు ఒక యాట కోసి దావత్ ఇచ్చాను. ఎందుకంటే, రైతు బిడ్డగా నా ప్రాంతానికి నీళ్లు రావాలని కల గన్నాను. కానీ, అక్కడికి వచ్చిన అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేయడం జరిగింది. అధికారులు సాలాగర్ ప్రాజెక్ట్‌ను మరియు అంతారం ప్రాజెక్ట్‌ను సందర్శించడం జరిగింది. వీటన్నింటినీ పరిశీలించిన తరువాత కొందుర్గు, పరిగి, లక్ష్మీదేవిపల్లి పక్కనే షాద్‌నగర్ శాసనసభ్యుడు, వారు చాలా పేద కుటుంబం నుండి వచ్చారు. వారి నియోజకవర్గమైన షాద్‌నగర్ మరియు నా నియోజకవర్గం పరిగి మధ్యన ఉన్నటువంటి కొందుర్గు, పరిగి, లక్ష్మీదేవిపల్లి వద్ద 20టిఎంసిల ప్రాజెక్టును నిర్మిస్తున్నామని దానికి డ్రాయింగ్స్ శాంక్షన్ చేయడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, నీటిపారుదల శాఖా మాత్యులు శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మంత్రి పదవిని సైతం చిత్తు కాగితంతో సమానంగా వ్రాసి పడేసినటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు. ఈ ముగ్గురు ఎంపీలుగా గెలిచి పరిగి నియోజకవర్గానికి వచ్చి ఈ కొందుర్గు, పరిగి, లక్ష్మీదేవిపల్లి వద్ద ప్రాజెక్ట్ నిర్మించాలని అఖిలపక్షం నాయకుడిగా ఈ కార్యక్రమానికి ఉద్యమ నాయకుడిగా మిమ్మిల్ని ఛైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఇలా మనందరం కలసి పోరాటం చేసినా ఇంతవరకు ఆ ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు బిఆర్ఎస్ ప్రభుత్వం. ఈ పరిగి గతంలో హైదరాబాద్ జిల్లాలో ఉండేది. గతంలో మా అన్న రవీందర్ రెడ్డి ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తే వారికి నేను లెటర్ వ్రాసినప్పుడు హైదరాబాద్ జిల్లా అని వ్రాసేవాడిని. వికారాబాద్ కూడా హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉండేది. తెలంగాణ రాష్ట్రంలో 43శాతం జనాభాగా ఉన్నటువంటి అట్లాంటి మనల్ని బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూసింది. మన ప్రాంతంలో ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించలేదు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా రంగారెడ్డిలో ఒక్క గడ్డపార కూడా దిగలేదు. కనీసం ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందించలేదు. ఈవిధంగా రంగారెడ్డి జిల్లాకు తీరని అన్యాయం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే, అది కేవలం బిఆర్ఎస్ పార్టీనే. ఈవిధంగా మన ప్రాంతానికి అన్యాయం చేయడమే కాకుండా, మనల్ని తీసుకొని పోయి ఎక్కడో ఉన్న జోగులాంబ జోన్‌లో వేయడం జరిగింది. ఎంపీ ఎన్నికల సందర్భంలో గులాం నబీ ఆజాద్ గారితో మీటింగ్ పెట్టి జోగులాంబ జోన్‌లో ఉన్నటువంటి

రంగారెడ్డి జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని విన్నవించుకుంటే అప్పుడు ఆరు నెలల తరువాత జోగులాంబ జోన్‌లో ఉన్నటువంటి రంగారెడ్డి జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపడం జరిగింది.

ఈ విధంగా మన ప్రాంతానికి నీళ్లు రాకుండా, నిధులు రాకుండా, నియామకాలు రాకుండా మోసం చేసినటువంటి పార్టీ ఏదైనా ఉందీ అంటే, అది కేవలం బిఆర్ఎస్ పార్టీనే. కాబట్టి, ప్రాంతేతరుడు మోసం చేస్తే, ప్రాంతం పొలిమేర వరకు తరమాలన్నారు. అదే ప్రాంతం వాడు మోసం చేస్తే, ప్రాంతంలోనే బొందపెట్టాలన్నారు. కాబట్టి ఈ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో పూర్తిగా ఓడించి ప్రజాస్వామ్యబద్ధంగా మా నాయకుడు రేవంత్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం జరిగింది. అన్ని నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నారు.

మన ప్రాంతానికి ఇంతటి అన్యాయం ఎప్పుడూ జరగలేదు. కేవలం బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో జరిగిందని తెలియజేస్తున్నాను. కాబట్టి, ఇప్పుడైనా సరే, గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు నీటి పారుదల శాఖా మంత్రివర్యులను కోరుతున్నాను. కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తామంటున్నారు. కానీ, అలా కేంద్ర నిధులతో కాకుండా, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మన రాష్ట్ర నిధులే నేరుగా బడ్జెట్‌లో కేటాయించి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. వరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్, చేవెళ్ల, రాజేంద్రనగర్ లాంటి అన్ని ప్రాంతాలకు కూడా తీరని అన్యాయం జరిగింది. కాబట్టి, రాష్ట్ర వాటా నిధులు కూడా కేటాయించాలని చెప్పి మీదృష్టికి తీసుకువస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి(పాలేరు):- అధ్యక్షా, నా తరఫున, మా కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుండి 2019 వరకు శ్రీ హరీష్ రావు గారు సాగు నీటిపారుదల శాఖా మాత్యులుగా ఉన్నప్పుడు వారు సాధించిన అంశాలతోపాటుగా, తెలంగాణ ఏర్పడటానికంటే ముందు జరిగిన అంశాల మీద వారు చాలా వివరంగా, విపులంగా, దీనికి కౌంటర్‌గా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా నీటిపారుదల శాఖలో వారు చాలా చేశామని చెబుతున్నారు. అదేవిధంగా కౌంటర్‌గా గతంలో అవి జరిగాయి కాబట్టి, ఇప్పుడు ఇవి జరిగాయని ఉదాహరణగా మేడిగడ్డ ప్రాజెక్టును కంపేర్ చేస్తూ కొన్ని ఉదాహరణలు ఇచ్చారు.

3.30 సా. ఇరిగేషన్‌లో అన్యాయం జరిగింది. ఇతరత్రా అన్ని అంశాలలో తెలంగాణకు అన్యాయం జరిగింది కాబట్టే అనేక మంది పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము. ఈ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఈ పది సంవత్సరాలు అటు గోదావరి పరివాహక ప్రాంతాలు, గోదావరి మీద వున్న బ్యారేజీలు, రిజర్వాయర్లు, ఇటు క్రిష్ణా పరివాహక ప్రాంతంలో వున్న బ్యారేజీలు, రిజర్వాయర్లు వీటన్నిటిని మాగ్జిమం లిఫ్ట్ ద్వారానే గత ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈనాడు ప్రధానమైన అంశం మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డేనా అని వారు లేవనెత్తారు. ఒక్క మేడిగడ్డే కాదు, కాళేశ్వరం, వందలాది కిలోమీటర్ల కాలువలు, టన్నెల్స్, పంప్ హౌస్‌లు, ఇతరత్రా రిజర్వాయర్లు ఉన్న మాట వాస్తవం.

ఇందాక హరీష్‌రావుగారు మాట్లాడుతూ ఈ కాళేశ్వరం మీద గత ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ళలో 14 టిఎంసి కెపాసిటీ రిజర్వాయరు ఉంటే ఆనాడు సిడబ్ల్యుసి గైడ్ చేసిన దాని ప్రకారం 144 టిఎంసిల రిజర్వాయర్లు మేము ఏర్పాటుచేశామని చెప్పారు. తప్పకుండా అది మంచి కార్యక్రమమే. దానితోపాటుగా పాలమూరు-రంగారెడ్డిలో కూడా రిజర్వాయర్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ రెండుచోట్ల రిజర్వాయర్లు ఏర్పాటు చేసినవాళ్ళు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు వచ్చినపుడు అక్కడ ఒక్క టిఎంసి కోసం కూడ రిజర్వాయర్లు ఏర్పాటు చేయలేదు. మరి ఇక్కడ రెండు

చోట్ల చేయాలి, సిడబ్యుసి నిర్ణయించింది అనే అంశాన్ని సీతారామ ప్రాజెక్టులో మిస్ అయ్యారని ఈ వేదిక ద్వారా వారికొక్కసారి గుర్తు చేస్తున్నాను.

మా గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ శాఖ మంత్రి గారు, మా ఎం.ఎల్.ఎ.గారు, డెప్యూటీ సిఎం గారు ఏమన్నరంటే, ప్రధాన ప్రతిపక్షనాయకులు కెసిఆర్‌గారు సభలో ఉంటే., ఎందుకు ఉండాలి అని అధికారపార్టీ కోరుకుంటుందంటే వారు ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో మొదటి నుంచి చివరి వరకు వుండి, ఈ ప్రాజెక్టులన్నిటి శిల్పం చెక్కిందే నేను, ఈ డిజైన్లు నా మెమొరీలో ఉన్నాయని చెప్పారు కాబట్టి, ఈ జరిగిన డ్యామేజీలకు పరిష్కారం కూడా వారు ఇవ్వగలుగుతారు అనే ఉద్దేశ్యంతోనే పదే పదే అనేక పర్యాయాలు మా మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఈ వేదిక ద్వారా వారిని కోరడం జరిగింది. అయినా వారు రాలేదు.

ఇక్కడ ప్రధానంగా మనం గమనించాల్సింది కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించేనాడు ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారితోపాటూ ఇంకా ఇద్దరు ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఆ హాజరైన వేదిక సాక్షిగా చంద్రశేఖరరావు గారు మాట్లాడిన పదాలు ఏంటంటే – ఇది ఒక దేవాలయం లాంటి ప్రాజెక్టు, ప్రపంచంలోనే అద్భుతంగా కట్టిన ప్రాజెక్టు, చాలా బ్రహ్మాండంగా కట్టాము అన్నారు. మంచిదే. కానీ ఇదే కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు నాలుగైదు రోజుల క్రితం నల్గొండ వెళ్ళినపుడు వాళ్లకు పనీపాటా లేదు. బొందలగడ్డకు పోయారన్నారు. ఈనాడు అధికార పార్టీ డ్యామేజీ అయిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా చూడటానికి పోయినపుడు ఆనాడు దేవాలయమైన మేడిగడ్డ ఈనాడు బొందలగడ్డ ఎలా అయిందో వారొక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరముంది.

మీరు చేసిన దాన్ని .. తప్పుజరిగింది. అది మేడిగడ్డలో జరిగిందా? తొందరపాటులో జరిగిందా, ఆతృతలో జరిగిందా, మీ పర్సనల్ ఇంట్రెస్ట్ ఏముంది, దాంట్లోకి నేను పోవట్లేదు.అయితే ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. గత ప్రభుత్వం తెలంగాణ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా ఆనాడు రిటైర్ అయిన ఇంజనీర్లతో ఒక కమిటీ వేసి ఆ కమిటీ రిపోర్టును మా మంత్రిగారు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ప్రజలకు పూర్తిగా వివరించారు. ఆ వివరించిన దాంట్లో భాగంగా ఆనాడు ఇంజనీర్స్ కమిటీ ఈ మూడు బ్యారేజీలకు సంబంధించిన ఎస్టిమేట్స్‌ని ప్రిపేరు చేశారు. ఇదైన కొద్దిరోజులకే ప్రగతి భవన్‌లో సిఎం గారి సమక్షంలో అప్పుడు ఇరిగేషన్ శాఖ మంత్రిగా హరీష్‌రావు గారు, ప్రశాంత్‌రెడ్డిగారు, పల్లా రాజేశ్వర రెడ్డిగారు, పేర్లన్నీ ఇందులో ఉన్నాయి, ఇది మీకు పంపిస్తున్నాను అధ్యక్షా, తప్పకుండా ఇది సభ రికార్డుల్లోకి వెళ్ళవలసిన అవసరముంది. అంటే వారి ఆతృత, ఈ మినిట్స్‌లో కన్పిస్తున్న ఆతృత, వారి కంగారు, ఎంత తొందరగా కట్టాలి, ఎంత తొందరగా కట్టాలనే ఆతృతే తప్ప ఈ ప్రాజెక్టు సస్టైనబులిటీ ఎంతుంటదనేది మిస్ అయ్యారని ఈ సభ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

ఇందులో రెండవ అంశం–ఇందాక మాజీ మంత్రి హరీష్‌రావుగారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మహారాష్ట్రకు సంబంధించిన బ్యారేజీ లెవల్ 152 మీటర్ల ఎత్తు దగ్గర ఉండాలనే రిక్వస్టు ఉంది. ఈ 152 మీటర్ల ఎత్తుని 148 మీటర్లకు.. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాణహిత–చేవెళ్ళ కట్టాలి అన్నప్పుడు 148 మీటర్ల ఎత్తులో కట్టుకోండని వారు మొదటినుంచీ చెపుతున్నారు. దాన్ని నేనేదో సాధించాను, మీరేమి సాధించారని పెద్దలు హరీష్ రావు గారు ఈ వేదిక మీద ఇందాక సంబోధించారు. మనం కొత్తగా సాధించిందేమీ లేదు, ఆనాడు మహారాష్ట్ర ప్రభుత్వం 148 మీటర్ల ఎత్తుకు కట్టడానికి అంగీకరించారన్నది వారు గమనించాల్సిన అవసరముంది. ప్రత్యేకంగా మీరు సాధించిందేమీ లేదు. నిజంగా ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఒప్పుకుని ఉంటే ఆరోజే అది పూర్తయ్యేదని మాజీ మంత్రిగారు గమనించాలి.

మూడవది, ఈ కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు.. పదే పదే మొన్న జరిగిన నల్గొండ సభలో కేసిఆర్‌గారు ఈ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు దద్దమ్మలు, అదే నేనుండి వుంటే నీళ్ళు ఇచ్చేవాడిని. డ్యామేజీ అయినా కూడా గోదావరి నీళ్ళు

లిఫ్ట్ చేసి సస్యశ్యామలంగా నీళ్ళు ఇచ్చేవాడినని ఆ వేదిక సాక్షిగా చెప్పారు.

ఈ సభలో వున్న హరీష్‌రావుగారి ద్వారా కేసిఆర్‌గారికి ఒకటే చెపుతున్నాను. నవంబరు నెలలో అంటే మీరు అధికారంలో వున్న 45 రోజులకు ముందే మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోయింది. 45 రోజులకు ముందు కూలిపోయినపుడు, ఈ 45 రోజుల్లో ఇరిగేషన్‌కోసం ఎన్ని టిఎంసిలు, ఎన్ని క్యూసెక్కుల నీళ్లని పంప్‌చేసి రిజర్వాయర్లలో నింపారో మీరొక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి. ఆనాడు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా మీరే వున్నారు. కనీసం ఒక్కటిఎంసి నీళ్లనైనా రివర్స్ పంపింగ్ చేసి.. ఈనాడు మీరు నేనున్నట్లయితే సస్యశ్యామలంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చేవాడినని చెపుతున్నారు. కొత్త ప్రభుత్వం రాకముందు, ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన తరువాత 45 రోజులకు ముందు ఆ ప్రాజెక్టు క్రుంగిపోయి క్రాక్స్ వస్తే నీళ్ళు ఉన్నాయని చెప్పిన మీరు ఎందుకు నీటిని రిజర్వాయర్లలోకి పంపలేకపోయారు?

క్రొత్త ప్రభుత్వం ఏర్పాటైన ఈ 60,70 రోజుల్లో ఈ ప్రభుత్వం మీద పదే పదే విమర్శలు చేసే పరిస్థితి ఇప్పుడు మీకు లేదు. మీరు క్రొత్త ప్రభుత్వానికి సూచనలు ఇవ్వగలుగుతారు. పది సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని అంశాలను పదే పదే.. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మనందరం కొత్త జీవితాన్ని ప్రారంభించాము. పొద్దాకపాత జీవితంలోకి పోయి ఆనాడు కాంగ్రెస్ పార్టీ, ఆనాడు ప్రభుత్వం అని మాట్లాడుతున్నారు. ఈ కొత్త ప్రభుత్వంలో మమ్మల్ని విమర్శించే హక్కు 0.1 శాతం కూడా మీకు లేదనేది గౌరవ సభ్యులు మీద్వారా గమనించాలని నేను తెలియజేస్తున్నాను.

3.40 సా. రిజర్వాయర్లు బ్యారేజీలు ఏవైతే ఉన్నాయో, అది మేడిగడ్డగాని, ఇతరత్రా బ్యారేజీల్లో ఎస్టిమేట్ మీరొకటి చేశారు. ఎస్టిమేట్ చేసిన తరువాత కటాఫ్ వాల్‌కి సంబంధించి అప్ స్ట్రీమ్‌గాని లేదా డౌన్ స్ట్రీమ్ గాని ఆనాడు మీరు కటాఫ్ వాల్ ఆర్‌సిసి కాంట్రాక్ట్ వాల్‌తో చేశారు. చేసిన దాన్ని, వర్క్ స్పీడ్‌గా కావాలనా, లేక మరొకటా, అనేది మీ ఇన్నర్ ఫీలింగ్ ఏమిటో నాకు తెలియదు. యుద్ధ ప్రాతిపదిక మీద ఆ డిజైన్ మార్పు చేశారు. ఆ రకంగా మీరు డిజైన్ మార్చడమే ఈనాడు ఆ ప్రాజెక్టులకు పట్టిన అధోగతి అని ఈ వేదిక ద్వారా, మీ ద్వారా వాళ్లకి తెలియజేస్తున్నాను. నిజంగా ఆ డయాఫ్రం వాల్ కాంక్రీట్‌తో చేసి ఉండి ఉంటే, ఆ శాండ్‌ని పర్‌ఫెక్ట్‌గా కాంపాక్ట్ చేసి ఉంటే ఈనాడు ఆ రాఫ్ట్ కుంగేది కాదు, ఆ డ్యామూ ప్రింకయ్యేది కాదు, ఈనాడు తెలంగాణ ప్రజల వేలాది కోట్ల రూపాయల డబ్బు దుర్వినియోగం అయ్యేది కాదని ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తూ, చివరగ నేను చెప్పేది ఇదొక్క డ్యామే కాదు, ఈ మూడు పిల్లర్లే కాదు, ఇందాక ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు చెబుతున్నట్లు రెండో డ్యాంలో సీపేజి మొదలైంది. మూడో డ్యామ్‌లో బుడగలొస్తున్నాయి. ఈ మూడు పిల్లర్లే కాదు, same system, ఈ మూడు పిల్లర్లు అనేది డ్యాంకి ఒక ఎడ్జ్‌లో జరిగిన డ్యామేజి. సెంటర్‌లో, అటు పక్క ఎప్పుడో అడుగున్నర కుంగింది. ఆ అడుగున్నర, మహారాష్ట్రసైడ్, కుంగిన తరువాతనే దానిమీద ట్రాఫిక్‌ని మీరు బంద్ చేశారు. అప్పుడు ఈ ప్రభుత్వం చాలా పర్‌ఫెక్ట్‌గా ఉంది. ఆనాడే మీరు శ్రద్ధ తీసుకుని ఉండి ఉంటే మొన్న ఈ డ్యామేజి జరిగి ఉండేది కాదు. ఇప్పటికైనా దాన్ని పర్‌ఫెక్ట్‌గా కొత్త ప్రభుత్వంలో మేము, ఆతృత పడి, ఏదో హడావుడి పడి,తప్పులు చెయ్యాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు.

చిత్తశుద్ధితో, గతంలో మీరు చేసిన దాన్ని, నిజంగా మీరు ఒప్పుకుంటారా, లేదా అన్నది అది మీ ఇష్టం. కాని ప్రజలు గమనిస్తున్నారు విజువల్స్ కనబడుతున్నాయి. దాన్ని కూడా మీరు అంగీకరించకపోవడం చాలా బాధాకరం. అంగీకరించిన దానిని కూడా మీరు ఆతృతతో కట్టారా, ఎవరు కట్టారు, ఎంతమంది కట్టారు, ఎట్లా కట్టారు, డిజైన్లు ఎందుకు మార్చారు, దీనికి కారకులెవరు, ఎంతమందిని సస్పెండ్ చేశారు, వరద వచ్చినప్పుడు ఎన్ని పంపులు మునిగిపోయినయి, పంపులు మునిగిపోవడానికి కారణమేమిటి, దాని మీద చర్యలు ఏమి తీసుకున్నాము అనేది కూడా మనం

గమనించాల్సిన అవసరముంది. తప్పకుండా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో, గౌరవ మంత్రిగారు గాని, ముఖ్యమంత్రిగారు కాని, మా ఎల్.ఏ. మంత్రిగారు కాని చాలా వివరంగా చెప్పారు వీటి మీద. మీ మాదిరిగా తొందరపడి తప్పులు చేయాలని ఈ ప్రభుత్వానికి లేదు అని చాలా స్పష్టంగా మీ ద్వారా తెలియజేస్తున్నాను. నిజంగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు సభకు వచ్చి ఉంటే, వారు అనుభవంతో, ఇన్‌డెప్త్‌గా ఆనాడు స్టడీ చేసి కట్టారో, దానికి సంబంధించి ఈరోజు జరుగుతున్న డిబేట్‌లో ప్రత్యక్షంగా కనబడుతున్నది కాబట్టి, ఆ కనపడ్డ దానిని ఎలా రెక్టిఫై చేయాల్నో మంచి సూచనలు ఇచ్చి ఉండి ఉంటే ఈ ప్రభుత్వం తప్పకుండా స్వీకరించి ఉండేది. అటువంటి పరిస్థితి లేకపోవడం, వారు ఈ సభకు రాకపోవడం నిజంగా దురదృష్టకరం అని మీ ద్వారా ప్రధాన ప్రతిపక్ష సభ్యులకు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నా.

11511
11/12/17
Prof IV.

MINUTES OF THE REVIEW MEETING ON KALESHWARAM PROJECT WORKS CHAIRED BY HON'BLE CHIEF MINISTER HELD ON 9th DECEMBER, 2017 AT PRAGATI BHAVAN, HYDERABAD.

***

A review meeting was chaired by Hon'ble Chief Minister on 9th December 2017 as a follow up action to his visit to various project sites on 7th and 8th December 2017. Hon'ble Finance and Irrigation Ministers, Vice Chairman Mission Bhagirath, the Chief Advisor and other public representatives participated in the meeting. In addition to the Chief Secretary, Special CS (I&CAD), PFS, Secretary to CM, Chairman TS GENCO/ TRANSCO, DGP, PCCF, EnC (irrigation), concerned Collectors, Chief Engineers and other officials, representatives of all the agencies participated in the meeting. The list of all participants is enclosed.

1. At the outset, Hon'ble Chief Minister appreciated the team of officials of Irrigation department led by Hon'ble Minister Irrigation for their sustained efforts in getting signed the agreement with the Government of Maharashtra as well as obtaining various clearances in a record time from the CWC namely, Hydrology, Interstate, Ground water etc. The Chief Minister also lauded the officials of Forest Department for their efforts in getting Forest Clearance form MoEF&CC, a necessary requirement for carrying out Kaleshwaram Project works at various locations in forest areas. He praised the concerned district collectors and revenue staff for their efforts for speedy land acquisition. Hon'ble CM

stated that TAC and environmental clearances for the project are expected shortly. In this backdrop, he urged all the participants to concentrate on the completion of works. He clarified that the works so far, taken up under the multipurpose Kaleshwaram project are essentially the conveyor system of lifting Godavari River water from Medigadda and transferring it to Mid Manair reservoir. These components need to be completed latest by June 2018. He further assured that for this purpose sufficient and timely funds will be made available.

2. As the availability of land is a prerequisite for completion of various components, CM directed the Collectors of Bhoopalapalli and Peddapalli Districts to complete Land Acquisition required for the project without fail latest by the end of December 2017.

3. As the Primary goal during the coming six months is to bring Godavari Water from Medigadda Barrage to Mid Manair Reservoir, Hon'ble CM urged all the working agencies of various packages to mobilize extra labour, machinery, batching plants etc to meet the monthly targets. The representatives of all the agencies committed before Hon'ble CM that they will leave no stone unturned so as to accomplish the above task.

4. It was also decided that the Agencies shall plan and carry out works simultaneously, wherever possible. Barrage gate manufacturing, Hoist bridge shall start immediately and should be ready for erection by the time civil works are completed.

5. Bunds and river training works/guide bunds, excavation of approach channels, structures on open channels, delivery cisterns, approaches on both sides of bridges over barrages shall commence simultaneously with barrage and pump house civil works. EnC irrigation shall ensure and submit comprehensive revised estimates, wherever required, for the approval of the Government. Hon'ble Chief Minister directed to entrust the additional works not covered in the scope of agreements to the existing agencies.

6. CE CDO *shall* finalize the locations and designs of structures, delivery cisterns and any other structures at the earliest.

7. The district collectors shall facilitate sand and metal quarry permissions for the agencies as and when required on top priority. Similarly, all the agencies shall approach the officers concerned well in advance in the matter.

8. TS Genco, TS Transco officials shall synchronize and plan for completion of electrical works such as construction of 400 KV, 220 KV, and 132 KV sub stations, switch yards, transmission towers and stringing of transmission lines etc. The concerned agencies shall ensure completion of pump houses located at sites along the main trunk from Medigadda to Mid Manair reservoir and locations of FFC-SRSP lift scheme. For better coordination among the officials of Irrigation, Electricity depts and agencies, a special officer will be deployed at each pump House. It was decided to declare crop holiday and pay crop compensation to the farmers wherever required. Hon'ble Minister for Finance will hold a meeting with land owners and officials of TS Transco and Project

authorities in the next two or three days in Karimnagar dist where problems with land owners are reported.

9. Central Design Organization of Irrigation dept shall complete all structural designs required by the agencies at an early date.

10. Agencies shall make in-situ security arrangements as per the plan prepared by the DGP at various key installations like barrages, pump houses, sub stations etc. The DGP will prepare a comprehensive security action plan at key sites. Irrigation dept will provide necessary financial resources to carry-out the security plan.

11. Permanent roads and Helipads shall be laid by the Irrigation dept to connect all barrages, Pump houses and sub stations from nearby national / state highways.

12. Permanent guest houses shall be constructed and maintained by the Irrigation Dept at all the barrages and pump House locations.

13. It was decided to amend the agreement provision to allow 60% payment on procurement of steel. EnC (Irrigation) shall take necessary action in the matter.

14. TS Transco / Genco shall make arrangements for required power supply for the operation and maintenance of barrage gates and surge pool gates at pump houses. Irrigation dept shall procure generators for operation of gates in emergencies.

15. Hon'ble CM assured that all the genuine requests of the agencies to pay additional amounts incurred by them in

implementing various items including dewatering shall be considered. If required, the agreement conditions can be amended based on the records made available by the agencies in support of their claims.

16. Forest department shall expedite handing over of forest area to the irrigation dept. as early as possible by completing tree cutting operations by end of December, 2017. As requested by PCCF, the agencies shall provide extra machinery required for completion of cutting operations by the stipulated time.

17. As approved by the CE, CDO, the concerned agencies shall be permitted to use high grade steel in manufacturing of barrage gates. The CE, Kaleshwaram, Karimnagar will take necessary action.

18. Hon'ble CM reassured the agencies that Govt will reimburse whatever extra financial burden due to GST over and above agreed tax rates borne by the agencies. He further, directed EnC to come out with the recommendations of the Board of Chief Engineers in this matter at the earliest.

19. Hon'ble Chief Minister ordered the Engineer in Chief (Irr), CE, CDO and Project authorities to design a suitable structure / propose remedial measures for smooth joining of water from open canal from Ramadugu pump house into the FFC at proposed location. He has also suggested studying back water effects on the pump house and regulator on FFC when MMR is at FRL condition and taking suitable remedial measures to minimize the impact.

20. Hon'ble CM instructed the Project Authorities, agency and TS Transco officials to compete all works of FFC-SRSP lift components synchronizing with Kaleshwaram works.

21. Hon'ble CM instructed the irrigation officials and concerned agencies to ensure that Mid Manair works both civil and mechanical are completed to fill the reservoir to the maximum extent by May 2018.

22. Hon'ble CM further emphasised the irrigation officials to see that works of Package 9 of Kaleshwaram i.e tunnel excavation, tunnel lining, reservoir bund formations, pump house, surge pool,civil, mechanical and electrical works are completed to fill the Malkapet reservoir to the maximum extent and minor irrigation tanks by June, 2018. Suggestions of Geologists may also be taken as and when required in tunnel excavations.

23. Works of Packages beyond MMR up to Konda Pochamma Sagar i.e works of packages 10, 11, 12, 14 shall be carried out with an action plan to complete by December, 2018 to give partial benefits to the people of those areas.

24. It was decided that a comprehensive approach will be taken by the Govt in regard to payments for compensation to the structures and other properties in the villages coming under submergence. Hon'ble CM advised the Chief Secretary to convene a meeting to issue necessary instructions in consultation with Spl CS (Revenue), Spl CS (Irrigation), Prl. Fin. Secretary, Commissioner R&R and all other concerned. It was decided to follow the

provisions of LARR Telangana Amendment Act, 2017. Valuation of bore wells shall be done as per the rates adopted by the RWS dept in the respective areas. CS will issue comprehensive guidelines for the valuation of structures, bore wells, trees and other properties in the villages coming under submergence of reservoirs of Kaleshwaram and other projects in the state.

25. Hon'ble Chief Minister instructed the Finance Department to arrange to pay the bills of Packages 12, 13 & 15 at par with the funds being released for Link-I & II of Kaleshwaram Project.

The above minutes had been electronically approved by Hon'ble Chief Minister.

Special Chief Secretary to Government
I & CAD Department

Copy to all concerned for information and further necessary action.

****

List of Participants:

Sl.No	Name	Designation
1	Sri. K Chandrasekhar Rao	Chief Minster
2	Sri T Harish Rao	Minister for Irrigation
3	Sri Etela Rajender	Minister for Finance
4	Sri Vemula Prashant Reddy	Chairman, Mission Bhaghiratha
5	Sri Eda Shankar Reddy	Chairman , TS IDC
6	Sri Balka Suman	MP, Peddapalli
7	Sri Rajiv Sharma, IAS (Retd)	Chief Advisor to Govt
7	Sri S P Singh, IAS	Chief Secretary to Govt
8	Sri Mahender Reddy, IPS	DGP
9	Sri S K Joshi, IAS	Spl Chief Secretary , Irrigation
10	Sri K Ramakrishna Rao, IAS	Principal Finance Secretary
11	Sri Vikas Raj, IAS	Principal Secretary , Irrigation
12	Sri P K Jha, IFoS	Pricipal Chief Conservator of Forests
13	Smt Smita Sabarwal,IAS	Secretary to Hon'ble CM
14	Sri Krishna Bhaskar, IAS	Collector , Rajanna Siricilla Dist
15	Sri Murali, IAS	Collector , Jayashankar Bhupalapalli Dist
16	Sri Prabhakar Reddy	Collector , Peddapalli Dist
17	Sri C Muralidhar	Engineer in Chief , Irrigation
18	Sri D. Prabhakar Rao	Chairman , TSGENCO & TSTRANSCO
19	Sri N Venkateshwarlu	Chief Engineer , kaleshwaram , karimnagar
20	Sri Hariram	Chief Engineer, Kaleshwaram , Hyderabad
21	Sri Narender Reddy	Chief Engineer , CDO
22	Sri J. Surya Prakash	Director , LIS, TSTRANSCO
23	Sri Venkata Rajam	Director, Hydel, TSGENCO

Along with above the list Joint collector's Peddapalli, Sircilla & Bhupalpally

Superintending Engineers, Executive Engineers of Irrigation and Electricity departments , MD's/CEO's of working agencies have participated in the review.

****

Copy to:

Secretary to Hon'ble C.M

OSD to Minister(Irrigation)

PS to Minister (Finance)

PS to Chief Advisor to Government

PS to Chief Secretary to Government

Principal Finance Secretary

CMD, TS GENCO & TS TRANSCO

Principal Chief Conservator Forests

ENC(Irrigation) with a request to convey decisions to the agencies concerned

ENC(Projects/Karimnagar)

CE/ Kaleshwaram/Hyderabad

CE/Kaleshwaram/Karimnagar

CE/CDO

MINUTES OF THE IBM COMMITTEE MEETING HELD ON 11.02.2016 IN THE CHAMBERS OF THE ENGINEER-IN-CHIEF (IRRIGATION) FOR THE WORK OF CONSTRUCTION OF BARRAGES WITH RADIAL GATES, HOISTING ARRANGEMENTS INCLUDING FORMATION OF GUIDE BUNDS ON EITHER SIDE OF BARRAGE ETC., ACROSS GODAVARI RIVER AT MEDIGADDA (V), MAHADEVPUR (M), ANNARAM (V), MAHADEVPUR (M) AND SUNDILLA (V), KAMANPUR (M), KARIMNAGAR (DIST), UNDER "KALESHWARAM PROJECT".

Preamble: The Chief Engineer, Kaleshwaram Project, Karimnagar has submitted the Proposals to the IBM Committee and reported as follows:

1. Dr. B.R. Ambedkar Pranahita-Chevella Sujala Sravanthi project was contemplated to utilise **160 TMC** of Godavari water by constructing a barrage across River Pranahitha near the confluence of rivers Wardha and Wainganga at Tummidihetti (V), Koutala(M), Adilabad District of Telangana State and diverting water. the scheme further utilizes 20 TMC of water from River Godavari at Sripada Yellampalli Project.

2. This project was planned to provide Irrigation facilities for an ayacut of **16,40,000 Acres** in drought prone areas in 7 Districts of Telangana State utilizing 5 online balancing reservoirs of other projects and 7 newly proposed reservoirs.

3. It also provides 10 TMC of Drinking Water to the villages enroute, 30 TMC of Drinking Water to twin Cities of Hyderabad & Secunderabad and 16 TMC for Industrial purpose. The administrative approval for the project was sanctioned for **Rs.38,500 Crore.**

4. In-Principle clearance for the project was received from Central Water Commission in 04/2010. The Detailed Project Report was submitted to CWC, New Delhi in 10/2010.

5. However due to submergence issues and diversion constraints the Government has taken up alternate location for utilising the required water from Godavari river.

6. The work of preparation of Detailed Project Report has been entrusted to M/s WAPCOS Ltd., New Delhi to carry out the work with the latest technology in

mapping i.e, LIDAR Survey (Light Ranging and Detection), for speedy and accurate proposals.

7. Accordingly to make the project functional and achieve the contemplated benefits utilising effectively the Telangana state's share of water of Godavari Basin by addressing the concerns of Maharashtra on submergence of their territory, three barrages have been now proposed on Godavari river at Medigadda (V), Annaram (V) and Sundilla (V) in Karimnagar District in addition to the proposed barrage at Tummidihetti with lowered FRL of (+) 148.000 m. The revised configuration of the project has been named as Kaleshwaram project. The net availability of water at the proposed barrage site of Medigadda been assessed as 282.30 TMC (as against the requirement of 160.00 TMC) after considering ongoing and proposed utilization of the projects in Penganga, Wardha, Pranahitha, Middle Godavari and Manair sub basins.

8. **Storage Capacities:** As a part of re-engineering, it is proposed to enhance the present storage capacities of the reservoirs and formation of new reservoirs under the system to cater the needs of the drought prone districts by increasing the storage capacities of the reservoirs from **16.03 TMC to 139.48 TMC.**

9. **Preparation of DPR:** Vide G.O.Rt No. 212, Dt.13-04-2015, Government issued orders to entrust the work of detailed investigation and preparation of detailed project report to M/s WAPCOS Ltd, New Delhi, considering all the aspects of re-engineering.

10. **WAPCOS REPORT:** M/s WAPCOS have submitted a part component of detailed project report for **Rs.13,593.99 Crore,** which includes construction of three barrages at Medigadda, Annaram and Sundilla along with lift systems.

11. During the review meeting on Kaleshwaram Project conducted by the Hon'ble Chief Minister with the Advisor, Principal Secretary, I&CAD Dept., Engineer-in-chief (Irrigation) and the Chief Engineers on 17-01-2016, instructions were issued to prepare and submit the cost estimates for the following three barrages excluding lift system with the current SSR 2015-16 for according administrative approval by the Government.

    1. Medigadda Barrage
    2. Annaram Barrage
    3. Sundilla Barrage

1. MEDIGADDA BARRAGE

LOCATION:

The Barrage site is located near Medigadda village, Mahadevpur Mandal in Karimnagar district at 80° 04' 37" E longitude and 18° 42' 48" N latitude about 22 Km downstream of the point of confluence of River Pranahitha with River Godavari.

BASIC PARAMETERS:

Keeping in view of the submersion of lands in Maharashtra State due to the ponding behind the Barrage and to create enough storage to fulfil the total annual demands realized, the FRL has been kept at EL(+)103.00 m and the Barrage crest kept at EL(+)89.00 m for other bays and EL(+) 88.00 m for under sluice bays. Top of road level and TBL of earth bund are proposed as (+) 107.00 m and (+) 106.00 m respectively.

BARRAGE:

The Barrage is proposed to be constructed for a length of 1632 mts to ensure the water way of 1275 mts, considering 500 years returning flood of 80,000 Cumecs with the following salient features,

1. Crest level of spillway	
Under sluice bays	: (+)88.000 m
Other bays	: (+)89.000 m
2. F.R.L.	: (+)103.000m
3. No. of Gates	
a) Under sluice gates	: 17 Nos of size 15.00m x 15.00m
b) Other bays	: 68 Nos of size 15.00m x 14.00m
4. Top of Road level	: (+)107.000 m
5. TBL of earth Bund	: (+)106.000 m

MAIN COMPONENTS OF BARRAGE:

1. Coffer dam
2. Spillway with Raft along energy dissipation arrangements
3. Abutments, wing walls and Returns,
4. Road Bridge with clear carriage way of 7.5 m,
5. Earth Bunds right and left sides,
6. Guide Bunds at both sides on U/s and D/s.
7. Gates with Rope Drum Hoist.

Leads of the Material

The following leads of materials are proposed for execution of work by the Chief Engineer, Kaleshwaram Project with due certification.

Sl.no	Material	Medigadda	
		Location	Lead in Km
1	Cement	Bhupalpally	55
2	Steel	Bhupalpally	55
3	Metal	Gudepupadu/Shayampet(M)	101
4	Sand	Godavari	5

KALESHWARAM PROJCET - MEDIGADDA BARRAGE
GENERAL ABSTRACT (SSR 2015-16)

Sl. No.	Description of item	Amount(in Crores)	
A	**Preliminaries**		3.84
B	**Land Acquisition**		543.88
	Sub-Total Rs. (A+B)		**547.72**
C	**Works**		
1	Coffer Dam		12.89
2	Barrage		
	i) Civil Works	1190.83	1566.60
	ii) Gates & Hoisting Arrangements	375.77	
3	Guide Bund		273.82
	Sub-Total (C)		**1853.31**
D	**Other items**		
4	Detailed investigation, design, preparation of drawings and estimates, LA proposals, subsoil exploration etc., for the entire Barrage work @ 0.5% on works.		9.27
5	Provision towards VAT @ 5%		92.67
6	Provision towards Labour welfare cess 1.0%		18.53
7	Operation and Maintenance of the scheme for		
	Civil Works 0.10% for 3 Years on all Civil Works [on Item 2+3]		5.52
8	Shifting of HT towers, telephone lines and water pipe lines etc		0.50
9	Fixing of Boundary, Chainage,DCBM,HM,KM stones,HP sign boards and gate ways		0.45
10	Diversion of Stream		0.50
11	NAC 0.1 %		1.85
12	Add LS amount towards change in specifications		47.00
	Sub-Total (D)		**176.29**
	Total of (C+D)		**2029.60**
E	**Non-Contract Items**		
13	Buildings		3.00
14	Videography, photography and documention during execution		0.15
15	Provision for T & P , instruments, computers, printers and other peripherals.		3.00
16	Preparation of agreement documents, advertisement, Stationery, consultancy charges.		3.00

17	Provision for extension of 33 KV/132 KV power lines from source to pump house/barrage.	2.00
18	Provision for approach roads.	4.00
19	Provision of construction of pylon/tents/brouchers and other miscellaneous expenditure.	0.50
20	Provision for Conducting DGPS surveys, fixing of stones, vetting fee to the forest dept. For forest land and other Miscellaneous unforeseen items.	1.03
	Sub-Total (E)	**16.68**
	Grand Total(A+B+C+D+E)	**2594.00**

With the above provisions the total cost of the estimate works out to **Rs 2594.00 Crore.**

2. ANNARAM BARRAGE

LOCATION:

The Barrage site is located near Annaram village, Mahadevpur mandal of Karimnagar District at 79° 49' 2" E longitude and 18° 44' 41" N latitude.

BASIC PARAMETERS:

The FRL has been kept at EL+124.50 m and the Barrage crest level kept at EL+108.00 m and for under sluice bays and for other bays level is kept at +109.00 m. Top of road level and TBL of earth bund are proposed as +129.00m.

BARRAGE:

The Barrage is proposed to be constructed for a length of 1119 mts to ensure the water way of 870 mts, considering 500 years returning flood of 65,000 Cumecs with the following salient features,

1. Crest level of spillway
   Under sluice bays : (+)108.00 m
   Other bays : (+)109.00 m
2. F.R.L. : (+)124.50 m
3. No. of Gates
   a) Under sluice gates : 11 Nos of size 15.00m x 16.50m
   b) Other bays : 47 Nos of size 15.00m x 15.50m
4. Top of Road level : (+)129.00 m
5. TBL of earth Bund : (+)129.00 m

MAIN COMPONENTS OF BARRAGE:

1. Coffer dam
2. Spillway with Raft along energy dissipation arrangements
3. Abutments, wing walls and Returns,
4. Road Bridge with clear carriage way of 7.5 m,
5. Earth Bunds right and left sides,
6. Guide Bunds at both sides on U/s and D/s.
7. Gates with Rope Drum Hoist.

Leads of the Material

The following leads of materials are proposed for execution of work by the Chief Engineer, Kaleshwaram Project with due certification.

Sl.no	Material	Annaram	
		Location	Lead in Km
1	Cement	Manthani	50

2	Steel	Manthani	50
3	Metal	Gudepupadu, Shayampet (M)	96
4	Sand	Godavari	5

KALESHWARAM PROJCET - ANNARAM BARRAGE

GENERAL ABSTRACT (SSR 2015-16)

Sl. No.	Description of item	Amount(in Crores)	
A	**Preliminaries**		3.50
B	**Land Acquisition**		192.73
	Sub-Total Rs. (A+B)		**196.23**
C	**Works**		
1	Coffer Dam		11.37
2	Barrage		
	i) Civil Works	891.95	1136.90
	ii) Gates & Hoisting Arrangements	244.95	
3	Guide Bund		294.21
	Sub-Total (C)		**1442.48**
D	**Other items**		
4	Detailed investigation, design, preparation of drawings and estimates, LA proposals, subsoil exploration etc., for the entire Barrage work @0.5% on works		7.21
5	Provision towards VAT @ 5%		72.12
6	Provision towards Labour welfare cess 1.0%		14.42
7	Operation and Maintenance of the scheme		
	Civil Works 0.10% for 3 Years on all Civil Works [on item 2+3]		4.29
8	Shifting of HT towers, telephone lines and water pipe lines etc		0.50
9	Fixing of Boundary, Chainage, DCBM, HM&KM stones, HP sign boards and gate ways		0.45
10	Diversion of Stream		0.50
11	NAC 0.1 %		1.44
12	Add LS amount towards change in specifications		35.00
	Sub-Total (D)		**135.93**
	Total of (C+D)		**1578.41**
E	**Non-Contract Items**		
13	Buildings		3.00
14	Videography, photography and documentation during execution		0.15
15	Provision for T & P , instruments, computers, printers and other peripherals .		3.00
16	Preparation of agreement documents, advertisement, Stationery, consultancy charges.		3.00
17	Provision for extension of 33 KV / 132 KV power lines from source to pump house/barrage.		2.00
18	Provision for approach roads.		2.00
19	Miscellaneous other unforeseen items.		0.22
	Sub-Total (E)		**13.37**
	Grand Total (A+B+C+D+E)		**1788.00**

With the above provisions the total cost of the estimate works out to **Rs1788.00 Crore.**

3. SUNDILLA BARRAGE

LOCATION:

The Barrage site is located near Sundilla village, Kamanpur Mandal, Karimnagar district at 79° 34' 14" E longitude and 18° 45' 50" N latitude.

BASIC PARAMETERS:

The FRL has been kept at EL+134.50 m and the Barrage crest kept at EL+119.00 m and for under sluice bays and for other bays level is kept at +120.00 m. Top of road level and TBL of earth bund are proposed as +138.70m.

BARRAGE:

The Barrage is proposed to be constructed to a length of 986 mts to ensure the water way of 765 mts, considering 500 years returning flood of 57,000 Cumecs with the following salient features:

1. Crest level of spillway
   - Under sluice bays : (+)119.00 m
   - Other bays : (+)120.00 m
2. F.R.L. : (+)134.50 m
3. No. of Gates
   - a) Under sluice gates : 10 Nos of size 15.00m x 15.50m
   - b) Other bays : 41 Nos of size 15.00m x 14.50m
4. Top of Road level : (+)138.70 m
5. TBL of earth Bund : (+)138.70 m

MAIN COMPONENTS OF BARRAGE:

1. Coffer dam
2. Spillway with Raft along energy dissipation arrangements
3. Abutments, wing walls and Returns,
4. Road Bridge with clear carriage way of 7.5 m,
5. Earth Bunds right and left sides,
6. Guide Bunds at both sides on U/s and D/s.
7. Gates with Rope Drum Hoist.

Leads of the Material

The following leads of materials are proposed to be utilized for the proposed execution of works by the Chief Engineer, Kaleshwaram Project with due certification.

Sl.no	Material	Sundilla	
		Location	Lead in Km
1	Cement	Godavarikhani	9
2	Steel	Godavarikhani	9
3	Metal	Rachapally/Jayyaram	45
4	Sand	Godavari	5

KALESHWARAM PROJCET - SUNDILLA BARRAGE

GENERAL ABSTRACT (SSR 2015-16)

Sl. No.	Description of item	Amount(in Crores)	
A	**Preliminaries**		3.33
B	**Land Acquisition**		80.00
	Sub-Total Rs. (A+B)		**83.33**
C	**Works**		
1	Coffer Dam		10.55
2	Barrage		
	i) Civil Works	811.25	1009.06
	ii) Gates & Hoisting Arrangements	197.81	
3	Guide Bund		208.82
	Sub-Total (C)		**1228.43**
D	**Other items**		
4	Detailed investigation, design, preparation of drawings and estimates, LA proposals, subsoil exploration etc., for the entire Barrage work @0.5% on works		6.14
5	Provision towards VAT @ 5%		61.42
6	Provision towards Labour welfare cess 1.0%		12.28
7	Operation and Maintenance of the scheme		
	Civil Works 0.10% for 3 Years on all Civil Works [on item 2+3]		3.65
8	Shifting of HT towers, telephone lines and water pipe lines etc		0.50
9	Fixing of Boundary, Chainage, DCBM,HM,KM stones, HP sign boards and gate ways		0.45
10	Diversion of Stream		0.50
11	NAC on works 0.1%		1.23
12	Add LS amount towards change in specifications		34.00
	Sub-Total (D)		**120.17**
	Total of (C+D)		**1348.60**
E	**Non-Contract Items**		
13	Buildings		3.00
14	Videography, photography and documentation during execution		0.15
15	Provision for T & P , Instruments, computers, printers and other peripherals.		3.00
16	Preparation of agreement documents, advertisement, Stationery, consultancy charges.		3.00
17	Provision for extension of 33 KV/132 KV power lines from source to pump house/barrage.		2.00
18	Provision for approach roads.		2.00
19	Miscellaneous and other unforeseen items		0.90
	Sub-Total (E)		**14.05**
	Grand Total (A+B+C+D+E)		**1446.00**

With the above provisions the total cost of the estimate works out to **Rs 1446.00 Crore**

The Committee has gone through the proposals of above three barrages and discussed the various components of work involved based on the preliminary drawings.

The actual quantities as per approved drawings shall be regulated by the Chief Engineer, Kaleshwaram Project, Karimnagar during execution.

After detailed discussion in the meeting on each component of work, the IBM Committee finalised the IBM value of the above three barrages with current SSR 2015-16 as detailed below subject to finalisation of the components as per detailed drawing approved by the competent authority for execution. Further the committee recommend to submit the cost estimates of the following three barrages for the total cost shown against each barrage for obtaining administrative approval. The estimates are based on item rate quantities as per drawings of DPR and are to be regulated as per LS contracts during execution.

Sl.No.	Name of the Barrage	Total Cost of the Estimate (Rs. In Crore)
1.	Medigadda Barrage	2594.00
2.	Annaram Barrage	1788.00
3.	Sundilla Barrage	1446.00
	TOTAL	**5828.00**

11/2/16
Chief Engineer,
Kaleshwaram Project,
Karimnagar

11/02/16
Chief Engineer,
Central Designs Organisation
Hyderabad

Engineer-in-Chief (Irrigation),
Hyderabad.

శ్రీ చింతకుంట విజయ రమణారావు(పెద్దపల్లి):- అసెంబ్లీలో మొదటిసారి మాట్లాడే అవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏదైతే అద్భుతమైన ప్రాజెక్టు అని, ఈ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే కోటి ఎకరాలకు నీళ్లిస్తామని ఆనాటి ముఖ్యమంత్రి అనేక మార్లు ఈ తెలంగాణ రాష్ట్రప్రజానీకానికి చెప్పారు. నిన్న, మొన్న చెబుతున్న లెక్కలు చూస్తుంటే లక్ష ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వనటువంటి దుస్థితి. మరి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. కాని ఇవ్వాళ విచిత్రమేమిటంటే కట్టిన తరువాత ముచ్చటగా మూడు సంవత్సరాలు కాకముందే మేడిగడ్డ కుంగిపోవడం జరిగింది. పెద్దలు గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు చెబుతున్నారు అన్నారం బ్యారేజి కూడా లీకవుతుంటే, డీవాటరింగ్ చేస్తున్నాము. సుందిళ్లలో బుంగలు కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ రకంగా ఉంటే, లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, పెద్ద ఎత్తున అప్పులు చేసి ఈ ప్రాజెక్టు కట్టారు. ఆ నాడు మంత్రిగా ఉన్న హరీష్‌రావుగారు అనేక మార్లు చెప్పారు కాళేశ్వరం ప్రాజెక్టుని నేను దగ్గరుండి కట్టిస్తున్నా, వాటి పనులు నా కనుసన్నల్లో నడుస్తున్నాయని పత్రికల్లో వార్తలు రాయించుకున్న విషయం మనందరికీ తెలిసిందే.

మొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో శాసన సభలో ఉన్న అందరు సభ్యులను, అన్ని పార్టీల సభ్యులను ప్రాజెక్టు సందర్శనకు తీసుకువెళ్లడం జరిగింది. ఆనాడు వీళ్లు రాకుండా, నల్లగొండలో మీటింగ్ పెట్టి, వాళ్లకు ఇష్టం వచ్చినట్లు వ్యంగ్యంగా మాట్లాడి, అక్కడికి దేనికోసం పోతున్నారు, ఏం పీకడానికి పోతున్నారు అని మాజీ ముఖ్యమంత్రిగారు ఈనాడున్న ముఖ్యమంత్రిగారిని అడగడం జరిగింది. అంటే పది సంవత్సరాలు ఒక ముఖ్యమంత్రిగా పనిచేసి, ఆ రకమైన భాషను వాడొచ్చా అధ్యక్షా? ఒక్కసారి మీరు ఆలోచన చెయ్యండి.

ఇవ్వాళ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి మా కరీంనగర్ జిల్లాను నిట్టనిలువునా ముంచి, టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి తరువాత బిఆర్ఎస్ పార్టీగా మారే వరకు కేసీఆర్‌గారిని, వారి కుటుంబాన్ని, ఆ పార్టీని బతికించి నటువంటి మా ఉమ్మడి కరీంనగర్ జిల్లాను మొత్తం సర్వ నాశనంగా ముంచారు. మా జిల్లాకు ఒరిగిందేం లేదు. ఇవ్వాళ కాళేశ్వరం ప్రాజెక్టు కడితే, అది మంథని నియోజకవర్గంలో ఉంది. ఆ మేడిగడ్డగాని, అన్నారం గాని, సుందిళ్లగాని కనీసం ఒక్క చుక్క నీళ్లు కూడా మంథని నియోజక వర్గానికి ఇవ్వలేదు. ఇక్కడ మా సోదరుడు మక్కన్‌సింగ్ గారున్నారు, వారిది రామగుండం నియోజక వర్గం. సముద్రం లెక్క నీళ్లుంటాయి. కాని సాగు కొరకు ఒక్క చుక్క నీళ్లు కూడా రావు. మరి ఆ నీళ్లు ఎక్కడికి పోయినయి అంటే, అప్పుడు శ్రీపాద ఎల్లంపల్లి కట్టింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ ప్రాజెక్టులో నీళ్లు నింపి అక్కడ నుండి నందిమేడారం తీసుకొచ్చి, అక్కడ నుండి లిఫ్టుల ద్వారా ఎక్కడికి తీసుకుపోయినారు అంటే సిద్దిపేట, గజ్వేల్‌కి తీసుకుపోయారు. సరే, మాకేం ఒరగలేదు. గతంలో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 1963లో జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, ఎస్సారెస్పీ ప్రాజెక్టుకి శంకుస్థాపన చేయడం జరిగింది. మరి ఆనాడు 112 టిఎంసీలతో ప్రాజెక్టుకి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభిస్తే, మా ప్రాంతానికి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 1983లో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు వచ్చాయి. ఆ నాటి నుండి ఈ నాటి వరకు మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు కాలువల లైనింగ్ జరగడం, పూర్తిగా సిమెంట్ కాంక్రీట్‌తో నిర్మాణం జరగడం, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంతా కూడా మొత్తం కాలువలు తవ్వడం జరిగింది. ఆనాడు ఫేజ్-1గాని, ఫేజ్-2 గాని, ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా ఆనాడు మా ప్రాంతానికి దాదాపు తొమ్మిదిన్నర లక్షల ఆయకట్టు రావడం జరిగింది. అలాగే మిడ్ మానేర్, లోయర్ మానేర్ ద్వారా 4 లక్షల 7 వేల ఎకరాలు సాగయ్యింది. ఇవ్వాళ అది తప్ప, అంతకుముందు హరీష్‌రావు గారు మాట్లాడినప్పుడు చెప్పారు మేము కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి ఎస్సారెస్పి ప్రాజెక్టుకు ఏ కాలువలు అయితే ఉన్నాయో, వాటి ద్వారా చివరి ఆయకట్టుకి నీళ్లిచ్చామని చెప్పారు. ఇవ్వాళ ఎవ్వరు మీరు

నాతో వచ్చినా నేను చూపిస్తా. చివరి ఆయకట్టుకి నీళ్లిచ్చిన దాఖలు లేవు. మా రైతుల పొట్టగొట్టి, మా దగ్గర మాయ మాటలు చెప్పి, ఎప్పుడు ఎన్నికలొచ్చినా బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించుకొని, కరీంనగర్ ఉమ్మడి జిల్లా రైతుల పొట్టగొట్టారు తప్ప ఏ రోజు కూడా మా ప్రాంతానికి కాళేశ్వరం నీళ్లతోని మా ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసింది లేదు. మీరేం చెప్పారు ఆనాడు ఉద్యమ సమయంలో? ఇప్పుడు నీళ్లొస్తలేవు. రేపు తెలంగాణ రాష్ట్రం వస్తే, కాళ్లడ్డం పెడితే నీళొస్తాయని చెప్పారు. పొలాల్లో నీళ్లు పారుతాయని చెప్పారు. పొలాల్లో చేపలు పట్టొచ్చని చెప్పారు. పొలాలు ఎండిపోవని చెప్పారు. కాని మీరేం చేసింరంటే మా ప్రాంత రైతుల్ని మోసం చేశారు.

3.50 సా. మా నియోజకవర్గంలో వారు ఏమీ చేయలేదు. అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన డ్రాప్ కూలిపోతే కూడా కనీసం డ్రాప్ ను కూడా వారు రిపేర్ చేయలేదు. ఎక్కడైనా డిపిలో షట్టర్‌పోతే ఒక షట్టర్‌ను కూడా నిర్మాణం చేయలేదు. గత బిఆర్ఎస్ పాలకులకు మా ఉమ్మడి కరీంనగర్ జిల్లా గురించి తెలంగాణ రాష్ట్ర ప్రజారైతాంగం గురించి కానీ మాట్లాడే హక్కు లేదు. ఎందుకంటే వాళ్లు డబ్బులు ఖర్చు పెట్టినా అవి ఎక్కడ కూడా ఉపయోగంలోకి రాలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వారు చెబుతున్నారు. ఆనాడు ఆ కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తయితే కోటి ఎకరాలకు నీళ్లు వస్తాయని చెప్పారు. నేడు కోటి ఎకరాలు కాదు కదా, వారిచ్చిన లెక్క ప్రకారం కనీసం లక్ష ఎకరాలకు కూడా నీళ్లందించలేకపోయారు. సుమారు మూడు, నాలుగు సంవత్సరాలుగా కాళేశ్వరం నుంచి నీళ్లు ఎత్తిపోస్తే కనీసం ఏరోజు కూడా 30టిఎమ్‌సిలను దాటి నీళ్లు ఎత్తిపోయలేదు. మా ప్రశాంత్ అన్న నా మీదకు వస్తున్నారు. నేను మీ హరీష్‌రావుగారి లాగా అసత్యాలు మాట్లాడడం లేదు, నాకు అసత్యపు లెక్కలు రావు.

మిస్టర్ స్పీకర్:– దయచేసి పేరు తీసుకోవద్దు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ చింతకుంట విజయరమణారావు:– వారు రెండు గంటలు మాట్లాడారు. ఇప్పుడు నేను ఏమి మాట్లాడాను. వారు ఇంతకు ముందు ఏమి చెప్పారు. మా ప్రాంతానికి ..

మిస్టర్ స్పీకర్:– దయచేసి పూర్తి చేయండి.

శ్రీ చింతకుంట విజయరమణారావు:– నేను మాట్లాడబట్టి పది నిమిషాలే అవుతున్నది. మా ప్రాంతానికి నీళ్లు వస్తున్నాయి, టెయిలెండ్‌కు నీళ్లు ఇస్తున్నామని చెప్పారు. వారు ఎవరైనా సరే, హరీష్‌రావుగారు వస్తారా లేకపోతే స్పీకర్‌గారూ మీరు ఎవరినైనా పంపిస్తారా, పంపించండి మా ప్రాంతానికి ఎక్కడ కూడా కాళేశ్వరం జలాలు రాలేదు. మా పెద్దపల్లి జిల్లాలో రెండు లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే నేడు రామగుండంలో 25వేల ఎకరాలు, మంథనిలోని నాలుగు గ్రామాలు కలుపుకొని ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు ఉంటుంది. ఒక ఎకరం కూడా కాళేశ్వరం నీళ్లు రాలేదు. మా పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు లక్షా నలభైవేల ఎకరాలు ఉంటుంది. నేడు చెరువులు, కుంటలు కలుపుకొని లక్షా అరవైవేల ఎకరాల నుంచి లక్షా డెబ్భై వేల ఎకరాల వరకు ఉంటుంది. ఈరోజు వరకు మా పెద్దపల్లి.....

మిస్టర్ స్పీకర్:– విజయరమణారావుగారూ, దయచేసి పూర్తి చేయండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి ఆవేదనను చెబుతున్నారు. వారి ప్రాంతానికి సాగునీరు రావాలనే ఆవేదన వారికి ఉండవచ్చు. ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు ఉన్నది. వందల గ్రామాలు మా ఆర్మూరు, ఆ పక్కన నిర్మల్ ఆ తాలూకా, మా బాల్కొండ ప్రాంతమంతా మునిగిపోయాయి. బాల్కొండనియోజకవర్గంలో ఎస్ఆర్ఎస్పి ఆయకట్టు ఏడు వేల ఎకరాలు. ఎస్ఆర్ఎస్పి ద్వారా మా ప్రాంతాలు మునిగి పెద్దపల్లి ప్రాంతానికి నీళ్లుపోతున్నాయి. నా బాధ ఎవరికి చెప్పుకోవాలి. ఆ విధంగా ప్రాజెక్టుల స్వరూపమే ఆ విధంగా ఉంటుంది. అంతేకానీ ఇక్కడ ప్రాజెక్టులు కడితే ఇక్కడనే నీళ్లు ఇవ్వాలని ఉంటుందా, శ్రీధర్‌బాబుగారికి అన్నీ తెలుసు, అవకాశం ఉంటే ఇవ్వవద్దని అనడం లేదు. ఆ సభ్యుని ఆవేదనను వారు చెప్పుకోనివ్వండి నాకేమి బాధ లేదు. అది చూసి నాకు ఆవేదన వచ్చింది,

నాకు గుర్తుకు వచ్చింది. నాదగ్గర వందల గ్రామాలు మునిగిపోయాయి,ఎస్ఆర్ఎస్పిలో ఆ ఆయకట్టు ఏడు వేల ఎకరాలే ఉన్నది, నేను ఎవరికి చెప్పుకోవాలి. దాన్ని డిజైన్ చేసి, నిర్మించిందని అప్పటి గత ప్రభుత్వాలే కదా. ఇప్పుడు ఆ ప్రభుత్వాల మీద నా ఆక్రోశాన్ని వెలిబుచ్చుకోవాలా? ఆలా ఉండదని నాకు తెలుసు, ప్రాజెక్టుల స్వరూపం నాకు తెలుసు కాబట్టి దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలి.

శ్రీ చింతకుంట విజయ రమణారావు:– అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే ప్రశాంత్‌రెడ్డి గారికి బాధ అనిపించవచ్చు. కానీ మా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతుల దగ్గర నుంచి పైపులైన్లు తీసుకెళ్లి అక్కడ రిజర్వాయర్ కట్టి..... ధర్మపురి నియోజకవర్గంలో మేడారం రిజర్వాయర్ అని ఉంటుంది. ఆ రిజర్వాయర్ క్రింద కనీసం ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. మేడారం చెరువు క్రింద గతంలో ఎంత పారకం ఉన్నదో ఈరోజుకీ అంతే పారకం ఉంది తప్ప, కనీసం ఒకగుంటకు కూడా అక్కడ నీళ్లు ఇవ్వలేదు. అదేవిధంగా మా పెద్దపల్లి నియోజకవర్గానికి వస్తే డి83,డి86 అనే రెండు కెనాల్స్ క్రింద దాదాపు లక్షా యాభై మూడు వేల ఎకరాలు ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు క్రింద ఉంటాయి. చెరువు,కుంటల క్రింద దాదాపు 20వేల ఎకరాలు అంటే లక్షా యాభై మూడు వేల ఎకరాల పైచిలుకు మా నియోజకర్గంలో ఎస్ఆర్ఎస్పి నుంచి నీళ్లు వస్తాయి. నేడు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు.. నేను ఏమంటున్నానంటే ఇది మా ఆవేదన. ప్రశాంత్‌రెడ్డిగారు అప్పుడు ఎమ్మెల్యే కాలేదు. అప్పటికీ వారికి రాజకీయాలు కూడా మాలాగానే పూర్తిగా తెలుసో తెలీయదో నాకు తెలీయదు. ఎందుకంటే 1963లో ప్రాజెక్టు కడితే, 1983లో నీళ్లు వచ్చాయి. అంటే అప్పటికీ మాకు కూడా సరిగా అవగాహన లేదు, మేము కూడా చిన్నపిల్లలము. మా పెద్దపల్లి జిల్లా నుంచి నీళ్లు పోతాయి, మా నీళ్లను మా జిల్లా నుంచి ఎత్తుకొనిపోతారు. మాకు నీళ్లు రావాలా వద్దా? మేము అడగాలా వద్దా? తప్పకుండా అడిగే హక్కు మాకు ఉంది. కచ్చితంగా అడుగుతాము, మాకు నీళ్లు రావాలి. ఎందుకంటే గతంలో వారి ప్రభుత్వం ఉండి, వారికి అధికారం ఉండి నీళ్లు ఎక్కడికి తీసుకొనిపోయారు. మెదక్ జిల్లాకు తీసుకెళ్లిపోయారు. మెదక్ జిల్లా నుంచి ఆ నీళ్లు ఎక్కడికి పోయాయంటే మొదట సిద్ధిపేటకు, అక్కడ నుంచి గజ్వేల్‌కు పోయాయి. ఆ రెండు ప్రాంతాలల్లో రైతులు సస్యశ్యామలమయితే తెలంగాణ రాష్ట్ర మొత్తం రైతాంగానికి నీళ్లు వచ్చినట్లు వాళ్లు భావిస్తున్నారు. మేము ఏమంటున్నామంటే, మా దగ్గర నుంచి నీళ్లు పోతున్నాయి కాబట్టి మీరు మాకు నీళ్లు ఇవ్వకుండా తీసుకెళ్లారని మేము బాధపడుతున్నాము. అక్కడ కాళేశ్వరం నుంచి మొదలుపెట్టి, మంథని నియోజకవర్గం నుంచి సుమారు 60 నుంచి 80కిలో మీటర్లు పైప్‌లైన్లు తీసుకొచ్చారు. కనీసం ఒక్క గుంటకైనా నీళ్లు ఇచ్చారా? దానికంటే ముందు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పైప్‌లైన్ మొదలైంది. దాదాపు70శాతం నిర్మాణం పూర్తయింది. కనీసం దాన్ని పూర్తి చేయాలన్న ఆలోచన వారికి ఉండాలి కదా? దాన్ని ముట్టుకోకపోయారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని వదిలేశారు. రామగుండంను వదిలేశారు. రామగుండం నియోజకవర్గంలో తలాపుకు సముద్రం ఉంటుంది. అక్కడ ఒక్క చుక్క నీటిని ఇవ్వలేదు. ఇక్కడ ధర్మపురి నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వలేదు. వారు ఎక్కడెక్కడ నీళ్లు ఇచ్చారో అది వాళ్ల విచక్షణకు నేను వదిలేస్తున్నాను. దానికి ఇంకా మాజీ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, అక్కడేం ఉందయ్యా బొందల గడ్డ, అక్కడ గడ్డి పీకడానికి పోతున్నారా అన్నారు. ఏమి పీకడానికి పోతున్నామంటే, వారు అధికారంలో ఉన్నప్పుడు వారు ఏమి పీకడానికి, దేనికోసం వెళ్లారు.? మాటలు మాట్లాడేటప్పుడు కొంత ఆలోచన ఉండి మాట్లాడాలి మాట్లాడటానికి ఒక పద్ధతి ఉండాలి. నోరు ఉందని ఏదిపడితే అది మాట్లాడితే అయిపోతుందా? మాజీ ముఖ్యమంత్రిగారు నల్గొండలో మీటింగ్ పెట్టి ఏమి పీకడానికి పోయారు అని అంటారా? ఒక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారిని పట్టుకొని వారు ఏమి మాట్లాడుతున్నారు.? కనీసం గత ముఖ్యమంత్రికి ఇంగిత జ్ఞానం ఉండాలి.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మొదట దానికి సంబంధించి మాట్లాడి తర్వాత మా గురించి మాట్లాడమనండి. గత ముఖ్యమంత్రి ఏమి మాట్లాడారు? మాజీ ముఖ్యమంత్రి పదేళ్లు ముఖ్యమంత్రిగా

ఉండి..... మేము బొందల గడ్డను కాదు చూడటానికి వెళ్లింది, కూలిపోయిన, కుంగిపోయిన మేడిగడ్డను చూడడానికి వెళ్లాము. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో మేము దాన్ని చూసి గతపాలకులు ఈ రాష్ట్రప్రజలను, రాష్ట్ర రైతాంగాన్ని ముంచి, కాళేశ్వరం ప్రాజెక్టును ఏటిఏంలాగా పెట్టి దోచుకుని, ఆ ప్రాజెక్టును ఏ విధంగానైతే ముంచారో ఆ ప్రాజెక్టును చూసి ప్రజలకు, రాష్ట్ర రైతాంగానికి తెలియడం కోసం అక్కడకు వెళ్లాము. కానీ వారిలాగా నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడలేదు. వారికి నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇక్కడ చూసుకుంటూ పడటానికి ఎవ్వరు సిద్ధంగా లేరు. వారు ఒక్కమాట మాట్లాడితే నాలుగు మాటలు మాట్లాడే దమ్ము, శక్తి మాకు ఉన్నది. వారు వేలు పెడితే, మేము కాలు పెడతాము. మమ్మల్ని మీరు ఏదో వట్టిగనే..... ప్రభుత్వంలో ఉండి, పోలీసు వాళ్లను పెట్టి రాత్రిపూట అరెస్ట్ చేసి ముఖ్యమంత్రికానీ, మంత్రికానీ దారి నుంచి పోతుంటే ఇండ్ల ముందు కావలి పెట్టే నైజం మాది కాదు. కొట్లాడే దమ్ము, కొట్లాడే శక్తి, మాట్లాడే శక్తి ఉంది. మేము ఏదైనా చేయగలుగుతాము. వట్టిగనే మైకును ముందు పెట్టుకుని ఏదో ఊకదంపుడు ముచ్చట్లు మాట్లాడే అవసరం మాకు లేదు. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

4.00 సా. **శ్రీ పాయల్ శంకర్** (ఆదిలాబాద్):– అధ్యక్షా, మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :– పాయల్ శంకర్ గారూ, ఒక్కనిమిషం. ఫ్లోర్ లీడర్లకు 30 నిమిషాల సమయం, సాధారణ గౌరవ సభ్యులకు 5 నిమిషాల సమయం కేటాయించాము. దయచేసి దీన్ని పాటించవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ పాయల్ శంకర్:– సార్, మా పార్టీ సమయంగా భావించి మాకు అరగంట సమయమిస్తేనే అది న్యాయం చేసినట్లవుతుంది. అంటే నన్ను సభ్యునిగా కాకుండా పార్టీ సమయంగా భావించండి. అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చర్చ వచ్చినప్పుడల్లా శాసనసభలో పెద్ద పెద్ద స్క్రీన్‌లు ప్రత్యక్షమవుతాయి. నేను ఇంతకుముందు కూడా టీవీలలో చూసినట్లు గుర్తున్నది. ఇంకొక విషయమేందంటే, పదే పదే ఒక పదం వాడుతున్నారు. ఆ పదానికి, ఈ శాసనసభకు ఎందుకంత అవినాభావ సంబంధమున్నదో అర్థమైతలేదు. ఆ పదం వాడటం తప్పు అని అందరికీ తెలిసినా, ఇటు నుంచి గాని అటు నుంచి గాని అదే పదాన్ని పదే పదే వాడే ప్రయత్నం చేస్తూ, ఈ రెండూ రాజకీయ పార్టీలు ఆ పదం ద్వారానే ప్రజల దృష్టిని ఆకర్షించాలనే ప్రయత్నం చేస్తున్నాయేమో మాకైతే అర్థమైతలేదు. ఈరోజు పొద్దున నేను ఆదిలాబాద్‌లోని మా ఇంటికి 6 గంటలకు ఫోన్ చేశాను. మా మనుమడు ఫోన్ లేపి ఎక్కువ సేపు మాట్లాడే ప్రయత్నం చేస్తే, నేను ఒక మాట ఏమన్నానంటే, నువ్వు తొందరగా ఫోన్ పెట్టేయిరా బాబు, ఇవ్వాళ అసెంబ్లీలో పెద్ద పెద్ద స్క్రీన్‌లు పెట్టారు, బాగా అవన్నీ చూపిస్తారట, కొత్తగా శాసనసభకు పోయాను కాబట్టి కొంచెం చదువుకున్నాను అని అంటే, ఏం పెట్టారు తాతయ్య అని వాడు అడిగాడు. ఏమో, పెద్ద పెద్ద స్క్రీన్‌లు పెట్టారు అన్నాను. వాడు అన్నమాటలు ఏందంటే, మీకు శాసనసభలో సినిమాలు ఏమైనా చూపిస్తారా అని అన్నాడు.

గతంలో కాళేశ్వరం రీడిజైన్ గురించి మాట్లాడినప్పుడు, ఈనాటి మాజీ ముఖ్యమంత్రి ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడి నుండి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడిన మాట కూడా నాకు ఇప్పటికీ గుర్తొస్తున్నది. మరి ఎందుకు ఇటువంటి గొప్ప శాసనసభలో ఆ రకమైన పదాలు పదే పదే వస్తున్నప్పుడు, అటువంటి పదాలను వాడటం వల్ల శాసన సభకు ఉన్నటువంటి గౌరవాన్ని దిగజార్చినవాళ్లమవుతామోనని కొత్తగా వచ్చిన సభ్యునిగా నాకు అనిపిస్తున్నది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన విధానాన్ని చూస్తే గతంలో టీఆర్ఎస్ పార్టీ తప్పులు చేసిందని లేదా వాళ్లు ఏదైనా పాపాలు చేశారని, మీరేదో ఈ రాష్ట్రాన్ని గొప్పగా పరిపాలిస్తారని ప్రజలు మీ చేతులో రాష్ట్రాన్ని పెట్టారు. మీ చేతులో రాష్ట్రాన్ని పెట్టిన తర్వాత ఏం జరగాలి, రాబోవు 5 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో ఎంత గొప్ప కార్యక్రమాలు చేస్తారో చర్చ జరగాలి. లేదూ,

పాత విషయాలు కూడా రావాలి. ఎందుకంటే, టీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులున్నాయి. అంతపెద్ద లక్షల కోట్ల రూపాయల అప్పులు తీసుకువచ్చి ఒక రూపాయి కూడా పనికి రాకుండా చేసిన కాళేశ్వరంలో జరిగిన తప్పుల మీద తప్పకుండా చర్చ జరగాల్సిందే. కాని ఇప్పటివరకు ఈ కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఏమి చేయబోతుందన్న విషయాన్ని మాత్రం ఎక్కడా స్పష్టం చేయలేకపోతున్నది.

మేము అనుకున్నాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు మా ఆదిలాబాద్‌కు అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మాకు న్యాయం జరుగుతుందని గొప్పగా ఆశపడ్డాం. మా జిల్లాలో ఏకైక ప్రాజెక్టు సార్, పది సంవత్సరాలలో మొదలైంది చనాక-కొరాట అనే ప్రాజెక్టు. ఆ విషయాల గురించి గౌరవ హరీష్‌రావు గారికి బాగా తెలుసు. ఆ చనాక-కొరాట ప్రాజెక్టుకు సంబంధించి 2014-2015 సంవత్సరంలో రూ.1,300కోట్లతో పరిపాలనా అనుమతులిచ్చారు. ఇది 2024వ సంవత్సరం. 2014-15 సంవత్సరంలో పరిపాలనా అనుమతులు ఇచ్చిన తర్వాత 2017 సంవత్సరంలో ఆదిలాబాద్‌లో 50 వేల ఎకరాలకు సాగునీరందిస్తాం, గత ఆంధ్ర పాలకుల పరిపాలన వల్ల ఆదిలాబాద్‌కు అన్యాయం జరిగింది, మేము వచ్చినాం, కుర్చీ మీద కూర్చున్నాం, మా పరిపాలన చూడండీ అని టీఆర్ఎస్ పార్టీ వాళ్లు అంటే మేము బాగా సంతోషపడ్డాం. కాని ఏం జరిగింది సార్, 2023-24వ సంవత్సరం వరకూ కూడా సగం పనులు మాత్రమే పూర్తయ్యాయి. రూ.1,300కోట్లతో ప్రారంభించిన చనాక-కొరాట ప్రాజెక్టుకు ఈరోజు రూ.2,000కోట్లు కావాలి. 2019 సంవత్సరంలో ఇంకా ల్యాండ్ అక్విజిషన్‌కు డబ్బులు కావాలని ఆదిలాబాద్ నుంచి అధికారులు హైదరాబాద్‌లో ఉన్న వీళ్లకు ఉత్తరాలు రాస్తే, ల్యాండ్ అక్విజిషన్‌కు ఇప్పటివరకు చిల్లి గవ్వ కూడా రాలేదు. మరి అదే కాళేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్టర్‌ల దృష్టి అంతా కాళేశ్వరం ప్రాజెక్టుకే పోయింది. అధికారుల దృష్టి అంతా కాళేశ్వరం ప్రాజెక్టుకే పోయింది. మిగతా వాళ్లు అప్పుడేమి అంటుండే, ఈ రాష్ట్రంలో ఎక్కడ పనులు చేసినా బిల్లులు రావు, కాళేశ్వరంలో పని చేస్తే మాత్రం బిల్లులు వారం రోజుల్లో వస్తాయని అంటుండే. మరి ఎందుకు అంత గొప్ప ప్రేమ పుట్టింది? అంత గొప్పగా మొత్తం నిధులన్నీ కూడా నీళ్లలా కాళేశ్వరంలో పారించారు, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు కాని ఎక్కడా కూడా.. మొన్న సంబంధిత అధికారులు మీడియా ముందు చెబితే, వీళ్లేమి చెబుతారు, లక్షల ఎకరాలు సాగు చేశామని చెబుతారు. అధికారులు ఏం చెబుతున్నారు, లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెడితే కేవలం లక్ష ఎకరాలు మాత్రమే సాగైందని చెబుతారు.

అధ్యక్షా, ఇప్పటి వరకు వీళ్లు, వీళ్లు మాట్లాడుకుంటే మేము ఏమనుకున్నామంటే, అధికార పక్షం ప్రధానపక్షం కాబట్టి కొంత సమయం ఎక్కువగా ఇచ్చుకొని మాట్లాడుకుంటున్నారని అనుకున్నాం. ఏ కాళేశ్వరం ప్రాజెక్టైతే కుంగి పోయిందని మొదలుగా తెలిసిన భారతీయ జనతా పార్టీ రెండవ రోజే మేడిగడ్డ దగ్గరికి వెళ్లి కుంగిన విషయాన్ని మా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ప్రత్యక్షంగా చూసి వెంటనే కేంద్ర ప్రభుత్వానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వాళ్లకి ఉత్తరం రాస్తే 48 గంటల లోపల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు వచ్చి అక్కడున్న మేడిగడ్డనంతా కూడా పరిశీలించారు. ఆరోజు టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వాళ్లని ఆ అధికారులు కొన్ని పత్రాలు కావాలని అడిగారు. కాని ఆ ప్రభుత్వం పత్రాలు ఇవ్వలేదు. పోనీ ఆ ప్రభుత్వం పత్రాలు ఇవ్వకుంటే ఇవ్వకపోయే, మరి కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి పత్రాలు ఇవ్వాలి కదా. వీళ్లు కూడా ఇస్తలేరు.(మైక్ కట్)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– అధ్యక్షా, మీద్వారా పాయల్ శంకర్ గారికి తెలియజేయదలచుకున్నాను, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇప్పుడు ఏ డాక్యుమెంట్స్ అడిగినా ఇవ్వడమే కాకుండా మీరు ఈ మూడు బ్యారేజీల విషయంలో పూర్తి ఎంక్వైరీ ఇన్వెస్టిగేషన్ టేకప్ చేయండి. అలాగే ఏ విధంగా వాటిని పునరుద్ధరణ చేయాలో, the way forward చేయాలో totally, we are handing over to NDSA.

శ్రీ పాయల్ శంకర్:– థాంక్యూ సార్. మీకు ఈ రకమైన గొప్ప మనసు ఉంటే, పోయిన డబ్బంతా ఎట్లా బయటకు

రాదో, అది ఎక్కడెక్కడికీ పోయిందో తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తిగా ఈ ప్రభుత్వానికి అండగా ఉంటుంది. అందుకే మేము మొదటి నుంచి అంటున్నాం. మీరు ఈ రకమైన సహకారమందించండీ, మాటకు కట్టుబడి ఉండండీ, ఆరోజు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులుగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జరిగినటువంటి విషయాల మీద సిబిఐ విచారణ జరగాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోజు మాట్లాడిన మాటను ఒకసారి గుర్తు చేస్తున్నాను. మీకు కూడా చాలా ఈజీగా ఉంటుంది. ఎందుకంటే, మీరు కొత్తగా అధికారంలోకి వచ్చారు కాబట్టి మీకు చాలా పనులున్నాయి. ఇటువంటి తప్పులు ఎక్కడెక్కడ జరిగాయి, ఎక్కడెక్కడ లోపాలు జరిగాయి సిబిఐకి అప్పగిస్తే, అది నేషనల్ అయినా ఇంటర్నేషనల్ లెవల్లో కూడా ఏమైనా సంబంధాలుంటే ఇక్కడున్న డబ్బు ఎక్కడికైనా పోయిందా.. ఆ విషయాలు కూడా ఏమైనా ఉంటే అవి తొందరగా బయటపడే అవకాశాలున్నాయి. అందుకే భారతీయ జనతాపార్టీ చాలా క్లియర్‌గా మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నాం, మేము చేస్తున్న డిమాండేమి కాదు మీరు అన్న మాటకే కట్టుబడి ఉండండి. మీరే అన్నారు కదా, సిబిఐ విచారణ జరగాలి, భారతీయ జనతాపార్టీకి, టీఆర్ఎస్‌కు ఏదో సంబంధం ఉన్నట్లున్నది, మేము ఎంత అడిగినా కూడా సిబిఐ ఎంక్వైరీ చేస్తలేరని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోజు అన్నారు.

ఆ రోజు వారు ఇంకొక మాట కూడా మాట్లాడారు. వారు ఏమన్నారంటే, ప్రధానమంత్రి గారు మరియు అమిత్‌షా గారికి సంబంధించిన అన్ని ఆధారాలు నా దగ్గర ఉన్నాయి, నేను కంప్లైంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నా, భారతీయ జనతాపార్టీ నాయకులు వాళ్ల అపాయింట్‌మెంట్ ఇప్పించగలుగుతారా అని ఒక మాట మాట్లాడారు. అధ్యక్షా, ఈరోజు ఎవరూ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి అపాయింట్‌మెంట్ ఇప్పించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, వారు నేరుగా ఒక ఫోన్ కాల్ చేస్తే సరిపోతుంది. ఈరోజు కేంద్రంలో ఉన్న అందరూ కూడా ఒక మంచి ఆలోచనతో అపాయింట్‌మెంట్ ఇస్తున్నారు. మీరు వెంటనే ఒక ఉత్తరం రాయండి. నిజంగా గత ప్రభుత్వం చేసిన తప్పిదాలన్నీ కూడా బయటకు రావాలి. దాంట్లో ఉన్న లోపాలన్నీ కూడా బయటకు రావాలి, జరిగిన అవినీతంతా బయటకు రావాలి, ఎవరెవరి పాత్ర ఎంతెంత ఉన్నదో మొత్తం తెలుసుకోవాలంటే మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, వెంటనే సిబిఐ ఎంక్వైరీకి ప్రభుత్వం ఉత్తరం రాయవలసిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

4.10 సా. అధ్యక్షా, కేవలం అవినీతి మీదనే కాదు, అసలు కాళేశ్వరం కార్పొరేషన్ మీద తెచ్చిన అప్పుల మీద కూడా చర్చ జరగాలి. తక్కువ వడ్డీకి డబ్బులు ఇవ్వడానికి ఎన్నో బ్యాంకులు సిద్ధంగా ఉండెను. ఇవేమి వడ్డీలు? గౌరవ మంత్రిగారు వడ్డీ వర్సంటేజ్ చూశారో లేదో తెలియదు కానీ, ఈ వడ్డీ శాతం కూడా మాములుగా లేదు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే రాబోయే రోజులలో ఎటువంటి పరిస్థితులుంటాయనే భయం కనిపిస్తున్నది. సరియైన పద్ధతిలో ప్రభుత్వాన్ని నడపమని, ప్రజలకు న్యాయం చేయమని ప్రజలు అధికారం ఇచ్చారు. కేవలం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయమని ప్రజలు అధికారం ఇవ్వరు. గతప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం మద్ధతు ఇవ్వని అనేక సందర్భాలలో కార్పొరేషన్లను క్రియేట్ చేయడం దాని ద్వారా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకోవడం జరిగింది. నాకు ఒక విషయం తెలియక అడుగుతున్నాను, ప్రభుత్వానికి అప్పు తీసుకునే శక్తి లేదు కానీ, కార్పొరేషన్లు అప్పు తీసుకుంటే గ్యారెంటీ ఇచ్చే శక్తి ఉన్నది. చట్టాలల్లో ఉన్న కొన్ని లొసుగులను వాడుకొని ప్రభుత్వం ఖజానా ఖాళీగా ఉన్నదని ఎఫ్ఆర్‌బిఎం ద్వారా తెలిసినప్పుడు, ఎఫ్ఆర్‌బిఎం మద్ధతివ్వనప్పుడు, ప్రతి విషయానికి అప్పు కావాలన్నప్పుడల్లా కార్పొరేషన్లను క్రియేట్ చేయడం, బ్యాంకుల దగ్గర నుంచి అప్పులు తీసుకొనిరావడం చేస్తున్నారు. అంటే కార్పొరేషన్లు కేవలం అప్పుల కొరకే పుడుతున్నాయా? వాటి వ్యవహారం ముందు చేయాలి. ఒక కార్పొరేషన్ క్రియేట్ అయిన తర్వాత రెండు సంవత్సరాలు మినిమమ్‌గా లావాదేవీ వ్యవహారాలు జరపాలి. కానీ ఏమీ లేదు, అప్పు తీసుకోవాలంటే కార్పొరేషన్లను వెంటనే క్రియేట్ చేయాలి, దానికి బ్యాంకుల ద్వారా అప్పులు తీసుకొని రావాలి. ఇన్ని అప్పులు, విపరీతమైన వడ్డీలు, ఈ రోజు రాష్ట్రంలో

దాదాపు ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులున్నట్లు చెబుతున్నారు. దాదాపు ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులకు మినిమమ్ ఆరు శాతం వడ్డీ వేసుకున్నా ఆ వడ్డీనే దాదాపు రూ.37కోట్లు. ఈ రాష్ట్రంలో గొప్పగా డిజైన్ చేసిన అన్ని ప్రాజెక్టుల కరెంటు బిల్లులు పది వేల కోట్ల రూపాయల నుంచి పన్నెండు వేల కోట్ల రూపాయల వరకు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటికి సంబంధించిన వడ్డీనే ఇంత ఎక్కువగా ఉన్నది. తీసుకున్న అప్పులకు కొంత ఇన్‌స్టాల్‌మెంట్ కూడా కట్టే అవసరం ఉంటుంది. ఇంత డబ్బులను ఈ ప్రభుత్వం ఎక్కడి నుంచి తీసుకొనివస్తుంది. కొత్తగా వచ్చిన ప్రభుత్వ హామీలు కూడా విపరీతంగా ఉన్నాయి. నేను కొత్తగా వచ్చిన ప్రభుత్వాన్ని తప్పు పట్టాలనో, విమర్శించాలనో ఈ మాటలు మాట్లాడడం లేదు. కానీ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేయాలి. ఎక్కువ రోజులు ఈ విధంగా ఈ విషయాన్ని గుంజుకుంటూ పోలేరు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద ఎప్పుడో ఒకసారి మీరు చెప్పాల్సిన అవసరం వస్తుంది. రాష్ట్ర రాజకీయాలల్లో కూడా కొంత మార్పు రావాల్సిన అవసరం వస్తుంది. అధికారంలోకి రావడానికి అనేక రాజకీయ పార్టీలు అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తున్నాయి. కచ్చితంగా ఈ సభలో అటువంటి విషయం మీద చర్చ జరగాలి. ఒకసారి గెలిస్తే చాలు తర్వాత సంగతి తర్వాత అనే పరిస్థితులు వస్తున్నాయి. ఈ రకంగా ప్రతి ఒక్కరు ఇదే వ్యవహారం చేసుకుంటూ పోతే ఈ రాష్ట్రాన్ని కాపాడే వ్యక్తులు ఎవరు? కేవలం అయిదు సంవత్సరాలు అధికారంలో ఉండడానికి ఒకసారి గెలవడానికి మా నోటికి వచ్చినట్లు ఏమైనా మాట్లాడుతాం, గత పాలకులు అమలు చేశారా? మేము అమలు చేయకుంటే ఏమవుతుందనే ధోరణిలో కచ్చితంగా మార్పు రావాలి. ఈ మార్పు ఇక్కడి నుంచే మొదలుకావాలి. గతంలో టిఆర్ఎస్‌పార్టీ చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసు. ఆ విధమైన తప్పులను కాంగ్రెస్ పార్టీ కూడా పదేపదే చేసుకుంటూపోతే ప్రభుత్వాన్ని నడపడం కష్టమవుతుంది. ప్రజల ఆరోగ్యం చెడిపోతున్న మత్తుపానీయాలు అమ్మడం మూలంగా ఈ రాష్ట్రం ఆర్థికంగా నడుస్తున్నది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉద్యమం వస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా అతలాకుతలం అయ్యే పరిస్థితి ఉన్నది. ఇంకా దేని మీద నడుస్తున్నదంటే, మిగతా రాష్ట్రాలల్లో పెట్రోల్, డీజల్ ధరలన్నీ కూడా తగ్గాయి. పెట్రోల్, డీజల్ ధరలన్నీ తగ్గాలని లేదా భవిష్యత్తులో అవి కూడా జిఎస్‌టిలకు పోతే రాష్ట్రం జీతాలు కాదు కదా ఆరు నెలకొసారి జీతాలు ఇచ్చే పరిస్థితికి వస్తుంది. వాస్తవాలు చర్చకు రావాలి. కేవలం రాజకీయ విమర్శలు చేసి ఒక రాజకీయ పార్టీని ఇంకో రాజకీయ పార్టీని తిట్టుకోవడానికి ఈ సభను వేదికగా చేసుకొని ఈ ట్రిక్స్‌తోనే రాజకీయాలు చేసుకొంటూ, ఈ సభలో ఈ వ్యవహారం జరిగితే తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఎప్పటికీ బాగుపడదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా వాస్తవాలు సభలో చర్చ జరగాలి. నేను ఒక విషయాన్ని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది కాబట్టి ఇరిగేషన్ మంత్రిగారు సభలో ఉన్నారు, నాకు కచ్చితంగా మద్దతు ఇచ్చే విధంగా, నా మాటకు ఊరట ఇచ్చే విధంగా జవాబు రావాలని కోరుతున్నాను. మా అదిలాబాద్ జిల్లాలో ఉన్న ఏకైక ప్రాజెక్టు చూడడానికి స్మితా సబర్వాల్‌గారు రెండు సార్లు హెలికాప్టర్‌లో వచ్చారు. హెలికాప్టర్ తిరిగినప్పుడల్లా మాకు అనిపిస్తుండేది, ఈ ప్రాజెక్టు అయిపోతుందేమో, రెండు నెలల్లో నిధులు వస్తాయని అనుకున్నాము. ఆ తర్వాత సోమేష్‌కుమార్‌గారు హెలికాప్టర్‌లో వచ్చారు. చీఫ్ సెక్రటరీగారే వచ్చారని ఇంకా ఆశపడి ఈ ప్రాజెక్ట్ అయిపోతుందని అనుకున్నాము. మళ్లీ మూడవసారి నీళ్లకు సంబంధించిన నిపుణులు వచ్చేవారు. ఎవరు వచ్చినా హెలికాప్టర్ దిగలేదు. మాకు ఏమి అనిపించిందంటే, అదిలాబాద్ నుండి హైదరాబాద్‌కు కారులో మూడున్నర గంటలు పడుతుంది. కానీ అధికారులంతా హెలికాప్టర్‌లో వచ్చారు. అన్ని సార్లు వచ్చినందుకు హెలికాప్టర్ ఖర్చు ఆ ప్రాజెక్ట్‌కు ఇచ్చినట్లయితే ల్యాండ్ అక్విజిషన్‌కు 25శాతం డబ్బులు ఉపయోగపడేవి. అన్నిసార్లు హెలికాప్టర్ తిరిగింది, కుర్చీ వేసుకుని కట్టిస్తావున్నారు. 2015లోనే నీళ్లు ఇస్తామన్నారు,2024కూడా వచ్చింది ఇప్పటికీ చుక్క నీరు రాలేదు. ఇంకొక విషయం చెబుతాను. ఆ ప్రాజెక్టుకు సంవత్సరానికి 60కోట్ల రూపాయలు కరెంటు బిల్లు కట్టాలి.

ఇది సాధ్యమవుతుందా? కేవలం అక్కడ వంద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అక్కడ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే ఆ ప్రాజెక్టుకు సరిపడా కరెంటు ఉత్పత్తితోబాటు, మరో వంద కోట్ల రూపాయలు మెయింటేనెన్స్ కూడా ఆ ప్రాజెక్టుకు వస్తుండేది. అటువంటి ఆలోచన చేయలేదు. ఈరోజు ఆ చనాకా–కొరాట ప్రాజెక్ట్ సగమే అయిపోయింది, కొత్తగా వచ్చిన ప్రభుత్వం దాన్ని పూర్తి చేస్తామని కమిట్‌మెంట్ ఇవ్వాలి కదా. మాకు కావాల్సినవి వెయ్యి కోట్ల రూపాయలు అయితే బహుశా బడ్జెట్‌లో రూ.200కోట్లు మాత్రమే పెట్టారు. నేను గౌరవ మంత్రివర్యులకు నా ఆదిలాబాద్ ప్రజల తరపున రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు టిఆర్ఎస్ పార్టీ వాళ్లవాదిరి కాకుండా.. ఎందుకంటే జలయజ్ఞంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను టిఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముట్టుకోలేదు. వాళ్లు చాలా తెలివిపరులు. వాళ్లు చేసిన ప్రాజెక్టులల్లో మాకేమి వస్తాయని అనుకున్నారో ఏమో కానీ ఆ ప్రాజెక్టుల వైపు వాళ్లు కన్నెత్తి చూడలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టి మధ్యలో ఉన్న ప్రాజెక్టులను వాళ్లు ఆలోచించినట్లే మీరు కూడా ఆలోచిస్తే మా పరిస్థితి ఏమిటి? ఎందుకంటే మీకు ఒక రాష్ట్రమే కాదు, మీరు కూడా దేశాన్ని చూసుకోవాల్సి వస్తుంది. కాబట్టి ఉన్న రెండు రాష్ట్రాలల్లోనే దేశం మొత్తం మీద ఆ పరిస్థితి ఉన్నది. వాళ్లు కనీసం రాష్ట్రంలో క్రిందా మీద చేసుకుండేవారు. మీకున్న పరిస్థితి ఏమంటే, మీరు దేశం కూడా చూసుకోవాల్సి ఉంటుంది. మీకున్న ఇబ్బందిని మేము అర్థం చేసుకోగలుగుతాము. అందుకే ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ ప్రభుత్వం తరపున కాళేశ్వరం మీద జరిగిన అవినీతినంతా సిబిఐ విచారిస్తే వాస్తవాలు బయట పడుతాయి. ప్రభుత్వం, అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు మాట నిలుపుకొని గతంలో అన్న మాటకు కట్టుబడి సిబిఐ విచారణ చేయించాల్సిందిగా భారతీయ జనతాపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులకు మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. తక్కువ డబ్బుతో పూర్తయ్యే మా ఆదిలాబాద్ చనాకా–కొరాట ప్రాజెక్ట్‌కు నిధులు విడుదల చేసి మాకు న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ సమయం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

4.20 సా. శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:– బీజేపీ సభ్యులు పాయల్ శంకర్ గారు అడిగినట్లు ఇరిగేషన్ ప్రాజెక్టులపై నేను తప్పనిసరిగా ప్రత్యేకసమావేశం ఏర్పాటు చేస్తాను. మీరు, అనిల్ యాదవ్ గారు మీరు కూడా రండి, అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలందరినీ పిలిచి ఆదిలాబాద్ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులను సోమవారం కానీ, మంగళవారం కానీ ఒక రోజు ముందు చెప్పి రివ్యూ మీటింగు నిర్వహించి, ఏం చేయగలిగితే తప్పనిసరిగా చేస్తామని మనవి చేస్తున్నాను. మీ ద్వారా శాసనసభ సభ్యులందరికీ నేను మనవి చేస్తున్నాను, సభ్యులు High Cost Loans గురించి ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు నేను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ గారిని కలిసి గత ప్రభుత్వం చాలా పెద్ద మొత్తంలో High Cost Short Term Loans తీసుకొని రాష్ట్రంపై చాలా పెద్ద ఆర్థిక భారం పెట్టారు. కేంద్ర ప్రభుత్వం మీరు సహాయం చేయండి, High Cost Loans, High Interest Loans స్వాప్ చేసి మాకు కొంత Soft Loans, Low Interest Loans ఇప్పించవలసిందిగా ఫార్మల్‌గా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాము, అది ఫాలోఅప్ చేస్తున్నాము. Thank you.

SRI AKBAR UDDIN OWAISI (CHANDRAYAN-GUTTA):- Hon'ble Speaker Sir, I take this opportunity to participate in the Short Discussion on "Telangana State Irrigation Sector - White Paper". This is my 25th year and from the last 20 years, I am heading as the Floor Leader of my party i.e. A.I.M.I.M. There have been several occasions where the White Paper was issued on Irrigation projects and I have spoken extensively on Irrigation when the dispute over Almatti Dam on Krishna river or Babli project / barrage figured in this House. The issue of raising of height of Almatti Dam on river Krishna by Karnataka figured in this House on many occasions. I would say that the Telugu Desam Government, the Congress Government, the BRS Government (after the formation of

Telangana), all of them have somewhere been responsible because we have been seeing this from quite a long time. Sir, when I talk about the Almatti Dam on river Krishna, without any hesitation I would say that it was due to the failure of the then Chief Minister, Mr. Chandrababu Naidu saheb that the Karnataka succeeded in raising the height of Almatti dam thereby causing harm to the riparian interests of A.P. and now the Telangana. Sir on raising the height of Almatti dam, Naidu saheb got the then Karnataka Chief Minister, Mr. H.D.Deve Gowda saheb elevated as the Prime Minister of India. The then Prime Minister of India, Mr.H.D.Deve Gowda saheb had constituted a Committee of four Chief Ministers. It was chaired by the West Bengal Chief Minister, Mr. Jyoti Basu saheb to resolve the interstate dispute among Maharashtra, Karnataka and Andhra Pradesh over Almatti dam. Even as the Jyoti Basu Committee and Four Member Expert Committee were looking into the issue, the Karnataka Government, under the leadership of the then Chief Minister, Sri J.H. Patel, illegally continued the construction of Almatti dam on a war footing for raising the height of the dam from 519.6 metres to 524.25 metres for impounding higher quantum of water.

During the earlier Congress regime in the United Andhra Pradesh i.e., during 2004–2014, Maharashtra Government began work on Babli barrage for impounding more water from upstream of Sriram Sagar before River Godavari water flows into Telangana. Sir, it was in 2004 that the Maharashtra expedited the construction of Babli and 10 other barrages on Godavari raising the alarm in Andhra Pradesh. The Babli issue also snowballed into a big political issue in the united A.P., with the main opposition T.D.P., and other parties including A.I.M.I.M. I was also there Sir. The A.I.M.I.M. mounted pressure on the Y.S.R. Government to get the work of Babli and other barrages stopped by the Congress Government in Maharashtra. Incidentally the United A.P. Government took the dispute of Almatti dam and Babli barrage and other barrages to Supreme Court but could not succeed in getting any relief.

Sir, I am just going into the history briefly. Pronouncing the Judgment in the Original Suit No.2 of 1997 and other Writ Petitions filed between the State of A.P. Vs. State of Karnataka and Others, on 25th April 2000, the 5 Member Bench of Supreme Court headed by Justice S.B. Mujumdar dismissed and disposed of the Original Suit and other petitions without giving any relief to Andhra Pradesh. This is the history Sir.

Subsequently Sir, the Krishna Water Dispute Tribunal II, headed by Justice Brijesh Kumar upheld its Award of 2010 for raising the height of Almatti Dam from 519.60 metres to 524.26 metres. The Krishna Water Dispute Tribunal II asked the Government of India to appoint Krishna Water Decision Implementation Board giving representation to Karnataka, Maharashtra and A.P. as well as the Government of India. Pronouncing the Judgment in Original Suit No. 1 of 2006, other Writ Petitions and the Contempt Petition between the State of A.P. Vs. State of Maharashtra and Others on 20th February 2013, a 3 Judge Bench in the Supreme Court headed by Justice R.M. Lodha dismissed and disposed of the Original Suit and other petitions without giving any relief to Andhra Pradesh.

Sir, when I was going through the C.A.G. performance audit report on Kaleshwaram in the note of the background of K.L.I.S., the C.A.G. pointed out that earlier the audit had reviewed the Pranahita – Chevella Sujala Sravanthi project, as part of performance audit of Jalayagnam Scheme, CAG report No.2 of 2012 Andhra Pradesh Government.

Sir, I may recall that irrigation projects always created controversies in the State because of several reasons. Some of the projects were taken up on assured water i.e., the quantum of water for river allocation of the States and some others were taken up on so called surplus water i.e. the quantum of water not allocated to the states but available for use when the monsoons are normal or there are floods into the rivers. Some of the projects were completed within the stipulated time frame. Some of the projects were

delayed for years and decades despite the best efforts of the successive Governments to complete them. Some projects were taken up without the mandatory clearance from the Central Water Commission, Ministry of Water Resources, Ministry of Jal Shakti, Ministry of Environment and Forests and other authorities. For some other projects, the clearance was obtained while they were being constructed. Time and cost overrun has been the common feature of most of the irrigation projects taken up in united Andhra Pradesh and thereafter in Telangana State.

Sir, when the Jalayagnam programme was launched in 2004 by the Congress Government headed by Dr. Y.S. Rajasekhara Reddy, the main Opposition TDP mounted a barrage of criticism and even termed it as Dhanayagnam Scheme for milking the contracts and the contractors. Sir this was said then.

Sir, after the formation of Telangana State, the TRS Government redesigned the Pranahitha - Chevella project as Kalesharam Lift Irrigation Scheme, launched several new projects and also expedited the works for completion of some ongoing projects, which were delayed for many years. This is a fact and none can deny this.

Sir, the Jalayagnam programme was taken up in 2004 for construction of reservoirs and lift irrigation schemes on Godavari and Krishna rivers so as to create 97.46 lakh acres of new ayacut and stabilize the existing ayacut to 22.53 lakh acres. Jalayagnam programme was proposed to provide drinking water to 2.22 crore people in 6,310 villages utilizing 64.14 lakh TMC to generate 2700 Megawatts of Hydel power. The programme comprised of 86 projects with a cost of Rs.1.86 lakh crore. A dozen of these projects taken up prior to 2004 - 2005 with approval cost of Rs.2,139 crore, were brought under Jalayagnam programme to expedite their completion.

4.30 సా. 74 new projects were also sanctioned between 2004-05 and 2008-09 with an approved cost of Rs.1,83,470 Crores. I repeat Sir, new projects were sanctioned between 2004-05 and 2008-09 with an approved cost of Rs.1,83,470 Crore.

I may also recall some observations from the CAG Report on Jala Yagnam with regard to B.R.Ambedkar Pranahita Chevella Sujala Sravanthi. The Pranahita Chevella Project was envisaged to create Irrigation potential of 16.4 lakh acres in seven districts of Telangana by utilising 160 TMC from Pranahita and 20 TMC from Godavari. The project cost was fixed for Rs.17,875 crore in May 2007. But it further enhanced to more than 115% to Rs.38,500 Crore within a year and a half i.e., December, 2008. Sir, it is the same Pranahita Chevella Project that was designed and renamed as Kaleshwaram Lift Irrigation Scheme by the previous BRS regime, and once again the CAG has exposed the irregularities and lapses in the execution of Kaleshwaram Project.

Now, coming to the issue highlighted in the White Paper, I would like to speak on few of them Hon'ble Speaker Sir. I may point out that Hon'ble Minister for Irrigation, Janab N.Uttam Kumar Reddy saheb has presented in this House on the projects and issues of Krishna river on 12th of February, 2024. He also made a presentation on the report of Medigadda Barrage and the Kaleshwaram Project and the Barrage site on 13th February when the Legislators were taken there on field visit. Most of the issues relating to the projects on River Krishna and Godavari have been discussed at length in these two presentations. According to the presentation on projects and issues of Krishna River, there are 17 existing projects in Telangana earmarked by erstwhile Andhra Pradesh with water requirement of 298.96 TMC with an average utilization from the year 2014-15 to 2022-23 of 197.83 TMC for an ayacut of 15,68,104 acres. The five ongoing projects of Telangana State with water utilization of 225.4 TMC and contemplated ayacut of 25,64,500 acres. In addition, there are seven contemplated projects with plan utilization of 206.50 TMC and plan ayacut of 23,07,983 acres. Sir, there are total 29 irrigation projects completed, ongoing and proposed on Krishna river in Telangana State with water requirement

of 731 TMC of ayacut for 64,40,587 acres. The total allocation for united Andhra Pradesh is 811 TMC as per KWDT award and the requirement for Telangana for existing, ongoing and contemplated projects is 731 TMC. I don't know how and from where you will get the required quantum of 731 TMC for all the 29 projects on river Krishna in Telangana. The Hon'ble Minister for Irrigation in his presentation said that:

پورے تلنگانہ کے لئے جو allocation ہے، آپ نے کہا کہ وہ تقریباً 800 TMC ہے، اور تلنگانہ کے پراجیکٹس کے لئے 731 TMC پانی ہونا ہے۔ تو یہ کہاں سے آئے گا؟

This needs to be replied. The Telangana State is not able to get its due share of Krihsna water ever since its formation from the year 2014. In fact, since the construction of Alamatti and Upper Krishna Project in Karnataka in mid 1990s, the inflows into united Andhra Pradesh were considerably reduced year after year. So, who is responsible for this? I would say that the people who failed to protect the interests of the then Andhra Pradesh are the ones who are responsible.

ہمارا پانی ہم کو مل ہی نہیں رہا ہے۔ چاہے وہ اس وقت آندھرا پردیش کی کانگریس کی حکومت ہو یا اس وقت کی تلگو دیشم کی حکومت ہو، یہ لوگ اس وقت ناکام ہونے کی وجہ سے آج تلنگانہ کو پانی کے لئے ترسنا پڑ رہا ہے، ہمیں پانی نہیں مل رہا ہے اور یہی ایک وجہ تھی جس کے لئے تلنگانہ کی عوام نے علحدہ ریاست کا مطالبہ کیا، تلنگانہ کے لئے جدوجہد کی اور تلنگانہ کو حاصل کیا۔

In fact, since the construction of Alamatti and Upper Krishna projects in Karnataka in mid 1990s, the inflows into united Andhra Pradesh were considerably reduced year after year. Now, the two riparian States, Andhra Pradesh and Telangana have to share the reduced inflows into Krishna from Karnataka State. I would like the Hon'ble Minister for Irrigation, Mr.N.Uttam Kumar Reddy to clarify on this crucial issue when he replies.

The Hon'ble Minister for Irrigation has referred to the irrigation potential created and expenditure incurred on irrigation in Telangana since 1951 till now. As per his statement the total expenditure incurred on Irrigation before formation of Telangana State in 2004 was Rs.54,234 Crore. Sir, I have my own doubts. Hon'ble Speaker Sir, I have my own doubts about the authenticity of these figures and I think it was arrived at notionally on the basis of the same formula that was adopted for calculating the shares of Telangana in the budgetary expenditure of united Andhra Pradesh from 1956–57 to 2013 and 2014 in White Paper on State Finances released by the Deputy Chief Minister saheb in December, 2023.

Hon'ble Speaker Sir, the budget expenditure of Telangana in combined Andhra Pradesh was assessed at Rs.4,98,043 crore i.e. 41.68% out of Rs.11,94,945 crore. Hon'ble Speaker Sir, this figure was calculated on the basis of population ratio of 41.68 and 58.32 between Telangana and Seemandhra included in the Andhra Pradesh Re-organization Act. Sir, the estimates of expenditure shown for Telangana do not correspond to the actual budgetary expenditure on the region in undivided Andhra Pradesh and cannot be reckoned as factual.

آپ صرف ایک ratio لے لئے اور اس حساب سے بول دئے کہ وہ اتنا ہو گیا، نہیں ایسا نہیں ہو سکتا۔

This is a clear un-seriousness. Sir, the officials and the people responsible should have been given the responsibility of taking out the actuals where they have failed. Moreover, the Hon'ble Minister for Irrigation has cited the data on budget allocation, expenditure, Irrigation details, economic analysis and details of major projects undertaken with Corporation Loans on Irrigation Sector - a comprehensive analysis. I am sorry to point out that the budget estimate and the expenditure figures cited in the White Paper on Irrigation do not reflect the budget estimates and accounts of the expenditure in the Budget Book of Telangana Government from the year 2014-15 onwards and the Government of undivided Andhra Pradesh from 1956-57 to 2013-14. Sir, leaving aside what was budgeted and spent on Irrigation in united Andhra Pradesh

including Telangana region up to 2014, the budget estimates for Irrigation in Telangana State from the year 2014-15 to 2023-24 as per White Paper is Rs.1,33,791.52 Crores and the expenditure is Rs.1,26,833.13 crores i.e. 94.80%.

4.40 సా. Most surprisingly, the White Paper says that for the Irrigation Sector no loans were taken by AP from 1956-57 to 2013-14 and this exposes shoddy figures cited in the White Paper. How can they say that no loans were taken by Andhra Pradesh from 1956-57 to 2013-14 and this exposes the real shoddy figures and I think this needs to be corrected.

SRI KADIYAM SRIHARI (without mike):- They had taken loan from World Bank.

SRI AKBARUDDIN OWAISI:- But, they haven't mentioned here. They are supposed to mention it. I am coming to that point which you are saying. I am coming to that also.

Sir, the White Paper figures the expenditure on Irrigation in Telangana is Rs.54,234 Crores out of the total Budgetary Expenditure of Rs.4,98,053 Crores in the Region i.e. only 11% which also appears unrealistic. This also needs to be corrected. How can it be Sir?

Going further ahead, similarly, the loan figures for Irrigation in Telangana State at Rs.84,090 Crores do not match the actual loan amounts provided in the State Budget account and more so when the State is said to have taken zero loans in the three Financial Years i.e. 2014-15, 2015-16 and 2023-24.

آپ کے ریکارڈس آپ دیکھ لیجئے۔ ان میں تین سال کی تفصیلات ہیں۔

SRI N. UTTAM KUMAR REDDY:- Speaker Sir, about these borrowings, I want to clarify one thing. This issue of off budget borrowings did not exist earlier prior to 2014 and also probably not in the first two to three years of the new Government coming in the new State. It is only after that under the name of Kaleshwaram Corporation and under the name of Telangana Water Resources Development Corporation, two new Corporations were formed exclusively for Irrigation and there were borrowings against both these Corporations which if I remember right, the total figure of both the Corporations comes to Rs.84,000 Crores. That is how this reflection is there. In the combined State there was no such procedure. There was no procedure of a separate Corporation to borrow for Irrigation only. So, this is the difference about borrowing for Irrigation. Earlier the Central Government was not taking this under the FRBM limit. Somewhere after 2014, after a few years, when they found that many States in India like Andhra Pradesh and Telangana were forming SPVs for Corporations for Irrigation and borrowing indiscriminately, then they brought this also under FRBM. That is the background of it. After you finish, I will give a detailed reply.

శ్రీ కడియం శ్రీహరి (మైకు లేకుండా):- అంతకు ముందు కూడా ఇరిగేషన్ బాండ్స్ ఉన్నాయి.

SRI N. UTTAM KUMAR REDDY:- There is a difference between Irrigation Bonds and Special Corporate Set-up. Irrigation Bonds are raised by the Government.

SRI KADIYAM SRIHARI (without mike):- Irrigation Bonds are also a kind of loan.

SRI N. UTTAM KUMAR REDDY:- Irrigation Bonds may have been floated by the then Government for the purpose of irrigation. But I am telling you after TRS Government came in Telangana, they set up Special Corporations to borrow for irrigation. That is a fact. I am not stating my opinion.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గౌరవ నీటి పారుదల శాఖా మాత్యులు మాట్లాడుతూ, 2014 కంటే ముందు నీటి పారుదల ప్రాజెక్టుల పైన ఏ రకమైన రుణం/అప్పులు తీసుకోలేదనే మాట మాట్లాడారు. అధ్యక్షా, నాకు బాగా గుర్తు ఉంది. 2014 కంటే ముందు కూడా మనం ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తీసుకోవడం జరిగింది. మనం ఇరిగేషన్ బాండ్స్‌ని ఫ్లోట్ చేయడం జరిగింది. ఆ ఇరిగేషన్ బాండ్స్ ద్వారా ప్రపంచ బ్యాంక్ నుండి పొందిన అప్పులను ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో వాడుకున్నాం. ఇరిగేషన్ బాండ్స్ అన్నా అప్పులే,

ప్రపంచ బ్యాంక్ నుండి తెచ్చుకున్నవి కూడా అప్పులే. కాబట్టి, అప్పే తీసుకోలేదని అనడం సభను తప్పుదోవ పట్టించినట్లుగా భావించవలసి వస్తుంది.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– అధ్యక్షా, ఐయామ్ సారీ, వారు ఇంత సీనియర్ మెంబర్. He is making basic mistakes. Irrigation Bonds or World Bank loans are borrowed by the Government of Andhra Pradesh or State Government. This is a separate Corporation. The Corporation borrows and the Government gives a guarantee. The structure is different in both and also...

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):– అది అప్పే, ఇది అప్పే.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I thank Sri N.Uttam Kumar Reddy saheb for giving a reply and I also thank Sri Kadiyam Srihari saheb for once again replying. I do not want to go into the details. The only thing I would say that he is right in his place (Sri N. Uttam Kumar Reddy) and he (Sri Kadiyam Srihari) is also right Sir. At the same time, Bonds existed then and World Bank loans also existed then. Now, after the formation of Telangana, what Irrigation Minister saheb says that Corporations were formed and Corporations took the loans. That is also right. This also cannot be denied and that also cannot be denied.

Going further ahead, the White Paper at Page 27 to 29, lists out 24 ongoing loan based projects for which the Administrative sanctioned cost is Rs.2,93,440.48 Crore and the loan raised so far is Rs.1,95,666.58 Crores, comes to 66.68% and the balance loans to be raised are Rs.97,773.90 Crores. Sir, these Projects envisaged creation of irrigation potential of 73.58 lakh acres and out of this, the IP created till now is only 20,51,000 acres i.e. 27.87% and the balance IP to be created is 53.09 lakh acres and this is as per the White Paper. What I am trying to explain is that...

ہم نے اتنا پیسہ خرچ کیا۔۔۔

The amount which has been spent is almost 67% but ...

ہم جو create کئے ہیں اور جس زمین کو ہم نے ayacut کے تحت لایا ہے۔۔۔

it is only 27%. This is what I need a clarification from Hon'ble Minister saheb. On page 9 of the White Paper 22 ongoing projects are listed and the IP contemplated under these Projects is 48.16 lakh acres and the IP created so far is 15.81 lakhs and the balance IP to be created is 32.35 lakh acres. I do not know which figure to believe. There are two figures. This is on page No.9 of the White Paper. However, the Government has to raise the funds for completion of all the ongoing projects so that the balance IP is created in the State to benefit the farmers. The State Budget and the Budgetary allocation includes three components i.e. Revenue Account, Capital Account and Loans. The loans taken and serviced by the Government are shown in the State Budget. These are different from the loans taken as extra budgetary resources from the Corporation for which the State Government stands the guarantee as to what Hon'ble Minister saheb had said. Table No.7 on Major Irrigation Projects funding details show the Budgetary allocation and loan share which also do not match with the actual figures. It does not match, no figure is matching. Table-8 shows 'Share of Irrigation Budget vs GSDP'. This also do not give the accurate figures on Irrigation allocation and share in GSDP. Also the details of major projects undertaken by the Corporation Loan cited in the White Paper on Irrigation do not match with the figures cited elsewhere in the same papers and also in the White Paper on State Finances. Sir, the Irrigation White Paper says loans taken for Kaleshwaram and PRLS through KIPCL amount to Rs.68,806 Crores and the loans taken by TSWRIDCL for various other projects amount to Rs.15,284 Crores and the total loan amount of two Corporations comes to Rs.84,090 Crores. The White Paper on State Finances in Table-10 shows that the loans availed by the KIPCL amount to Rs.79,287 Crores, loans borrowed by

TRSWRIDCL amount to Rs.15,284 Crores and total comes to Rs.94,575 Crores. So, how can it be Sir?

4.50 సా.

آپ اس پاور میں ایک پیپر دے رہے ہیں اس میں ایک amount ہے جبکہ وائٹ پیپر میں ایک الگ amount ہے۔ یہ پیپر بھی آپ نے دیا اور وہ پیپر بھی آپ نے دیا۔

One Paper was presented by the Hon'ble Minister for Finance and one Paper is now presented by the Hon'ble Minister for Irrigation. Which Paper is right and who is right? I would like to request the Hon'ble Minister for Irrigation to clarify on the variation in all the figures cited in the White Paper on Irrigation. How can we have a healthy debate and discussion when the figures itself are wrong? We do not know how much of wrong information has been given and shown. Through you, I would like to send a paper which contains the details relating to the above issue to the Hon'ble Minister.

I have gone through a lot of documents including budget books, Comptroller and Auditor General (CAG) Report and accounts and my findings are as follows :-

As per budgetary data, since the formation of Andhra Pradesh State in 1956, the total expenditure on Irrigation and Command Area Development sector between 1951-52 to 1998-99 aggregated to Rs.8,773.78 crore. However, there is a big jump on budgetary expenditure on Irrigation and CAD from the year 1999-2000 onwards. The TDP Government spent Rs.13,079.51 crore during the five years' period i.e. from 1999-2000 to 2003-04. The successor Congress Government spent Rs.1,41,882.35 crore in ten years' period i.e. 2004-05 to 2013-14 in united Andhra Pradesh. The total expenditure on Irrigation in united Andhra Pradesh from the year 1951-52 to 2013-14 comes to Rs.1,63,735.64 crore and this includes the expenditure on revenue capital and loan accounts also. Subsequently, after the formation of Telangana State, the BRS Government spent Rs.1,41,041.32 crore in ten years' period i.e. from 2014-15 to 2023-24 including budget estimate of Rs.26,868.91 crore in the current financial year 2023-24.

As per the details cited in the White Paper on Irrigation and State Finances, the loan amount of Rs.94,572.00 crore which was raised by two Special-purpose Vehicles (SPVs), KPICL and Telangana State Water Resources Infrastructure Development Corporation (TSWRIDCL) are actually Government guaranteed loans serviced by the Government. This means that these loans do not form part of State Budget allocation for Irrigation Department and are actually extra budgetary resources raised by the concerned corporations. If we add these loans raised by the two corporations to the budgetary expenditure of Irrigation by Telangana Government in the last ten years, the total figure comes to Rs.2,35,613.32 crore i.e. budgetary expenditure of Rs.1,41,041.32 crore and loan amount of Rs.94,572.00 crore. I would request Mr. Uttam Kumar Reddy, Hon'ble Minister for Irrigation and Mr. Mallu Bhatti Vikramarka, Hon'ble Deputy Chief Minister to clarify on all issues regarding the allocations and loans for the State Irrigation sector. It has not been shown properly and correctly. The Irrigation projects include the projects which were completed, ongoing projects and proposed projects. Most of the ongoing projects are the ones which were sanctioned in united Andhra Pradesh and some of these remained ongoing for four decades or even more. The case in point is, SLBC where the work is going on since 1980.

Talking about Krishna basin project, the White Paper points out that the pervious Telangana Government agreed for allocation of 299 TMC of water to Telangana and 512 TMC of water to Andhra Pradesh from Krishna without considering the State's need. Page No.5 of White Paper says that based on Krishna basin catchment area in Telangana, the State is entitled to get 68.50% of water i.e. 555 TMC out of total allocation of 811 TMC for the two States.

Here, I may once again recall that in the presentation on Krishna water which was made

in the House earlier, the Hon'ble Minister for Irrigation had stated that the 29 completed, ongoing and contemplated projects on Krishna in the State of Telangana need 731 TMC. I would request the Hon'ble Minister for Irrigation to enlighten on this because the 555 TMC which are being sought by the Congress Government will not be sufficient for all these 29 projects in Telangana. Am I right or wrong?

I am thankful that the Hon'ble Minister for Irrigation had recalled the contribution of the Nizam in the overall development of the erstwhile Hyderabad State especially in implementing several important irrigation projects across Telangana including projects like Nizam Sagar, Upper Manair, Osman Sagar, Himayat Sagar, Pocharam, Sadarmat, Kadem, Sarala Sagar, Fatehnagar, Wyra etc. I may say that Ali Sagar was also built in Nizamabad district and it is incidentally the name of the noted Engineer, Sri Nawab Ali Nawaz Jung in the Nizam's era. The Sadarmat and Ghanpur projects constructed in Nizam's era were strong enough for 100 years and provided water to the Ayacut. There are many issues which have been highlighted in the White Paper and I was listening to the elaborate presentation of Mr. N.Uttam Kumar Reddy, Hon'ble Minister for Irrigation and the debate that followed in which Mr. T. Harish Rao, former Hon'ble Minister for Irrigation also spoke.

Before I conclude, I would like to raise a few issues and seek answers from the Government. Firstly, what is the intent of the new Government with regard to the issue of completion of all ongoing irrigation projects and execution of the contemplated projects in the State? Do we have water availability in Godavari, Krishna and their tributaries for existing ongoing and contemplated projects and what is the total quantum of water required for these projects in the State in terms of TMC for Godavari and Krishna? This is very important. The reason why I am asking this is that ...

صاحب! ہم نے ریاست آندھرا پردیش میں دیکھا ہے کہ ایل سیما میں بھی کئی ایسے پراجیکٹس بنائے گئے ہیں، لیکن وہ سوکھے پڑے ہوئے ہیں۔ وہاں پانی آتا نہیں اور وہ ویسے ہی سوکھے پڑے ہوئے ہیں۔

We need to re-look into our projects also.

رایل سیما کی طرح نہ ہو کہ پراجیکٹ بن گیا، تعمیر مکمل ہو گئی، لیکن وہاں پانی تو رہتا ہی نہیں۔ تو یہاں پر کام صحیح طریقہ سے ہونے چاہئیں۔

5.00 p.m. Sir, this is why I am requesting this. Whether all are these ongoing and contemplated projects viable in terms of water availability, feasibility and utility are very important. I am sorry to say this but do not think that I am criticizing the previous Governments i.e., the Congress, TDP or BRS. No Sir. But this is very important. Never there has been a discussion on the availability of the water, never there has been a discussion on the feasibility of the project and never there has been a discussion on the utility of the project.

پانی کہاں سے آئے گا، پانی کو اٹھانے کے لئے پاور کہاں سے آئے گا، اس پاور پر کتنا خرچ ہوگا، پاور ہونے کے بعد مفت پمپ سیٹ کا کتنا پاور ہوگا اور اس کے بعد کتنی زمین سیراب ہوگی، اس پر کسی نے غور نہیں کیا۔

The viability of a project should also be discussed. Unfortunately, never there has been any discussion on the viability of a project. I am sorry to say that, and please excuse me, I am not using this term for anyone but I feel that these

پہلے والوں کے لئے اور آنے والوں کے لئے یہ آبپاشی پراجیکٹس اے ٹی ایمس ثابت ہو رہے ہیں۔ میں برس سے...

I am discussing on these Irrigation ATM Projects.

عوام کو ان آبپاشی پراجیکٹس سے کتنا فائدہ ہوتا ہے، ہمیں نہیں معلوم۔

Sir, it is estimated that most of the irrigation projects are lift irrigation projects which need power for the lifting of water for supply. The CAG Report on Kaleshwaram and White Paper points out that if all the pumps in the project are used, more electricity will be required than the requirement of the entire state for the day. When I say this, few Members might say that

اکبر صاحب! آپ بیس سال سے رکن اسمبلی ہیں، آپ نے کیا کیا؟

Sir, I have these proceedings of the House.

(At this juncture, Sri Akbar Uddin Owaisi showed a copy of the proceedings of the A.P. Legislative Assembly pertaining to the year 2000)

I have been saying this right from the year 2000 and even in the year 2016 I told the same thing.

میں نے کہا تھا کہ پاور کہاں سے آئے گا، کتنا آئے گا اور کیسا آئے گا۔

Sir, if I am wrong I may be corrected. It is estimated that the power bill for lifting water under Kaleshwaram Project will be Rs.10,000 crores per year. Am I right or wrong?

DR. PALLA RAJESHWAR REDDY (without mike):- Use it simultaneously.

SRI AKBAR UDDIN OWAISI:- (Addressing Sri N.Uttam Kumar Reddy) Sir, you have to reply to me. It is estimated that the power bill for lifting water under Kaleshwaram Project would be Rs.10,000 crores per year. Then what will be quantum of power required for lifting water from all irrigation projects in the State? Hon'ble Minister should give me a reply on this.

Sir, also do we have the required installed capacity in the power sector for lifting the water from all the lift irrigation projects simultaneously? This also needs to be replied. What will be the cost of power for lifting the water from these projects every year apart from meeting the demands of all other consumers? Hon'ble Speaker Sir, when I say all other consumers, I might be wrong, but this was there in the White Paper which was presented by the Hon'ble Minister for Energy. It is estimated that free power cost every year at the rate of 24 hours to Agricultural Sector is Rs.12,000 crores, 200 units of free electricity to consumers is Rs.4,800 crores, amount required for Kaleshwaram Project pumps is Rs.10,374 crores and remaining lift irrigation cost is Rs.5,000 crores. The total comes to Rs.32,174 crores.

یہ کیسا ہے صاحب؟

This is why I am requesting and demanding that a viability study needs to be conducted on each and every project.

Sir, we need power to supply free power to farmers, for their pump sets also, 200 units of free power to eligible households and power for the lift irrigation schemes in addition to all the existing power consumers. What is the viability and feasibility of supply of power for these lift irrigation schemes and what is the annual cost that has to be incurred by the Government through Budgetary Allocation? This also needs to be replied. All the existing, ongoing and contemplated projects include the loan component and the Government needs to earmark huge amounts of funds running into thousands of crores of rupees for repayment of Interest and Principal Amount also. It is not just this amount.

Sir, the White Paper points out that the State would have to pay the debt amounting to Rs.1.35 lakh crores in the next 10 years. The total repayment of loan with interest in the next 5 years will require Rs.77,369 crores. The total requirement of funds to complete the ongoing and contemplated projects is Rs.1,75,143 crores. Sir, I do not know whether we have the water availability and the required power for all these irrigation projects? More importantly, do we have the financial resources available with the Government for completion of the ongoing and contemplated projects?

Through you Sir, without blaming anyone, I would like to make one suggestion to the Government. Please prepare a draft action plan on irrigation sector and convene an All Party Meeting to elicit views and suggestions from the political parties. There has to be consensus on what the State is doing in this key infrastructure sector as the Agricultural Sector is the main source of livelihood for the farming community. It

is very important. Viability and feasibility have to be studied.

ہم پیسہ پر پیسہ خرچ کرتے جا رہے ہیں لیکن پہلا سوال یہ ہے کہ پانی کہاں سے آئے گا۔ اگر پانی آ گیا تو اس پانی کو lift کرنے کے لئے پاور کہاں سے آئے گا؟ اگر پاور بھی آ گیا تو مفت پمپ کا کیا ہوگا؟ پھر اس کے بعد...

In any business, an investor looks into the investment and also the returns after the investment. What are the returns here? It is very unfortunate.....

میں کہہ رہا ہوں کہ...

I am talking today with a very heavy heart.

ہماری ریاست کا پیسہ کس طریقہ سے تباہ ہو رہا ہے چاہے وہ کسی بھی پارٹی نے خرچ کیا ہو! پراجیکٹس پر صرف خرچ کرتے جاتے ہیں۔ ارے فائدہ کتنا ہو رہا ہے، کسان کو کتنی مدد مل رہی ہے اور State کتنا proper ہو رہا ہے، State کی prosperity کی کسی کو فکر نہیں ہے، صرف اپنی اپنی prosperity پر توجہ دی جا رہی ہے، اے ٹی ایم مشین کی طرح پیسہ نکل رہا ہے اور یہ لوگ خوشحال ہو رہے ہیں جبکہ ہماری ریاست میں خوشحالی نہیں دکھائی دیتی۔

Sir, I would request the Government to take all steps to ensure that the Kaleshwaram Project is restored to safety before the monsoon. Regarding the financial irregularities, technical flaws and lapses in the Kaleshwaram Project, I would say that the Government is free to order whatever type of inquiry / investigation it wants. Harish Rao saheb has also said this. They are free Sir.

But, Hon'ble Speaker Sir, I would like to remind that the Engineers and officials of the Irrigation Department are not the ones responsible for whatever has happened and they should not be made scapegoats for the financial irregularities and technical flaws in the Kaleshwaram Project.

ایسا ہی ہوتا ہے کہ بڑے بڑے لوگوں کے جھگڑے میں ایک غریب پس جاتا ہے۔ بڑوں کے ان جھگڑوں میں غریب کو مزا نہ دیں۔ اسپیکر صاحب! آپ نے مجھے جو موقع دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں اور جو مسائل میں نے اٹھائے ہیں، امید کرتا ہوں کہ حکومت کی جانب سے مجھے ان کا موثر جواب ملے گا۔

I thank you very much for giving me this opportunity Sir.

SRI N. UTTAM KUMAR REDDY:- Hon'ble Speaker Sir, on the issues raised by Mr. Akbar Uddin Owaisi, firstly, I would like to say that the Government will convene an All Party Meeting to discuss the irrigation projects. We have no objection to it. I will myself call for it very soon. Secondly, about the water allocation, what I would like to submit is that the existing projects...

اویسی صاحب! جو پراجیکٹس already existing ہیں، ان کا بھی allocation

This is what the earlier Government also had asked. The water required for the existing projects is 299 TMC. Ongoing projects which are under construction, for that the water required is 225 TMC. What I am mentioning here is about the Krishna waters. About the contemplated projects, there is no work on the ground and no money is expended so far. That is like a proposal in one's mind and there is no such thing on the ground as yet.

5.10 సా. About water allocation, Bachawat Award was 811 TMC en bloc to combined Andhra Pradesh. So, as I have mentioned in my presentation, it is my opinion that the earlier Government was mistaken in asking for only 299 TMC. That's what I have submitted in my presentation. That is my opinion. So, if we had gone for percentage of the catchment area, which is approximately 68%, then we could have claimed closer to 550 TMC, which would have covered existing and ongoing projects but would not still cover contemplated projects. That is the actual situation. But I must tell you that this Bachawat Award was based on 75% dependability. It is very likely that if all the States

agree, they may allocate additional water based on 65% dependability. In that case, our State could also get another 194 TMC. That was a rough calculation of the water availability.

I really appreciate your concern about the viability and feasibility of the projects. You are probably aware that I was an M.L.A. and M.P. from Nagarjuna Sagar Project ayacut 7 times consecutively during the same period as you were. So, in those years, I am just speaking broadly, I am not speaking politically irrigation projects were always viable because most of them had gravity flow. Most of the irrigation projects all over the country and all over the world are viable and there were small lift irrigation schemes which still had certain viability. What you are saying is of a serious concern because now we are lifting water by 500 meters and transporting it by 250 kms to do flood flow paddy cultivation. Is this viable? This is something that requires serious deliberation. I can't off the cuff speak this but I will tell you some interesting figures. The concern of the Citizens of the State is about Kaleshwaram Project. If all the pumps in Kaleshwaram Project work the power cost as on today would be Rs.10,600 crores a year. You were quoting that the Power Minister/ Finance Minister's White Paper, is showing Rs.10,600 crores only for Kaleshwaram. When all the lifts work, it will be Rs.15,000 crores. So now how much did it work out to? As you rightly said, it is more than the rest of the power consumption in the State. It is a matter of serious concern. Why is it coming like this? It is because there was never this kind of a huge lift. Governments may have the justification and it can be another day of detailed discussion on the finances, the viability, the feasibility which you said. In my opinion, water is available but at a cost when you lift. Now, when you lift water from Kaleshwaram, energy cost alone per acre is Rs.43,000 according to the CAG report and the cost of finance is another Rs.50,000 more. Actually I am quoting the lower end. It is about a lakh of rupees per acre. It is the annual cost per acre. Now, whether it is viable or feasible, I will leave that judgment to you because for the Government of the day, it is a policy decision.

SRI AKBAR UDDIN OWAISI:- (without mike) :- No Sir, we should not proceed with such projects where the viable/ feasible is not there. That is the reason why I was requesting to have an All Party Meeting and let all the political parties give their suggestions and at least stop the projects which are not viable. But instead we are just going ahead with that.

I appreciate your answer Sir. I thank you very much for your reply. It is a very good reply. I thank you very much for that but we need to relocate all the projects. We should not further go ahead and keep on investing just because we have to complete the project. We have the example of Rayalaseema where the projects are completed and they are just lying there dry. Let us not waste our resources and money. Let us correct the mistake Sir.

SRI N. UTTAM KUMAR REDDY:- I agree with you. I will give reply to all the queries which you have asked about the finances and the differences in the White Paper. Our Government policy about completion of ongoing projects is, we realized that we don't have the resources to take up all projects simultaneously and complete them. So, as per the directions in the consultative meetings, which were chaired by the Hon'ble Chief Minister, we said we will take up those projects where we could generate more ayacut at a minimal and optimal cost. If something is going to take lot of money and lot of time then we will take them on second priority. We are going to take up projects with lesser money and shorter time as prioritized projects. Our target for this financial year is 7 lakh acres new ayacut. Thank you.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు):- అధ్యక్షా, నేను మాట్లాడుదామనుకున్న చాలా విషయాలు నీటిపారుదలశాఖ మాత్యులు, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా క్లారిటీగా చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల గురించి, మా ప్రభుత్వ లక్ష్యం, ఆశయం ఏవిధంగా ముందుకు పోవాలనేది కూడా చెప్పారు. అదేవిధంగా సోదరుడు

అక్బరుద్దీన్ఓవైసీగారు అడిగిన వ్యాలిడ్ ప్రశ్నలకు, డౌట్స్‌కు ఇప్పుడే మంత్రివర్యులు మంచి సమాధానం చెప్పారు.

బేసికల్‌గా వర్షాభావ పంటలు కాలవలు ద్వారా చెరువులు, కుంటల ద్వారానే ఒకప్పుడు వ్యవసాయం జరిగేది. ఏదో చిన్న చిన్న లిఫ్ట్‌లు అనేవి సాధ్యమవుతాయి కానీ, ఈ లక్షల కోట్ల రూపాయలు high rate interest లకు తీసుకొచ్చి, రుణాల ద్వారా పెద్దపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, వందల కిలో మీటర్లు నీళ్లు తీసుకొచ్చిన ప్రాజెక్టులు ప్రాక్టికల్‌గా ఫైనాన్సియల్‌గా వయబుల్ కావు. ఎందుకంటే మనకు వచ్చే రిటర్న్స్ ఒక ఎకరానికి చూసుకుంటే మనం చేసే ఇన్వెస్ట్‌మెంట్ ఏదైతే ఉందో అది కూడా ఈ రోజు మన గౌరవ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చాలా క్లియర్‌గా ఎన్ని లక్షల కోట్లు ఖర్చు పెడితే ఒక ఎకరానికి ప్రభుత్వంలో ఎంత కాస్ట్ పడింది, గతంలో మనం ఎన్ని వేల కోట్లు ఖర్చుపెడితే ఎన్ని ఎకరాలకు సాగు నీళ్లు అందించాము, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మనం ఎంత అమౌంట్ ఖర్చు పెడితే ఒక ఎకరానికి ఎంత కాస్ట్ పడుతుందని చాలా క్లియర్‌గా చెప్పారు.

నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారికి ధన్యవాదాలు, అభినందనలు తెలంగాణ ప్రజల పక్షాన తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టుల మీద ప్రజలకు పూర్తి అవగాహన, వాస్తవాలు తెలంగాణ ప్రజల్లో గత పది సంవత్సరాల ప్రభుత్వం చెప్పే మాటలకు చేతలకు ఏ విధంగా ఈ రాష్ట్రం అప్పుల పాలయింది? ఏ విధంగా ప్రాజెక్టుల పేరు మీద దోపిడి జరిగిందనే విషయం చాలా స్పష్టంగా, గత పదేండ్లలో జరిగిన విషయాలను నేడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రిగారు బ్రహ్మాండంగా ఇచ్చారు. ఇది చాలా మంచిది. ఇది ప్రజలకు తెలియాల్సిన అవసరం కూడా ఉన్నది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు, మంత్రివర్యులు చెప్పినట్లు కాళేశ్వరం, కాళేశ్వరం అని చెప్పి ప్రజలల్లో ఏవో అపోహలు కలిగించారు కానీ, చివరకు కాళేశ్వరం అనే ప్రాజెక్టు అది కేవలం కాంట్రాక్టర్ల కోసం దోపిడి చేశారు తప్ప నిజంగా అది రైతుల కోసం కట్టిన ప్రాజెక్టు కాదు. ఒక ఎకరానికి కూడా సాగునీరు రాలేదని ముఖ్యమంత్రిగారు మా అందరిని స్వయాన మేడిగడ్డకు తీసుకెళ్లి చూసి అక్కడ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు మీడియా ద్వారా తెలంగాణ ప్రజానీకానికి కూడా చెప్పారు.

5.20 సా. ఇప్పుడు కూడా కనీసం వాళ్లు చేసిన తప్పులు.. ఆల్‌రెడీ మా ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు ఈసారి బడ్జెటులో క్లియర్‌గా క్లారిటీ ఇచ్చారు. Nearing completion. దేనికైతే డబ్బులు ఖర్చు పెడితే వెంటనే ఫలితాలు వస్తాయో, పంటలకు నీళ్లు ఇస్తే రైతులకు లాభం చేకూరుతుందో వాటి మీదనే ఖర్చు పెడతాం. ప్రణాళికాబద్ధంగా మిగతా ప్రాజెక్టులను కూడా ముందుకు తీసుకెళ్లి పూర్తి చేస్తామని ఏదైతే ఆలోచన చేశారో అది చాలా మంచి ఆలోచన. గతంలో ముఖ్యమంత్రి గారు పొలిటికల్ బెనిఫిట్ కోసం రాజకీయ ప్రయోజనాల కోసం తన మార్క్ ఉండాలని గ్రావిటి ద్వారా వచ్చే తుమ్మిడిహట్టిని కాదని, ప్రాణహిత–చేవెళ్ల పేరు మార్చి కాళేశ్వరం అని పేరు పెట్టారు. అలా ప్రతి విషయంలో సెక్రటేరియట్ గాని, యాదాద్రి గాని ఎక్కడైనా తన మార్క్ ఉండాలనుకుంటాడు. కాని డబ్బులు వృథా అవుతున్నాయి, పేదలు కష్టాల్లో ఉన్నారు, చాలా రకాల ఇబ్బందులున్నాయి, ఈ ప్రజాధనం ఇంత దుర్వినియోగం చేయకూడదన్న ఆలోచన కంటే ఎక్కువగా ఎంతసేపు తన గురించి మాట్లాడటమే తనకు ఎక్కువ ఆనందం. ఈ పత్రికల్లో అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇదే ఎక్కువ ఆయనకు. అంటే హంగామా. దాన్ని తెలుగులో ఏమంటారంటే ఆర్భాటం. మామూలుగా ఎవరైనా చూస్తే, ఈ తెలంగాణలో ఏదో అద్భుతాలు జరిగిపోయాయి అన్నట్లు చూపించారు.

ఎందుకు అప్పులు చేశారని అంటే, అప్పులు చేసి మేము ఏం చేశాం ఊరికెనే అన్నారు. అప్పులు చేయాల్సిన అవసరం లేదు అధ్యక్షా. అప్పులు ఎప్పుడు చేస్తారంటే, తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేయాలి తప్పితే అనవసరంగా ప్రాజెక్టుల పేరు మీద అప్పులు చేసి మిగులు బడ్జెటు ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. అదీ బాధ మా అందరికీ. 2018 సంవత్సరంలో గత సమావేశాలలో హరీష్‌రావు గారు మంత్రిగా ఉన్నప్పుడు నేను అటుపక్క నిల్చోని కాళేశ్వరం వద్దు, కాళేశ్వరం

వద్దు అని అన్నాను. ఈ యాదాద్రి పవర్‌ప్లాంటు కట్టొద్దు అని చెప్పాను. బయట high rate interest కి అప్పు తీసుకువచ్చి కట్టకండీ అని చెప్పాను, అయినా వినలేదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాళ్లు ఎంత తొందర పడుతున్నారంటే.. సమయముంది 5 ఏళ్లపాటు. ప్రజలు తీర్పిచ్చారు. తప్పకుండా మా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మంచి టీమ్ ఉన్నది, కమిట్‌మెంట్ ఉన్నది, ఈ రాష్ట్రాన్ని మంచిగా చేయాలనే ఆలోచనతో ముందుకుపోతున్నాం.

హరీష్‌రావు గారికి బాధ అనిపిస్తుండొచ్చు. సరే, గతంలో మీ నిర్ణయమా, అది కేసీఆర్ గారి నిర్ణయమా తెలంగాణ ప్రజలందరికీ తెలుసు. ఆనాడు ముఖ్యమంత్రి గారి ఎదురుగా గట్టిగా మాట్లాడే ధైర్యం మంత్రులకు గాని, ఎంపిలకు గాని, అధికారులకు గాని లేదు. అది వాస్తవం. వాళ్లు వారి గుండె మీద చేయి వేసుకొని ఒప్పుకోవాలి. ఎవరూ కూడా ఆయనతో అలా కాదు, అది తప్పు, ఇట్లా చేస్తే బాగోదు, ఇట్లా చేయాలని చెప్పే ధైర్యం లేకుండే, ఆయన అవకాశం ఇవ్వకపోయేవాడు. ఈరోజు ఉన్న పరిస్థితి వేరు. మీరు మీ స్వార్థం కోసమని నోరు మూసుకొని కూర్చోవడం వల్ల తెలంగాణ రాష్ట్రప్రజలకు నష్టం జరిగింది. అదీ నా బాధ. వీళ్లు ఆరోజు అది కాదు ఇది, ఇట్లా కాదని అని ఉంటే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఇట్లా ఉండేది కాదు. అదీ మా బాధ. మీ స్వార్థం కోసం తెలంగాణ రాష్ట్రం నాశనమైంది. అందరికీ ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద అవగాహన ఉన్నది. మా ముఖ్యమంత్రి గారు, మంత్రులు, మా సోదరులు వెంకట్‌రెడ్డి గారు, భట్టిగారు అందరూ కూడా హరీష్‌రావు గారి మీద పొద్దున్నుంచి చెబుతూనే ఉన్నారు. మళ్లీ నేను వారిని ఏమనాలి? ఒకవైపు వారిని చూస్తే బాధ అనిపిస్తుంది ఎంతగనం అనాలని. అట్లా అని వారు, మేము ఒప్పుకుంటున్నాం, నిజంగానే తప్పు జరిగింది అని అంటున్నరా అంటే, అది లేదు. ఇప్పటికీ ఆ రోషం మాత్రం పోలేదు. చేసిన తప్పులు చాలవని మళ్లీ ఉల్టా మమ్మల్ని బదనాం చేయాలని ఏదో ప్రయత్నం చేస్తున్నారు గాని, చాలా క్లారిటీగా ఉన్నాం.

మా కాంగ్రెస్ పార్టీ ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఎంతో క్లారిటీతో పని చేస్తున్నది. తెలంగాణ ప్రజలు కూడా ఎంతో నమ్మకంతో ఉన్నారు. వాళ్లకు ఏదో అరచేతిలో స్వర్గం చూపించినట్లు మేము మాట్లాడుతలేము. కాంగ్రెస్ పార్టీ మొదటి ధర్మం ఏందంటే, ఈరోజు రాష్ట్రంలో ఆర్థికపరిస్థితి ఏంది, కృష్ణా జలాలు ఎట్లయినవి, మన ప్రాజెక్టుల పరిస్థితులేంది అని వివరంగా ప్రజల్లోకి తీసుకుపోతున్నాం. మా నల్గొండ జిల్లాకు బోర్ వాటర్ వేసి ఇచ్చారు. దానిగురించి మా సోదరులు కూడా చాలాసార్లు మాట్లాడారు. ఏమని, నల్గొండ జిల్లాకు మీ ప్రభుత్వం, గత పదేళ్లలో చేసినంత అన్యాయం గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పారు. అది సొరంగ మార్గమే కావచ్చు, ఉదయ సముద్రం ద్వారా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కావచ్చు, కుర్చీ వేసుకొని కూర్చోని కంప్లీట్ చేస్తామని చెప్పిన మా శివన్నగూడెం రిజర్వాయరు ఫ్లోరైడ్ పూరిత ప్రాంతమైన మా మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు కావచ్చు. 2015 సంవత్సరంలో కొబ్బరి కాయ కొట్టేసి పూర్తి చేయిస్తామన్నారు. ఆ కుర్చీ డైలాగ్ ఎక్కడికి పోయిందో. ఎక్కడికి పోయినా కుర్చేసుకొని కూర్చుంటా అన్నాడు. మరి ఇప్పుడు కుర్చీ లేదు, వీల్‌ఛైర్‌లో కూర్చొని ఉన్నాడు. ఆ కుర్చీ పోయింది. ఎక్కడికిపోయినా కుర్చేసుకొని కూర్చుంటా, కుర్చేసుకొని కూర్చుంటా అంటుంటే, నిజంగానే కుర్చేసుకొని కూర్చొని కంప్లీట్ చేయిస్తారని పబ్లిక్ నమ్మారు. కాని కుర్చీ లేదు, టేబుల్ లేదు, బెంచి లేదు, ఏమీ లేదు అధ్యక్షా. ఒక్క పని కూడా కాలేదు.

కొద్దిగా సమయం తీసుకొని ఒకటే విషయం చెబుతాను అధ్యక్షా, గతంలో AMRP ద్వారా ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం గుండా మా నల్గొండ జిల్లా రైతాంగానికి నీళ్లు రాకముందుకే పుట్టంగండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అని నాగార్జునసాగర్ ఫోర్‌షోర్ నుంచి తీసుకొని సౌత్ ఈస్ట్ ఏరియాలో స్టార్ట్ చేశాం. ఫస్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అది. సక్సెస్‌ఫుల్‌గా రన్ అయింది. సరే, అది ఎట్లా సక్సెస్ అవుతదో ఫస్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ అని 2005 సంవత్సరంలో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు ఆనాడు శ్రీశైలం ఫోర్‌షోర్ నుంచి సొరంగ మార్గం ద్వారా నీళ్లు తీసుకురావాలని డిసైడ్ చేసి, టెండర్లు కూడా పిలిచారు. కొన్ని రోజులకు లిఫ్ట్

సక్సెస్ అయిన తర్వాత ఏం డిసైడ్ చేశారంటే... ఆనాడు మా జానారెడ్డిగారు సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు కూడా. లిఫ్ట్ ఇరిగేషన్ బాగా పనిచేస్తుంది కదా, ఈ సారంగం ద్వారా వచ్చే నీళ్లను రెండు లిఫ్టుల ద్వారా టూ స్టేజెస్‌లో డిండికి తీసుకుపోయి, ఫ్లోరైడ్ ఎఫెక్ట్ ఏరియా అయిన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని డిసైడ్ చేశారు. ఆ తర్వాత పరిణామంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడైతే అధికారంలోకి వచ్చిందో పాలమూరు-రంగారెడ్డికి రోజుకు 2 టిఎంసిల చొప్పున 60 రోజులలో 120 టిఎంసి వాటర్‌ను తీసుకొని దాంట్లో నుంచి 0.5 టిఎంసి అంటే 60 రోజుల్లో 30 టిఎంసిల వాటర్‌ను డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఇస్తాం మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం బ్యాక్‌వర్డ్ ఉంది, ఫ్లోరైడ్ ఎఫెక్ట్ ఏరియా అని డిసైడ్ చేశారు.

బాధ ఏందంటే, హరీష్‌రావు గారు ఏం చేశారో నాకు తెలియదు గాని ఆ కాళేశ్వరం మీద చూపించిన శ్రద్ధ మరి మాప్రాంతం మీద ఎందుకో వివక్ష నాకు అర్థం కాలేదు. అప్పుడు చాలామంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బ్రహ్మాండంగా గెలిచారు. కాని ఇక్కడ మాత్రం ఏ ఒక్క ప్రాజెక్టు మీద... కేవలం మూసి ప్రాజెక్టు మీద ఒక రూ.300కోట్లు ఖర్చు పెడితే ఒక 5 నియోజకవర్గాలలోని లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చేది. అవి వృథాగా పోతున్నాయి, మంచి నీళ్లు కూడా కావు. ఒక రూ.300కోట్లు అది కూడా ఇవ్వలేదు. లక్షల ఎకరాలకు సాగునీరు అందించే మా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు నిధులివ్వమని హరీష్‌రావుగారిని గత సభలో అడిగాను. అంతకుముందు వెంకట్‌రెడ్డి గారు అడిగినా రాజకీయ కోణంలో ఆలోచించారు. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వమున్నప్పుడు మొదలుపెట్టిన ప్రాజెక్టు ఇది. దీన్ని పూర్తి చేస్తే నకిరేకల్, మునుగోడు, నల్గొండ జిల్లాలకు ఆ ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తే నీళ్ల అన్నదమ్ములకు పేరు వస్తుందని.. ఆరోజు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు ఇక్కడ ఉన్నారు, 2014 సంవత్సరం నాటికి 80 శాతం పూర్తయింది. కాని ఈ 10 సంవత్సరాలలో దాన్ని కంప్లీట్ చేయలేదు, ఇప్పటికీ కూడా రైతులకు ఇంకా నీళ్లు ఇస్తలేరు 80 శాతం పూర్తయిన ప్రాజెక్టుకు కూడా.

అన్నింటికంటే గొప్ప విషయం – ఈ ప్రాజెక్టులు కాంట్రాక్టర్ల కోసమా, రైతుల కోసమా ఒకసారి ఆలోచన చేస్తే.. మా డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌లో మా మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు రూ.6,000కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, 7 ప్యాకేజీలకు టెండరు పిలిచారు. కాంట్రాక్టర్లు వచ్చారు. జనరల్‌గా టెండర్ పిలిచి అగ్రిమెంట్ అయ్యేలోపు 90 శాతం భూసేకరణ జరిగి, R&R కంప్లీట్ చేసి ఉంటే కాంట్రాక్టర్లు పని చేసుకోగలుగుతారు. భూసేకరణ జరుపలేదు, R&R లేదు, 7 ప్యాకేజీల క్రింద రూ.6,000కోట్లకు టెండరు పిలిచారు. ఏం తొందర కొట్టుకుపోయిందని హడావుడిగా రైతులను ఊర్లో నుంచి ఖాళీ చేయించారు? 2013 సంవత్సరంలో పార్లమెంటులో తెచ్చిన యాక్ట్‌ను కాదని, భూసేకరణ కాదని జి.ఓ. నెం.123 తీసుకువచ్చి ఒక ఎకరం రూ.30 లక్షలు ఉన్న భూమిని రూ.4 లక్షలకు, రూ.5 లక్షలకు రైతుల దగ్గర గుంజుకున్నారు. పోలీసులను పెట్టి కాంట్రాక్టర్ల కోసం రిజర్వాయర్ల పనులు పూర్తి చేశారు. ఒక 7,8 ఊర్లు మా శివన్నగూడెం రిజర్వాయరు క్రింద ఉన్న ఊర్లను పోని అని వదిలిపెట్టి, భూములు వదిలిపెట్టి త్యాగం చేస్తే వెంటనే ప్రాజెక్టులకు నీళ్లు వచ్చి రైతులకు న్యాయం జరుగుతుందంటే నిజంగా చేసినా సరే. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నార్లాపూర్ మెయిన్‌సోర్స్ నుంచి, దాని తర్వాత ఏదుల రిజర్వాయరు నుంచి, దాని తర్వాత వట్టెం రిజర్వాయరు నుంచి – ఈ మూడు రిజర్వాయర్ల నుంచి తీసుకురావచ్చు. మరి మూడు ఆల్టర్నేట్‌గా ఉన్నప్పుడు ఎక్కడి నుంచి హెడ్‌వర్క్స్ వాటర్ తీసుకురావాలనేది డిసైడ్ చేయలేదు. ఆ హెడ్‌వర్క్స్‌కు టెండరు పిలవలేదు, మొదలు పెట్టలేదు. కాని ఇక్కడ మాత్రం రిజర్వాయర్లు పూర్తి చేసి, ఇప్పటివరకు కాంట్రాక్టర్ల మీద ఒక రూ.4,000కోట్లు ఖర్చు పెట్టారు.

5.30 సా. అధ్యక్షా, పైసలు ఇంట్రెస్టులకు తీసుకువచ్చి ఆ ప్రాజెక్టులు కట్టి జనమంతా రోడ్ల మీదకు వచ్చారు వాళ్లకు నీళ్లు లేక. ప్రాజెక్ట్‌లకు హెడ్‌వర్క్స్ పూర్తి కాలేదు.

ఈ రోజు నేను చాలా బాధతో చెబుతున్నాను. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విధంగా చాలా తప్పులు చేశారు. పాలమూరు-రంగారెడ్డిలో కానీ, మల్లన్న సాగర్ గానీ అసలు మల్లన్న సాగర్‌కు 50టీఎంసీలు అవసరం లేదు. కొండపోచమ్మకు 15టిఎంసిలు అవసరం లేదు, 3 టీఎంసీ ఉన్న కొండపోచమ్మను ఒక రింగ్‌బండ్ కట్టి ఒక 15 టిఎంసీ గంగాళం లాగా తయారు చేసి అది కట్టారు. అక్కడి నుండి కేసిఆర్ గారి ఫామ్‌హౌస్‌కు డైరెక్ట్‌గా కాలువ ఏర్పాటు చేసుకున్నారు. అసలు కొండపోచమ్మ గురించి టెక్నికల్‌గా చెప్పాలంటే అది సేఫ్టి కాదు. ఆన్ గ్రౌండ్ ఎటువంటి కొండలు లేకుండా 50 టీఎంసీలు, 28 కిలోమీటర్లు రింగ్ బండ్ లాగా బండ్ ఫార్మ్ చేశారు. అది అంత సేఫ్టీ కాదు. ఇవన్నీ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలిసే చేసింది.

నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ఇది ఉత్తర తెలంగాణ , ఇది దక్షిణ తెలంగాణ, ఇది గజ్వేల్, సిరిసిల్ల, సిద్ధిపేట అనే విషక్ష లేకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్నదని తెలియజేస్తూ మీద్వారా గౌరవ మంత్రిగారికి నా తరపున ఈ రెప్రజెంటేషన్ ఇస్తున్నాను. ఎందుకంటే మంత్రిగారు ప్రజెంటేషన్‌లో మాట్లాడినప్పుడు, మా జిల్లా మంత్రి గౌరవ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మమ్మల్ని ఎలా మరచిపోయారో గానీ మరచిపోయారు. SLBC పెట్టారు, అన్ని పెట్టారు. కానీ డిండి, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలు... ఇక్కడే బాలూనాయక్‌గారు ఉన్నారు. ప్రపంచంలోనే హైయస్ట్ ఫ్లోరైడ్ మునుగోడు జిల్లాలోనే ఉన్నది. సాగునీరు, త్రాగు నీరు విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపించాల్సిన అవసరముంది. ఈ రెండు నియోజకవర్గాలల్లో ఫ్లోరైడ్ ఉంది. ఎక్కువ ఎఫెక్టెడ్ ఏరియా, బాగా కరువు కూడ ఎక్కువగా ఉంది. కాబట్టి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను మొత్తం గాలికి వదిలేశారు. గత ప్రభుత్వం హెడ్ వర్క్స్ అనేవి ఏదుల నుండైతేనే కరెక్టు అని నేను కూడా గత అయిదు సంవత్సరాల నుంచి రిసెర్చ్ చేశాను. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అధికారులతో, ఇంజనీర్లతో రెవ్యూ చేశారు. గతంలో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ఇదే శాసనసభలో చాలా సార్లు మాట్లాడాను, వారెవ్వరూ పట్టించుకోలేదు. కనీసం డిసైడ్ చేయలేదు, టెండర్లు పిలవలేదు. ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారిని, గౌరవ ఇరిగేషన్ మంత్రి గారిని వేడుకొని మీ ద్వారా రిప్రజెంటేషన్ ఇస్తున్నాను. గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే సుమారు 2000 కోట్ల రూపాయలు గానీ హెడ్‌వర్క్స్ దగ్గర ఏదుల నుండి ఒక టన్నల్ 16 కిమీటర్ల వరకు ఒక కెనాల్ తీసుకొని వచ్చి ఉల్పల దగ్గర వాగులు వేస్తే ఏడు ప్యాకేజీలు మొత్తం ఆన్‌గోయింగ్ వర్క్స్ అన్ని పూర్తవుతాయి. ఆల్‌మోస్ట్ ఇప్పుడు ల్యాండ్ అక్విజిషన్ ఇప్పుడయింది. నా మునుగోడు ఉప ఎన్నికల పుణ్యమా అని అప్పుడు ఆర్ అండ్ ఆర్ పేమెంటు అయింది. గత బీఆర్ఎస్ మంత్రి హరీష్ రావు గారు మా మునుగోడు వచ్చి ఎలాగైనా నన్ను ఓడించాలని అప్పటివరకు రైతులు ఎంత మొత్తుకున్న పోలీసులను పెట్టి చేయించిన గవర్నమెంటు ఉపఎన్నిక రాగానే మొత్తం టకాటకా డబ్బులను మొత్తం ఇచ్చేసింది. మాజీ మంత్రి జగదీష్ రెడ్డిగారు నవ్వుతున్నారు. ఆయనే ఊర్లల్లోకి పోయి అన్ని పైసలు ఆర్ అండ్ ఆర్, ల్యాండ్ అక్విజిషన్ పేమెంటు ఒక్క రోజులో టకాటకా అకౌంట్‌లలో పడిపాయాయి. నేను మూడున్నర సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి అడిగినప్పుడు పోలీసులను పెట్టి పని చేసిన గవర్నమెంటు దనాదనా ఎన్నికల కోసం ఇచ్చేసింది, నా రాజీనామా పుణ్యమా అని రైతులకు మాత్రం డబ్బులు వచ్చాయి. నాకు చాలా సంతోషంగా ఉంది.

నా రాజీనామా పదవీ త్యాగం ఊరికే పోలేదు అధ్యక్షా , 570కోట్ల రూపాయల నిధులు మా మునుగోడు నియోజక వర్గానికి వచ్చాయి. మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా కూడా గొల్ల కుర్మలకు రెండవ విడత గొర్ల పంపిణి జరుగలేదు. మాములుగా ఎక్కడైనా గొర్లు ఇస్తారు కానీ నా రాజీనామా పుణ్యమా అని గొల్ల కుర్మలకు మా మునుగోడులో మాత్రం 90 కోట్ల రూపాయలు , 7050 మంది గొల్ల కుర్మలకు అకౌంట్‌లో డబ్బులు పడ్డాయి. అంతేకాకుండా చౌటుప్పల్ దగ్గర 100 పడకల ఆసుపత్రి వచ్చింది. చౌటుప్పల్

మునిసిపాలిటీకి రోడ్లు వచ్చాయి. ప్రతి ఊర్లో కోటి రూపాయలతో సిసి రోడ్లు వచ్చాయి. పోతేపోయింది నా పదవి కానీ మా మునుగోడు నియోజకవర్గానికి 600 కోట్ల నిధులైతే వచ్చాయి. మా రైతులు మాత్రం చాలా సంతోషంగా ఉన్నారు.

(ప్రధాన ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

కాంట్రాక్టు కోసం వెళ్లిపోయిన వాడిని అయితే మళ్లీ మీ పనిపట్టెందుకు మళ్లీ కాంగ్రెస్‌లోకి ఎట్లా వచ్చాను? ఏది ఏమైనా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ. నాది కాంగ్రెస్ పార్టీ రక్తం, నాది కాంగ్రెస్ కుటుంబం, నేను మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. అందులో నేను వచ్చిన తరువాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందుకు ఇంకా సంతోషంగా ఉంది. ఆగమైనా తెలంగాణ మా కాంగ్రెస్ చేతుల్లోకి వచ్చినందుకు నమ్మకం కూడా కుదిరింది. తెలంగాణ రాష్ట్రాన్ని రాబోయే రోజులలో వారు చెప్పిన బెల్ట్ షాప్‌ల ద్వారా తాగుబోతుల తెలంగాణ కాదు. బంగారు తెలంగాణ మా కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తాము. మా ప్రభుత్వం వందశాతం రైతులకు, నిరుద్యోగులకు, ప్రతిఒక్కరికి వారి ఆశయాలు, కోరికలు, కలలు వారు పూర్తి చేయని కలలన్నీ మా ప్రభుత్వం చేసి చూపిస్తుందని తెలియజేస్తున్నాను.మీ ద్వారా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి రెప్రజెంటేషన్ ఇస్తున్నాను. ఒకసారి అనౌన్స్ చేయమని చెబుతున్నాను. ఎందుకంటే తెలంగాణలో ఇదొక్క ప్రాజెక్టు కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు.

(ప్రధాన ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా చివరిగా ఒక మాట చెబుతాను. బీఆర్ఎస్ ప్రభుత్వం వారు పదేండ్లు పరిపాలించారు. వారు చేసిన తప్పులు సరిదిద్దుకోకపోయినా వారి ఆలోచనా విధానం మారలేదనే విషయం మాకు అర్థమైంది. కానీ మీ బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రారు. మిమ్ములను మీరు కాపాడుకుంటే కూడా గొప్పవాళ్లే. మీరు చేసిన తప్పుల విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. మిమ్మల్ని కాపాడడం ఆ బ్రహ్మదేవుడి వల్ల కూడా కాదు. కొన్ని లక్షల కోట్లు, కొన్ని వేల కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేశారు , వారు అవినీతి కాదు, ప్రాజెక్టుల పేరు మీద దోపిడీ చేశారు. కాబట్టి మీరు శిక్ష అనుభవిస్తారు. తొందరపడకండి మేము ఇప్పుడే అధికారంలోకి వచ్చాము, టైమ్ పడుతుంది. కాబట్టి మాకు సహకరించండి, మేము చెబితే వినండి. వారు మా మాట విన్నాగానీ మేము మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ధన్యవాదాలు అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రిగారికి నా రిప్రజెంటేషన్ పంపిస్తున్నాను.

(ఇరు పక్షాల వైపు నుండి అంతరాయం)

శ్రీ టి హరీష్ రావు:– అధ్యక్షా, సభలో ఫ్యాషన్ అయిపోయింది, మేము ముందే చెప్పాము మీరు గవర్నమెంటులో ఉన్నారు. మీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటారనేది మీ ఇష్టం. కానీ పదే పదే సభలో మా మీద బురద చల్లే కార్యక్రమం మంచిది కాదు. అది ఎవరైనా పాసింగ్ రిమార్క్ లో మాట్లాడితే వేరు కానీ ప్రతి సభ్యుడు ప్రతిసారి మాట్లాడడం కరెక్టు కాదు. గౌరవ సభ్యులు మా నల్లగొండ జిల్లాకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదన్నట్లుగా మాట్లాడారు. వాస్తవానికి ఇరిగేషన్ విషయంలో చూస్తే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌లో లెవల్ కెనాల్.. ఎన్నో ఏండ్ల నుండి పెండింగ్‌లో ఉన్న లో లెవల్ కెనాల్‌ను మా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తి చేసి దానికి నీళ్లు విడుదల చేసిన విషయాన్ని వారికి గుర్తు చేస్తున్నాను. రెండవది మోడ్రనైజేషన్ ఆఫ్ నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నత్త నడక నడిచిన NSP మోడ్రనైజేషన్ ఆరోజుకు 30 శాతం పనులే పూర్తయితే మిగతా 70శాతం పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి NSP చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చాము. దీన్నీ వరల్డ్ బ్యాంకు ఇండియాలోనే అత్యద్భుతంగా ఈ మోడ్రనైజేషన్ ప్రాజెక్టును క్వాలిటీగా తొందరగా అమలు చేసినందుకు గ్రేడ్1 తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చి అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఇదే నల్లగొండ జిల్లాలో SRSP స్టేజి 2 కు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఎకరానికి నీళ్లు రాకపోతే తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలకు రెండు పంటలకు కూడా మేము నీళ్లు ఇవ్వడం జరిగింది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్

ఎడమకాల్వ మీద లిఫ్ట్‌లన్నీ కూడా డిఫంక్ట్ అయ్యి ఒక్క లిఫ్ట్ కూడా పని చేయకపోతే మొత్తం కొత్త లిఫ్ట్‌లు పెట్టి లక్ష ఎకరాలకు ఎడమ కాలువల మీద లిఫ్ట్‌లు ఇచ్చి నీళ్లు ఇచ్చిన విషయం గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా డిండి ప్రాజెక్టుకు కూడా మేము రిజర్వాయర్‌లు అన్ని కట్టాము. గౌరవ సభ్యులు కోరిన విధంగా నేను కూడా ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారిని రెకమండ్ చేస్తున్నాను. ఏదుల నుండి ఆ టన్నల్‌ను త్వరగా పూర్తి చేసి నీళ్లు ఇచ్చినట్లయితే ఫ్లోరైడ్ ప్రాంతానికి నీళ్లు వస్తాయి. మేము 70శాతం పనులు చేశాం. మీ ప్రభుత్వం మిగతా 30 శాతం పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను. ఇదే సభలో గౌరవనీయులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, రాజ్‌గోపాల్ రెడ్డి గారు నన్ను మెచ్చుకోవడం జరిగింది. వారు మాకు బత్తాయి మార్కెట్, నిమ్మకాయ మార్కెట్ కావాలని ఎన్ని సార్లు అడిగినా మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని మీరు మాకు ఇచ్చారని నాకు ధన్యవాదాలు తెలియజేశారు. సభలో ఆన్ రికార్డు చెప్పారు.

5.40 సా. | శ్రీ నేనావత్ బాలు నాయక్(దేవరకొండ):– ధన్యవాదాలు అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ శాసన సభ్యులు చాలా విషయాలు ఈ సభ దృష్టికి తీసుకువచ్చారు. కానీ, సభ్యుల పేర్లను తీసుకోవద్దని హరీష్‌రావు గారు ఇప్పుడే చెబుతున్నారు. వారు ఒక విషయం చెప్పారు కాబట్టి నేను వారి పేరును ఉచ్చరిస్తున్నాను. నల్లగొండ జిల్లాకు చెందిన ప్రాజెక్టులు నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ, కెనాల్స్ అన్నింటి మోడ్రనైజేషన్ పూర్తి చేశామని అంటున్నారు. మరి మేము ఏం పాపం చేశాము. కరువు పీడిత ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు, అచ్చంపేట నియోజకవర్గాలు.. అడవి బిడ్డలైన మా గిరిజన ప్రాంతం, కనీసం తాగడానికి నీరు లేనటువంటి ప్రాంతం మాది. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్ఎల్‌బిసి టన్నల్‌ను పూర్తి చేసి ఆ ప్రాంతానికి సాగునీరు అందించాలన్న ఆలోచనతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టిన ప్రాజెక్టు. బిఆర్ఎస్ అధికారంలో వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టువైపు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. పది సంవత్సరాలలో ఒక్కటే ఒక్కసారి వచ్చారు, ముఖ్యమంత్రి గానీ, ఇతర మంత్రులు కానీ ఆ ప్రాజెక్టును సందర్శించిన పాపాన పోలేదు. హరీష్‌రావు గారు ఒక్కసారి వచ్చారు, నాకుతెలుసు నేను చూశాను, వచ్చి చూసి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ పది శాతం పెండింగ్ పనులు ఉన్న నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేయలేదు, పెళ్లిపాకల ప్రాజెక్టును పూర్తి చేయలేదు. ఎస్ఎల్‌బిసి టన్నల్ కాంగ్రెస్ హయాంలో 23 కిలోమీటర్లు పూర్తి చేస్తే, మీరు బిఆర్ఎస్ హయాంలో కేవలం పది కిలోమీటర్లను కూడా సరిగ్గా పూర్తి చేయలేదు. అది పూర్తి చేసి ఉంటే మా ప్రాంతం సాగులోకి వచ్చి శాశ్వతంగా మేము కరువు బారినుండి బయటపడే అవకాశం ఉండేది. గౌరవ మునుగోడు శాసనసభ్యులు రాజ్‌గోపాల్‌రెడ్డి గారు చెప్పినట్లు మా ప్రాంతాన్ని కరువుబారి నుంచి కాపాడాలని నక్కలగండి ప్రాజెక్టు నుంచి దిండి ప్రాజెక్టు వరకు లిఫ్టు చేయాలని స్కీంకు ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్వే చేసింది. ఆ తరువాత బిఆర్ఎస్ దేనికి మార్చిందో తెలియదు కానీ మళ్లీ పాలమూరు –రంగారెడ్డి నుంచి తీసుకోవాలని నార్లాపూరం, వొట్టెం, ఏదుల నుంచి తీసుకోవాలని ఆ రోజు ఆలోచన చేసి కింద రిజర్వాయర్లు కట్టారు. కానీ, తలకాయ తీసేసి మొండెం ఉంటే ఏం లాభం. మీరు నిజంగానే పూర్తి చేసి ఉంటే మా ప్రాంతంలో మీకు గొప్పగా పేరు వస్తుండే. అటువంటి కష్టాలు ఉన్న గిరిజన ప్రాంతంలో మీరు చేయలేకపోయారు అందుకనే ఇవ్వాళ ఈ సభ ద్వారా మీరు ఎట్లాగూ మా ప్రాంతం దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు నీరు అందివ్వలేదు. నల్లగొండలో బిఆర్ఎస్ చేపట్టిన ఏ ప్రాజెక్టులను కూడా పూర్తి చేయలేదు. హరీష్‌రావు గారు గౌరవ శాసన సభ్యులు, మాజీ మంత్రివర్యులు మీరు ఒప్పుకోవలసిందే, మీరు నల్లగొండ జిల్లాలో నిర్వహించిన సభలో ఎన్ని మాటలు మాట్లాడినా నల్లగొండ ప్రజలు మీరు మా ప్రాంతంలో ఆనాడు చేపట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా పూర్తి చేయలేదన్న వాస్తవాన్ని ఒప్పుకోవాలి. నేను రాజకీయం మాట్లాడడంలేదు. నాకు ఇచ్చిన అవకాశాన్ని సందర్భాన్ని బట్టి నేను మాట్లాడుతున్నాను, మీరు గతంలో కాంగ్రెస్ హయాంలో చేపట్టిన మొదలు పెట్టిన ఏ ఒక్కప్రాజక్టును, 10 శాతం పనులు మిగిలి ఉన్న ప్రాజెక్టులను కూడా పూర్తి చేయలేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి మా ప్రాంతం శాశ్వతంగా కరువు ప్రాంతం, ఇవ్వాళ తాగడానికి కూడా నీరు లేదు. వేసవికాలం వచ్చింది, మిషన్ భగీరథలో నీళ్లు కూడా దొరకడంలేదు. సాగునీరు, మంచినీరు డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడం తప్ప మాకు ఇంకో మార్గం లేదు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారిని, ఇరిగేషన్ శాఖ మంత్రిగారిని ఈ సభ ద్వారా కోరుకుంటున్నాను. ఎక్కడి నుంచి ఆ సోర్స్ ఉన్నాయి, తీసుకొని పూర్తి చేయాలని త్వరితగతిన పూర్తి చేయాలి, ఇరిగేషన్ శాఖ మంత్రి గారు గతంలో మాకు పార్లమెంటు సభ్యులు కూడా అప్పుడు కూడా అది వారి పార్లమెంటు నియోజకవర్గంలో ఉంది, గతంలో వారు కూడా మాట ఇచ్చారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఆ ప్రాంతాన్ని శాశ్వతంగా కరువు బారిన నుంచి కాపాడడానికి సోర్సు తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రి గారికి తమరి ద్వారా ఈ రిప్రజంటేషన్‌ను వారికి పంపిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము, మా గిరిజన ప్రాంతంవారి ఏకైక కోరిక. ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి కూడా మా కష్టాలు తెలుసు దయచేసి మా ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయడానికి ఇది కూడా అందులో పొందుపరచమని వారిని కోరుతూ మీకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):– ఇవ్వాళ చర్చంతా మన ఎజెండా రాష్ట్రంలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి ఎజెండా పాయింట్. దీంట్లో ప్రధానంగా చాలా సమయం ప్రాణహిత–చేవెళ్ల నుంచి కాళేశ్వరంగా ఎందుకు మారింది, ఆ వైపుగా వెళ్లిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోటుపాట్లు కానీ, కాళేశ్వరం వల్ల జరిగిన నష్టాలు వాటిపై ఫోకస్ తగ్గింది. మన రాష్ట్రానికి కృష్ణా జలాలకు సంబంధించి జరగబోతున్న నష్టంపై కూడా పూర్తిగా చర్చ జరగలేదు. ఈ సందర్భంగా నేను మీ ద్వారా ఒక మౌలిక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. మిత్రులు హరీష్‌రావు గారు మాట్లాడుతూ సభ్యుల పేర్లను తీసుకోవడంలేదు. CAGకి సంబంధించి మన్మోహన్, మన్మోహన్ సింగ్ గారి దగ్గర నుంచి అనేక మంది CAGకి సంబంధించి చేసిన వ్యాఖ్యానాలు... CAG అంటే అది ఒక ఆట బొమ్మ అనే భావన నాకు వచ్చింది. వాస్తవంగా మేము ఏమనుకున్నామంటే CAG అంటే అది ఒక రాజ్యాంగ పరమైన, అత్యున్నతమైన సంస్థ. CAGలో వచ్చే ఏ రిపోర్టు అయినా సరే వాటికి పూర్తి స్థాయి validity ఉంటుందని అనుకోవడం జరిగింది. ఇవ్వాళ ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంకా ఇతర అంశాలపై కూడా మీరు CAG రిపోర్టు ప్రవేశపెట్టారు. దీంట్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై అనేక అంశాలు చర్చకు వచ్చిన సందర్భంగా మా మిత్రులు ఆ విధంగా అన్నారు. నాకు తెలిసి దానిపైన కూడా ఒక క్లారిటీ ఉండాలి. ఎందువలన అంటే ప్రతి సందర్భంలో కూడా కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ ప్రతి అసెంబ్లీలో CAG రిపోర్టు ఆయా సందర్భాలలో ప్రతి సంవత్సరం ప్రవేశ పెడుతూ ఉంటారు. కేవలం అందులో రిపోర్టులు పెట్టి ఆ రిపోర్టులో లోటుపాట్లు ఉన్నా లేదా ఏదైనా observations ఉన్నా, remarks ఉన్నా దానిపై చర్యలు లేకపోతే ఆ CAG రిపోర్టుకు అర్థం ఉండదు. నేను ఇప్పటికీ దానిని విలువైన రిపోర్టుగానే భావిస్తూ, ఆ CAG రిపోర్టులో ఉన్న అంశాల ప్రాతిపదికన కొన్ని మీ దృష్టికి తీసుకువద్దామని అనుకుంటున్నాను. దాంట్లో ప్రధానంగా Project cost benefit ప్రయోజనం 1:51 అని పొందుపరిచారు. 1:51 అంటే, రూపాయి ఖర్చు పెడితే కేవలం 51 పైసలు మాత్రమే ఇప్పుడు ఉపయోగం జరిగింది. అలాగే ఇంకా కొద్ది రోజులైతే 75కు పడిపోతుంది. అంటే పావలా వరకే అంటే ఆ ప్రాజెక్టు ఇదే పద్ధతిలో నడిస్తే మొత్తం లక్ష కోట్లు ఖర్చు పెడితే... లేదంటే ఇంకా చాలా పెరుగుతుంది, చెబుతాను. ఉదాహరణకు దాంట్లో లక్ష కోట్లు ఖర్చు పెడితే, ఇరవై అయిదు వేల కోట్లు మాత్రమే ఉపయోగంలో ఉంటుంది. మిగిలిన డెబ్భై అయిదు వేల కోట్లు CAG రిపోర్టు ప్రకారం మాత్రమే చెబుతున్నాను. అది ఎలా ఎటు పోతుందనేది మనం ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే మిత్రులు మాట్లాడుతూ, బడి పిల్లలు మార్కులు రాకపోతే తల్లిదండ్రులకు చెప్పే సంజాయిషీలాగా చెబుతున్నారు. అప్పుడు అది కూలిపోయింది, ఇది కూలిపోయింది కాబట్టి ఇది కూలిపోతే తప్పేంటి అన్నట్లుగా ఆ భావన వస్తుంది. అంటే నాకంటే తక్కువ మార్కులు వచ్చిన పిల్లాడు ఉన్నాడు కదా..

నేను బెటర్ కదా.. అని చెప్పినట్లుగా ఉంది. ఒక ప్రాజెక్టు పూర్తవడానికి అప్పుడు 40 ఏళ్లు పట్టింది, అది 35 ఏళ్లు పట్టింది. అంటే అవి కాదు కదా ఉదాహరణకు తీసుకోవాల్సింది. ఇవ్వాళ సరైన పద్ధతుల్లో వాస్తవంగా జరిగింది, మీరు విచారణ చేసుకోండి తప్పు ఏంటో, ఒప్పు ఏంటో చూడండి, భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్లాలో చూడండి, కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడాలి. అలా కాకుండా చిన్న పిల్లలు మాట్లాడుకుంటున్నట్లుగా అనిపించింది. నేను కొన్ని అంశాలను త్వరగా చదువుతాను టైం సేవ్ చేయడంలో భాగంగా.. ప్రాణహిత–చేవెళ్ల 2005వ సంవత్సరంలో ప్రవేశపెట్టినప్పుడు రూ.17,000 కోట్లు ప్రాథమిక అంచనా, ఆ తరువాత రూ.38,000 కోట్లు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర జల సంఘానికి సమర్పించిన నివేదికలో రూ.81,911 కోట్లు, ప్రస్తుత అంచనా రూ.1,47,427 కోట్లు. ఇది ఇంకా ఎంతైనా పెరగవచ్చని, దాదాపు రూ.2,00,000 కోట్లు అవచ్చని అంటున్నారు. అంటే ఆ ప్రాజెక్టులో ఉన్న Cost benefitకు సంబంధించి ఎంతమేరకు ప్రయోజనం ఉంది, అది ఎలా చేయాలనేది గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖ మంత్రి గారు ఇప్పుడు దీన్ని బేస్ చేసుకొని జాగ్రత్తగా ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను.

అలాగే దీనిపైన ఎకరాకు మూలధనం రూ.6,42,000, లిఫ్టులకు 8,459 మెగావాట్లు. మన రాష్ట్రంలో స్థాపిత విద్యుత్తులో దాదాపు 46.82 శాతం. ఇప్పటికి అయితే మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్తులో ఒక్క కాళేశ్వరానికే సగం విద్యుత్తు అయిపోతుంది. ఆ ప్రాజెక్టు పూర్తైతే, రాష్ట్రం మొత్తానికి ఎంత విద్యుత్తు అవసరం ఉంటుందో అంత విద్యుత్తు కాళేశ్వరానికి అవసరం అవుతుందని మనకు రిపోర్టులో వచ్చింది.

5.50 సా. దీనిని ఎలా మీట్ అవుతారనేది ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. అలాగే విద్యుత్తు అప్పుల చెల్లింపులకు సంవత్సరానికి 25వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది కాబట్టి దీనిని ఎలా మీట్ అవుతారనేది కూడా ఆలోచన చేయాలి. అదే పద్ధతుల్లో మొత్తంగా 14 సంవత్సరాలలో తీర్చాల్సింది 1లక్షా 41వేల 544 కోట్ల రూపాయలు కాగా మరలా పెరిగేకొద్ది అది 2లక్షల కోట్ల రూపాయలకు కూడా చేరుకుంటుందని ఈ రిపోర్టులోనే ఉన్నది. మొన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో మేడిగడ్డ బ్యారేజీని విజిట్ చేసిన సందర్భంలో డైరెక్టుగా అక్కడి ఇఎన్‌సిగారు చెప్పిన దాని ప్రకారం పూర్తి ఆయకట్టు వచ్చింది 98వేల ఎకరాలు. దానికి అయిన ఖర్చు దాదాపు లక్ష కోట్ల రూపాయలు. దీని కొరకు భూసేకరణ జరిగింది 66వేల ఎకరాలు. ఇంకా భూసేకరణ జరగాల్సింది ఇంకొక 31వేల ఎకరాలు. అంటే లక్ష ఎకరాల భూమి సాగుకు వస్తే లక్ష ఎకరాల భూమిని భూసేకరణలో రైతులు కోల్పోతున్నారు. గత ప్రభుత్వం ఎందుకు ఈ రాష్ట్రంలో అంతా బాగుంది, అన్ని పేరామీటర్లలో నెంబర్ వన్ అని చెప్పుకుంటూ కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి వచ్చారంటే కారణం కాళేశ్వరం ప్రాజెక్టు. ఆ కాళేశ్వరం అనేది జిందా తిలస్మాత్ మాదిరిగా సర్వ రోగాలకు అదే సంజీవినిగా అన్నింటికి కాళేశ్వరం, కాళేశ్వరం అని చెప్పి ఎక్కడెక్కడి నుంచి వచ్చిన డబ్బులన్నింటిని కూడా ఆ కాళేశ్వరానికే మళ్లించి,మళ్లించిన దానికి కాస్ట్ బెనిఫిట్ ప్రయోజనం కూడా లేకుండా చేయడమంటే దీనిని అవినీతి అనాలా, దుర్వినియోగం అనాలా, అసమర్థత అనాలా, నిర్వహణ లోపం అనాలా ఏం చేయాలనేది వాళ్లు ఆలోచన చేసుకోవాలి. అసలు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు శంకుస్థాపన 2005లో జరిగింది, ఇప్పుడు మనం 2024లో ఉన్నాము. అంటే ఇప్పటికే దాదాపు 20 సంవత్సరాలు, ఇంకా ఎన్ని సంవత్సరాలవుతుందనేది కూడా తెలియదు. దీని గురించి కూడా ప్రభుత్వం ఆలోన చేయాలి, వారు కూడా ఆలోచన చేసుకుంటే మంచిది. అలాగే ఒక ఎకరాకు లెక్కేస్తే కరెంటుఖర్చు 50వేల రూపాయలు అవుతుందని, అసలు, వడ్డీ కలిపితే లక్షన్నర రూపాయలు ఖర్చవుతుంది కానీ రైతుకు వచ్చే ఆదాయం మాత్రం 25వేల నుంచి 30వేల రూపాయలు. ఈ గ్యాప్ ఎలా పూడుస్తారనేది కూడా ఆలోచన చేయాలి. అలాగే 25వేల కోట్ల రూపాయల విలువైన 17 పనులు డిపిఆర్

లేకుండానే కాంట్రాక్టర్లకు ఎందుకు అప్పజెప్పారో చెప్పాలి. అలాగే 2 టిఎంసిలే అవసరమున్నా సరే మరో 25వేల కోట్ల రూపాయల కోసం ఇంకొక టిఎంసిని ఎందుకు పెంచారనేది చెప్పాల్సిన అవసరమున్నది.

మల్లన్నసాగర్ ఉన్న ప్రాంతం భూకంప జోన్ అని ముందే తెలిసి ఉన్నప్పటికీ కాగ్ నివేదిక ప్రకారం కూడా డీప్ సీటెడ్ వర్టికల్ ఫామ్స్ అంటే లోతైనటువంటి పగుళ్లతో ఉన్నదని తెలిసిన తరువాత కూడా 50 టిఎంసిల నీళ్లు అక్కడ నిలువ ఉండేవిధంగా మల్లన్నసాగర్‌ను తయారుచేసి అక్కడి రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆ ప్రాంత ప్రజలు అనేక నెలల తరబడి నిరాహార దీక్షలు చేసిన సంగతి మనందరికీ తెలుసు. గత ప్రభుత్వం నిపుణుల సలహాలను కూడా పక్కనపెట్టి ఎందుకు దానిని టేకప్ చేసిందనేది వాళ్లు చెప్పాల్సిన అవసరమున్నది. అలాగే ఒక్క టిఎంసితో 10వేల ఎకరాల సాగు వస్తుందని మనందరికీ తెలుసు. 10వేల ఎకరాలకు గత ప్రభుత్వం చూపెట్టింది 17,666 ఎకరాలుగా ఎందుకు చూపెట్టారనేది వాళ్లు సవాధానం చెప్పాల్సిన అవసరముంటుంది. అలాగే లిఫ్టుకు సంబంధించిన ఐరన్ వంటి కొనుగోళ్లకు వాస్తవ ధర 1686 కోట్ల రూపాయలైతే గత ప్రభుత్వం అంచనాలకు మించి దాదాపు 7వేల కోట్ల రూపాయలు వేశారు. ఒకవేళ ఇతర ఖర్చులు తీసేసినా.....నేను రిపోర్టు ప్రకారమే మరలా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ లెక్కన కొద్దిలోనే దాదాపు రెండున్నర, మూడు వేల కోట్ల రూపాయలు తినేశారు. కాంట్రాక్టర్లు తిన్నారా, ఎవరు తిన్నారనేది వేరు కానీ తినేశారు. దీని గురించి కూడా సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. అలాగే కూలిపోయిన దిమ్మెల ఖర్చు అప్పట్లో 148 కోట్ల రూపాయలు. ఇప్పుడు వాటిని నిర్మించాలంటే ఆ కాంట్రాక్టర్లు రావడం లేదని, ఈ ప్రభుత్వం ఒత్తిడి చేస్తే ఇప్పుడు ఒప్పుకున్నారని అంటున్నారు. ఆ విధంగా 450 కోట్ల రూపాయలు ఇప్పుడు అవసరమవుతుంది. అలాగే మేడిగడ్డ బ్యారేజీలో పైన ఉన్నటువంటి స్లాబు అంటే రోడ్డే కిందకు దిగిపోయి ఉంది. అది పనికి రాదని చాలా మంది చెబుతున్నారు. దాని గురించి నిపుణులకైతే కరెక్టుగా తెలుస్తుంది. అది పోతే సేమ్ టెక్నాలజీతో నిర్మించిన అన్నారం, సుందిళ్ల కూడా దెబ్బతింటే అప్పుడు మూడు కలిపితే దాదాపు 10వేల కోట్ల రూపాయలు. ఇప్పుడు నిర్మించాలంటే మరలా ఎంత ఖర్చు అవుతుంది, అక్కడ 148 దిమ్మెలకు 450 కోట్ల రూపాయలైతే 10వేల కోట్ల రూపాయల దానికి ఇప్పుడు ఎంత ఖర్చు అవుతుంది. దీని గురించి ఆలోచన చేయాల్సిన అవసరముంటుంది.

అసలు మేడిగడ్డ లేకుండా దాని కింద చాలా బ్యారేజీలున్నాయి, ఇంకా ఏయో ఉన్నాయని అంటున్నారు. ఏ నీళ్లు అయినా సరే త్రూ మేడిగడ్డ వెళ్లాల్సిందే. మేడిగడ్డ లేకుండా అసలు ఉపయోగం ఎలా ఉంటుంది. ఎల్లంపల్లి వరకు మేడిగడ్డ నుంచి వెళ్లాల్సిందే. లేదంటే పాత ప్రాణహిత-చేవెళ్ల నుంచైనా ఎల్లంపల్లి వరకు వెళ్లాల్సిందే. అందువల్ల ఈ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఉండాల్సిందే. ఇవి లేకుండా అసలు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని అడుగుతున్నాను. అసలు కాళేశ్వరం ఏమైపోతుంది. వీటన్నింటి గురించి సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరమున్నది.

అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌కు సంబంధించి వ్యాప్‌కోస్ సంస్థ అప్పటికే అది బాగా అప్రదిష్ట పాలైన సంస్థ కాబట్టి ఇవ్వొద్దని చెప్పారు. ప్రత్యేకించి మరలా డిజైన్ అదంతా వాళ్లకే ఎందుకిచ్చారనేది కూడా గత ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఈ విధంగా చూస్తే టోటల్‌కి వచ్చేసరికి 2005 నుంచి ఇప్పటివరకు అంటే దాదాపు 20 సంవత్సరాలవుతున్నది. కాబట్టి దీనిని జాగ్రత్తగా త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎలా చేయాలనేది అన్ని పార్టీలతో, నిపుణులతో కూర్చొని నిర్ణయం తీసుకోవాలి. దానిని అలా వదిలేస్తే చాలా నష్టం వస్తుంది. దాదాపు లక్ష కోట్ల రూపాయలు గంగలో పోసినట్లవుతుంది. అలా కాకుండా దాని మేరకు బాగు చేయాలన్నా చాలా ఖర్చు అవుతుంది. దానిని ఎలా చేయాలనేది ప్రభుత్వం అన్ని పార్టీల నిపుణులతో కూర్చుని ఒక నిర్ణయాన్ని తీసుకునే విధంగా త్వరితగతిన చేస్తే బాగుంటుంది.

అదే విధంగా ప్రాణహిత-చేవెళ్ల వల్ల కూడా ఆదిలాబాద్ జిల్లాకు అప్పుడే అన్యాయం జరిగింది. దానిని కూడా తీసుకొని త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి. ఇది గోదావరికి సంబంధించినది. గోదావరితోబాటు కింద మాకు కొన్ని ఉన్నాయి. మేడిగడ్డ కింద అంత గోదావరి ఉంటుంది. మేడిగడ్డలో బ్యారేజీ కట్టి గోదావరి నీళ్లను అక్కడి నుంచి వెనక్కి మళ్లించే క్రమం అది. అది దాటిన తరువాత సీతారామ సాగర్ ప్రాజెక్టు గాని సీతమ్మ సాగర్ గాని దేవాదుల గాని పైనుంచి రావడం జరుగుతుంది. మరి మాకు సంబంధించి ఇంతవరకు ఒక్క ఎకరం భూమికి కూడా సాగునీరు రాలేదు.

6.00 సా. అధ్యక్షా, నాకు చాలా గుర్తు, అప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు దానిమీద మేము కూడా పెద్దఎత్తున ఆందోళన చేయడం జరిగింది. ఆ విషయం మా తుమ్మల నాగేశ్వర్ రావు గారికి కూడా తెలుసు. రాజీవ్ దుమ్ముగూడెం, ఇందిరా దుమ్ముగూడెం పేరుతో అని విడివిడిగా రెండు ప్రాజెక్టులుగా ఉండేది. రూ.12,000కోట్లు, రూ.12,000కోట్లుగా రెండు కలిపి రూ.24000కోట్లతో చేపట్టారు. కానీ, అది ఇప్పుడు రూ.26,000కోట్లకు పెరిగింది. కానీ, అందులో ఎంత పని పూర్తయిందో తెలియదు. ఎప్పుడు పూర్తవుతుందో కూడా తెలియదు. ఇప్పటికే దానిని ప్రారంభించి 20ఏళ్లు అయింది. ఇన్నేళ్లు అయినా కూడా ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా నీరు ఎందుకు అందించలేకపోయారో చెప్పవలసిన బాధ్యత పాత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను.

అలాగే, భక్త రామదాసు ప్రాజెక్ట్‌పై తుమ్మల నాగేశ్వర రావు గారు చాలా శ్రద్ధ పెట్టి చేశారు. దానికి సంబంధించి కూడా ఒకటి కరెక్ట్ చేసుకోవలసి ఉంటుందని నా అభిప్రాయం. పాలేరులోని ఒరిజినల్ ఆయకట్టుకు తీసుకువచ్చేటువంటి నీరు శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ నుండి కాకతీయ కాలువ ద్వారా రావాలి. అప్పుడు నాగార్జున సాగర్‌లో నీళ్లు ఉన్నాయని, నాగార్జున సాగర్ నుండి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు నీటిని తీసుకువచ్చి, శ్రీరాం సాగర్ నుండి భక్త రామదాసుకు నీటిని తరలించవచ్చని, భక్త రామదాసు పేరుతో పాలేరు ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఈ పాలేరు ప్రాజెక్టుకు నాగార్జున సాగర్ నీటిని పెట్టారు. రేపు ప్రొద్దున నాగార్జున సాగర్‌లో నీరు లేకపోతే పాలేరు ప్రాజెక్టుకు ఇబ్బంది వస్తుంది. కాబట్టి, దానిని కూడా గమనించాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

కృష్ణా నీటికి సంబంధించి మొన్ననే విపులంగా చర్చించుకోవడం జరిగింది. దానిలో భాగంగా 2005లో పోతిరెడ్డిపాడుపై 11టిఎంసిలను, 44టిఎంసిలుగా మార్చుకున్నప్పుడు అడ్డుకోలేకపోవడం అన్ని పార్టీలది తప్పే. అప్పుడు సిపిఐ ఉన్నా, సిపిఎం ఉన్నా, టిఆర్ఎస్ ఉన్నా అందరిదీ తప్పే. 2014లో జరిగిన విభజన యాక్ట్‌లో కృష్ణా, గోదావరి పైన పర్యవేక్షణ హక్కు కేంద్రానికి ఇచ్చినప్పుడు అడ్డం చెప్పలేకపోవడం కూడా తప్పే. అదేవిధంగా 2015 జూన్ 18న ఆంధ్రప్రదేశ్–తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రుల మధ్య ఒప్పందం జరిగినప్పుడు తెలంగాణకు 299టిఎంసిలకు అంగీకరించడం తప్పే. అది adhoc ఒప్పందం అయినా, ఏ పేరు అయినా సరే. ప్రజల్లో గొడవ వచ్చిన తరువాత 50:50 శాతం డిమాండ్ చేసిన విషయాన్ని మొన్న కూడా గుర్తు చేయడం జరిగింది. దాని తరువాత 2020లో జగన్‌మోహన్ రెడ్డి గారు మరల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో 3 టిఎంసిలను తీసుకువెళ్లడం జరిగింది. అప్పుడు అడ్డుకోలేకపోవడం కూడా తప్పే. అలాగే ఆయన తండ్రి గారైన వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు 11టిఎంసిల నుండి 44,000 క్యూసెక్స్‌కి మార్చుకుంటే, ఈయన జగన్‌మోహన్ రెడ్డి గారు ఇంకా ధైర్యంగా దానిని 84,000 క్యూసెక్స్‌కి మార్చుకోవడం జరిగింది. దానిపై కూడా మనమేమీ ఫైట్ చేయలేకపోవడం. రాయలసీమ లిఫ్ట్ పేరుతో, హంద్రీనీవ లిఫ్ట్ పేరుతో పోతిరెడ్డిపాడుకి ఇలా నీళ్లన్నీ వారికి 18, 20 రోజుల్లో పోతే, ఇక మనకంటూ నీళ్లు లేకుండా పోతాయి.

మనకు వచ్చేటువంటి కృష్ణా నీరు పైనుండి రావాల్సి ఉంటుంది. పైన ఆల్మట్టి ప్రాజెక్ట్ ఉంది. నారాయణపూర్, గిరిజాపూర్ ఉంది. ఈ సీజన్‌లోనైతే ఇంతవరకు రాలేదు. బాగా వర్షాలు వచ్చి వారు నీళ్లు వదిలితేనే మనకు వస్తాయి.

అప్పుడు ఈ తగవులు వస్తాయి. పైనున్న కర్ణాటక వారు నీరు వదలాలి. ఒకవేళ వాళ్లు వదిలితే రాయలసీమ వాళ్లు తీసుకువెళ్లకుండా ఆపాలి. అప్పుడు మిగిలిన నీళ్లు ఉంటే మా జిల్లాకైనా, లేదంటే నల్గొండ జిల్లాకైనా ఉపయోగం ఉంటుంది. అందువలన అసలు నీళ్లే లేనటువంటి పరిస్థితుల్లో పడ్డాం మనం. రేపు భయానకమైన పరిస్థితి ఏమిటంటే, నలభై వేలు అటూ, ఇటూ పోయినా మన రాష్ట్రంలో దాదాపు కోటి ఇరవై ఎకరాలు సాగుకు ఉంది. కోటీ ఇరవై లక్షల ఎకరాల్లో అంచనాగా ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు నుండే 18లక్షల ఎకరాలకు పెట్టారు. 18లక్షల ఎకరాలకు పెడితే, అయింది లక్ష ఎకరాలు, ఇప్పటికే కోటి ఎకరాలకు నీరందించామని అంటున్నారు. అసలు వారు పెట్టిందే 18లక్షల ఎకరాలకు. సరే, వారు ఏదైనా అననివ్వండి. కానీ, రేపు భవిష్యత్తులో కాళేశ్వరం లేకపోతే గోదావరి దెబ్బతింటుంది. ఎందుకంటే, గోదావరి ఆ చక్రబంధంలో బిగుసుకుపోయింది. అటు కర్ణాటక నుండి రాకపోతే కృష్ణా డెల్టా దెబ్బతింటుంది. రాయలసీమని కట్టడి చేసుకోకపోతే, ఇంకా దెబ్బతింటాం. మొత్తంగా చూసుకుంటే గౌరవ ముఖ్యమంత్రి గారిమీద గురుతర బాధ్యత ఉంది.

గోదావరి, కృష్ణా రెండింటిని సమన్వయం చేసుకోకపోతే రాష్ట్రం దుర్భిక్ష ప్రాంతం అయ్యేటువంటి ప్రమాదం ఉంది. ఎందుకంటే గోదావరి నీళ్లు ఎక్కువగా ఉన్నాయి. ఎక్కువగా ఉన్నటువంటి నీటిని తీసుకువెళ్లడానికి అవకాశం లేకుండా మేడిగడ్డ దగ్గర బంధించబడ్డది. కిందవి, మాకు సంబంధించిన సీతారామ సాగర్ ప్రాజెక్టులు ఎప్పటికో అవుతాయి. కానీ, కృష్ణావి మాత్రం మన చేతుల్లో లేదు. అందువలన బిజెపి గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ అందరినీ కలుపుకొని ఆ వైపుగా చేయాలని కోరుతున్నాను.

ముఖ్యంగా పెద్ద, పెద్ద ప్రాజెక్టుల వలన చాలా ఇబ్బంది వచ్చింది. భవిష్యత్తులో రకరకాల భూకంపాలు గానీ, ఇతరత్రా చాలా వస్తాయి. ఇదేవిధంగా సంవత్సరాల తరబడి నడుస్తూ ఉంటుంది. ఇవి సంవత్సరాల తరబడి నడుస్తుండగానే, ఆలోపు చిన్న చిన్నవి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులున్నాయి. ఒక రెండు, మూడు వేల కోట్లు ఖర్చు చేసి వాటిని పూర్తి చేసుకుంటే మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించిన చెరువులన్నీ పూర్తవుతాయి. అదేవిధంగా మధ్యతరహా ప్రాజెక్టులు 35 నుండి 36వరకు ఉన్నాయి. వాటిమీద కూడా రెండు, మూడు వేల కోట్లు పెడితే మొత్తం కూడా ఒకసారే పూర్తవుతాయి.

గత ఇరవై, పాతిక ఏళ్ల నుండి దానిమీద నిధులు వెచ్చిస్తూనే ఉన్నారు. కొద్ది కొద్దిగా, కొద్దికొద్దిగా పెడుతున్నారు, అవి అవడం లేదు. అలాగే ఐడిసి లిఫ్టుకు సంబంధించి కూడా దాదాపు 614 ఉన్నాయి. వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసుకొని ఆ లిఫ్టుల నిర్వహణ గ్రామ పంచాయతీలకు గానీ, ప్రభుత్వ ఆధ్వర్యంలో గానీ చేయాలని కోరుతున్నాను. రైతులకు ఇవ్వడం వలన, వారిలో సమన్వయం చేయకపోవడం వలన చాలా లిఫ్టులు మూలన పడ్డాయి. కాబట్టి, ఆ లిఫ్టుల నిర్వహణ గ్రామ పంచాయతీలకు గానీ, ప్రభుత్వ ఆధ్వర్యంలో గానీ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బోర్లు 27లక్షలున్నాయి. వాటికి సంబంధించి భూగర్భ జలాలను మెయింటెయిన్ చేసేవిధంగా ప్లాన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే మా అటవీ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి అటవీ హక్కుల పత్రాలు ఇచ్చారు. కానీ, ఆ ప్రాంతాల్లో బోర్లు వేయడానికి ఫారెస్ట్ అధికారులు ఒప్పుకోవడం లేదు. దానిని కూడా జాగ్రత్తగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కృష్ణా నీటికి సంబంధించి, జూరాల ప్రాంతాల్లో 2లక్షల ఎకరాలకు నీరందించినప్పటికీ, ఇంకా 50,000ఎకరాలకు నీరందించాల్సి ఉందని అంటున్నారు. అలాగే, బీమా-1, బీమా-2 కు సంబంధించి కూడా పూర్తవలేదని సగం, సగం అయ్యాయని అంటున్నారు. నెట్టెంపాడు పూర్తవలేదు, శ్రీశైలం బ్యాక్ వాటర్ కింద కల్వకుర్తి పూర్తవలేదు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల కూడా పూర్తి చేయాలని కోరుతున్నాను. అలాగే దిండి ప్రాజెక్టుని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా నిర్మిస్తున్న టన్నెల్‌ను కూడా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. కొత్తగా టేకప్ చేసినవి కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. ఇవన్నీ కూడా ఖర్చు తక్కువ. ఇన్ని

రోజులు కేవలం కేళేశ్వరం, కాళేశ్వరం అనే ప్రాజెక్ట్ పేరుతో దానిపై నిధులన్నీ వెచ్చించి ఈ ప్రాజెక్టులన్నీ కూడా వదిలేశారు. ఇవన్నీ కూడా ఒక్క సంవత్సరంలోనే పూర్తి అయ్యేటివి. చిన్న చెరువులు, మధ్య తరహా చెరువులు, కృష్ణా కింద ఉన్నటువంటి జూరాల బ్యాక్‌వాటర్, శ్రీశైలం బ్యాక్‌వాటర్‌కు సంబంధించిన ప్రాజెక్టులన్నింటినీ ఒక్క ట్రిప్పుతోనే పూర్తి చేయవచ్చు.

6.10 సా. ఇవన్నీ ఒక్క సంవత్సరంలోనే చిన్న చెరువులు, మధ్య చెరువులు ఇప్పుడు ఆగిపోయిన క్రిష్ణా క్రిందున్న జూరాల వాటర్, అలాగే శ్రీశైలం బ్యాక్ వాటర్ ఈ ప్రాజెక్టులన్నిటినీ ఒక్క ట్రిప్‌తోనే లేపెయ్యొచ్చు. లిఫ్ట్‌కి సంబంధించి కూడా దాని నిర్వహణ బాధ్యతని గ్రామపంచాయితీలకు ఇచ్చే విధంగా చేస్తే అవి కూడా నడుస్తాయి. అలా ఒక సమగ్రమైనటువంటి వాటర్ ప్లాన్, ఇరిగేషన్ ప్లాన్ ఉండి ఏ చుక్క నీటిని కూడా పోనీయకుండా, వృధా కానీయకుండా చేస్తే బాగుంటుంది. భారీ ప్రాజెక్టుల పేరుతో వాటికి భారీగా డబ్బులు పెడుతూ భారీగా సమయాన్ని కేటాయించే కంటే వాటిని అవసరం మేరకే పరిమితం చేసుకుని ఈ చిన్న చిన్న వాటిమీద ఎక్కువ శ్రద్ధ పెట్టి ఒక స్పష్టమైన వాటర్ పాలసీతో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

డా. వివేక్ వెంకటస్వామి(చెన్నూరు):– అధ్యక్షా, నాకీఅవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ఇంతకు ముందు ఈ ప్రాణహిత–చేవెళ్ళ గురించి మాట్లాడేటప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజు చెప్పారు. కీర్తిశేషులు వెంకటస్వామి గారు ఆరోజు ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టు పెట్టాలనే ఆలోచనతో రాజశేఖరరెడ్డిగారితో చాలా చర్చలు చేశారు. ఆరోజుల్లో అందరూ అనుకున్నారు. ప్రాణహితలో నీళ్ళు లేవు, ఇది ఫెయిల్డ్ ప్రాజెక్టని చాలామంది ఆరోజుల్లో చర్చ పెట్టారు. కానీ అప్పుడు వెంకటస్వామి గారు, రాజశేఖర రెడ్డిగారు మూడుసార్లు హెలికాప్టర్లో ఆ ప్రాంతానికి వెళ్ళి అక్కడ నీళ్లు ఉన్నాయి, ఈ ప్రాజెక్టు పెడితే తెలంగాణలో కరీంనగర్, ఆదిలాబాద్ తెలంగాణ ప్రజలకు న్యాయమవుతుందని ఆరోజుల్లో ప్రాణహిత –చేవెళ్ళ ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగింది. చాలా మంది ఈ విషయంపై మాట్లాడినారు. రూ.38,000 కోట్ల రూపాయల ప్రాజెక్టులో, ఇప్పటికే రూ.11,000 కోట్లను ఖర్చు పెట్టారు. ఇంకా దాదాపు రూ.25,000 కోట్లు, రూ.26,000 కోట్లు ఖర్చు పెడితే ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది.

కానీ ఈ రీ–డిజైనింగ్ పేరుతో.. అందరూ కూడా ఇదే చెప్పారు. ఈ రీడిజైన్ ఎందుకు చేశారు.? ఆ రోజుల్లో కేసీఆర్ గారన్నారు నేను 80 వేల పుస్తకాలు చదివాను. నేనే కష్టపడి ఈ ప్రాజెక్టును డిజైన్ చేశానని చాలా గొప్పగా చెప్పుకున్నారు. కానీ నిజంగా చూస్తే ఈ ఐదు సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు ఇంప్లిమెంటు చేసిన తరువాత ఇప్పటివరకు 940 టిఎంసి నీళ్లని పంపింగ్ చేసే అవసరముంది. కానీ కేవలం 18 శాతం, 180 టిఎంసి నీళ్ళ పంపింగ్ జరిగింది. ఇంత అసమర్థంగా ఈ ప్రాజెక్ట్ వయబులిటీ గురించి ఇప్పుడే అక్బరుద్దీన్‌గారు, ఇరిగేషన్ మంత్రిగారు ఏదైతే చెప్పారో నిజంగా ఇన్‌ఎఫిషియంట్‌గా ఈ ప్రాజెక్టును నిర్మించడం జరిగింది.

గ్రావిటీతో వచ్చే నీళ్లకు లిఫ్ట్ ప్రాజెక్టు చేసి more than 100 meters కాళేశ్వరం నుంచి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యేకంగా మా చెన్నూరు, మంథని, మంచిర్యాల నియోజకవర్గాలలో బ్యారేజీలు కట్టడం వలన బ్యాక్‌వాటర్‌తో సుమారు ఒక లక్ష ఎకరాలలో రైతులు నష్టపోతున్నారు. అపుడు మంథనిలో శ్రీధర్‌బాబుగారు ధర్నా చేశారు. మేము చెన్నూరులో చేశాము. మంచిర్యాలలో కూడా ఈ ప్రాజెక్టు వల్ల రైతులు నష్టపోతున్నారు. వాళ్లకి రెండు సంవత్సరాల నష్టపరిహారం చెల్లించాలి. ఈ రైతులను ఆదుకోవాలని చాలాసార్లు ధర్నా చేసినప్పటికీ ఆనాటి ప్రభుత్వం అసలు కొద్దిగా కూడా కదలికలు లేకుండా వుంది. మొన్న నేను అక్కడకు వెళ్ళినపుడు రైతులందరూ ఇదే అడుగుతున్నారు. సార్ ఈ బ్యాక్‌వాటర్ వలన మాకు జరిగిన నష్టానికి ఏమి చేస్తారని అక్కడ ఉన్న రైతులందరూ అడగడం జరిగింది. నేను గౌరవ ఇరిగేషన్ మంత్రిగారిని ఇదే కోరాను. సార్ ఈ బ్యాక్‌వాటర్‌తో ఏదోఒక ప్రాజెక్టు తీసుకొని రైతులు నష్టపోకుండా చూడాలని కోరాను. వారదే చెప్పారు. ఒక

ఇంజనీర్‌ను పంపించారు, డిపార్టుమెంట్‌కి ఒక ప్రపోజల్ పంపిస్తున్నారని చెప్పారు. నేను ఇరిగేషన్ మంత్రిగారిని ఇదే కోరుతున్నాను. మీరు త్వరగా చొరవ తీసుకుని ఏదోఒక నిర్ణయం తీసుకుంటే రాబోయే వర్షాకాలానికి ముందే ఈ సమస్యని పరిష్కరించాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

అంతేకాకుండా ఇంతకుముందు చాలా మంది చెప్పినట్లు కాళేశ్వరం ప్రాజెక్టు 2 టిఎంసి నీళ్ళు పూర్తిగా ఇంప్లిమెంట్ కాలేదు. కేవలం 162 టిఎంసి నీళ్ళే వాళ్ళు పంపింగ్ చేశారు. ఈ 2 టిఎంసి నీళ్ళు మొత్తంగా ఇంప్లిమెంట్ చేయకుండా మళ్ళీ 3 టిఎంసి నీళ్లని 25 నుంచి 40 వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయింది అధ్యక్షా. దీనిమీద నిజంగానే వారు చెప్పినట్లు ఒక ఎంక్వయిరీ పెట్టి ఎవరు దీనికి బాధ్యులు? ఎందుకంటే ఏ ప్రాజెక్టయినా కానీ కెపాసిటీ పెంచినపుడు ఆ ఒరిజినల్ కెపాసిటీ మొత్తంగా వాడుకున్న తరువాతనే ఎక్స్‌ట్రా కెపాసిటీ పెట్టాలి. కానీ ఇక్కడ ఆ 2 టిఎంసినే సరిగా ఇంప్లిమెంట్ కాక మళ్ళీ 3 టిఎంసి అని ఎక్కువ నిధులు ఖర్చు పెట్టడం జరిగింది.

ఇంతకు ముందు గౌరవ ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చెప్పినట్లు 10,000 కోట్ల రూపాయల కరెంటు బిల్లులు ఒకటి. నేను చాలా సార్లు చెప్పాను. ఈ కాళేశ్వరం ప్రాజెక్టులో ఇన్ని నిధులు రుణాలు తీసుకొచ్చి ఇందులో ఇంట్రెస్టు కాస్ట్ కూడా సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ.50,000 కోట్ల రూపాయల వరకు ఉంది. దీనికి ఎవరు బాధ్యులు? ఒకవైపు నీళ్ళేమో పంపింగ్ కావడం లేదు, రైతులకు అసలు నీళ్ళే ఇవ్వడం లేదు. 17 లక్షలని చెప్పి లక్ష ఎకరాలకే నీళ్ళిస్తున్నారు. అంటే కాళేశ్వరం వలన ఏదైతే ప్రజాధనం దుర్వినియోగమైందో దానిగురించి ఆలోచించే అవసరముంది.

అప్పుడు కేసిఆర్ గారన్నారు. నేను రైతులను కోటీశ్వరులను చేస్తాను అని చాలా గొప్పగా చెప్పారు. మంచి విషయం. కానీ ఎవరిని ధనవంతుల్ని చేశారు? తెలంగాణ ఉద్యమంలో చాలా సార్లు కొట్లాడినపుడు ఇదే మాట్లాడుకున్నాము. తెలంగాణ కాంట్రాక్టర్లకే కాంట్రాక్టులు ఇవ్వాలి. తెలంగాణ ప్రజలకు ఉపయోగపడేలాగా చేయాలని చెప్పుకున్నాం కానీ కాళేశ్వరం ప్రాజెక్టులో కేవలం ఆంధ్రా కాంట్రాక్టర్లని ప్రోత్సహిస్తూ వాళ్ళని ప్రపంచంలోనే ధనవంతులని చేసిన ప్రాజెక్టయింది KCR and his Kaleshwaram Project. ఈ విషయం గమనించాలి. ఎందుకంటే తెలంగాణ నిధులు దుర్వినియోగం ఎట్లా అయ్యాయో., అప్పుడు తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా కాంట్రాక్టర్లు, ఆంధ్రా వాళ్ళు దోచుకుంటున్నారని మనం చాలా సందర్భాలలో చెప్పడం జరిగింది. కానీ తెలంగాణ వచ్చిన తరువాత కూడా ఇదే పరిస్థితి.

కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే కాదు అధ్యక్షా. మన క్రిష్ణా జలాల వాటాలో కూడా ఇంతకు ముందు చాలాసార్లు చర్చించడం జరిగింది. క్రిష్ణా జలాలలో జరిగిన నష్టానికి ఎవరు బాధ్యులు? 2018 సంవత్సరం నుంచి వి6 వెలుగు ఛానెల్ చాలా సార్లు చెప్పడం జరిగింది. ఎందుకు అపెక్స్ కౌన్సిల్‌కు పోలేదు. ఆనాటి ముఖ్యమంత్రులు కేసిఆర్ గారు, జగన్ గారు వాళ్ళిద్దరూ కూడా చాలా సన్నిహితులుగా ఉండి, వాళ్ళు చర్చ చేసుకుని ఒక మ్యాచ్ ఫిక్సింగ్ అయినట్లుగా కనపడింది. చాలా మంది స్పీకర్స్ ఇంతకు ముందు కూడా చెప్పారు.

పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుపైన ఏదైనా 11,000 క్యూసెక్కుల హెడ్ రెగ్యులేటర్ ఏదైతే ఉందో దాన్ని 44,000 క్యూసెక్కులు చేసి దానితర్వాత 80,000 క్యూసెక్కులు చేయడం.. మళ్ళీ సంగమేశ్వర్ ప్రాజెక్టు, ఇవన్నీ కూడా కృష్ణా వాటర్ మీద కట్టిన ఇల్లీగల్ ప్రాజెక్టులు అధ్యక్షా. అప్పుడు ఆ ప్రభుత్వం ఎందుకు దానికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. అప్పుడు అపెక్స్ కౌన్సిల్‌కు పోకుండా ఆ కాంట్రాక్టుని మళ్ళీ మెగా ఇంజనీర్లకు ఇవ్వడం. అక్కడ చెట్టా పెట్టి ఇక్కడ నుంచి ఇసుక, కంకర అన్నీ కూడా ఆంధ్రాకి దోచుకువెళ్ళడం జరిగింది. వీటిపైన్న ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోలేదు. కానీ వి6-వెలుగు ఛానెల్ దీనిమీద కథనాలు వేసినందుకు దాన్ని బ్యాన్ చేయడం జరిగింది అధ్యక్షా. సుమారు రూ.150 కోట్ల అడ్వర్టైజ్‌మెంట్ పైసలు కూడా ఇవ్వలేదు. కానీ వాళ్ళు బ్యాన్ చేయడం వల్ల ఆ సంస్థకు రేటింగ్స్ పెరిగాయి. అంటే వాళ్ళు ఏదైతే ఆలోచనతో కృష్ణా వాటర్ విషయంలో జగన్‌గారిని ఎలా ప్రోత్సహించడం

జరిగింది, తెలంగాణ ప్రజలకు ఎంత నష్టం జరిగింది. మొన్న కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు ఇదే చెప్పారు. కృష్ణా వాటర్ మీద ఎవరైతే బాధ్యతను తీసుకోవాలో అది కేవలం కేసిఆర్ గారే తీసుకోవాలి. ఎందుకంటే ఈ ప్రాజెక్టులని హ్యాండోవర్ చేయడంలో శ్వేతపత్రం చూస్తే అందులో స్పష్టంగా కనిపిస్తుంది. మురళీధర్ గారు, అప్పటి సెక్రటరీ రజత్‌కుమార్ గారు.. వాళ్ళిద్దరూ మీటింగ్‌లో మేము హ్యాండోవర్ చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఇవన్నీ చూస్తే కృష్ణా వాటర్ పైన రాయలసీమ ప్రాంతానికి.. కేసిఆర్‌గారు చాలా సందర్భాలలో చెప్పారు నేను రాయలసీమని సస్యశ్యామలం చేస్తానని చాలా గొప్పగా చాలా సార్లు చెప్పుకున్నారు.

తెలంగాణకు ఏదైతే అన్యాయం జరిగిందో, పోతిరెడ్డిపాడు పైన ఈ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలు., గాండ్ల, హవేలీ, సంగమేశ్వర్.. బచావత్ అవార్డులో క్రిష్ణానది మీద ఏదైతే ప్రాజెక్టులు కట్టారో కేవలం మంచినీటి సౌకర్యమని చెప్పి 2 టిఎంసి నుంచి 3 టిఎంసికి తీసుకెళ్ళారు సంగమేశ్వర్‌లో. అంటే ఎందుకాపలేదని మనందరం చర్చించే అవకాశం ఉంది.

6.20 సా. ఇంతకు ముందు కూడా చెప్పాను, రీ డిజైనింగ్. మన ఖమ్మంలో కూడా ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టులు కూడా అక్కడ కూడా ఒక్క బొట్టు నీళ్లు లేకుండా, రూ.7 వేల కోట్లు రీ డిజైనింగ్ పేరుతో ఖర్చు పెట్టడం జరిగింది. అంటే ఇవన్నీ చూసుకుంటే కేవలం కాంట్రాక్టర్లని ఎట్లా ధనవంతుల్ని చేయాలని ఈ ఇరిగేషన్ సెక్టార్ అందుకు అనుగుణంగా మారడం జరిగింది. ఇందులో ఎవరి ప్రమేయం ఉన్నాగాని, వారి పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అధ్యక్షా.

ఎన్నికలకు ముందు మా పొలిటికల్ అపొనెంట్ ఎలక్షన్ కమీషన్‌కి ఒక లెటర్ రాశారు. ఎనిమిదిన్నర కోట్ల రూపాయల డబ్బు ట్రాన్స్‌ఫర్ అవుతుందని చెబితే, ఇ.డి. రెయిడ్ చేసింది. వాళ్ల విచారణలో ఇదేం లేదు, నార్మల్ ట్రాన్‌జాక్షనే అని ప్రూవయింది. లక్షలాది కోట్ల రూపాయలు కాళేశ్వరంలో, ఇంకా కృష్ణావాటర్ ప్రాజెక్టులలో దుర్వినియోగం జరిగేటప్పుడు, ఎందుకు ఇ.డి. అక్కడ రెయిడ్ చేయడం లేదు? అక్కడ కూడా మనీ లాండరింగే ఉంది. ఇంతకుముందు పాయల్ శంకర్‌గారు చెప్పినట్లు కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక కాంట్రాక్టర్‌కి బడ్జెట్ ఎస్టిమేట్‌లో మార్పులు జరగాలంటే 24 గంటల్లో ఆ రకంగా, ఆయన కోరుకున్నట్లు మార్పు జరిగింది. పంప్ రేట్లు చూసినా కూడా, మీరు ఎక్కడన్నా కంపేర్ చేసుకోండి, మన తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టులో మోటర్ల కాస్ట్ ఏదైతే ఉందో అన్ని ప్రాంతాలకన్నా, మన దగ్గరే ఎక్కువ ఉంది. అంటే ఇందులో కేవలం కాంట్రాక్టర్లకి జరిగిన లాభం వలన మన రాష్ట్రం నష్టపోయింది. నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషన్ మంత్రిగారికి అప్పీల్ చేస్తున్నాను. మా వీకర్ సెక్షన్ కాంట్రాక్టర్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకి ఐదు కోట్లు, పది కోట్ల వంటి చిన్నచిన్న కాంట్రాక్టు పనులు వారికి అప్పగించినట్లయితే చాలా బాగుంటుంది. ఎందుకంటే ఈ బలహీన వర్గాలను స్ట్రాంగ్ చేయకుంటే వారు ముందుకు వెళ్లలేరు. కాబట్టి వారికి ఆ కాంట్రాక్టు పనులు అప్పగించాలని మీ ద్వారా వారికి అప్పీల్ చేస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి(జనగాం):– ఇరిగేషన్ శ్వేత పత్రం పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న మా నాయకుడు కేసీఆర్‌గారికి శుభాకాంక్షలు తెలుపు కుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డిగారు, అలాగే ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి నా మనవి ఏమిటంటే మీరు ఎట్లా అయితే పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారో, అదే విధంగా మాకు కూడా అవకాశం ఇచ్చినట్లయితే కచ్చితంగా రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా పది సంవత్సరాలలో గత కేసీఆర్‌గారి ప్రభుత్వం ఏ ఆలోచనతో చేసింది, ఏ ఉద్దేశంతో చేసింది అని మేము ప్రజంట్ చేసి, మిమ్మల్ని ఒప్పించి, మెప్పించేవాళ్లం. లెవెల్ ఫీల్డ్ ఉంటే బాగుండేది. దాని ద్వారా రాష్ట్రానికి ఉపయోగం జరిగేది. మీ అందరూ కూడా ఏదో నష్టం జరిగింది అని ప్రజంటేషన్‌లో మీరు ఒక పార్శ్వం చెప్పారు, కాని రెండవ పార్శ్వం గురించి వినడానికి సిద్ధంగా లేరు. ఆ రెండవ కోణం వల్ల వచ్చే లాభాలేంటి అనేది తెలిసినట్లయితే

బాగుండేది. మీకు రాజకీయంగా కక్ష ఉన్నట్లయితే బయట తీర్చుకోవచ్చు, లేకపోతే ఎలక్షన్‌కి పోవచ్చు. కాని ఐదు సంవత్సరాలకు కావలసిన ప్రాజెక్టులను మీరు ఏ విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నారో, ఈ ఐదు సంవత్సరాల్లో మిగతా ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలనుకుంటున్నారో, గత ప్రభుత్వం ప్రాజెక్టుల మీద పెట్టిన డబ్బు వృథా కాకుండా ఉండాలంటే, ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకోవాలనుకుంటే, గత ప్రభుత్వం ఆలోచనలని ఓపెన్ మైండ్‌తో వింటే, ఎంతో కొంత అప్రిషియేట్ చేస్తారని నా నమ్మకం.

రెండవ అంశం .. మేము మా అభిప్రాయం చెబుతున్నాము. గత ప్రభుత్వం తప్పిదం చేసిందని మీరు భావిస్తే సెంట్రల్‌గాని, స్టేట్ ఏజెన్సీ ఏదైనాసరే, విచారణ చేయించి, చర్య తీసుకోమని ఇంతకుముందే పెద్దలు హరీష్‌రావు గారు చెప్పారు. నాకు ఇందులో పరిమితమైన జ్ఞానం ఉన్నది. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో, గత ముఖ్యమంత్రి కేసీఆర్‌గారితో పాటు, వివిధ హోదాల్లో గవర్నమెంట్ విప్‌గా గాని లేదా రైతుబంధు సమితి అధ్యక్షుడిగా గాని అనేక రివ్యూల్లో పాల్గొని, అనేక సమావేశాల్లో నేను సైలెంట్ స్పెక్టేటర్‌గా, సైలెంట్ లిజనర్‌గా ఉన్నాను. ఏనాడూ కూడా ఈ రాష్ట్రానికి కృష్ణాగాని, గోదావరి జలాల్లో నష్టం జరగాలని ఏనాడూ కేసీఆర్‌గారు ఆలోచించలేదు. కోర్టులో వాదించే సమయంలో కూడా కచ్చితంగా తన ఆలోచన చెప్పి, ఆ ప్రాజెక్టులకి పర్మిషన్ రాకపోవడానికి కారణాలు ఆలోచించి, తాగునీటి కాంపోనెంట్ కూడా ఉంది కాబట్టి ఆ అంశాన్ని కూడా అందులో చేర్పించి, స్టేలు తీసుకురావలసి వచ్చింది. స్టేలు ఉన్నచోట ఆ స్టేలను లిఫ్ట్ చేయించాల్సి వచ్చింది. అదే విధంగా కృష్ణా వాటర్ మీద మీరు ఇంతకుముందు చెప్పినట్లు ఏనాడూ కూడా 299 టిఎంసీలకు ఎవరూ ఒప్పుకున్నది కాదు, ఎన్ బ్లాక్‌గా 811టిఎంసిలుగా ఉన్నదానిని 50, 50 ప్రకారం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో వస్తుందనే నమ్మకంతోనే ఇప్పటిదాకా ఎక్కడా ఒప్పుకోలేదు. ఒప్పుకుంటే దానికి వేరే పర్యవసానం ఉంటుంది. ఇక్కడ కూడా మేము చెప్పలేని అంశాలు కొన్ని ఉంటాయి. కాబట్టి కచ్చితంగా మీరు అవసరం అనుకున్నప్పుడు పిలిచినట్లయితే హరీష్‌రావుగారు గాని, లేకపోతే మేముగాని వచ్చి ఎందుకు ఆనాడు ఆ విధంగా చేయాల్సివచ్చిందో రాష్ట్రానికి, రాష్ట్ర ఇరిగేషన్‌కి ఉపయోగపడే విధంగా మీకు తెలియజేస్తామని చెబుతున్నాను.

అదే విధంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారినుండి నేను బాగా స్ఫూర్తి పొందాను. ఇరవై సంవత్సరాలుగా వారితో నాకు పరిచయం ఉంది. వారి ప్రాంతంలో నేను కాలేజీకి పెడుతుంటే మొట్టమొదటిసారి నా కాలేజీకి పర్మిషన్ ఇప్పించింది వారే, ఆనాటి కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డిగారి దగ్గరకు తీసుకెళ్లి. అంటే ఒక సంస్థ అక్కడ వస్తుందంటే, ఆ సంస్థ వల్ల కొంత ఉపయోగం జరుగుతుందనే ఉద్దేశంతో, తన ప్రత్యర్థి చందర్‌రావు గారు పార్ట్‌నర్‌గా ఉన్నప్పటికి కూడా, మా ప్రాంతంలో సంస్థ రావాలి, సంస్థలో ఉద్యోగాలు వచ్చి, ప్రజలకు ఉపయోగపడాలని చెప్పి ఒక పారదర్శకమైన మైండ్‌తో ఆరోజు ఉండేవారు. కాని ఈరోజు వారిని అడుగుతున్నా. ఇరిగేషన్ మంత్రిగా వారు ఉన్నారు. తన భార్య రిప్రజంట్ చేస్తున్న కోదాడలో, ఇవ్వాళ మోతె మండలానికి 2018 తరువాత నీళ్లు ఎట్లా వస్తున్నాయి, మునుగోడు మండలంలో అనేక గ్రామాలకు ఎట్లా వస్తున్నాయి, నడిగూడెం మండలానికి ఎట్లా వస్తున్నాయి? మన హుజూర్‌నగర్ పక్కనే ఉన్న పెన్ పహాడ్ నుండి కూలీలు వచ్చి మీ దగ్గర పనిచేశారు కదా. ఇవ్వాళ ఆ కూలీలు రైతులుగా మారి, నిటారుగా నిలబడి ఉన్నారు.అది మీకు అగుపడటం లేదా? మీ జిల్లా సూర్యాపేటగాని, తుంగతుర్తిగాని , నా జిల్లా జనగాంలోని పాలకుర్తి ప్రాంతంగాని, డోర్నకల్‌గాని, మహబూబాబాద్‌గాని , ఉమ్మడి జిల్లాలో అన్నిటిలో కూడా రూ.2 వేల కోట్లతో ఎస్సారెస్పి రెండవ దశలో 2018 తరువాత నీళ్లు వస్తున్న మాట వాస్తవమా, కాదా? ఇది ఎక్కడనుండి వస్తున్నది? కాళేశ్వరంలో జంక్షన్ అయిన మిడ్ మానేర్,అప్పర్ మానేర్ నుండి, లోయర్ మానేర్ క్రింద ఉన్న హుజూరాబాద్ ఇంకా దానికి టెయిల్ ఎండ్ ప్రాంతానికి నీళ్లు ఎప్పుడొస్తున్నాయి? ఈ అన్ని నియోజక వర్గాలకు కూడా ఈ రోజున వస్తున్నాయి. కాబట్టి ఏమీ రాలేదని ఒక అబద్ధం, 98 వేల ఎకరాలకు మాత్రమే వచ్చిందని శ్వేత పత్రంలో పెట్టారు. ఆ రకంగా మమ్మల్ని తిట్టడానికి పెట్టి ఉండొచ్చు. కాని కోదాడ, హుజూరునగర్‌లోగాని 16 లక్షల స్టెబిలైజేషన్ ఎక్కడ్నుంచి

వచ్చింది? ఒకవేళ స్టెబిలైజేషన్ రానట్లయితే 2018 కంటే ముందు ఎందుకు రాలేదు? దయచేసి ఇది మీరు ఓపెన్ మైండ్‌తో ఆలోచించాలి. పండిన పంటల విషయానికి వస్తే, 2014లో మన ఉత్పత్తులు 98 లక్షలుంటే, 2023లో 3కోట్ల 45 లక్షలు అయింది. 2014లో ఆనాడు సాగు భూమి 1 కోటి, 31 లక్షలుంటే, ఇవ్వాళ రెండు పంటలు కలిసి 2 కోట్ల 40 లక్షలు అయింది, 2023లో. 35 లక్షల ఎకరాలలో వరి పండితే, నేడు కోటి ఇరవై లక్షల ఎకరాల్లో పండింది. అదే విధంగా ఆనాడు 74 లక్షల మెట్రిక్ టన్నులుంటే, నేడు 2 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ప్రొక్యూర్‌మెంట్ కూడా 2014లో 24 లక్షల మెట్రిక్ టన్నులుంటే, ఇవ్వాళ 141 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. కాబట్టి అధ్యక్షా, ఈ ఫిగర్స్ అనేవి నీళ్లు లేకపోతే, ప్రాజెక్టులు లేకపోతే, స్థిరీకరణ లేకపోతే పంటలు పండవు. కొండా సురేఖగారు మొన్ననే రంగనాయక్ సాగర్‌లో, మల్లన్న సాగర్‌లో వోపెన్ చేసి 1 లక్షా, 20 వేల ఎకరాలకు ఇస్తున్నామని ఆరోజు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కడనుండి వచ్చాయి అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్:– రాజేశ్వర్ రెడ్డిగారూ, మీ పార్టీ నుండి మెయిన్ స్పీకర్‌గా గౌరవ హరీష్‌రావు గారికి ఇచ్చాము. మీకు ఇప్పటికే 15 నిమిషాల సమయం ఇచ్చాము. త్వరగా కంక్లూడ్ చెయ్యండి.

6.30 సా. డా. పల్లా రాజేశ్వర రెడ్డి :– అధ్యక్షా, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక మేడిగడ్డకాదు. మేడిగడ్డ అనేది ఒక చిన్న కాంపోనెంట్ మాత్రమే.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (ఖమ్మం) :– అధ్యక్షా, నేను మాట్లాడాల్సిన అవసరం లేదనుకున్నాను. ఎందుకంటే ఇరిగేషన్ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. కేవలం గతంలో జరిగిన పరిస్థితులను విశదీకరించి భవిష్యత్తులో మళ్లీ ఏ రకంగా ముందుకు పోవాలని, ఇది కొత్త ప్రభుత్వం కాబట్టి గత పది సంవత్సరాలల్లో గత ప్రభుత్వ పద్ధతుల వల్ల జరిగిన నష్టాన్ని భవిష్యత్తులో సరిదిద్దుకోవాల్సిన అవసరాన్ని గుర్తించి చేయాలన్న ఆలోచనతో శ్వేతపత్రాలను విడుదల చేశారు. ఈ శ్వేతపత్రాల యొక్క ఆలోచన తెలంగాణ ప్రజలకు అసలు విషయాలు తెలిసి భవిష్యత్తులో ఏ రకంగా ముందుకుపోతే మంచిది, దానికి సరైన సూచనలు వస్తాయనే ఉద్దేశంతో చేశారు. ఎందుకంటే ఇరిగేషన్‌లో తమిళనాడు రాష్ట్ర కార్యక్రమాలను చూస్తే అధికారంలో ఏ పార్టీ ఉన్నా కూడా రాష్ట్రానికి కావాల్సిన అవసరాలకు సంబంధించి అన్నీ పార్టీల సభ్యులందరూ కేంద్రం మీద దెబ్బలాడే అలవాటు ఉన్నది. కానీ మన దగ్గర అది లోపించింది. దానివల్ల కొన్ని అరిష్టాలు జరిగాయి. కొన్ని అనుకోని సంఘటనలు జరిగాయి. ఇప్పుడు పల్లా రాజేశ్వరరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. Increase అయిన ఆయకట్టు కానీ, ధాన్యం దిగుబడి కానీ.. అదృష్టం ఏమంటే గత తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రంలో కావాల్సిన వర్షపాతం కంటే ఎక్కువగానే ఉన్నది. దానివల్ల గ్రౌండ్‌వాటర్ పెరిగింది. పవర్ అవైలబులిటి పెరగడం మూలానా పది లక్షల బోర్లు పెరిగాయి. గత పది సంవత్సరాలలో ఏటా లక్ష బోర్లు, అంటే పది లక్షల బోర్‌వెల్స్ పెరిగాయి. గతంలో 18లక్షల బోర్‌వెల్స్ ఉంటే, ఇప్పుడు సుమారు 29లక్షలకు చేరుకున్నాయి. దాని వల్ల పది లక్షల బోర్లకు పెరిగిన ఆయకట్టు విస్తీర్ణం యావరేజ్‌గా ఒక బోర్‌కు నాలుగు ఎకరాలు చూసుకున్నా 40లక్షల ఎకరాలు ఎక్కువగా వచ్చింది. అదృష్టమేమంటే ఈ తొమ్మిది సంవత్సరాలు కూడా కంటిన్యూగా రెయిన్‌ఫాల్ ఉన్నది. దాని వల్ల భూగర్భజలాలతోబాటు, బోర్‌వెల్స్‌తోపాటు, ఈ ఆయకట్టు గతంలో అయిదు ఎకరాలు ఉంటే, రెండు ఎకరాలు మాత్రమే పండించుకునేవారు, అటువంటిది గ్రౌండ్‌వాటర్ సరిపడినంత ఉండడం మూలాన ఆ భూమిని మొత్తాన్ని సాగు చేసుకునే పరిస్థితి వచ్చింది. భూగర్భజలాలతో ఎక్కువగా వచ్చిన ఆయకట్టు 40లక్షలు వచ్చింది. పెద్దలు చెప్పిన ఆయకట్టు 10 నుంచి 15 లక్షలున్న కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయల్‌సాగర్ ఇటువంటి చివర్లో ఉన్న ప్రాజెక్టులు కొన్ని పూర్తి చేసి ఇచ్చిన ఆయకట్టు ఉన్నది. నా దగ్గర ఇందాక సాంబశివరావుగారు చెప్పినట్లు భక్త రామదాసు లాంటిది కరువు ప్రాంతం, అన్నింటికంటే తీవ్రమైన పాలేరు నియోజకవర్గానికి ఇవ్వాలని పట్టుబట్టి అది గోదావరి బేసిన్ అయినప్పటికీ కృష్ణా బేసిన్‌లో నీళ్లు తీసుకొచ్చి ఇచ్చాము. రేపు ప్రాణహిత–చేవేళ్ల కావచ్చు,

శ్రీరామ్‌సాగర్ సస్టేన్ అయితే దాని ద్వారా ఈ ఆయకట్టుకు వస్తుంది. కేవలం ఆ మోటార్లు తీసేసుకుని మళ్లీ వాడుకోవచ్చు. అక్కడ ఏమి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొత్తగా చేయలేదు. కేవలం పైపులైను వేశాము, మోటార్లు పెట్టాము, అవి కూడా దుమ్ముగూడెం, ఇందిరాసాగర్ మోటార్లను తీసుకొచ్చే వాడాము. మొదట నాగార్జునసాగర్ మీద పెట్టిన ఎస్ఎల్‌బిసి .. first lift irrigation, highest lift irrigation in Asia. అది 2000 సంవత్సరంలో నేను కూడా ఆ టైమ్‌లో ఆ శాఖలో ఉండే అవకాశం వచ్చింది. టన్నెల్ లేట్ అవుతుందని ఆలోచన చేసి, ఈ టన్నెల్ అయ్యేలోపు పది సంవత్సరాలు కావచ్చు, 15 సంవత్సరాలు కావచ్చు, ఈలోపు అర్జెంటుగా నల్గొండ జిల్లాకు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రెండు లక్షల అరవై వేల ఎకరాలకు ఆనాడు ఫ్లోరైడ్ ప్రాంతం, కరువు ప్రాంతమైన నల్గొండకు ఇవ్వాలని ఫ్లడ్‌ఫ్లో కెనాల్ కానీ, ఎస్ఎల్‌బిసి కానీ మిగతా ప్రాజెక్టులు కన్‌సీవ్ చేశాము. దాన్ని టార్గెట్ పెట్టి, మూడు సంవత్సరాల్లో ఎస్ఎల్‌బిసిని పూర్తి చేసి ఆరోజు నల్గొండకు నీళ్లు ఎత్తిపోయడం మూలాన కొత్త టెక్నాలజీతో ఎత్తిపోతలు కూడా గోదావరి జలాలను వాడుకోవచ్చనే ఉద్దేశంతో దేవాదులను కన్‌సీవ్ చేశాము. దేవాదుల తర్వాత దుమ్ముగూడెంను కూడా ఆ సమయంలోనే కన్‌సీవ్ చేశాము. కానీ అప్పుడు కేవలం నాబార్డ్, వరల్డ్‌బ్యాంక్ తప్ప ఈ రకమైన కార్పొరేషన్లు పెట్టి నిధులు సమకూర్చుకునే అవకాశం లేదు. కేవలం బడ్జెట్, AIBP, నాబార్డ్ తప్పితే వరల్డ్‌బ్యాంక్ ఆ నిధులతోనే ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటూ మీడియం ప్రాజెక్టులయితే ఇందాక పెద్దలు చెప్పినట్లు స్వర్ణాకానీ, సాత్‌నాలా కానీ, చెలిమెలవాగు, వట్టివాగు ఇటువంటి ప్రాజెక్టులన్నీ ఉమ్మడి రాష్ట్రంలో రెండేరెండు సంవత్సరాల్లో నాబార్డ్ నుంచి రూ.300కోట్లతో పూర్తి చేశాము. జరిగినదానికి గోదావరి జలాల మీద ఆరోజు నేను కూడా వాళ్లతో సహచర్యంతో ఉన్నాను. కానీ నా ఉద్దేశమేమంటే, అప్పుడు కూడా రెండవ లిఫ్ట్ తప్పితే మూడవ లిఫ్ట్‌తో పాలానికి వెళితే తప్ప ఇది సాధ్యం కాదు. రికరింగ్ ఎక్స్‌పెండీచర్ అవుతుంది. పవర్‌కాస్ట్ ఎక్కువ అవుతుందని ఆలోచన చేయమని నేను కూడా చెప్పడం జరిగింది. అప్పుడున్న పరిస్థితుల్లో ఈ రివర్‌ను నింపుకుంటూ మేడిగడ్డ నుంచి అన్నారం, అన్నారం నుంచి సుందిళ్ల, సుందిళ్లనుంచి ఎల్లంపల్లి అంటే సీపేజ్ ఎక్కువగా ఉంటుంది, ఎవాపరేషన్ ఎక్కువగా ఉంటుంది, మళ్లీ అనుకోకుండా గోదావరి నుంచి మనం మూడు బ్యారేజీలు నింపిన తర్వాత మళ్లీ గోదావరికి వరదలు వస్తే ఈ నీళ్లు అన్నీ కిందకు పోయే ప్రమాదం ఉంది. కాబట్టి దీన్ని మళ్లీ ఒకసారి పునరాలోచించమని నేను గత ప్రభుత్వ ముఖ్యమంత్రిగారికి చెప్పానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఉదయం మాట్లాడేటప్పుడు నేను కూడా అక్కడ ఉన్నట్లు వారు చెప్పారు. ఉన్నమాట వాస్తవం, చెప్పిన మాట వాస్తవం. అది ఆరోజున జరిగిన చరిత్ర. జరిగిన దానికి ఈరోజు పెరిగిన ఏకరేజ్ తక్కువగా ఉన్నది. పూర్తి చేసుకొని దీన్ని సరిచేసుకోవాల్సిన అవసరం ఉన్నది. తప్పకుండా రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో మీ అందరి సహకారంతో వీటిని పూర్తి చేసుకోవాలనేదే మా తపన తప్ప, దీన్ని రాజకీయం చేసి ఇప్పుడు లబ్ధిపొందాల్సిన అవసరం లేదు. ఆ లబ్ధి ఏదో మొన్నటి ఎన్నికల్లోనే కనపడింది. కాబట్టి దయచేసి ఆ లబ్ధి ఎందుకు చేకూరిందో, ఏ రకంగా చేకూరిందో ఏ కారణాల వల్ల చేకూరిందో గౌరవ సభ్యులు మననం చేసుకొని, భవిష్యత్తులో దీన్ని పూర్తి చేసేదానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. సభ్యులందరూ మంచి సూచనలతో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, కాళేశ్వరంలో మేడిగడ్డ ఒక్కటే కాదు, మేడిగడ్డకాకుండా there are several components. అందులో 1832కిలోమీటర్లు సరఫరా చేసే మార్గం కానీ, గ్రావిటీ కెనాల్ 1531 ఉంటే, టన్నెల్ పొడవు 203, మన ముఖ్యమంత్రిగారు అక్కడికి కొంత మందిని తీసుకెళ్లి అందరూ అన్నీ సమగ్రంగా చూసిన తర్వాత అందులో ప్రెజర్ పైప్‌లైన్ 98 కిలోమీటర్లు ఉంటే, లిఫ్టులు 22, పంప్‌హౌజ్‌లు 21 ఉన్నాయి. అదేవిధంగా ఎన్ని పవర్ స్టేషన్లు ఉన్నాయంటే 400కెవి ఆరు ఉంటే, 200కెవి 28 ఉన్నట్లయితే, రెండు 130 ఉన్నాయి. ఇవన్నీ ఒక్క మేడిగడ్డ ఒక దగ్గర పోతేనే అన్నీ కరాబ్ కావు. లింక్-1గురించి ఏదైతే

వారు చెబుతున్నారో, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల .. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు కూడా మొత్తం కేసీఆర్‌గారే మాట్లాడారు, కేసీఆర్‌గారి మనోఫలకం నుంచే వచ్చిందంటే, కేసీఆర్‌గారు ఆలోచన చేశారు, అనేక మంది అభిప్రాయాలు తీసుకున్నారు. ఆ అభిప్రాయాలు తీసుకున్న దాంట్లో తనది ఒక డామినెంట్ కావచ్చు. కానీ, నాకు నీళ్లు ఇక్కడ లభ్యత ఉన్నది, అది కేంద్ర జలసంఘం చెప్పింది. ఆనాడున్న 14టిఎమ్‌సి కాకుండా 130,141టిఎమ్‌సిలను ఇక్కడ అవైలబులిటి కావాలి అని సిడబ్ల్యూసీ చెప్పినప్పుడు, ఇక్కడ అవైలబులిటీ సీడబ్ల్యూసీ 50 సంవత్సరాల లెక్కల్లో మేడిగడ్డ ప్రాంతంలో కాళేశ్వరంలో క్రింద దొరుకుతాయన్నప్పుడు అక్కడ నిర్ణయించడం జరిగింది. మేడిగడ్డ జరిగిన తర్వాత కూడా .. అందరికీ తెలుసు, డిపిఆర్ ఉంటుంది, ఆ డిపిఆర్ పోయిన తర్వాత దాన్ని సిడబ్ల్యూసీ, అదేవిధంగా టెక్నికల్ అడ్వైజరీ కౌన్సిల్ దాన్ని వెట్ చేస్తుంది. ఆ తర్వాత ఏజెన్సీలు కూడా వెట్ చేస్తాయి. ఎవ్వరు లేకుండా కేసీఆర్‌గారే అక్కడ ఉండి, ఇక్కడే ఫైలింగ్ చేయమన్నారు, పౌండేషన్ చేయమని ఎప్పుడు చెప్పలేదు. ఇవాళ ర్యాఫ్ట్ పౌండేషన్ కావాలా, ఇతర ఫౌండేషన్ కావాలన్నది కచ్చితంగా ఆయా ఏజెన్సీలే తీసుకుంటాయి. నేను ఒక చిన్న సంఘటన చెబుతున్నాను. ఆనాడున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారితో నేను కూడా అక్కడకు వెళ్లినప్పుడు అక్కడున్న ఎల్ అండ్ టి చీఫ్ సుబ్రమణ్యంగారితో ఒక మాట చెప్పారు. మీకు ఇది ఒక మిషన్ కావచ్చు, మీకుండే పది ప్రాజెక్టులల్లో ఇది ఒక ప్రాజెక్టు కావచ్చు, కానీ తెలంగాణ ప్రజలకు ఇది లైఫ్ లైన్. దయచేసి క్వాలిటీతో చేయండని అంటే, ఆయన రెండు విషయాలను చూపించారు. ఇవాళ 50 డిగ్రీల టెంపరేచర్ ఉన్నది, ఎండ ఎక్కువగా ఉన్నందున అనేకమంది చనిపోతున్నారు.

6.40 సా. **శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**:– రాజేశ్వర్‌రెడ్డి గారూ, ఒక నిమిషం, you can continue after me. ఇప్పుడు పదే పదే బీఆర్ఎస్ పార్టీలో ఒక వాదన వినిపిస్తున్నది – అయితే ఏమైతది మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలే కదా అవి నాశనమైతే మిగతా ప్రాజెక్టు.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారి నుండి అంతరాయం)

మీరు చెప్పిన దానికే నేను చెబుతున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టుకి లక్షల కోట్లు ఖర్చు పెట్టుకొని ఈ రోజు ఉన్న పరిస్థితి చూస్తే మానవతప్పిదం వల్ల మేడిగడ్డ బ్యారేజి కొలాప్స్ అయింది. నిన్నటి నుంచి అన్నారం బ్యారేజిలో కూడా సరిగ్గా అదే సాంకేతిక లోపంతో లీకేజ్ అవుతోంది. NDSA నిపుణులు సుందిళ్ల బ్యారేజీలో కూడా ఆ ప్రమాదం ఉందంటున్నారు. నేను మిమ్మల్ని అడిగేదేమిటంటే, ఇక్కడ నీటిని నిల్వ చేసి పంపింగ్ చేయకుంటే కాళేశ్వరం ప్రాజెక్టు.. మీ పెద్ద మనుషులే, మేడిగడ్డ బ్యారేజి heart of the project అన్నారు. ఈనాడు ప్రాజెక్టు కట్టిన వాళ్ల తప్పిదం వల్ల ఆ మూడు బ్యారేజీలు non-operational.

(అంతరాయం)

ఇప్పుడు ఇది heart of the project. ఈ heart of the projectలో ఇంత తీవ్రమైన సమస్య ఉత్పన్నమైతే, అయితే ఏంది, ఇన్ని టన్నెల్స్ కట్టాము, ఇంత పైప్‌లైన్ కట్టాము, ఇన్ని సబ్‌స్టేషన్స్ కట్టాము, ఇన్ని రిజర్వాయర్లు కట్టామంటే దానివలన ఏమైనా ప్రయోజనముందా?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– మూడు, నాలుగు వేల క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి, కాఫర్ డ్యామ్ ఏర్పాటు చేసి ఇవ్వాల్టికి కూడా లిఫ్ట్ చేయవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఎప్పుడూ కూడా ఒక మాట చాలా ఎక్కువగా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– నేనేమంటున్నానంటే, కాఫర్ డ్యామ్ మేడిగడ్డ బ్యారేజీ కట్టి అక్కడ కొంత స్టోరేజీ చేసి పంప్ చేయమంటున్నారు మీరు. అదే అంటున్నారా? మీరు చెప్పేది ప్రాక్టికల్ సజేషన్ కాదు, మొత్తం బ్యారేజి కొలాప్స్ అయ్యే పరిస్థితి ఉంది. అక్కడ స్టోరేజ్ గురించి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మేము నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి అప్పజెప్పిన తర్వాత వాళ్లు ఎంక్వైరీ చేసి way forward చేసే వరకు అక్కడ స్టోరేజ్ చేసేది లేదు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– మా ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ కూడా పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగుతుందా..... (మైక్‌కట్)

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:– గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు అన్నట్లు టెక్నికల్‌గా కొన్ని పాయింట్లు వారు raise చేస్తున్నారు. డెఫినెట్‌గా ఎల్ అండ్ టి సుబ్రహ్మణ్యం గారు ఉన్నారు, 50 డిగ్రీల టైమ్‌లో ఇలా జరిగిందని గత ముఖ్యమంత్రి గారు చెప్పారని అన్నారు. సంతోషం. ఈ దేశంలోనే కాదు ప్రపంచంలో మీరు cut-off valve upstream, downstream and diaphragm చేసిన దాంట్లో ఈ రకంగా చేసింది మీరు ఎక్కడైనా చూపించగలుగుతారా? ఇదే ఎల్ అండ్ టి కంపెనీ, నవయుగ కంపెనీ ఇతరత్రా కంపెనీలు చేశారని చెబుతున్నారు. చేసిన ఈ కంపెనీలు ఈ రకంగా cut-off valve upstream and downstream చేసింది ఒక్కటుంటే మీరు రుజువు చేయండి? ఇంత పెద్ద ప్రాజెక్టు మనం కట్టేటప్పుడు... ఒక ఇల్లు ఫౌండేషన్ కట్టేటప్పుడే సాయిల్ టెస్ట్ చేసి, పర్‌ఫెక్ట్‌గా ఆ బిల్డింగ్‌కి అన్ని అప్రూవల్స్ ఉన్న తర్వాతనే కడతాం. మీరు ఎక్కడ చూసి ఏ డిజైన్ ఉందని కట్టారన్నది ఒకటవ పాయింట్. రెండవది – కాపర్ డ్యామ్ వేయడం వల్ల ఈరోజుకి 5 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి, వాటిని లిఫ్ట్ చేయవచ్చు అని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఆపద్ధర్మ ప్రభుత్వంగా 45 రోజులు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏదైతే ఈ మేడిగడ్డ కుంగిపోయిందో వాటర్ మొత్తం మీరు వదిలేసిన తర్వాత ఎన్ని టిఎంసిల వాటర్‌ను లిఫ్ట్ చేసి రిజర్వాయర్లకు పంపించారని నేను ఇందాక అడిగాను. ఆరోజే మీరు చేయలేదు, ఇంకా పూర్తిగా అది డ్యామేజ్ అయింది. ఇంకా కొత్త రెండు డ్యామ్‌లలోని ఒక డ్యామ్‌లో లీకేజ్ వస్తుందంటున్నారు. ఎలా చేయమంటారు? జరిగిన దానిని పూర్తిగా విశ్లేషించకుండా ఫర్‌దర్‌గా డ్యామేజ్ మా వల్ల జరిగిందని మీరు చెప్పాలని ఆత్రుత పడుతున్నారా మాకు అర్థం కావడం లేదు. గౌరవ సభ్యులు పదే పదే మీరేదో సలహా ఇస్తే మేము నీళ్లివ్వలేదు అన్నట్లు, 45 రోజులలో మీరు నిజంగా లిఫ్ట్ చేసి ఇన్ని టిఎంసిలలో ఒక 10 ఇచ్చాం, 15 ఇచ్చాం, 20 ఇచ్చామని చెప్పండి, ఇవ్వాళ 5 వేల క్యూసెక్కుల నీళ్లను కూడా రివర్స్ పంప్ చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఏదో చేయగలిగినట్లు, మీరేదో చెబితే మేమేదో చేయలేదన్నట్లు.. అది కరెక్టు కాదని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్‌చ రెడ్డి:– అధ్యక్షా, మేమేదో ఉచిత సలహా ఇవ్వాలని అనుకోవడం లేదు. 25 రోజులో, 30 రోజులో ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు నీళ్లు తీసుకోలేదని మీరు చెప్పారు. నీళ్లు తీసుకుందామంటే ఆనాడు మిడ్‌మానేరులో వాటర్ ఫుల్‌గా ఉన్నాయి. అదే వాటర్‌ను ఇవ్వాల్టి వరకు LMD నుండి తీసుకొని కోదాడ వరకు యాసంగి పంటకొరకు ఇస్తున్నాం. (మైక్ కట్)

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:– గౌరవ సభ్యులు సభను మళ్లీ తప్పుదోవ పట్టిస్తున్నారని మీద్వారా తెలియజేస్తున్నాను. ఆరోజు రికార్డులన్నీ ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. మీరు ఆపద్ధర్మ ప్రభుత్వంగా ఉన్నప్పుడు రిజర్వాయర్‌లో బ్యాలెన్స్ ఇంకా ఎంత కెపాసిటీ ఉందో తీయండి. తీస్తే ఫుల్ రిజర్వాయర్లు ఉన్నాయా? ఫుల్ రిజర్వాయర్లు ఉంటేనే మీరు లిఫ్ట్ చేయలేదా? లేకుంటే ఇది ప్రాబ్లమ్‌లో ఉందని టెక్నికల్‌గా గ్రహించి ఆ వాటర్ లిఫ్ట్ చేయలేదా మీరు తెలుసుకొని.. గౌరవ సభ్యులు హరీష్‌రావు గారికి దీని గురించి బాగా తెలుసు. మేము ఏదో రైతులకు నీళ్లు ఇవ్వలేదు, మా టైమ్‌లో రెండవ పంటను ఎండబెట్టినాం అని మీరు పదే పదే ప్రొజెక్షన్ చేస్తున్నారు. మొన్న నల్గొండ సభలో మాజీ ముఖ్యమంత్రి గారు అన్నట్లు అదే యాంగిల్ మీరు తీసుకోవడం ధర్మం కాదు. అన్ని విషయాలు గత మాజీ ఇరిగేషన్ మంత్రివర్యులు హరీష్‌రావు గారికి తెలుసు. డెఫినెట్‌గా బ్యాలెన్స్ ఉండంగనే మేము చేయలేదు అనేది కూడా వారు చెబితే నేను అంగీకరిస్తాను.

మిస్టర్ స్పీకర్ :– రాజేశ్వర్ రెడ్డి గారూ, తొందరగా కంక్లూడ్ చేయండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– ఆనాటి ముఖ్యమంత్రి గారు డెసిషన్ తీసుకోకపోతే.. మీరు వచ్చి 70 రోజులైంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులు వచ్చి రెండు గంటలు చూసి ఒక రాజకీయ ప్రేరేపితమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు తప్ప జియో ఫిజికల్ టెస్ట్ గాని లేకపోతే ఇతరత్రా ఏదైనా జరిగినట్లు టెస్ట్ ఇచ్చారా ఒకటి. రెండు – మీరు చెప్పింది విజిలెన్స్

రిపోర్టు. విజిలెన్స్ రిపోర్టుతోపాటు వాళ్లు పంపించింది కూడా.. దీనికి సంబంధించింది గాని మిగతా రెండు డ్యామ్‌లు కూడా పోతున్నాయి, పోతున్నాయి అని చెప్పేసి ఒక విఫలమైన ప్రాజెక్టుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఆ రెండింటి గురించి రాష్ట్రంలో గాని, దేశంలో గాని, ఇంటర్నేషనల్ యూనివర్సిటీలలో గాని ఎక్కడైనా నిపుణులు ఎవరన్నా ఒకటి ఇది బాగలేదు, ఇది కూలిపోతుంది.. టెక్నాలజీ సేమ్ వాడి ఉండొచ్చు, కాని ఇది కూలిపోతుందని చెప్పి ఎవరన్నా ఒక నిపుణుడు ఇంత వరకు ఈ మూడు డ్యాముల మీద ఈ 70 రోజులలో ఎవరినైనా నియమించారా? వాళ్లు రిపోర్టు ఇచ్చారా? అద్భుతంగా కట్టిన దాన్ని.. ఇవ్వాళ ఒకటి ఇక్కడ తప్పు జరిగింది. (మైక్ కట్)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:– సరే, ఈ వీడియో చూడండి. (పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా) అన్నారం బ్యారేజీ క్రింద ఏ స్థాయిలో leakage from below the barrage. ఇది ఇప్పుడు బ్యారేజిలో జరుగుతున్న లీక్. Seepage at vent 35 DS అన్నారం బ్యారేజీ ఇది. ఆ మధ్యలో చూడండి, ఆ బ్యారేజ్ క్లోజ్ అయి లీక్ అవుతున్నది. ఒక విషయం ఏందంటే, మీ అందరికీ, హరీష్‌రావు గారికి, అక్కడ పని చేసే వాళ్లందరికీ కూడా తెలుసు. కొత్త వాళ్లెవరూ లేరు అక్కడ. మీరు కూడా చెక్ చేసుకుంటే వాస్తవ పరిస్థితి ఏందో తెలుస్తుంది. మీరు కూడా వస్తానంటే అన్నారం బ్యారేజీని పోయి చూసి వద్దాం.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి నుండి అంతరాయం)

రాజేశ్వర్ రెడ్డి గారూ, ఒకటే ... Speaker Sir, once again I am clarifying on record that National Dam Safety Authority has visited all barrages. జియోలాజికల్ ప్రొఫైల్ ఇవ్వమని వాళ్లు అప్పుడు ఉన్న ఇఎన్‌సిని అడిగితే, మా దగ్గర ఈ బ్యారేజీలు కట్టే ముందు జియోలాజికల్ ప్రొఫైల్ చేయలేదని చెప్పాడు. ఇక మీ ఇష్టం.

మిస్టర్ స్పీకర్:– రాజేశ్వర్ రెడ్డి గారూ,కంక్లూడ్ చేయండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– ఓకే సార్, దానికి టెక్నికల్‌గా ఎక్కడ ఫాల్ట్ ఉందో అవన్నీ కూడా మీరు ఖచ్చితంగా తెలుసుకోవచ్చు, ఇబ్బంది లేదు. ఒకటి మీరు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– రాజేశ్వర్‌రెడ్డి గారూ, రెండు నిమిషాల్లో కంప్లీట్ చేయకపోతే నేను మైక్ కట్ చేస్తాను. ప్లీజ్.. ప్లీజ్..

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– పవర్ మీది సార్, మేము ఏమంటాం సార్.

మిస్టర్ స్పీకర్:– మీరు లేనిపోనివన్నీ చెప్పి అవకాశం కల్పిస్తున్నారు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:– ఒకటి – ఆ మూడు డ్యాములలో ఇది ఎక్కడెక్కడ జరిగిందో అక్కడ రిపేరు చేయడానికి ఆస్కారముందని నిపుణులు చెబుతున్నారు. ఆ నిపుణులను తొందరగా తీసుకొచ్చి చేసుకున్నట్లయితే ఉపయోగముంటుందని మా సూచన. మీకు ఇష్టమైతే చేయండి, లేకపోతే ఊరుకోండి. రెండవది – విజిలెన్స్ రిపోర్టు గాని మిగతావన్నీ మీ ఇష్టం వచ్చినట్లే వస్తాయి, దానివల్ల ఉపయోగం జరుగదు. మీరు ఎప్పుడూ కూడా CAG లో మెన్షన్ చేసిన దానిని కూడా మమ్మల్ని తప్పు పట్టే విధంగా చేశారు. 2014లో CAG రిపోర్టు ఇచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆక్షేపించింది, సుప్రీం కోర్టులో క్వశ్చన్ చేసింది. సుప్రీం కోర్టు తప్పు పట్టిన తర్వాత ఆనాటి CAG వినోద్‌రాయ్ మీకు క్షమాపణ కూడా చెప్పాడు. ఇవ్వాళ CAG ఇచ్చిన నివేదిక మొత్తం వేదం కాదు. CAG ఇవ్వాళ మేము చేసిందేదో తప్పు పట్టిందని, ఆనాడు పది సంవత్సరాలలో గాని అంతకుముందు గాని CAG తప్పు పట్టిన దానిని కూడా మీరు కరెక్టు కాదని అన్నారు. ఏదేమైనా ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్న దానిని ఏ విధంగా పునర్నిర్మితం చేస్తాం, రిపేరు చేసుకుంటామనేదే ముఖ్యం. దానికి సంబంధించిన సమాచారం ఇవ్వడానికి మేము సిద్ధం.

6.50 సా. కాళేశ్వరంలో ఒక పార్ట్ అయిన దానిని దృష్టిలో పెట్టుకుని మిగతా రెండు కూడా ఆ విధంగానే అవుతాయనే ఊహాగాలకు పోకుండా మమ్మల్ని బ్లేమ్ గేమ్ చేయకుండా అందరం కలిసి ఇరిగేషన్‌ను బాగు చేసుకోవాలని మీఅందరిని కోరుతున్నాను.

చివరగా ముఖ్యమంత్రిగారిని, గౌరవ మంత్రిగారిని గానీ కోరేదేమంటే, ఇప్పుడు మనకు వెంటనే నిపుణుల యొక్క కమిటీ కావాలి. భారతదేశంలో ఇది అత్యంత బాగా ఆ పియర్స్ కట్ చేయడం కానీ లేక దాన్ని తీసేయడం లాంటివి చేయడానికి కానీ ఇక్కడ ఉన్న నిపుణులే కాకుండా మరెక్కడి నుండైనా తీసుకురావాలని నాకున్న సమాచారం ప్రకారం చెబుతున్నాను. అదేవిధంగా నిపుణుల కమిటీ వేసుకోవాలి, మిగతా అన్ని చోట్ల ఏవిధంగా అయితే జరిగిందో, భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా వివిధ జల నిపుణులుంటారు వారందరిని తెచ్చుకోవాల్సిన అవసరమున్నది. రెండవది ఇవాళ లింక్ –1 లో ఉన్న ఇది ఒక్కటి మాత్రమే ఉంది, లింక్– 2 గానీ మిగతా చోట్ల కాళేశ్వరంలో ఉండే ఫ్లైస్ ఎస్కలేట్ అయ్యింది..... (మైక్ కట్ చేయబడింది)

(అంతరాయం)

అధ్యక్షా, పదే పదే ఫ్లైజ్ ఎస్కలేటైందని అంటున్నారు. 17 వేల కోట్ల రూపాయలు ఉన్నది 38 వేల కోట్ల రూపాయలకు గతంలో ఎలా ఫ్లైజ్ ఎస్కలేట్ అయ్యిందో, ఇవాళ ఆ 38 వేల కోట్ల రూపాయల నుండి 91 వేల కోట్ల రూపాయలు, ఒక లక్షా 47వేల కోట్ల రూపాయలు ఆ ఫ్లైజ్ అనేది రకరకాల ఫ్యాక్టర్స్‌తో అనేక బ్యారేజ్‌లు, రిజర్వాయర్‌లు, టన్నల్స్ ఇవన్నీ ఇన్‌క్లూడ్ కావడం వలన అయ్యింది. రెండవది ఆనాడున్న రేట్లకు ఈనాడున్న సిమెంటు కానీ, స్టీలుకానీ, లేబర్ కాస్ట్ కానీ పెరగడం వలన అయ్యింది కానీ, ఊరికే మా మీద దుమ్ము వేయడానికి, మా మీద కుట్ర చేయడానికి ఫ్లైజ్ ఎస్కలేటైందని చెప్పడం సరియైనది కాదని తెలియజేస్తూ, నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. త్వరగా నిపుణుల కమిటీ వేసి వారు ఇచ్చిన దాని ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్(ధర్మపురి):– అధ్యక్షా నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మొదటిసారిగా ధర్మపురి ప్రజల ఆశీస్సులతో, లక్ష్మీ నరసింహస్వామి దయతో సభకు వచ్చాను. ఉదయం నుండి మా ఇరిగేషన్ మంత్రిగారు ఈ ఇరిగేషన్‌కు సంబంధించిన మేడిగడ్డ ప్రాజెక్టుపై ఒక శ్వేతపత్రం విడుదల చేశారు. హరీష్‌రావు గారు వ్యక్తిగతంగా బాగా తెలుసు. వారు మా కరీంనగర్ జిల్లాలో చదువుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో భారీ నీటిపారుదల శాఖామంత్రి అయ్యారు. మా ప్రాంతానికి సంబంధించి ఏదైతే మేడిగడ్డ ద్వారా కాళేశ్వరం లిఫ్ట్‌ల ద్వారా ఆ రోజు ప్రాణహిత– చేవేళ్ల ప్రాజెక్టు మన రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ మన తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం కోసం వారు రాజ్యాంగంలో పొందుపరచిన చట్టం ప్రకారమే మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఆ మహోన్నతమైన గొప్ప రాజ్యాంగ నిర్మాత పేరు మన ప్రాణహిత – చేవేళ్ల ప్రాజెక్టు. మరి గ్రానీటి ద్వారా జైపూర్ కాలువలో పడి అటు నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి. ఎల్లంపల్లి ప్రాజెక్టు అవకాశం ఉన్నప్పటికి ఈ మేడిగడ్డ ప్రాజెక్టుచేపట్టడం జరిగింది. మరి దాని విషయంలో ఉదయం నుండి మన సభలోని సభ్యులందరూ మేడిగడ్డ లిఫ్ట్ ద్వారా జరిగిన అవకతవకలను గురించి మాట్లాడం జరిగింది. సభలో మంత్రిగారు శ్వేతపత్రం విడుదల చేయడం జరిగింది. నేను సూటిగా గౌరవ స్పీకరు ద్వారా సభ్యులకు మనవి చేసేదేమంటే, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి మేడారం రిజర్వాయరుకు నీళ్లు తీసుకురావడం జరుగుతుంది. ఆ నీళ్లను డైరక్ట్‌గా మిడ్‌మానేరు నుండి మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ ఈ మూడు రిజర్వాయర్లకు నీళ్లు తీసుకువెళుతున్నారు. మా ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి మేడారం రిజర్వాయర్ నుండి, మా ధర్మపురి ప్రాంతానికి పెద్దపల్లి నియోజకవర్గానికి గానీ మంథని నియోజకవర్గానికి గానీ నీళ్లు ఇస్తున్నారా? ఆరోజు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ ఏదైతే ఉందో ఆ ప్రాజెక్టు పోయే ప్రాంతాలకు ఆ చుట్టు ప్రక్కలున్న ఎన్ని గ్రామాలు, మండలాలు ఉన్నాయో, ఎన్ని నియోజకవర్గాలు ఉన్నాయో వాటన్నింటికి నీళ్లు ఇచ్చుకుంటూ ఆ ప్రాజెక్టు పోయింది. మా ప్రాజెక్టుకు సంబంధించి ఏదైతే కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి శ్రీపాద ఎల్లంపల్లి నుండి మేడారం రిజర్వాయరు నుండి నీళ్లు పోతున్నాయో మా ప్రాంతానికి నీళ్ల చుక్క ఇవ్వలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నవారొచ్చి ఏమని చెప్పారు పత్తిపాక

రిజర్వాయర్ కట్టిస్తాం, ధర్మపురి ,పెద్దపల్లి నియోజకవర్గాలకి నీళ్లు ఇస్తామని చెప్పడం జరిగింది. అక్కడ వారు పల్లె నిద్ర కూడా చేసి పత్తిపాక రిజర్వాయర్ పేరును కూడా లక్ష్మీనరసింహా రిజర్వాయర్‌గా ఇదే అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రిగారితో ప్రకటన చేయించడం కూడా జరిగింది. ఇప్పటికి ఆ రిజర్వాయర్‌కు సంబంధించిన పేరు గానీ ఊసుగానీ లేదు. ఒక్కటే నేను మనవి చేసేదేమంటే, మా గోదావరి ప్రాంతానికి సంబంధించి ఏదైతే ఎల్లంపల్లి ద్వారా, మేడారం రిజర్వాయర్ నుండి నీళ్లు తీసుకెళుతున్నారో మా ధర్మపురి, కరీంనగర్ ప్రాంతాలకు వివక్ష చూపిస్తూ అన్ని విధాల నష్టం చేశారు. వారిప్రాంతాలైన సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు నీళ్లు తీసుకెళ్లారు తప్ప, మా ప్రాంతానికి నీళ్ల చుక్క కూడా రాలేదనే విషయం మనవి చేసుకుంటున్నాను. సమగ్రంగా ఈ ప్రాజెక్ట్ విషయానికొస్తే ప్రభుత్వం బాధ్యులు ఎవరైతే ఉన్నారో వారి మీద పెద్ద ఎత్తున చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్):- అధ్యక్షా ఈ సభలో ఉదయం నుంచి అందరు వక్తలు మాట్లాడారు. స్టాటిస్టిక్స్ చాలా చెప్పారు. అందరికంటే నిజమైన స్టాటిస్టిక్స్, నికార్సయిన స్టాటిస్టిక్స్ ప్రభుత్వం నుండి వచ్చింది. మన ఇరిగేషన్ శాఖామాత్యులు చాలా స్పష్టంగా మన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేండ్లుగా ఏమి జరిగింది, కళ్ల ముందు ఏం జరుగుతుందనే విషయాన్ని కూడా ఇప్పుడు మళ్లీ చూశాము. దానికి డిఫెండ్ చేసుకోవడానికి ఏముందో మాకైతే అర్థం కావడం లేదు. కేవలం ఏదో ఒక కాగితం చూపించి మీటింగులో ఇది జరిగింది, సంతకం వీరు పెట్టారని చెప్పి మొత్తం వ్యవహారం పక్కదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నారు. ప్రజలకు అర్థం కాలేదా? ముఖ్యంగా మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు పూర్తిగా అర్థమైంది. కృష్ణా నీళ్లను దోపిడీ చేయడానికి జగన్‌మోహన్‌రెడ్డిగారికి ఎవరు అనుమతిచ్చారో, ఎవరు భుజం తట్టి ప్రోత్సహించారో మాకు, మా ప్రజలకు అర్థమైంది కాబట్టే ఎన్నికలలో రిజల్ట్ ఆ విధంగా వచ్చింది. ఇది వారు అర్థం చేసుకుంటే మంచిది. రెండవ సారి 2018 లో ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత ఆరు నెలలకు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో ఎవరు ఎవరి భుజం తట్టారు, ఎవరు ఎవరి వెన్ను తట్టారు, ఎవరు ఎవరిని ఎంకరేజ్ చేశారనే విషయం ప్రపంచానికి తెలుసు కదా?

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

పులుసు తిన్నది తరువాత.... వినాలి, మమ్మల్ని మాట్లాడనివ్వండి, మీఅందరి మాటలు మేము ఓపికగా విన్నాము కదా? ఇరిగేషన్ వెనుక ఉన్న విషయాలన్నీ చెప్పాలి. మీకన్నింటికి రాజకీయం చేయడం వస్తది కానీ మాకు రాదా? మాకు అవకాశం ఇవ్వాలి. లక్షల కోట్ల రూపాయలు దోపిడీ జరిగితే ఒక కాగితం తీసుకొని వచ్చి ఇక్కడ సంతకం లేదు, ఈ పేరా లేదని చదువుతుంటే మేమంతా మాకు తెలియదనుకుంటున్నారా, ఏం జరుగుతుందో రాజకీయం. ఈ సభ ఎందుకున్నది అధ్యక్షా, ఇన్ని వేల కోట్ల రూపాయలు దోపిడీ జరిగింది. కాగ్‌వాళ్లు ఇన్ని ఇన్ని పుస్తకాలు ఉట్టిగనే రాశారా, ఒక్క ఒక్క పేజిలో ఒక్కొక్క సాక్ష్యం కనపడుతుంది, ఇవన్నీ ఉట్టివే అంటున్నారు. నేను చెప్పేది వినండి ఐదు నిమిషాలు అర్థమైతుంది. గతంలో నేను కొన్ని డేట్స్ చెబుతాను ఏం జరిగిందో వారు అర్థం చేసుకోవాలి. 25-05-2019 ఇది అందరికి గుర్తు ఉండే ఉంటుంది. జగన్‌మోహన్ రెడ్డి గారు ప్రగతి భవన్‌లో అప్పటి ముఖ్యమంత్రిగారైన కేసీఆర్ గారితో కూర్చున్న రోజు. దాని తరువాత 13-01-2020 ఇది కూడా జగన్‌మోహన్‌రెడ్డి గారు కేసిఆర్ గారిని కలిసిన రోజు. దాని తరువాత ఏం జరిగింది, కేసిఆర్ గారికి జ్ఞానోదయం అయింది. దేశంలో 70 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. అంటే అప్పటిదాకా ఎవరికీ తెలియదా? సముద్రంలోకి నీళ్లు పోతున్నాయి. అటు బంగాళాఖాతానికి, ఇటు అరేబియా మహాసముద్రానికి నీళ్లు పోతున్నాయనే విషయం ఎవరికీ తెలియదా? మాకెవరికి తెలియదు, దేశంలో కూడా ఎవరికి తెలియదు వారే కనుక్కున్నారు. అంటే దాని ఉద్దేశం ఏంటి, దేశంలో గుణాత్మకమైన మార్పు రావాలనే మాటలు ఎవరు

చెప్పారు? మా కాంగ్రెస్ పార్టీ చెప్పలేదు, బిజెపి పార్టీ చెప్పలేదు మరి ఎవరు చెప్పారు ? కేసీఆర్ గారు చెప్పారు. అంటే తన ఉచ్ఛ ఆకాంక్షల కోసం ఈ రాష్ట్రంలో అయిపోయింది , నేను రెండవసారి తెలంగాణ రాష్ట్రంలో పదవిలోకి మళ్లీ నేనే వచ్చేసా, భవిష్యత్తు నాకొడుక్కి కట్టబెడుతా , నేను ఢిల్లీకి పోయి చక్రం తిప్పాలి కాబట్టి నాకు ఎంపి సీట్లు కావాలి, ఎక్కడ నుంచి వస్తాయి, ఉన్న 17 సీట్లలో 9 సీట్లే వచ్చాయి.

7.00 రా. 25 సీట్లు జగన్ మోహన్ రెడ్డి గారి దగ్గర ఉన్నాయి, మరాఠ్వాడాలో పన్నెండో, పదమూడో సీట్లు ఉన్నాయి, కర్ణాటకలో నిజాం పరిపాలించిన ప్రాంతాల్లో కొన్ని సీట్లు ఉన్నాయి, ఇవన్నీ పోగుచేసుకుంటే నాకు 40, 50 సీట్లు వస్తే ఢిల్లీకి వెళ్లి చక్రం తిప్పొచ్చు, ఇక్కడ వారసుడిని కూర్చోపెట్టవచ్చన్న ఒక క్రిమినల్ మైండ్‌తో అవన్నీ వచ్చాయి. దాని గురించి ఎందుకు మాట్లాడడంలేదు, తెలంగాణ ప్రజలకు మా పాలమూరు జిల్లా ప్రజలకు ఎందుకు చెప్పడంలేదు. మహాభారతంలో ద్రౌపదిని ముందు పెట్టి ధర్మరాజు జూదం ఆడాడు, కానీ ఈ నవభారతంలో, తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో మా పాలమూరు జిల్లా వలసలను, మా పాలమూరు జిల్లాలో జరుగుతున్న నీటి దోపిడీని, మా నీళ్లను చూపించి తెలంగాణ ఉద్యమంలో నాయకులు బాగుపడ్డారు కానీ, మా బిడ్డలు బాగుపడలేదు, ఆ మంట మాకు ఇంకా ఉంది. అయినా సరే కేసీఆర్‌ను నెత్తిన పెట్టుకున్నాము, గెలిపించి ముఖ్యమంత్రిని చేస్తే మా నీళ్లను తీసుకెళ్లి ఆయన ప్రధానమంత్రి అవడానికి జగన్ మెహన్ రెడ్డికి రాసిచ్చాడు, దానికి సాక్ష్యమే కేసిఆర్, జగన్ మోహన్ రెడ్డి కలిసిన మీటింగులు. జగన్ మోహన్ రెడ్డి గారికి ధైర్యం ఉంటుందా? కృష్ణా నదిలో రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ చేసి 9 టిఎంసిల నీళ్లను తీసుకెళ్లే ధైర్యం ఉన్నా మొగాడా జగన్ మోహన్ రెడ్డిగారు? ఎట్లా తీసుకొని పోతారు? ఎవరు వెన్ను తట్టారు? దీని గురించి చర్చ పెట్టకూడదా ఈ సభలో? పొద్దుగాల నుంచి చూస్తున్నాను, చిల్లరమల్లర కాగితాలు చూపిస్తారు, ఏదో మాకు తెలివి ఉందని చెప్పి బుకాయించే ప్రయత్నం చేస్తారు. కానీ, నిజానికి ఏం జరిగింది, మీ ఆశలకు, ఆకాంక్షలకు మమ్మల్ని బలిపెట్టారు, ఫ్లోరైడ్ అని చెప్పి నల్లగొండ జిల్లా ప్రజలను మభ్యపెట్టారు, ఖమ్మం, పాలమూరు జిల్లాల ప్రజలను మభ్యపెట్టి ఈ రోజు ఈ శాసనసభలో కథలు చెబుతున్నారు. దీన్ని అడ్డుకోవడానికి నాకు అయిదు నిమిషాలు అవకాశం ఇవ్వమని ఉదయం నుంచి అడుగుతున్నాను. ఇంకా ఎక్కువ మాట్లాడాల్సిన అవసరం లేదు, ఒక వ్యక్తి తను రాజకీయంగా ఎదగడం కోసం గతంలో తెలంగాణ బిడ్డలను బలి చేస్తే, మళ్లీ ముఖ్యమంత్రి అయిన తరువాత తాను ప్రధానమంత్రి కావాలని దేశంలో చక్రం తిప్పాలని.. గుణాత్మకమైన మార్పు రావాలి, అది కావాలి, ఇది కావాలి, గోదావరిలోకి నీళ్లు పోతున్నాయి, 70 వేల టిఎంసిల నీళ్లు పోతున్నాయి, నేను మొనగాడిని, బయల్దేరి ఆపుతా, ప్రాజెక్టులు కడతా అని చెప్పి, కేవలం 30, 40 ఎంపి సీట్లను గెలవడానికి మా పాలమూరు ప్రజలను, మా కృష్ణా నది నీళ్లను తాకట్టుపెట్టి, ఈ రోజు అడ్డంగా దొరికిపోయి న్యాయ విచారణలో శిక్ష పడుతుందని చెప్పి ప్రతిపక్ష నాయకుడి సీటులో కూర్చోవడానికి, మా రేవంత్‌రెడ్డి గారి కళ్లలో కళ్లు పెట్టి చూసే ధైర్యం, దమ్ములేక ఇంట్లో దాక్కున్న విషయం తెలంగాణ ప్రజలు గమనించారు. ముఖ్యంగా ఇక్కడ ఉంది కిరణ్ కుమార్ రెడ్డి గారు కాదు, రోశయ్యగారు లేరు. ఇక్కడ ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చున్న మా రేవంత్ రెడ్డి గారు ఎవ్వరినీ వదలరు. మా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు నిజాయితీ గల నాయకుడు, సైన్యంలో పని చేసి వచ్చారు. కచ్చితంగా ఎంక్వైరీ జరుగుతుంది, ఎన్ని వేల కోట్లు ఎవరు దొబ్బారు, ఏ మెగా కాంట్రాక్టుల కోసం, ఇతర రాష్ట్రాలలో పెట్టుబడుల కోసం డబ్బుల సంచులు పోయాయో... బీహార్, ఉత్తరప్రదేశ్, ఝార్ఖండ్, తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు మా కృష్ణా నది, గోదావరి నీళ్లను తాకట్టుపెట్టి, మా ఆత్మను అమ్మి, మొత్తం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను బొందపెట్టి, ఈ రోజు వాళ్లు కల్లబొల్లి మాటలు మాట్లాడుతుంటే చూస్తూ కూర్చోడానికి తెలంగాణ ఎడ్డి తెలంగాణ కాదు. అందుకే మా ఖమ్మం, నల్లగొండ, పాలమూరు జిల్లాలలో ప్రజలు గత ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టారు. ఇంగ్లీషులో ఒక సేయింగ్

ఉంది అది చెప్పి నేను ముగిస్తాను, You can fool some people sometimes, you cannot fool all the people all the times. ఇదే జరిగింది. కాబట్టి కచ్చితంగా శిక్షపడాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు, ధన్యవాదాలు.

శ్రీ పాయల్ శంకర్:– గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడుతూ నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ వాళ్లు వచ్చారు, రాజకీయ ప్రసంగం చేసి వెళ్లారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల చిత్తశుద్ధి ఏరకంగా ఉందంటే వీళ్లే ముందు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి ఉత్తరం రాయాలి. మేము చేయరాని తప్పు చేశాము, అయ్యా! మీరు వచ్చి ఏమైనా సలహాలు ఇచ్చి మమ్మల్ని కాపాడండి, అని ఉత్తరం రాయాల్సింది పోయి... భారతీయ జనతా పార్టీ ఉత్తరం రాసిన కారణంగా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ వారు వస్తే, వాళ్లను అభినందించాల్సింది పోయి రాజకీయ ప్రసంగం చేశారని చెప్పారు.

మరొక విషయం.. బిఆర్ఎస్ నాయకుల చిత్తశుద్ధిపై ప్రజలకు ఎందుకు అనుమానం కలిగిందంటే ఏదైనా ఒక ప్రాజెక్టు కడితే ఆ ప్రాజెక్టును ఎవరైనా చూడడానికి వెళితే వారిని అనుమతించాలి. కానీ, పోలీసులను పెట్టి ఈ తెలంగాణ రాష్ట్రంలోనే కాదు భారతదేశంలోని ఏ పౌరుడు కూడా ఆ ప్రాజెక్టును చూడకూడదని ఆ నియమనిబంధనలు, కఠోరంగా వ్యవహరించిన నాడే తెలంగాణ ప్రజలందరికీ అనుమానం వచ్చింది. మళ్లీ ఈ రోజు జరిగిన పొరబాటును ఏరకంగా రెక్టిఫై చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలి, లేదంటే ఏమవుతుందంటే ఇదే చర్చ పూర్తిగా సంవత్సరాల తరబడి జరిగితే, తెచ్చిన లక్షల కోట్ల రుణాలకు లక్షల కోట్ల వడ్డీ అయ్యి తెలంగాణ రాష్ట్రం మోయలేని పరిస్థితికి నెట్టబడుతుంది.

డాక్టర్ జి.రాంచంద్ర నాయక్ (డోర్నకల్):– శాసనసభలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం ఇచ్చిన అధిష్టానానికి, ముఖ్యమంత్రి గారికి, కేబినేట్ మంత్రులకు, నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన మా డోర్నకల్ నియోజక వర్గ ప్రజలకు, కురువి వీరభద్రుడికి, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ఉద్యమ సమయంలో మేధావులు, ఉద్యోగ సంఘాలు అందరూ సమిష్టిగా కృషి చేసి తెలంగాణను సాధించుకున్నాము. ఆంధ్ర పాలకుల వల్ల మనం నష్టపోయాము. మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు అని విద్యార్థులను రెచ్చగొట్టి ఎంతో మంది ప్రాణాలు అర్పించిన తరువాత సోనియా గాంధీ గారు చలించి ఇచ్చిన తెలంగాణలో ఎట్లా ఉందంటే.. శాసనసభలోకి వచ్చిన తరువాత చూస్తున్నాను, గడిచిన ఎనిమిది రోజులుగా ఇంతమంచిగా సభ నిర్వహణ తీరు గత పది సంవత్సరాలలో ఎప్పుడూ జరగలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులు మాట్లాడేందుకు ఇచ్చిన అవకాశం చూస్తే చాలా ఆనందకరంగా ఉంది. కానీ, ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తించే తీరును చూస్తే గతంలో ఊర్లల్లో బంగారానికి సాన పెడతాము, బంగారానికి మెరుపులు దిద్దుతామని వచ్చి ఒకటీం తిరుగుతూ ఉండేది. వాళ్లు బంగారానికి సాన పెడుతూనే అసలు బంగారు నగలను కొల్లగొట్టి దొంగ బంగారాన్ని ఇచ్చి వెళతారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ వారు కూడా అదే విధంగా చేశారు. అధికారంలోకి రాగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం మూడు భారీ ప్రాజెక్టులను తెలిసి, ఇంటెన్షనల్లీ ఆర్థిక దోపిడీ కోసమే, ఎంతోమంది వద్దన్నా కాని, ఆ ప్రాజెక్టులను చేపట్టి ఆర్థికంగా విధ్వంసాన్ని సృష్టించారు. దాని పర్యవసానంగా గత పది సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలపెట్టుకోలేదు, కనీసం కొత్త పథకాలను ప్రకటిస్తే వాటిని ముందుకు తీసుకెళ్లలేదు. విధ్వంసం, ఈ మూడే కాదు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల వల్ల 28, 30 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు, ఎంసెట్ రెండుసార్లు నిర్వహించడంలో విఫలమయ్యారు. నియామకాలను చేపట్టడంలో విద్యార్థులను మోసం చేశారు, వాటిని రాష్ట్రమంతా చూసింది.

80 వేల పుస్తకాలు చదివిన మేధావి, వారు సాగర్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో చెప్పిన పదాలు.. కేసీఆర్‌గారి అనుభవాన్ని మేము కూడా నేర్చుకోవాలని చాలామంది

మాలాంటి యువనేతలు రాజకీయాలలోకి వచ్చాము. మా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ .. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలని, సభలో వారు ఉంటే చర్చకు ఒక విలువ ఉంటుందని, సభా మర్యాదలు కాపాడిన వారవుతారని తెలియజేసినా కానీ వారు సభకు రాకపోవడం. [1]***

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, [2] *** అన్న వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.)

చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు, చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకోవడం కోసం 100 అబద్ధాలు, ఇంకా కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఆ పదాలను రికార్డుల నుంచి తొలగిస్తాము.

డాక్టర్ జె. రాంచంద్ర నాయక్:– మేడిగడ్డ, కాళేశ్వరం, అన్నారం, సుందిళ్లలలో ఎలాంటి శాస్త్రీయత, ఎలాంటి ప్లానింగ్, ఎలాంటి డిజైన్‌లు డిపిఆర్ లేకపోవడం.. ఒక చిన్న, రెండు రూములు కట్టుకునే ఇంటికే మనం ప్లాన్ వేసుకుంటాము, ప్రశాంత్ అన్నా ఒక్కనిమిషం..

వాస్తవంగా ఫ్లోటింగ్ రివర్లైన ఎటువంటి బ్యారేజీలు కట్టకూడదు, గోదావరి ఫ్లోటింగ్ రివర్, అక్కడ రిజర్వాయర్ కట్టే అవకాశం లేదు. బ్యారేజీ నిర్మాణం చేయకూడని ప్రదేశంలో ఎందుకు డిజైన్ చేశారో దానికి సమాధానం చెప్పడంలేదు. రెండవది ఆ ప్రాజెక్టు కెపాసిటీ స్టోరేజీ 1.8 టిఎంసి అయితే 11 టిఎంసిల నుంచి 15 టిఎంసిల వరకు నీటిని నిల్వచేశారు.

7.10 రా. ప్రెజర్‌తో ఆ పిల్లర్లు ఏ విధంగా హోల్డ్ అవుతాయనేది గత పాలకులు శాస్త్రీయంగా ఆలోచించలేదు. అదే విధంగా అన్నారం, సుందిళ్లలో కూడా మేడిగడ్డలో వాడిన టెక్నాలజీనే వాడటం జరిగింది. వాళ్ల డిజైన్‌లో చాలా తప్పిదాలున్నాయి. ఆ తప్పిదాల గురించి చర్చలో ఎక్కడా వారు ప్రస్తావన చేయలేదు. ఇందాక మా పొంగులేటి శీనన్న అడిగినట్లుగా ఒకప్పుడు మేడిగడ్డ దేవాలయం అయింది ఇప్పుడు అది ఏ విధంగా బొందలగడ్డ అయిందనే దానికి ప్రధాన ప్రతిపక్ష సభ్యులు సమాధానం చెప్పడం లేదు. అదే విధంగా నేనొక డాక్టర్‌గా చెబుతున్నదేమంటే ఇంటర్‌స్టెయిన్ పర్‌ఫరేషన్ అంటే ఒక దగ్గర పొక్క పడితే మాయొచ్చు కానీ ఇంటర్‌స్టెయిన్ మొత్తం పొక్కలు పడితే మొత్తానికే పేగులు తీసేయాలి లేదంటే ప్రాణం పోతుంది. ఇవ్వాళ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిస్థితి కూడా అలాగే ఉన్నది. అది ఒక్క దగ్గర ప్యాచింగో లేదంటే రీ - స్టోరింగో చేస్తే నాకు తెలిసి అది ఆగే పరిస్థితి లేదు.

అదే విధంగా రాజేశ్వర్ రెడ్డి గారు ఒక ప్రస్తావన తెచ్చారు. పాలకుర్తి, డోర్నకల్, మహబూబాబాద్, తుంగతుర్తి ఏరియాలలో వారి హయాంలో వాటర్ పుష్కలంగా ఇచ్చామని చెప్పారు. ఇందాక తుమ్మల నాగేశ్వర్ రావు గారు చెప్పినట్లు గడచిన రెండు, మూడు సంవత్సరాలుగా వర్షాలు కంటిన్యూగా పడటం, ఎండా కాలంలో కూడా వర్షాలు రావడం, వరదలు రావడం వల్ల శ్రీరాంసాగర్‌లో గాని మిడ్ మానేరులో గాని వాటర్ కెపాసిటీ పెరిగింది. కాంగ్రెస్ పార్టీ గత హయాంలో తవ్వించిన కాలువలకే పూర్తిగా లైనింగ్ పనులు చెయ్యలేదు. ఆ పనులన్నింటిని పక్కన పెట్టేసి ఆ చెరువులు సగం న్యాచురల్ వాటర్‌తో నిండాయి. కొంత వరకు పాలకుర్తి, డోర్నకల్‌లో మిడ్‌మానేరు నీళ్లతో నిండాయి. సూర్యాపేట, మునగాలకు పోయే నీళ్లు మూసీ నీళ్లు. వరద నీరు వచ్చినప్పుడు మూసీ నది గేట్లు తెరిస్తే నిండిన నీళ్లు. నాది సూర్యాపేట నివాసం, డోర్నకల్ నా నేటివ్ ప్లేస్.

అదే విధంగా కాళేశ్వరం నీళ్లకు సంబంధించి ఇందాక ఇరిగేషన్ శాఖామాత్యులు చెప్పినట్లుగా 160 టిఎంసిలు మాత్రమే ఇప్పటివరకు లిఫ్ట్ చేశారు. 160 టిఎంసిలు లిఫ్ట్ చేసిన దాంట్లో 30 టిఎంసిలు మళ్లీ వరదలు వచ్చినప్పుడు వదిలేశారు, మిగిలిన వాటరంతా అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లిలో స్టోరేజీ ఉంది. మరి గత పాలకులు ఎక్కడి నుంచి కాళేశ్వరం నీళ్లు ఇచ్చారని అడుగుతున్నాను. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇచ్చారని కెసిఆర్ గారికి పాలాభిషేకాలు లేదంటే

1*** "Expunged as ordered by the Chair"
2*** "Expunged as ordered by the Chair"

చెరువులలోని అలుగులకు గత పాలకులు పసుపు, కుంకుములు పోసుకుంటూ సారె ఫంక్షన్ మాదిరిగా గత పాలకులు చేసేవారు. వాస్తవంగా గత పాలకులు చేసిన పంపింగ్ వాటరంతా స్టోరేజీ అయి రిజర్వాయర్లలోనే ఉన్నాయి. కాబట్టి పైనుంచి వచ్చిన నీళ్లను.....ఇంకొకటి ఇందాక మా సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి గారు చెప్పినట్లు జాతీయ రాజకీయాలలో చలామణి కావడం కోసమో టి.వి.ఛానళ్లు కొనుగోలు చేయడం కోసమో, ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం కోసమో ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గత పాలకులు బలిపెట్టారు.

మన విద్యార్థులు 14 సంవత్సరాలు ఉద్యమం పేరుతో మరలా 10 సంవత్సరాలు నియామకాల పేరుతో వారి జీవితాలు ఆగమయ్యాయనేది ఆలోచన చేయాలి. ఈ కాళేశ్వరం ఒక్కటే కాదు అన్ని సామాజిక వర్గాల ప్రజలు గత పది సంవత్సరాలుగా నష్టపోయారు. సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఎందుకు వచ్చింది? అదే విధంగా కాంట్రాక్టర్లు 15 సంవత్సరాల క్రితం చేసిన పనులకు ఇప్పటివరకు టోకెన్‌లు ఉన్నాయి తప్ప బిల్లులు చెల్లించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో జరిగింది. ఉద్యోగులకు సంబంధించి గతంలో ఎవరైతే ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకున్నారో వారికి ప్రతి నెలా 20వ తారీఖు వరకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి గత ప్రభుత్వం తీసుకొచ్చింది. మేధావులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు అదే విధంగా కడియం శ్రీహరి గారు, పోచారం శ్రీనివాస్ రెడ్డి గార్లు గతంలో వారు సీనియర్ శాసనసభ్యులు కాబట్టి ఇప్పటికైనా బిఆర్ఎస్ అధినేతను శాసనసభకు రమ్మనండి, గతంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఈ సభలో చేసింది వారే గనుక వారు సభకు రావాలి గాని వాటి మీద ప్రస్తావించకుండా కేవలం దాటవేయడానికి ఇతర సబ్జెక్టులను ముందుకు తీసుకొచ్చి సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. ఈ తెలంగాణ సభ్య సమాజం సిగ్గుపడే విధంగా గత పది సంవత్సరాలలో ముప్పై సంవత్సరాలకు సరిపడినంత అభివృద్ధిని వెనక్కి తీసుకెళ్లారు. కాబట్టి చట్టపరంగా తప్పకుండా శిక్ష పడాల్సిందే, అది ఎంతటివారైనా జరగాలని తమరిద్వారా తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. మదన్‌మోహన్ రావు (ఎల్లారెడ్డి):– అధ్యక్షా, ఇవ్వాళ ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన వైట్ పేపర్ గురించి మాట్లాడుతున్నాము. తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్నాము. కానీ నీళ్లు ఆంధ్రప్రదేశ్‌కు పోయాయి, నియామకాలేమో గాలికి వెళ్లిపోయాయి, నిధులేమో ఫాంహౌస్‌కు వెళ్లిపోయాయి. స్వాతంత్ర్యం కంటే ముందు బ్రిటిషర్స్ ఉన్నప్పుడు కూడా ఇంత లూటీ కాలేదు. రాష్ట్ర ఏర్పాటు గురించి ఆంధ్రప్రదేశ్ వారితో కొట్లాడాము. ఇది ట్యాక్స్ పెయిడ్ మనీ. Everybody has the right. ఈరోజు హరీష్‌రావు గారు పదే పదే మా ముఖ్యమంత్రిగారిని, మా ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని బుల్డోజ్ చేసే విధంగా మాట్లాడుతున్నారు. Being a citizen of this Telangana State, ఈ ట్యాక్స్ పెయిడ్ మనీకి సంబంధించి ప్రతి ఒక్కరికి రైట్ ఉంటుంది.

మా ఎల్లారెడ్డి నియోజకవర్గం చాలా పేద నియోజకవర్గం, మా నియోజకవర్గానికి గడిచిన పది సంవత్సరాల నుంచి లక్ష ఎకరాలకు సాగునీరు వస్తుందని గత పాలకులు చెప్పారు. హరీష్‌రావు గారు చాలా పెద్ద మనిషి, ఆయన చాల మంచిగా మాట్లాడతారు కదా, ఆయన పెద్ద అవార్డులు తీసుకుంటారు కదా, ఆయన సీనియర్‌మోస్ట్ అయి ఉండి ఇదే పెద్ద మనిషి ఈ మధ్యనే నా నియోజకవర్గానికి వచ్చి లక్ష ఎకరాలకు సాగునీరు వస్తుందని ఈ మామ, అల్లుడు అబద్ధమాడారు. ఇప్పుడు వారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి గురించి పదే పదే బయట మాట్లాడుతున్నారు. ప్రీవియస్ రికార్డు చూస్తే అపెక్స్ కౌన్సిల్ ముందు ఒక మాట, కెఆర్ఎంబి ముందు ఒక మాట, శాసనసభలో మరొక మాట చెబుతున్నారు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అనేది ప్రభుత్వ ఆర్గనైజేషన్. It was clearly stated in media and newspapers like Deccan Chronicle, etc. that CAG has pointed out unrealistic timeline given for the DPRs. అంటే డిపిఆర్ అనేది ప్రాజెక్టు రిపోర్టు. దానికి అన్ రియలిస్టిక్ టైం

ఇచ్చారు. పునర్విభజన చట్టంలో సెక్షన్ - 84, 85, 86, 87, 88, 89 వరకు కేంద్రానికి సరెండర్ చేస్తామని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మరి four months లో complete Kaleshwaram from Medigadda to Mid Manair, two months లో vetting of DPR for lift system from Mid Manair Reservoir to Tadkapally / Pamulaparthi. రెండు నెలలలోపే గత ప్రభుత్వం డిపిఆర్ చేసింది. నేను అడిగేదేమంటే FRBM (Fiscal Responsibility and Budget Management)కు సంబంధించింది. మనం చిన్న కారు కొనాలన్నా, ఇళ్లు కొనాలన్నా బ్యాంకు రుణం కేవలం 70, 80 శాతం వరకే ఇస్తుంది, మిగతాది మనం పెట్టుకోవాలి. గత పాలకులు ఏం చేశారంటే 2020లో యాడ్ తీసుకొచ్చి 200శాతం FRBM (Fiscal Responsibility and Budget Management) చేశారు.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ మేముల ప్రశాంత్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

ఇది లోకల్ బాడీల నుంచి వచ్చే ట్యాక్స్ రెవెన్యూ. 2045వరకు మునిసిపాలిటీ నుంచి లోకల్ బాడీలకు వచ్చే ట్యాక్స్ రెవెన్యూను గత పాలకులు ఆల్‌రెడీ తాకట్టు పెట్టారు. This is on record. కావాలంటే గత పాలకులను చెక్ చేసుకోమని చెప్పండి.

మేడిగడ్డ పరిస్థితి ఎలా ఉన్నదంటే.....గ్రామాలలో ఒక ప్రావర్బ్ ఉన్నది. పనికిరాని వాడు పందిరేస్తే కుక్కతోక ఊపితే ఆ పందిరి ఊసిపోయినట్లున్నది. నా నియోజకవర్గంలో నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టు ఉన్నది. 1924లో వాటి నిర్మాణం జరిగింది అంటే ఇప్పటికి వంద సంవత్సరాలైంది. వాటికి ఇంత కూడా లీకేజీలు లేవు. నా నియోజకవర్గంలో అసలు వాటరే లేదు. రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల నుంచి కేవలం గత ప్రభుత్వ పెద్దల నాలుగు నియోజకవర్గాలే అభివృద్ధి చెందుతాయా అని అడుగుతున్నాను. అంటే మేమందరం తెలంగాణ రాష్ట్రంలో పుట్టలేదా? మేం తెలంగాణ మనుషులం కాదా అని అడుగుతున్నాను. మా ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారు. అంటే రాష్ట్రంలో కేవలం నాలుగు నియోజకవర్గాలు తప్ప ఇతర నియోజకవర్గాలు అభివృద్ధి కావద్దా అని అడుగుతున్నాను. మేం తప్పు చేశామా? మేం తెలంగాణ రాష్ట్రంలో లేకుండా పాకిస్థాన్‌లో ఉన్నామా?

جس کی لاٹھی اس کی بھینس۔

గత ప్రభుత్వం అదే పరిస్థితికి తీసుకొచ్చింది. కర్ర ఉన్నవాడి చేతిలోనే బర్రె అనే విధంగా ఉన్నది. గత పాలకులు ఈరోజుకు కూడా డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారు. మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వాళ్లు అనుకోలేదు లేకపోతే ఇన్ని తప్పులు జరగకపోయేవి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు రాలేదని గత పాలకులను అడుగుతున్నాను.

7.20 రా. అధ్యక్షా, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు రాలేదు. అంత పెద్ద ప్రాజెక్ట్ అది. ఇది లిఫ్ట్ స్కీం కాదు సార్, ఇది తెఫ్ట్ స్కీం. వారు దీనిని గొప్ప స్కీమని న్యూయార్క్ టైమ్స్‌లో వ్రాయించుకున్నారు. కేవలం ప్రకటనల కొరకే రూ.3,000కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ప్రకటనల గురించి రోజుకో కోటి ఖర్చు చేశారు. దానిని ఒక టూరిజం స్పాట్‌గా చేశారు. ఎక్కడెక్కడి నుండో కొంతమందిని జమ చేసి అక్కడికి తీసుకువెళ్లడం జరిగింది. వారి రాజకీయ స్వలాభం కొరకు, వారి పార్టీ ప్రయోజనాల కొరకు, వారి కుటుంబ అధికారం కొరకు T కి తిలోదకాలు ఇచ్చి పక్కకు పడేశారు. నువ్వులు పోసి పిండం పెట్టినట్లు T ను తీసివేసి B ని పెట్టారు. భారతీయ రాష్ట్ర సమితి అని పెట్టుకున్నారు. టి ని పక్కకు పడేసి ఇటు ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా నీళ్లు ఇస్తారు. మహారాష్ట్రకు పోయి అక్కడ తీసుకోమంటాడు. ఎందుకంటే వీళ్లది భారత రాష్ట్ర సమితి. వీళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకున్నది ఎక్కడ సార్? ఈరోజు దెబ్బతిన్న తరువాత మళ్లీ B నుండి Tకి రావడానికి ఆలోచిస్తున్నారు. సార్, వారు ప్రొటోకాల్ గురించి మాట్లాడుతున్నారు. Protocol is given.

పది సంవత్సరాల తరువాత ఈరోజు ఎక్కడైనా, ఎవరినైనా కలువ వచ్చని ప్రజలందరూ సంతోషపడుతున్నారు.

దీనిని ఇక్కడినుండి ఆపకుండా, మా ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా జిల్లాలో డబుల్ బెడ్‌రూం వస్తుంది. Mega Construction Company ఎవరిది సార్? He is a Billionaire. Forbes లో వచ్చింది అతని పేరు. అతను ఎక్కడినుండి సంపాదించాడు సార్ డబ్బులు. ఆంధ్రవాళ్లను వదిలిపెట్టాలనే తెలంగాణ తెచ్చుకున్నాం. కానీ, మెగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎవరిదీ సార్? మెగా కృష్ణా రెడ్డి ఎవరు సార్? ఆయన ఆంధ్రా కంట్రాక్టరే కదా. He is becoming a Forbes ఆయన సంపాదించినవన్నీ కూడా తెలంగాణ పైసలే. ఆవన్నీ కూడా కక్కాలి. అన్నీ బయటకు రావాలి. రేవంత్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలు బ్రహ్మాండంగా ప్రభుత్వం నడుస్తుంది సార్. ముఖ్యమంత్రి గారు కూడా తప్పకుండా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (దేవరకద్ర):- కాళేశ్వరం ప్రాజెక్ట్ మరియు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై నీటిపారుదల శాఖా మాత్యులు ఉదయమే ప్రెజంటేషన్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2015, జూన్11వ తేదిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు నా దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూరు వద్ద పైలాన్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆరోజు ఒక పెద్ద బహిరంగ సభ పెట్టి, ఆ మీటింగ్‌లో మాజీ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్‌ను మూడు సంవత్సరాల్లో పూర్తి చేసి పాలమూరు ప్రజలకు నీళ్లందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. దాని తరువాత 2016లో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శ్రద్ధ చూపించి హడావుడిగా ఆ ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. ఆ ప్రాజెక్ట్ విషయంలో ఏమేమి జరిగిందో ఉదయం నుండి మనందరం చర్చించుకుంటూనే ఉన్నాం. దక్షిణ తెలంగాణను మాజీ ముఖ్యమంత్రి గారు కావాలనే వివక్షకు గురి చేశారని చెప్పడానికి ఇది ప్రధాన ఉదాహరణ.

మా దగ్గర కోయల్‌సాగర్ ప్రాజెక్ట్ ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోయల్‌సాగర్‌ను 1956లో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద నిర్మించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2005-06లో జలయజ్ఞంలో భాగంగా కోయల్‌సాగర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొన్ని లిఫ్ట్ పనులు చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2014 వరకు 80శాతం పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. ఆ పనులు ఐవిఆర్ సెల్ అనే కంపెనీకి అప్పగిస్తే, వారు 80శాతం పనులు పూర్తి చేయడం జరిగింది. 2014 తరువాత ఆ ఐవిఆర్ సెల్ కంపెనీ wind up అయింది. ఆ ప్రాజెక్ట్‌పై రూ.140కోట్లు ఖర్చు చేస్తే దాదాపు 20,000 ఎకరాల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉండేది. కానీ, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వైండప్ అయినటువంటి ఐవిఆర్ సెల్ కంపెనీని పట్టించుకోలేదు. దాంతో 2014 నుండి 2023వరకు కూడా కోయల్‌సాగర్ ఆయకట్టుకు అదనంగా నీళ్లు ఇవ్వలేకపోయారు.

అదేవిధంగా మాదగ్గర సరళసాగర్ ప్రాజెక్ట్ ఉంది. ఈ సరళసాగర్ ప్రాజెక్ట్ ఒక scientific methodతో నిర్మించినటువంటిది. siphon system అంటారు దానిని. ఆ ప్రాజెక్ట్‌కు వాటర్ స్లో ఎక్కువైనప్పుడు ఆటోమేటిక్‌గా గేట్స్ ఓపెన్ అయ్యేటువంటి ప్రాజెక్ట్ అది. అలాంటిది మా దగ్గర ఉన్నటువంటి సరళసాగర్ ప్రాజెక్ట్.

ఆ ప్రాజెక్ట్‌ను సరిగ్గా నిర్వహించడం లేదని, నిర్వహణ లోపం వల్ల ప్రాజెక్ట్ కట్టలు కొట్టుకుపోయే ప్రమాదముందని ఆ ప్రాజెక్ట్ కొట్టుకుపోకముందు చాలాసార్లు వార్తా పత్రికల్లో కూడా వ్రాయడం జరిగింది. అలా చాలాసార్లు వార్తా పత్రికల్లో వచ్చినప్పటికీ కూడా గత ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్‌పై నిర్లక్ష్యం వహించడం జరిగింది. ఒకవేళ ఆ ప్రాజెక్ట్ కొట్టుకుపోతే అక్కడ ఉన్నటువంటి ఇసుక అంతా కూడా దోపిడీ చేయవచ్చనే ఆలోచనతో, అక్కడ స్థానికంగా ఉన్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి గారు గానీ, మాజీ శాసనసభ్యులు వెంకటేశ్వర రెడ్డి గారు గానీ కలసి ఒక ప్రణాళికతో ఆ ప్రాజెక్ట్‌ను పట్టించుకోలేదు. దాంతో ఆ కొట్టుకుపోయిన కట్టల గురించి

చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ కట్ట కట్టించడం జరిగింది.

అదేవిధంగా మా దగ్గర శంకర సముద్రం అని చిన్న రిజర్వాయర్ ఉంది. అది కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2014లో పూర్తి కావడం జరిగింది. శంకర సముద్రం రిజర్వాయర్ దగ్గర కానాయపల్లి అని చిన్న గ్రామం ఉంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఆ కానాయిపల్లి గ్రామ ప్రజలకు రూ.90కోట్లు చెల్లిస్తే, ఆ గ్రామం ఖాళీ చేసినాక ఆ స్థలంలో శంకర సముద్రం రిజర్వాయర్ వద్ద కుడి కాలువ నిర్మిసే, ఆ కాలువ గుండా నీరు వదలడం వల్ల కింద ఉన్నటువంటి 11 గ్రామాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంది. కానీ, ఈ పనిని కూడా గత పాలకులు పట్టించుకోలేదు.

ఇలా ప్రతి విషయంలో గత పాలకులు మా ప్రాంతాన్ని నిర్లక్ష్యానికి గురి చేయడం జరిగింది. కానీ, పాలమూరుకు నీళ్లు అందించామని వారు గొప్పలు చెప్పుకుంటున్నారు. పాలమూరులో పారుతున్న ప్రతి ఎకరా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన జూరాల గానీ, కోయిల్‌సాగర్ గానీ, సరళాసాగర్ గానీ, బీమా ఫేజ్–1, ఫేజ్–2 లాంటి ప్రాజెక్టుల ద్వారానే మాకు నీళ్లు వస్తున్నాయి తప్ప, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఒక్క ఎకరాకు కూడా అదనంగా నీళ్లు ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. రూ.140కోట్లు వెచ్చిస్తే కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్ కింద అదనంగా 20,000 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించే అవకాశం ఉంటుంది. కాబట్టి, ప్రస్తుత ప్రభుత్వం వెంటనే రూ.140కోట్లు విడుదల చేసి అదనంగా 20,000 ఎకరాలకు నీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ మందుల సామేల్ (తుంగతుర్తి):– అధ్యక్షా, నేను స్వయానా రైతును. నాకు స్వంతంగా ఐదెకరాలు ఉంది. నేను ఇరవై ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని కారుకు 150 పుట్ల వడ్లు పండిస్తున్నాను. ఈరోజు కూడా 30ఎకరాలకు నాటు పెట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టులపై గానీ, నదులపై ఉన్న నీళ్ల మీద నాకు పూర్తిస్థాయిలో అవగాహన ఉంది. ఒక రైతుకు నీళ్లు ఏవిధంగా అవసరం పడుతుందో నాకు తెలుసు.

మొన్న జరిగిన ఎన్నికల్లో వారు మొత్తం ఏటిగడ్డలే చూశారు. కానీ, నేను మాత్రం ఇసుక కింద ఉన్నటువంటి నీళ్లను చూడడం జరిగింది. వాళ్లేమో ఇసుకను చూశారు, నేను ఇసుక కింద ఉన్నటువంటి నీటిని చూడడం జరిగింది. అందుకనే ఇసుక ఎవడైనా తీసుకుపోతే బొందపెడుతా అని నేను ఎన్నికల సందర్భంలో చెప్పడం జరిగింది. కెసిఆర్ మరియు హరీష్‌రావు ఇద్దరు కలసి కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఆధారపడిన రైతు గుండె మీద గునపం దించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఆధారపడిన రైతు గుండె మీద వారు గడ్డపార దించారు. మొత్తం దోపిడీ చేసి, సర్వ నాశనం చేశారు. వారిద్దరు తెల్లందాక ఆలోచిస్తారు. ఎక్కడ లాభం వస్తుందో హరీష్ చెప్పురా అని కెసిఆర్ అంటారు. అరే, గిట్ల వస్తుంది మామ అని ఆయన అంటారు. ఈ విధంగా ప్లాన్ చేసుకొని, ప్లాన్ చేసుకొని సర్వ నాశనం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఖతం చేశారు. ప్రజలను కూడా ఆగం చేశారు.

7.30 రా. ఈ విధంగా కాళేశ్వరాన్ని ఖతం చేశారు, ప్రజలను ఆగం చేశారు. నేను గౌరవ స్పీకర్‌గారికి ఒకమాట చెపుతున్నాను.

(ఏంటి సార్ ఇది.. అంటూ బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

జరాగు. నేను పుట్టుకతోని వున్న అక్కడ, అప్పుడు మీరెవ్వరూ లేరు. నేను మొదటినుంచీ ఉన్నాను. నాకు తెలుసు ఆ విషయాలు. పద్మశాలి సోదరులు ఊరవతల రంగులొత్తడానికి తొట్టిలు పెట్టుకున్నారు. తొట్టిపెట్టుకుంటే ఊరవతలున్న నక్కల గుంపులోనుంచి ఒక నక్క వచ్చి ఆ తొట్టిలోకి దూకింది. ఆ తొట్టిలో ఈ తొట్టిలో దూకేసరికి దాని రంగు మారింది. రంగుమారి మళ్ళీ ఆ నక్కల గుంపులోకి పోయింది. నక్కల్లోకిపోయి నేను రాజునిరా అన్నది. అనేసరికి నువ్వెట్ల రాజువైతావని ఆ నక్కలు ఆలోచించాయి. ఈ నక్కలు రేగ్గాయలు తింటాయి. అవి సాయంత్రం అయ్యే సరికి ఊర్లకి వస్తాయి. అట్లా రాకపోతే మాత్రం ఇది దొర. ఇది రాజు. కానీ

ఇది మనలాగ రంగుపోయిందనుకో ఇది మనది అనుకుందాం అనుకున్నాయి నక్కలు. కనుక ప్రజారాజ్యంలో, ప్రజాస్వామ్యంలో ఎవ్వరూ రాజు కాదు. ఇది ప్రజాస్వామ్యం. రాజులమనుకుని విర్రవీగి ప్రజాధనాన్ని కొల్లగొట్టి ప్రజలను బానిసలను చేస్తే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. ఆ తిరుగుబాటు ఇప్పుడు అయింది. అందుకనే ఇప్పుడు కూడా మీరు ముందుకు చూసుకుని మురుస్తున్నారు. కానీ వెనకాల జనం చూస్తున్నారు. మీరు ముందుకు చూసుకుని మురుస్తున్నారు.

అధ్యక్షా, మా నియోజకవర్గానికి సంబంధించి బుర్రాయి కాలువ. దానిమీద ప్రాజెక్టు కట్టడానికి రూ.270 కోట్లు కేటాయించారు. ఎక్కడపోయాయో పైసలు తెలవదు. 98 కిలోమీటర్లలో 60 కిలోమీటర్లు పూర్తయింది, ఇంకొక 20,30 కిలోమీటర్ల పని చేస్తే అది పూర్తవుతుంది. కనుక ఇరిగేషన్ మంత్రిగారిని ఆ పనులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శాలిగౌరారంలో 10 కోట్లు రూపాయలు కేటాయిస్తే 20,000 ఎకరాలు నీరు పారే పరిస్థితి ఉంది. అది ఆసీఫ్‌నగర్ కాలువ. నైజాం కాలంలో కట్టిన కాలువ నుంచి ఆ పాయ కాలువ వుంది. దాన్ని కూడా పూర్తి చేయడానికి మాకు సహకరించాలని మనవి చేస్తున్నాను.

చెక్‌డ్యాంలు – మా నల్గొండ జిల్లాకు చెక్‌డ్యాంలు మంజూరు చేశారు. ఈ చెక్‌డ్యాంల కాంట్రాక్టరు ఎవరంటే సిపిఐ కాంట్రాక్టరు సుధాకర్‌రావు గారు. వాళ్ళ చుట్టం ఆయన. మొత్తం యాదగిరిగుట్ట కాంట్రాక్టర్లు వాళ్ళే. దాని చుట్టూ ఉన్న రోడ్లన్నీ వాళ్ళవే. చెక్ డ్యాంలు వాళ్లవే. సర్వం వాళ్ళవే. వాళ్ళు చెక్‌డ్యాంలు కడితే మొత్తం కొట్టుకుపోయాయి. నాగార్‌లో కూడా చెక్‌డ్యాం కొట్టుకుపోయింది. దానిమీద పూర్తి స్థాయిలో ఎంక్వయిరీ చేయాలి. వాళ్ళ జేజమ్మ ఉన్నా కూడా ఎవ్వరినీ వదలొద్దని నేను మనవిచేస్తున్నాను.

ఈరోజు మా ప్రాంతంలో ఉన్న చెక్‌డ్యాం కోసం తిప్పలు పడుతున్నాను. ఎట్లరా దేవుడా అని. ఈరోజు మా సిఇ గారిని, వాళ్ళని, వీళ్లని బ్రతిమిలాడుతున్నాను. ఈ ఎండాకాలం పోతే మళ్ళీ సీజన్ వస్తుంది, ఆ పనులు కావని.. ఇప్పటికే మూడుసార్లు మునిగిపోయింది. మూడు చెక్‌డ్యాంలు కొట్టుకుపోయాయి. ఈవిధమైన పరిస్థితి ఉంది.

ఇసుక మూటలు మోసారు. మొత్తం మా ఏరియా అంతా లూటు చేశారు. ఈ పైసలన్నీ ఏడకి పోయాయంటే, అవి ఎక్కడకు చేరాలో అక్కడకు చేరాయి. జగదీశ్ రెడ్డి గారు మంత్రిగా వున్నప్పుడు నేను వారిని అడిగాను. అయ్యా ఏట్లో ఇసుకంతా పోతావుంది. దోశెడు ఇసుక పోతే రెండు దోశళ్ళ నీళ్ళు క్రిందకి పోతాయి ఎట్లా అంటే, ప్రగతి భవన్ నుంచి కలెక్టర్లకు ఫోన్లు వస్తున్నాయి నేనేం చేయాలి అని ఆ మంత్రిగారు అన్నారు. అందరూ అందులో పాత్రధారులే. అందుకనే ఇసుకను మింగారు, భూములను మింగారు, రోడ్లను మింగారు, ప్రాజెక్టులను మింగారు., ఈ తెలంగాణను మింగడానికి ప్రయత్నం చేస్తే నవంబరు 30 తారీఖునాడు బ్యాలెట్ పేపర్ల మీద గుద్దుడు గుద్దితే డిశంబరు 3వ తారీఖునాడు ఖతం అయిపోయింది. మా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాస్వామ్యం నిలబడింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఈ రాష్ట్రం నడుస్తుందని కూడా నేను మనవి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ పట్లోళ్ల సంజీవ రెడ్డి (నారాయణ్‌ఖేడ్):– ధన్యవాదాలు అధ్యక్షా. మెదక్ జిల్లా గురించి చాలా మంది చెప్పడం జరిగింది. ముఖ్యంగా మా మాజీ మంత్రివర్యులు గౌరవనీయ హరీష్‌రావుగారు అప్పుడు మా జిల్లా మంత్రిగా ఉన్నారు. మా నియోజకవర్గంలో బైలెక్షన్ వచ్చినప్పటి నుంచీ మాజీమంత్రిగారు ఎన్నో వాగ్దానాలు చేయడం జరిగింది. నీళ్ళు మొత్తం మెదక్ జిల్లాకే తీసుకుపోయినట్లు మాట్లాడారని చాలా మంది సోదరులు చెప్పారు. మాకు బాగా గుర్తుంది అధ్యక్షా. సింగూరు ఎప్పుడైనా ఎండిపోయిందంటే కేవలం రెండేసార్లు మంజీరా నది ఎండిపోయింది. దాంట్లో గత పాలకుల తప్పిదం వల్ల ఒకసారి జి.ఓ లేకుండా మొత్తం 18 టిఎంసిల నీటిని మిడ్‌మానేరుకు తీసుకువెళ్ళి సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్ల ప్రాంతాలకే ఇవ్వడం జరిగిందని చెపుతున్నారు. కొంతమంది సోదరులు పొరపాటున మొత్తం మీ మెదక్ జిల్లాకే

తీసుకుపోయారని చెప్పడం జరిగింది. కానీ మా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలోని అంధోల్, జహీరాబాద్ అన్ని నియోజకవర్గాలకు కూడా అప్పుడు నష్టం కలిగించడం జరిగింది. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టు తప్పిదాల గురించి మాట్లాడకుండా కేవలం నా నియోజకవర్గానికే పరిమితమవుతున్నాను.

2015వ సంవత్సరంలో చెప్పిన వాగ్దానం ప్రకారం మొత్తం గోదావరి నీళ్ళని తీసుకొచ్చి మీ పాదాలు తడుపుతామని చెప్పారు. మొన్న ఎలక్షన్ల ముందు రెండు సంవత్సరాల క్రితం కేసిఆర్ గారు వచ్చి పునాది వేయడం జరిగింది. దాని తరువాత సంవత్సరంన్నరకి గౌరవ మాజీమంత్రిగారు మళ్ళీ వచ్చి దానికి పూజ చేయడం జరిగింది. అయితే ముఖ్యంగా ఈ కాళేశ్వరం గురించి ఎక్కువ చెప్పదలచుకోలేదు. ఎందుకంటే నా నియోజకవర్గంలో ఈ బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టుని కాళేశ్వరంలో భాగంగా ప్యాకేజి నెం.17 ద్వారా సింగూరుకు తీసుకురావడం జరిగింది. చివరి ఆయకట్టు మాది. నారాయణ్ ఖేడ్ నియోజకవర్గానికి లక్షఎకరాలకు నీళ్ళిస్తామని చెప్పి రూ.1600 కోట్లు మంజూరుచేస్తామని చెప్పడం జరిగింది. కాకపోతే ఈ మేడిగడ్డ క్రుంగిపోయి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారింది, మరి మిగిలిన ఆయకట్టలు, ప్రాజెక్టులు సర్వైవ్ అవుతాయా? వయబులిటీ ఉందా లేదా అని అడుగుతున్నాను.

ఏ నిధులు చూసినా కూడా అన్ని నిధులను సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్లలకు తీసుకుపోయారు. మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గం ఏదైతే ఉందో చాలా వెనుకబడ్డ ప్రాంతం. ఈరోజు కూడా I stand by my words. తెలంగాణ రాకముందు గత పాలకుల హయాంలోనే మా ప్రాంతం అభివృద్ధి చెందింది. ఈ తెలంగాణ వచ్చిన పది సంవత్సరాలలో చాలా వెనుకబడేశారు. అన్నీ నిధులను వాళ్ళే తీసుకుని పోయారు. మాకు మొండిచేయి మిగిల్చారు. అధ్యక్షా, ఎన్నోసార్లు నేను పత్రికా ముఖంగా ఛాలెంజ్ కూడా చెయ్యడం జరిగింది. బైఎలక్షన్ నుంచి ఇప్పటివరకు ఎన్ని నిధులను నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గానికికేటాయించారు. మీ గజ్వేల్, సిరిసిల్ల, సిద్ధిపేట నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో శ్వేతపత్రం రిలీజ్ చేయాలని ఎన్నోసార్లు డిమాండ్ చేయడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మా ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు..

(హరీష్‌రావు మైకు లేకుండా.. స్పీకర్‌సార్ ఏంటి ఇది అన్నారు)

సార్, మీరు పెద్దలు, మాజీ మంత్రివర్యులు (హరీష్‌రావుని ఉద్దేశించి), నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

(సార్, 20 మందికి అవకాశం ఇస్తారా మాట్లాడటానికి.. బిఆర్ఎస్ సభ్యుల కామెంట్లు)

మెదక్ జిల్లా ప్రస్తావన వచ్చింది కాబట్టి నాకు అవకాశం ఇచ్చారు, నేను మాట్లాడుతున్నాను. గతంలో జరిగిన అన్యాయాన్ని అరికట్టి కనీసం ఈ ప్రభుత్వంలోనైనా మా వెనుకబడ్డ ప్రాంతానికి న్యాయం చేకూరే విధంగా పాలకులు చూడాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:– స్పీకర్ సార్, ఒక చిన్న క్లారిఫికేషన్. ఒక్కఅరనిమిషమే తీసుకుంటాను. గౌరవనీయులు మా శాసన సభ్యులు మాట్లాడిందేంటంటే సింగూరు నీళ్ళు సిద్ధిపేటకు పోయాయని అన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ సిద్ధిపేట మీద కామెంట్లు చేయడం ఒక ఫ్యాషన్ అయిపోయింది. సిద్ధిపేట ప్రజలను విమర్శించడమో, నియోజకవర్గాన్ని విమర్శించడమో.. అంటే అక్కడ ప్రజలు లేరు, రైతులు లేరు. అయితే అక్కడ కాంగ్రెస్ పార్టీ దుకాణం బంద్ చేసుకుంటే చేసుకోండి నాకు అభ్యంతరం లేదు. అయితే మా మిత్రులు సింగూరు నీళ్ళు సిద్ధిపేటకు పోయినాయి అన్నారు. అట్లా పోవు అధ్యక్షా. సింగూరు నీళ్ళు నిజాంసాగర్‌కు పోతాయి. అప్పుడు నిజామాబాద్ జిల్లాలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంటే చివరి రెండు తడులకు నీళ్ళు కావాలని అప్పుడు స్పీకరుగా మీ స్థానంలో ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేకంగా రిక్వస్టు చేస్తే బోధన్‌తో పాటూ అక్కడ వుండే రెండు మూడు నియోజకవర్గాలకు నీళ్ళు ఇవ్వడం కోసం సింగూరు నుంచి కొన్ని నీళ్ళు వదిలి నిజామాబాద్ జిల్లా పంటలను కాపాడటం జరిగింది. సింగూరు నుంచి

నిజాంసాగర్‌కు నీళ్లు పోతాయి తప్ప సిద్ధిపేటకు పోవు. I would like to clarify my friend.

శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్(రామగుండం):- అధ్యక్షా, పొద్దున్నించీ అవకాశం వస్తదేమో అని చూస్తున్నాను. చాలా మంది సీనియర్ శాసనసభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా గౌరవ నీయులు మా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యే విధంగా ఇది జలయజ్ఞం కాదు ధనయజ్ఞమని ప్రజలకు తెలిసేటువంటి ఒక సమాచారం ఇచ్చారు. వారికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అధ్యక్షా అన్నీ ప్రాజెక్టుల గురించి చెప్పారు. ఒక్క విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. సమైక్య ఆంధ్ర ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఆరోజు మొట్టమొదలు చేపట్టిన ప్రాజెక్టు మా దగ్గర ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్టు. నేను ఎక్కువ సమయం తీసుకోను. క్లుప్తంగా చెపుతాను అధ్యక్షా.

7.40 రా. మేడిగడ్డ ప్రాజెక్టు కానివ్వండి, ఇంకోటి కానివ్వండి, ఎక్కడికి నీళ్లు పోవాలన్నా ఎల్లంపల్లి నుండి పోవాలి. ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టే ముందు ఆ రోజుల్లో రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పిన ప్రతిపాదన, మా గౌరవ నేత, దివంగత వెంకటస్వామి గారు , శ్రీధర్ బాబు గారు, మిగతా నేతలందరూ చెప్పిన వెంటనే ప్రజలు చాలా తక్కువ ధరకు భూములిచ్చారు. నిజం చెప్పాలంటే త్యాగం చేశారు అధ్యక్షా. యావత్తు తెలంగాణకు, హైదరాబాద్‌కు మంచినీళ్లు తాగడానికి ఇవ్వాలి, యావత్ తెలంగాణకు సాగు చేయడానికి నీళ్లివ్వాలి అనే ఒక మంచి ఆలోచనతో త్యాగం చేశారు. మాకు కూడా మిగులు భూములకి నీళ్లు వస్తాయనే ఆలోచనతో అందరూ సహకరించారు. దురదృష్టం, ప్రాజెక్టు పూర్తయ్యేలోపు ఉద్యమం మొదలైంది, రాష్ట్రం వచ్చింది. రాష్ట్రం వచ్చినంక మా ప్రాంతంలో ప్రతి ఒక్కరు కూడా ఇంక మనకు డోకా లేదు, తెలంగాణ కూడా వచ్చేసింది, మన నీళ్లు మనకొస్తాయి, ఇంకా ప్రాజెక్టులొస్తాయి, మరి అందరం కూడా రెండు పంటలు కళ్లు మూసుకుని చేసుకోవచ్చు, ప్రతి పంటకి మంచి ధర వస్తుంది, ఏ ఇబ్బందులు ఉండవని అని చెప్పి, సంతోషపడ్డారు.

కాని ప్రభుత్వం రాగానే ఎవరూ పట్టించుకోలేదు అధ్యక్షా. అక్కడ ప్రాజెక్టు కట్టేటప్పుడు ఆ ప్రాంతంలో ఉండేటటువంటి మండలాలు, అప్పుడు ఒకటే మండలం ఉండేది. మా ప్రాంతం కార్పొరేషన్ పరిధిలో ఎక్కువ ఉంటుంది, మండల పరిధిలో తక్కువ ఉంటుంది. దాదాపు 35 వేల ఎకరాల ఆయకట్టు ఉంటుంది. పోయిన భూమి కాకుండా, మిగిలింది అది. అందులో కొంత భాగం మంథని నియోజక వర్గంలోకి వస్తుంది.అంటే మా పాలకుర్తిలో కొన్ని గ్రామాలుంటాయి. ఆ రోజుల్లో మేము అనేక పోరాటాలు చేశాము. రేవంతన్నగారు పాదయాత్రకొచ్చారు. మా ఉత్తమన్నగారొచ్చారు. భట్టిగారు రెండు సార్లు వచ్చారు. శ్రీధర్‌బాబు గారు, జీవన్‌రెడ్డి గారు మేమంతా రైతులతో కలిసి పాదయాత్రలు, ధర్నాలు చేశాము. అనేకసార్లు అరెస్టయినాము. మాజీ నీటిపారుదల శాఖామాత్యులు పెద్దలు హరీష్ అన్న గారిని కలవడానికి చాలా కష్టపడ్డాము. ముఖ్యమంత్రిగారు ఎలాగూ కలవరు. అనేకసార్లు కలవడానికి ప్రయత్నం చేస్తే, ప్రభాకర్‌రెడ్డి గారని కలెక్టరుండేవారు. వారి ద్వారా కలిసి, రిప్రజంటేషన్ కూడా ఇచ్చాము. ఇచ్చిన తరువాత ఆ ప్రాంతానికి ముఖ్యమంత్రిగారొచ్చి లిఫ్ట్ కడతామని ఒక ప్రకటన చేశారు. పెద్ద సంబరాలు చేసుకున్నాము, ఇంక అయిపోతుందని. ఎనిమిది, పది సంవత్సరాలు అయింది కాని, ఇప్పటివరకు దాని పనులు నత్త నడక నడుస్తున్నాయి. మొన్న మొన్న మన ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీధర్‌బాబుగారు, మేమందరం కలిసి జిల్లాలో సమీక్షా కార్యక్రమాన్ని పెడితే, అక్కడ ఈఎన్‌సి వెంకటేశ్వర్లు అని ఉండేవారు. ఆయన్ని ఇటీవల తొలగించారు. ఆయన అంటాడు, రెడీగా ఉంది సార్, ఒక ఐదు లక్షలుంటే అయిపోతుందంటాడు. అంటే ఎంత నిర్లక్ష్యం సార్, ఎంత చులకన సార్. ఎంత అవమానం సార్. మేము ఏం పాపం చేశాం సార్? యావత్ తెలంగాణకు నీళ్లు రావాలి, ఈ రాష్ట్రానికి, హైదరాబాద్‌కి తాగడానికి నీళ్లిస్తున్నాము, రాష్ట్రం మొత్తానికి సంబంధించి అన్ని పంప్ హౌస్‌లు మా దగ్గరుంటాయి. మాకున్న మిగులు భూములకు నీళ్లు కావాలని అడిగితే,

అధికారుల నిర్లక్ష్యం సార్. మొన్న చెబుతున్నారు అధికారులు, నాలుగు ప్రాజెక్టులు అయిపోయినాయి, రెండు లిఫ్టులు. ఎల్లంపల్లి లిఫ్ట్, పాలకుర్తి లిఫ్ట్, రామగుండం–లింగాపురం లిఫ్ట్. అవి పేరుకి పేపర్ మీద మాత్రమే ఉన్నాయి.

ఇందాక ప్రకాష్ అన్నతో చెబుతున్నా మరి అధికారులు హరీష్ అన్న గారికి రాంగ్ రిపోర్ట్ ఇచ్చారేమో, పట్టించుకోలేదని. ఎంత అన్యాయమంటే నా ప్రాంతం చుట్టూరా నీళ్లుంటాయి, ఎటుచూసినా గోదారే. తలాపున గోదారి. నిండా నీళ్లు. ఊరు చుట్టూ బ్యాక్ వాటరొచ్చి ఉంటుంది. ఈ మధ్య తాగడానికి కూడా నీళ్లు రావడం లేదు అధ్యక్షా. నిజం చెప్పాలంటే, ఇంటెలిజెన్స్ ద్వారా మీరు తెలుసుకోవచ్చు. రోజూ అందులో దుమికి చావడానికి పనికొస్తా ఉన్నాయి. ముదికి నీళ్లు, ఎస్టీపీలు లేవు. రైతులకు సాగునీరు రాదు. తాగు నీరు రాదు. వ్యవసాయం చేసుకోలేక, నీళ్లు లేక, బోర్లు పనిచేయక నానా ఇబ్బందులు పడుతున్నారు. రకరకాల ఇబ్బందులు. ఇన్ని రకాల ఇబ్బందులు పడ్డాం అధ్యక్షా. మా దగ్గర సదాశివుడు అనే ఒక కవి ఉంటాడు. ఎక్కడ మీటింగ్ జరిగినా వారి గురించి చెబుతారు. తలాపున పారుతుంది గోదారి, మా ఊరు ఎడారి అని పాట రాసిండు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు చెప్పారు మొత్తం ప్రాంతాన్ని మేము సస్య శ్యామలం చేస్తాం, ఎవరూ భయపడొద్దని ప్రతి సారీ చెప్పేవారు. అధ్యక్షా, అక్కడున్న కవులను వాడుకుంటారు, ఆ కవిగారిది కూడా మా ఊరే. ఎల్లంపల్లే. మరి ఆయన్ని అవమానించినట్టా, వాడుకున్నట్టా నాకు అర్థం కాదు. దీని గురించి మా ప్రాంతం వాళ్లంతా బాధపడుతున్నారు. ఎందుకంటే ఈ రాష్ట్రంలో జరిగింది ధన యజ్ఞం. వివరంగా చెప్పాలంటే మా వాళ్లు టి.వి.లు పెట్టి చూపిస్తారు. ఈ రోజు రాష్ట్రమంతా చూశారు. రేపు ఏ ప్రమాదం జరగబోతుందో కూడా చూశారు. మా మంత్రిగారిని కోరుతున్నా. మా శ్రీధరన్నగారికి పూర్తి అవగాహన ఉంది. వారి నియోజకవర్గంలో కూడా ఇదే ప్రాబ్లం. అలాగే ఎస్సారెస్పి బావులుంటాయి అధ్యక్షా. కెనాల్స్ అక్కడ కూడా మాది టెయిల్ ఎండ్ ప్రాంతం. నీళ్లు రావు లోపలంతా బురద. చెట్లు పెరిగిపోయినయి. కట్టలు తెగిపోయినయి. వాటికి కూడా సిల్ట్ తీయాల్సిన అవసరం ఉంది. కాని పట్టించుకోలేదు. మెయిన్‌టెనెన్స్ లేక, ఉన్నటువంటి ప్రాంతాలన్నీ నష్టపోతున్నాయి. కాబట్టి మంత్రిగారికి అప్పీల్ చేస్తున్నాను. ఈఎన్‌సీగారు ఐదు లక్షలన్నాడు కాని, ఆరు కోట్ల రూపాయలు అవుతుందని ఆ కాంట్రాక్టర్ చెబుతున్నాడు. ఒక 12,500 ఎకరాలకు ఫస్ట్ లిఫ్ట్ పూర్తవుతుంది. రెండవది పాలకుర్తి. ఇప్పటివరకు డీపీఆర్ కాలేదు. అదేమాదిరిగా లింగాపురం–రామగుండం కంప్లీట్ కాలేదు. దానిపై ప్రత్యేక చొరవ చూపించి, మా ప్రాంతానికి, యావత్ తెలంగాణకు నీళ్లిచ్చేటటువంటి రామగుండానికి అంతర్గాం,పాలకుర్తి రైతులకు నీళ్లివ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, మరి సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ ఆది శ్రీనివాస్ (వేములవాడ):– అధ్యక్షా, ఈరోజు శ్వేతపత్రం, కాళేశ్వరం పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మిడ్ మానేర్ మా హయంలో పూర్తయిందనే మాట అటువైపు నుండి అనడం జరిగింది. మిడ్ మానేర్ మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో. పూర్తి అయ్యే దశలో వాళ్లు అధికారంలోకి వచ్చారు. సరే అక్కడనుండి మిడ్ మానేర్ డ్యాం పూర్తి కావడం వల్లనే మీరు రంగనాయక్ సాగర్ 10 వ ప్యాకేజి, మల్లన్నసాగర్ 10వ ప్యాకేజికి నీళ్లు తీసుకుపోయారనే విషయాన్ని చెప్పడం కోసం నేను ప్రయత్నం చేస్తున్నాను. మిడ్ మానేర్ డ్యాంలో ముంపునకు గురైనటువంటి నిర్వాసితులకు ఆశలపల్లకిలో, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఐదు లక్షల రూపాయల డబ్బుని ఇస్తామని మా వేములవాడ రాజన్న సాక్షిగా చెబుతూ, నా లగ్గం ఇక్కడే అయిందని ఆనాటి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చి, ఆ హామీని అమలు చేయనటువంటి ఘనత ఆ ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ముంపు గ్రామాలకు పరిశ్రమలు తీసుకువస్తామని చెప్పి, తీసుకురాలేదనే మాట ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఆనాడు మా పీసీసీ అధ్యక్షుడు, ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి మా

రేవంత్‌రెడ్డి గారు పాదయాత్రలో ముంపుకి గురైనటువంటి గ్రామాలలో నిద్రచేసి, వారిలో ఒకధైర్యాన్ని కలిగించారు. అలాగే మొన్న కూడా చెప్పారు వారికి ఇందిరమ్మ ఇళ్ల క్రింద ఇళ్లను ఇవ్వవలసిన బాధ్యత మన పైన ఉంది అనే మాట కూడా చెప్పారు. పరిశ్రమలను కూడా తీసుకురావాలని మేము వారిని కోరడం జరిగింది. ఈరోజు వరద కాలువలను కట్టింది కాంగ్రెస్ పార్టీ హయాంలో. వరద కాలువలో నీళ్లుంటే జీవనదిలా మేము మార్చామని అంటున్నారు. ఆ వరద కాలువ కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందనే అంశాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు పదవ ప్యాకేజీ పూర్తయింది. పదకొండవ ప్యాకేజీ కూడా పూర్తి అయింది. కాని మా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అప్పర్ మానేర్ 9వ ప్యాకేజీ మాత్రం పూర్తి కాలేదు. చాలామంది మా జిల్లాకు నిధులు బాగా వచ్చాయని అంటున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రం ఎందుకు అయింది అంటే ప్రజలందరూ పోరాటం చేసి, జిల్లా కేంద్రం తెచ్చుకున్నారు. జిల్లాకు రావలసినటువంటి ఆఫీసులు వచ్చినయి, జిల్లాకు రావలసినటువంటి కాలేజీలు వస్తున్నాయి తప్ప అదనంగా డబ్బులు రాలేదనే మాట కూడా చెబుతూ అప్పర్ మానేరుకు సంబంధించి కాలువలను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి గారు వచ్చి, క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను గుర్తుచేస్తున్నా. మలక్‌పేట రిజర్వాయర్ కట్టారుగాని, కాలువలు కట్టలేదు.

మరొక అంశం కలికోట సూరమ్మ ప్రాజెక్టు, ఎల్లంపల్లి, ఈ ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అతి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే కార్యక్రమంలో భాగంగా అమలుచేస్తామన్నారు కాబట్టి, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుని చేర్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషన్ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రూ.10 కోట్లతో సూరమ్మ ప్రాజెక్టుని పూర్తిచేయడంతో పాటు 2018లో కుడి, ఎడమ కాలువలకు, కత్లాపూర్, మేడిపల్లి మండలాల్లో ఎన్నికలకు ముందు 43,100 ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పారు అధ్యక్షా. ఇసుక కుప్పలు పోశారు కాని, ఎన్నికలు ముగిసిన తరువాత ఆ ప్యాకేజీని పట్టించుకోలేదు. అక్కడికి కూడా ముఖ్యమంత్రిగారిని తీసుకువెళ్లాం, వారు కూడా చూశారు. ఇటీవలి సమీక్షలో నీటన్నిటిని పూర్తిచేయాలని వారు ఆదేశించారు కాబట్టి ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను.

7.50 రా. గత అసెంబ్లీలో బలగం సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణపైన చర్చ జరిగింది. మా జిల్లాలో కేటీఆర్‌గారిని యువరాజుగా మేము పిలుస్తాము. వారింట్లో కూర్చొని బలగం సినిమా చూస్తున్నప్పుడు ఒకపాటలో వచ్చని పాలాల మధ్య సన్నివేశం వస్తే అది ఎక్కడ షూటింగ్ తీశారంటే.. కోనారావుపేట వేములవాడ నియోజకవర్గంలో తీశారు, దాని చూస్తే గోదావరి జిల్లాను తలపిస్తుందని చెప్పారు. కోనారావుపేటకు గోదావరి జలాలు రాలేదు, ఆ సినిమా చిత్రీకరణ ఎక్కడ తీశారో తెలియదు కానీ, ఆ విధంగా అసెంబ్లీ సాక్షిగా అవాస్తవాలు చెప్పారు. మా దగ్గర వేములవాడను కోనసీమ అన్నారు. మేడిపల్లి, బీమారం, కోనారావుపేట అన్ని ప్రాంతాలలో ఆ విధంగా కాలేదని మాటను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో ఇంతకు ముందు చేసిన వారికి కొన్ని డబ్బులు రావాల్సి ఉన్నది వాటిని వెంటనే విడుదల చేసి ఆ పనులు పూర్తి చేసినట్లయితే, 43,100ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్రాజెక్టు కాబట్టి మా నియోజకవర్గం మొత్తంలో 90వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది కాబట్టి మొదటి ప్రాధాన్యతగా తీసుకున్నందున ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ గండ్ర సత్యనారాయణ రావు (భూపాల్‌పల్లి):- అధ్యక్షా, సముద్రం తలాపు పెట్టుకొని చావ దుప్పకీడ్చినట్లు కాళేశ్వరం నీళ్లు మా నియోజకవర్గానికి, మా జిల్లాకు ఒక ఎకరానికి ఒక ఇంటికి కూడా రాలేదు. సరే అది క్రింద పడింది. మొన్న జులైలో అధిక వర్షాలతో 124చెరువులు తెగాయి. అయిదు నెలలు గత ప్రభుత్వంలో అవకాశం ఉన్నా ఆరుగురు మనుషులు చనిపోయినా, 1100మూగజీవులు చనిపోయినా, 2వేల ఇండ్లల్లో నీళ్లు వచ్చి అన్నమో రామచంద్రా అని రైతులు బయటకు వచ్చి ఙువ్వ పెట్టలేని పరిస్థితి ఉన్నా మోరంచపల్లి గ్రామం మునిగినా, పక్కనున్న రైతులు కాపాడిన

తర్వాత దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా హెలికాప్టర్‌లో వచ్చి కనీసం ఒక మంచి నీళ్ల ప్యాకెట్ ఇచ్చిన పరిస్థితి లేదు. చనిపోయిన వ్యక్తులను, నీటమునిగిన ఇండ్లను కూడా ఆదుకోలేదు. గత డిసెంబర్, 7వ తారీఖునాడు మేము ప్రమాణం స్వీకారం చేసిన రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి రెప్రజెంటేషన్ ఇచ్చి 124చెరువులకు సంబంధించి ఎస్టిమేట్లు తెప్పించి కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. వర్షాకాలం పంట, వేసంగి పంట పోయింది. ఇందిరాసాగర్ ప్రాజెక్టుకానీ, మోరంచపల్లె లిఫ్ట్ ఇరిగేషన్ కానీ ఇంకా మిగిలిపోయిన చెరువులకు మంజూరు ఇస్తే రెండు పంటలు పోయి రైతులు ఇబ్బందిపడుతున్నారు. మా ఇరిగేషన్ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అప్పుడు వరదల్లో కొట్టుకొనిపోయిన వారికి మా జిల్లా మంత్రి శ్రీధర్‌బాబుగారితో అక్కడి గ్రామస్తులకు బస్తా బియ్యం, బట్టలు అందించాము. కనుక తెగిన చెరువులను దయతో మంజూరు చేయించి రైతులను ఆదుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నీట మునిగిన ఇండ్లకు అందరితోకాకుండా స్పెషల్ ప్యాకేజీని ఏర్పాటు చేయాలి. ఆ గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించినందున వారికి ప్రభుత్వం ఇండ్ల మంజూరు చేయించి వారికి ఆదుకోవాల్సిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER:- Short Discussion on "Telangana State Irrigation Sector - White Paper" is over.

Now reply by the Minister for Irrigation.....

SRI N. UTTAM KUMAR REDDY:- Short Discussion on "Telangana State Irrigation Sector- White Paper" మీద 22మంది సభ్యులు మాట్లాడారు. హరీష్‌రావుగారు, జూపల్లి కృష్ణారావు, సబితా ఇంద్రారెడ్డిగారు, రామ్మోహన్‌రెడ్డిగారు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిగారు, విజయ రమణారావుగారు, పాయల్ శంకర్‌గారు, అక్బరుద్దీన్ ఓవైసీగారు, రాజగోపాల్‌రెడ్డిగారు, కూనంనేని సాంబశివరావుగారు, వివేక్ వెంకటస్వామిగారు, పల్లా రాజేశ్వర రెడ్డిగారు, తుమ్మల నాగేశ్వరరావుగారు, లక్ష్మణ్ కుమార్‌గారు, బాలు నాయక్‌గారు, రావుచంద్ర నాయక్‌గారు, మదన్‌మోహన్‌రావు గారు, మధుసూదన్‌రెడ్డి గారు, మందుల సామేల్‌గారు, సంజీవరెడ్డి గారు, రాజ్‌ఠాకూర్ గారు, ఆది శ్రీనివాస్ గారు, గండ్ర సత్యనారాయణ గారు మాట్లాడారు.

మొదటగా శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలన్నింటిని చెప్పారు, వాటన్నింటిని నోట్ చేసుకోవడం జరిగింది. ఎక్కడైతే economic, technical, water feasibility ఉంటుందో అది ముఖ్యమంత్రిగారితో సంప్రదించి వీలైనంతవరకు మంజూరు చేసే ప్రయత్నం చేస్తామని చెప్పి ఈ సభలో ఉన్నవారికి, ఇప్పుడు మాట్లాడిన వారందరికి తెలియజేస్తున్నాను. మీరు మీ నియోజకవర్గాల సమస్యలకు సంబంధించి వెంటనే మేము రిపోర్టు తెప్పించుకుని we will give you reply back.

ఈరోజు జరిగిన చర్చలో నేను కొన్ని విషయాలను సమ్మరైజ్ చేస్తాను. సుమారు 10గంటలు సుదీర్ఘంగా చర్చ జరిగింది. మధ్య మధ్యలో సమాధానాలు కూడా ఇవ్వడం జరిగింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు చాలా సీరియస్ డ్యామేజ్ జరిగింది. ఇదేదో ఆషామాషీగా తీసుకొని టెంపరరీ రిపేర్, ad hoc type of measures మా ప్రభుత్వం తీసుకోదు. మేము ఒక policy decision గా ఈ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి మొత్తం ఇష్యూ అప్పజెప్పి వాళ్లది వెంటనే ఒక వార్ ఫూటింగ్‌లో ఇన్వెస్టిగేషన్ ఎంక్వైరీ చేసి ఏమి డ్యామేజ్ ఉంది ఎట్లా రిపేర్ చేయాలి, what is the way forward అనే విషయంలో వారి నుంచి రిపోర్టు ఇచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటాము. తప్పనిసరిగా మీరందరు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు మీద మాకు ఎన్ని అనుమానాలు, అపోహలు ఉన్నా ఈ బ్యారేజీలు తిరిగి లైన్‌లోకి తీసుకుని రిపేర్ చేయించి, ఏ విధంగా తిరిగి ప్రాజెక్ట్ మొత్తం రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలో ఒక constructive and positive attitude తో ముందుకుపోతామని నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా కృష్ణానదిపై జరిగిన చర్చ విషయంలో ముందు చెప్పినట్లుగా అక్టోబర్‌లో కొత్త Terms of Reference వచ్చాయి. మన ప్రభుత్వం తెలంగాణలో పరివాహక ప్రాంతానికి అనుగుణంగా కృష్ణా నీటి కేటాయింపులు జరగాలని తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నదీ జలాల్లో న్యాయం జరిగే విధంగా మా ప్రభుత్వం పోరాటం చేస్తుందని చెబుతున్నాను. ప్రాణహిత చేవేళ్ల విషయంలో it is our considered opinion that ప్రాణహిత చేవేళ్ల అయినా సరే పాలమూరు-రంగారెడ్డికి ముందున్న version అయినా సరే అదేవిధంగా ఖమ్మం జిల్లాల్లో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు అయినా సరే, గత ప్రభుత్వం అంతకు ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు రావద్దు, మాదే మార్క్ ఉండాలి, అదే విధంగా ఏమి మతలబు ఉందో ఏమో కానీ ఈ ప్రాజెక్ట్ కాస్ట్ కూడా అనేక రెట్లు పెంచి ఆ ప్రాజెక్టుల ఒరిజినల్ డిజైన్‌ను మార్చి చేసే విధానం ఏదైతే ఉన్నదో దాని వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని మా ప్రభుత్వ ఒపీనియన్‌ను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు ప్రాణహిత-చేవెళ్లకు .. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు వారు వేసిన ఇంజనీర్స్ కమిటీతో సుదీర్ఘంగా చర్చించారు. చాలా స్పష్టంగా 152 కాకుంటే 151 ఏదో విధంగా పక్క రాష్ట్రాన్ని ఒప్పించి అదే ప్రాజెక్టుతో ముందుకు పోయింటే రూ.40వేల కోట్లతో అయిపోయేది, తెలంగాణ రాష్ట్రానికి మేలు జరిగేది. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై తీసుకున్న నిర్ణయం తప్పుడు నిర్ణయంగా మేము భావిస్తున్నాము. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినప్పుడు సిఏజి ఇట్లా అన్నదంటే , అసలు సిఏజి పనికి రాదంటారు. ఎన్‌డిఎస్‌ఏ ఇట్లా అన్నదంటే, అసలు ఎన్‌డిఎస్‌ఏ పనికిరాదంటారు. ఆ ప్రాజెక్ట్‌కి డ్యామేజ్ అయిందంటే, అసలు గతంలో ఉన్న ఏవేవో డ్యామ్‌లకు డ్యామేజ్‌లు అయ్యాయంటారు. కాస్ట్ ఓవర్ రన్ అయిందంటే, దానికి కాస్ట్ ఓవర్‌రన్ కాలేదంటారు. టైమ్ ఓవర్ రన్ అయిందంటే దానికి టైమ్ ఓవర్ రన్ కాలేదంటారు. మీ ద్వారా నేను మనవిచేస్తున్నాను CAG has the highest level of sanctity in the Country. దేశంలో ఉన్న పార్లమెంటరీ ఇనిస్టిట్యూషన్స్‌లో, పార్లమెంటరీ డెమోక్రసీ భారతదేశంలో నిలబడ్డది అంటే కొంత సిఏజి రోల్ కూడా ఉందని నేను మనవి చేస్తున్నాను.

8.00 రా. ఆషామాషీగా మీరు ఆ రిపోర్టు తీసుకోవద్దు. ఎవరేమన్నా it is not valid. అసలు ఏంది, ముందు కాస్ట్ ఎంత, తరువాత కాస్ట్ ఎంత, బెనిఫిట్-కాస్ట్ రేషియో ఎంత, డెట్ బర్డెన్ ఎంత, పవర్ కాస్ట్ ఎంత అని ఈరోజు CAG కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పర్‌ఫెక్ట్‌గా ఎనాలిసిస్ చేసింది. CAG రిపోర్టును మేము పరిగణనలోకి తీసుకుంటాం. ఉదాహరణకు ఎవరో చెప్పారు, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంపులన్నీ నడిచినప్పుడు మొత్తం రాష్ట్రంలో ఉన్న పవర్ కన్జమ్షన్ కంటే ఎక్కువగా ఉంటుందని, రూ.10,000కోట్లు ఖర్చు ఉంటుందని, బెనిఫిట్-కాస్ట్ రేషియో రూపాయి ఖర్చు పెడితే రిటర్న్ 50 పైసలు వస్తుందని చెప్పారు. ఇవన్నీ చాలా కీలక అంశాలు. మీరు అంత ఈజీగా కొట్టి పారేయడం రైట్ కాదని నేను మనవి చేస్తున్నాను. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ప్రత్యేకంగా పార్లమెంటులో ఒక చట్టం ద్వారా వచ్చిన కాన్‌స్టిట్యూషనల్ బాడీ. వాళ్లకు ఈ విషయంలో నైపుణ్యం ఉంటుందని భావించి ఈ మూడు బ్యారేజీలను అప్పజెప్పడం జరుగుతుంది.

అదేవిధంగా cost overrun కూడా. ఈ రాష్ట్రం ఈరోజు సీరియస్ ఫైనాన్షియల్ క్రైసిస్‌లో ఉందంటే ఇరిగేషన్ సెక్టార్‌లో అడ్డగోలుగా లోన్స్, హై కాస్ట్ లోన్స్ తీసుకోవడం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం జరిగిందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు, నేను కేంద్రంలో ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ గారిని కలిసి గత ప్రభుత్వం లక్షల కోట్లల్లో హై కాస్ట్ షార్ట్‌టర్మ్ లోన్స్ తీసుకుందని, ఈ రాష్ట్రంలో ఫైనాన్షియల్ హెల్త్‌కి ఉపయోగపడదు, ఇది చాలా డ్యామేజీగా ఉంటుంది, మీ సహాయంతో ఈ లోన్ స్వాపింగ్ చేసి, లో కాస్ట్ లాంగ్‌టర్మ్ లోన్‌కి కన్వర్ట్ చేయమని చెప్పి రిక్వెస్ట్ చేస్తే, వారు ఒప్పుకున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అలాగే కేంద్రమంత్రి షెకావత్ గారిని కలిసాం. పాలమూరు-రంగారెడ్డికి నీటి కేటాయింపుల విషయంలో వారికి రిప్రజంట్ చేశాం. మీరు చెప్పినట్లుగా ఆ

ఫస్ట్ ఫేజ్‌లో మైనర్ ఇరిగేషన్ క్రింద ఆ వాటా మార్చి 45 టిఎంసిలు వెంటనే కేటాయిస్తామని ముఖ్యమంత్రి గారికి, నాకు సెంట్రల్ వాటర్ రిసోర్సెస్ మినిస్టర్ గారు హామీ ఇవ్వడం జరిగింది. ఫస్ట్ ఫేజ్‌గా 45 టిఎంసిలు మళ్లీ సెకండ్ ఫేజ్‌గా 45 టిఎంసిల నీళ్లు ఇస్తామని వారు చెప్పడం జరిగింది.

ఏవిధంగానైతే ఆంధ్రాలో పోలవరానికి ఇస్తున్నారో, అదేవిధంగా తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కి నేషనల్ ప్రాజెక్టు ఇచ్చి, నిధులు మంజూరు చేయాలని కోరితే, కేంద్ర మంత్రి గారు చెప్పిన జవాబు ఏందంటే, గత 8,9 ఏళ్లలో భారతదేశంలో నేషనల్ ప్రాజెక్టు స్టేటస్ ఎవరికీ ఏ విషయంలో ఇవ్వలేదని చెప్పారు. అయినా సరే, drought prone districts migrant labour ఉంటారని మేము ఎక్స్‌ప్లేన్ చేసిన తర్వాత Accelerated Irrigation Benefits Programme (AIBP) – PMKSY క్రింద షెకావత్ గారు పాలమూరు-రంగారెడ్డికి 60 శాతం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని మీద్వారా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా IDC lifts గురించి సాంబశివరావు గారు చెప్పారు. ఇది నాకు కూడా చాలా ఇంటరెస్ట్ ఉన్న సబ్జెక్టు. మా దగ్గర కూడా చాలా IDC lifts ఉన్నాయి. ఇప్పుడు ఫార్మర్స్ కమిటీస్‌తో ఇవి సరిగా నడవడం లేదు. ప్రతీసారి ప్రభుత్వం కొంత ఖర్చుపెట్టి, దాన్ని బాగు చేస్తే గ్రామీణ ప్రాంతాలలో రాజకీయంగా గాని, ఇతర కారణాల వల్ల గాని ఆ ఫార్మర్స్ కమిటీస్‌ని సరిగా నడపడం లేదు. ఇప్పుడు అది సమస్యగా మారుతుందని మా శాఖకు ఏదో ఒకసిస్టమేటిక్ అప్రోచ్ ఉండని చెప్పి కొన్ని మార్పులు చేసి మళ్లీ మిమ్ములను పిలిచి చర్చించిన తర్వాత ముందుకు పోవచ్చని నేను మనవి చేస్తున్నాను. ఈ సభ ద్వారా యావత్తు తెలంగాణ ప్రజానీకానికి చాలా స్పష్టంగా చెబుతున్నాం, ఈ ప్రభుత్వం నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించదు, చేసే ఆలోచన కూడా లేదని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అలాగే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌తో సహా రాష్ట్రంలో మేము ఫాస్ట్ ట్రాక్‌లో తీసుకునే ప్రాజెక్టుల గురించి ఒకసారి నేను చదివి వినిపిస్తాను. నేను పొద్దున చెప్పాను గాని, మళ్లీ చెప్పాలని కొంతమంది గౌరవ సభ్యులు కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, భీమా ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం, కోయిల్‌సాగర్, కొడంగల్-నారాయణపేట్ లిఫ్ట్, చిన్న కాళేశ్వరం, ఎలిమినేటి మాధవరెడ్డి ఎస్ఎల్‌బిసి, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, ఇందిరమ్మ వరద కాలువ, మిడ్‌మానేరు, కొమరంభీమ్, దేవాదుల, గౌరవెల్లి రిజర్వాయరు, డిండి పథకాలు మా ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్‌లో తీసుకొని ఈ సంవత్సరంలో 7 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు తీసుకువచ్చే ఆలోచనతో ముందుకు పోతున్నామని చెప్పి మనవి చేస్తున్నాను, ధన్యవాదాలు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER:- The Statistics for the Second Session held from 8th to 17th February, 2024 stand as under:

STATISTICS

1.	Number of days for which the Assembly sat	8 days
2.	Number of Hours for which the Assembly worked	45 Hours 32 Minutes
3.	Number of Speeches made by the Members	59
4.	Zero Hour Mentions	64
5.	Number of Government Resolutions	2
6.	Number of Bills Introduced & Passed	3
7.	Number of Short Discussions	1

PARTY POSITION IN THE ASSEMBLY

AS ON 17.02.2024

1.	Indian National Congress	64
2.	Bharat Rashtra Samithi	39
3.	Bharatiya Janata Party	8
4.	All India Majlis-E-Ittehadul Muslimeen	7
5.	Communist Party of India	1
	Total :	119

MR. SPEAKER: Now, with the consent of the House, I adjourn the House ***sine die.***

(The House then adjourned *sine die* at 8.06 P.M.)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."